New Notes

# GROUP-II
# Indian History

Class Notes by

## Nagaraju Sir

Nagarjuna Study Circle

Rs. 140/-

**Sri Sai Book Stall**

Near Nagarjuna Study Circle, Ashok Nagar 'X' Roads,
Hyderabad - 20. Ph : 888 582 2058 / 991 280 5454

# విషయ సూచిక


## I) ప్రాచీన భారతదేశ చరిత్ర

1. చరిత్ర పూర్వ యుగం - శిలాయుగాలు
2. సింధూలోయ నాగరికత / హరప్పా నాగరికత / మూల భారతీయ నాగరికత
3. వేదయుగపు నాగరికత / ఆర్య నాగరికత
4. క్రీ.పూ 6 వ శతాబ్దకాలం నాటి మత ఉద్యమాలు.
   - a) జైన మతం
   - b) బౌద్ధ మతం
   - c) ఆజీవక మతం.
5. క్రీ.పూ 6 వ శతాబ్దకాలం నాటి రాజకీయ పరిస్థితులు.
   - a) షోడశ మహాజన పదాలు
   - b) విదేశీ దండయాత్రలు
   - c) మగధ రాజ్య విజృంభన
   - d) హర్యాంక వంశము
   - e) శిశు నాగ వంశము.
   - f) నంద వంశము.
6. మౌర్య సామ్రాజ్యం - పరిపాలన విధానం, శిల్పకళ
7. మౌర్యుల అనంతరం దేశీయ, విదేశీ రాజ్యాలు.
   - a) శృంగ వంశము
   - b) కణ్వ వంశము
   - c) శాతావాహనులు
   - d) సంగమ రాజ్యాలు
   - e) విదేశీ రాజ్యాలు -
     - (i) ఇండో-గ్రీకులు
     - (ii) కుషాణులు

8. గుప్త యుగము.

a) గుప్తుల రాజకీయ చరిత్ర
b) పరిపాలన విధానం
c) సామాజిక ఆర్థిక మత పరిస్థితులు
d) సాహిత్య వికాసం
e) సాంకేతిక ప్రగతి
f) వాస్తు శిల్పం

9. హర్ష వర్ధనుడు

10. దక్షిణ భారతదేశ రాజ్య వంశములు

a) బాదామి (లే) పశ్చిమ చాళుక్యులు
b) పల్లవులు
c) చోళ సామ్రాజ్యం

## II) మధ్యయుగ భారత దేశ చరిత్ర

1. రాజపుత్ర రాజ్యాలు
2. అరబ్బుల దండయాత్ర
3. ఢిల్లీ సుల్తానా
4. భక్తి ఉద్యమం.
5. మధ్యయుగంలోని దక్షిణ భారత దేశ రాజ్యాలు.

a) యాదవ రాజ్యం
b) హోయసాల రాజ్యం
c) కాకతీయ రాజ్యం
d) పాండ్య రాజ్యం
e) విజయనగర సామ్రాజ్యం – బహమనీ సామ్రాజ్యం

6. మొగల్ సామ్రాజ్యం
7. మహారాష్ట్రులు – శివాజీ.

## III) ఆధునిక భారతదేశ చరిత్ర

1. యూరోపియన్ల రాక
2. బ్రిటిష్ సామ్రాజ్య విస్తరణ
3. ఆంగ్లేయ కంపెనీ పరిపాలన - రెవెన్యూ విధానాలు
4. గవర్నర్ జనరల్స్ (1773 నుండి 1857 వరకు)
5. సాంఘిక సంస్కరణోద్యమాలు.
6. కంపెనీ పై జరిగిన ప్రజా గిరిజన తిరుగుబాట్లు.
7. 1857 సిపాయిల తిరుగుబాటు దాని ఫలితాలు.
8. భారత జాతీయ ఉద్యమం.
   (i) కాంగ్రెస్ ఆవిర్భావం
   (ii) మితవాద యుగం.
   (iii) అతి వాద యుగం
   (iv) గాంధీయ యుగం
   (v) సమరశీల జాతీయ ఉద్యమాలు (or) తీవ్ర వాద ఉద్యమాలు.
   (vi) భారత స్వాతంత్ర్య సిద్ధి
   (vii) దేశ విభజన – అనంతర పరిణామాలు , వైస్రాయ్

భూమి మీద ఆవిర్భవించిన మొట్టమొదటి జీవి - లార్వా.

లార్వా అనంతరం ఆవిర్భవించిన జీవి - ప్లాజితెట్టా.

→ ఆధునిక మానవునికి పూర్వపు సమీప మానవుడు హోమోసెప్పియన్స్

హోమోసెప్పియన్స్‌కు మరొక పేరు క్రోమాగ్నస్.

→ లిపి ఆవిర్భావమే నాగరికతకు చిహ్నం అని వివరించిన వాడు గార్డన్ చైల్డ్

లిపి ఆధారంగా చరిత్రను 3 యుగాలుగా వర్గీకరించారు.

1) పూర్వ ప్రాచీన చరిత్ర (Pre-historical age) (లిపి అభివృద్ధి చెందని కాలం)

2) చారిత్రక సంధి యుగం (proto-historical age) (లిపి ఉండి దాన్ని చదవలేని కాలం)

3) చారిత్రక యుగం (Historical age) (లిపి అభివృద్ధి చెందిన కాలం)

పూర్వ ప్రాచీన చరిత్రను శిలాయుగాలుగా వర్గీకరించారు.

<u>ప్రాచీన శిలా యుగం</u> :-(palio-lithic age) (క్రీ.పూ. 250000 - క్రీ.పూ. 10000)

ఈ యుగంలో ఆదిమమానవుడు సంచార జీవితాన్ని గడుపుతూ మృగప్రాయుడై ఉండేవాడు. ఈ యుగంలో మానవుడు ఉపయోగించిన శిలల పరిమాణం పెద్దవి. ఈ యుగానికి సంబంధించిన ఆధారాలు తమిళనాడులోని పల్లవరంలో, A.P లోని కర్నూలు, మహబూబ్‌నగర్ జిల్లాలో లభించాయి.

కృష్ణా, తుంగభద్ర నదీ ప్రాంతాలలోని చేతంచర్ల, ముచ్చల-చింతమానిగవి బేలూము లలో ఎక్కువగా లభించాయి.

<u>మధ్యరాతి శిలా యుగం</u> (Meso-lithic age) (క్రీ.పూ. 10000 - 4000)

ఈ యుగంలో మానవుడు నీటి పరివాహక ప్రాంతాల వద్ద కొంతకాలం స్థిరనివాసం ఉండేవాడు. ఈ యుగంలో మానవుడు నిప్పును కనుగొన్నాడు. మానవుడు ఉపయోగించిన శిలల పరిమాణం చిన్నవి. ఎముకలతో కూడిన ఆయుధాలను ఉపయోగించాడు.

## నవీన రాతి శిలాయుగం (క్రీ.పూ 4000 – 1000 వరకు)

ఈ యుగంలో మానవుడు జంతువులను మచ్చిక చేసుకున్నాడు. మానవుడికి మచ్చికైన జంతువు మొదటిది కుక్క. ఈ యుగంలో వ్యవసాయాన్ని ప్రారంభించాడు. కుమ్మరి చక్రాన్ని ఉపయోగించి కుండలను తయారు చేసి వ్యవసాయ ఉత్పత్తులను భద్రపరిచాడు.

→ మహబూబ్‌నగర్ జిల్లాలోని ఉట్నూరు అనే ప్రదేశం వద్ద మసిదిబ్బలు లభించాయి. పశుపోషణకు, వ్యవసాయ అభివృద్ధికి ఉట్నూరు ఉదాహరణగా నిలుస్తుంది.

→ ప్రాచీన మానవుని లిపి చిత్రాలు కనిపించే ప్రదేశం కేతవరం (కర్నూలుజిల్లా)

→ ప్రాచీన మానవుడు ఉపయోగించిన తొలి లోహం — రాగి.

→ 1784 జనవరి – 1 న విలియం జోన్స్ ఏసియాటిక్ సొసైటీ ఆఫ్ బెంగాల్ ను కలకత్తాలో స్థాపించాడు. ఈ సంస్థ స్థాపనకాలం నాటికి గవర్నర్ జనరల్ వారన్ హేస్టింగ్స్.

→ విలియంజోన్స్‌ను ఫాదర్ ఆఫ్ ఇండాలజీ అని పిలుస్తారు.

→ ఏసియాటిక్ సొసైటీ ఆఫ్ బెంగాల్ అను సంస్థ భారతదేశంలోని చారిత్రకాంశాలను ఆంగ్లంలో ప్రచురించేది. 1861 లో ఆర్కియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా స్థాపించబడింది. ఈ సంస్థకి మొట్టమొదట గవర్నర్ జనరల్ అలెగ్జాండర్ కన్నింగ్ హామ్.

→ అలెగ్జాండర్ కన్నింగ్ హామ్ ను ఫాదర్ ఆఫ్ ఇండియన్ ఆర్కియాలజీ అని పిలుస్తారు.

→ 1902 లో లార్డ్ కర్జన్ ఈ సంస్థను పునః ప్రారంభించాడు. పునః స్థాపించిన అనంతరం ఈ సంస్థకు డైరెక్టర్ జనరల్ సర్ జాన్ మార్షల్.

→ సర్ జాన్ మార్షల్ నాయకత్వంలో సింధూలోయ నాగరికత త్రవ్వకాలు ప్రారంభమయ్యాయి.

# సింధూలోయ నాగరికత – హరప్పా నాగరికత – మూల భారతీయ నాగరికత

(లేదా) కంచుయుగ నాగరికత :-

→ సింధూలోయ నాగరికత నిర్మాతలు ద్రావిడులు.

→ $C_{14}$ ప్రకారం సింధూలోయ నాగరికత కాలం క్రీ.పూ. 2500 – క్రీ.పూ 1750.

→ $C_{14}$ పద్ధతిని కార్బన్ డేటింగ్ పద్ధతి అని పిలుస్తారు.

సింధూనాగరికతకు సమకాలీన నాగరికతలు

1) మెసపోటోమియా నాగరికత (ఇరాక్) – టైగ్రీస్-యూఫ్రటిస్ అను నదుల మధ్య ఆవిర్భవించింది.

2) ఈజిప్టు నాగరికత :- నైలు నది పరివాహక ప్రాంతంలో ఆవిర్భవించింది.

3) చైనా నాగరికత :- హోయాంగ్ హో నదిపై ఆవిర్భవించింది.

* సింధూనాగరికతకు, మెసపటోమియా నాగరికతకు ఎక్కువ వాణిజ్య సంబంధాలుండేవి

* మెసపటోమియా ముద్రికలు సింధూ ప్రాంతాలలో ఎక్కువగా లభించాయి.

* మెసపటోమియా పత్తిని సింధాన్ అని పిలిచేవారు.

## సింధూలోయ నాగరికత సరిహద్దులు :-

→ ఉత్తర సరిహద్దు ప్రాంతం మండ (J&K) జీలం నది వద్ద

→ దక్షిణ సరిహద్దు ప్రాంతం దైమాబాద్ (మధ్యప్రదేశ్)

→ తూర్పు సరిహద్దు ప్రాంతం అలంఘీర్ పూర్ (U.P)

→ పశ్చిమ సరిహద్దు ప్రాంతం సత్కజందార్ (ఇండో-ఆఫ్ఘన్ బార్డర్)

→ సింధూ నాగరికత వైశాల్యం 1.3 లక్షల చ.కి.మీ.

## సింధూ నాగరికతలోని ముఖ్య పట్టణాలు :=

1) హరప్పా :- 1) 1921 లో దయారాం సహానీ నాయకత్వంలో త్రవ్వకాలు నిర్వహించబడ్డాయి. ప్రస్తుతం పాకిస్తాన్‌లోని పంజాబ్ రాష్ట్రంలోని మాంటెగోమరి జిల్లాలో కలదు.

*→ ఈ పట్టణం రావి నది ఒడ్డున నిర్మించబడింది.

→ రెండు వరుసలలో ఆరు ధాన్యాగారాలు రావి నది ఒడ్డున బయటపడ్డాయి.

→ H ఆకారంలోని సమాధి బయటపడింది.

2) మొహంజోదారో :-

→ త్రవ్వకాలు నిర్వహించిన వాడు R.D. బెనర్జీ

→ ప్రస్తుతం పాకిస్తాన్‌లోని సింధూ రాష్ట్రంలోని లార్కానా అను జిల్లాలో కలదు.

* → ఈ పట్టణం సింధూ నది ఒడ్డున నిర్మించబడింది.

* → మొహంజోదారో అనగా మృతుల దిబ్బ అని అర్థం.

→ ఈ పట్టణానికి మరొక పేరు నకిలిస్థాన్.

→ నకిలిస్థాన్ అనగా ఉద్యానవనం అని అర్థం.

→ ఈ పట్టణంలో మహాస్నాన వాటిక బయట పడింది. ఈ నిర్మాణానికి కాల్చిన ఇటుకలను, జిప్సమును ఉపయోగించారు.

→ మతసంబంధ కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి ఈ కట్టడం నిర్మించబడి ఉండవచ్చు.

→ మహాధాన్యాగారం ఇక్కడ బయట పడింది.

* → కంచు నాట్యకత్తె బొమ్మ, పశుపతి మహాదేవుని ముద్రిక, లింగ యోని పూజకు గల ఆనవాళ్ళు ఇక్కడ లభించాయి.

* → ఈ పట్టణం 7 సార్లు ధ్వంసం అయి తిరిగి నిర్మించబడింది.

*) చన్హుదారో :- త్రవ్వకాలు నిర్వహించింది M.G. మజుందార్

→ ఈ పట్టణం సింధూ నది ఒడ్డున నిర్మించబడింది.

* → కోటలేని ఏకైక నగరం.

→ పూసలు, గవ్వలు ఆభరణాలను తయారుచేసే పరిశ్రమ ఆనవాళ్ళు లభించాయి.

→ పిల్లి కాలి గుర్తులు ఇక్కడ లభించాయి.

→ Lip stick, Ink-pot త్రవ్వకాలలో లభించాయి.

*) లోథాల్ :- త్రవ్వకాలలో వెలికి తీసిన వాడు S.R. Rao.

→ S.R. Rao ను భారత సముద్ర గర్భ పురావస్తు పిత అని పిలుస్తారు.

(ది ఫాదర్ ఆఫ్ ఇండియన్ మెరైన్ ఆర్కియాలజీ)

→ గుజరాత్ తీరంలో నిర్మించబడినది.

* → సింధూనాగరికతలో ముఖ్య ఓడరేవు ప్రాంతం

→ ఓడ గుర్తుగల ముద్రికలు, చెస్ బోర్డుకు సంబంధించిన ఆనవాళ్ళు ఇక్కడ లభ్యం

* → లోథాల్, చన్హుదారో సింధూ నాగరికతలో రేవు పట్టణాలుగా గుర్తింపు పొందాయి.

*) <u>రంగాపూర్</u> :- వరి పొట్టు లభించింది.

*) <u>సుర్కోటడ</u> :- గుర్రం లేదా కంచర గాడిద అస్థిపంజరం లభించింది.

*) <u>బనావాలి</u> :- భూగర్భ మురుగు నీటి పారుదల వ్యవస్థ లోపించిన పట్టణం.

* → ఈ పట్టణంలో గ్రిడ్ పద్ధతి కనిపించదు.

*) <u>కాళీబంగన్</u> :- నల్లని గాజులు. తయారు చేసే పరిశ్రమ ఇక్కడ లభించింది.

→ హోమగుండాలకు సంబంధించిన ఆనవాళ్ళు ఇక్కడ లభించాయి.

* → సర్పలేఖన లిపి ముద్రికలు బయట పడ్డాయి. (Bhowthro Spidan లిపి)

*) <u>ధోలవీర</u> :- త్రవ్వకాలు నిర్వహించింది. J.P. జోషి.

* → రాతితో నిర్మించిన రిజర్వాయర్ బయట పడింది. దీనిలో లోపలికి దిగడానికి 32 మెట్లను నిర్మించారు.

→ సింధూ ప్రజలు రాతితో నిర్మించిన కట్టడాలు ఇక్కడ బయట పడ్డాయి.

*) <u>ఆమ్రి</u> :- ఖడ్గమృగపు అస్థిపంజరం బయటపడింది.

## సింధూ నాగరికత - ముఖ్య లక్షణాలు

→ సింధూ నాగరికత - ముఖ్య లక్షణం పట్టణ నాగరికత

→ ప్రతి పట్టణంలోని వీధులు ఉత్తర-దక్షిణాలుగా ఉపవీధులు తూర్పు-పడమర-లుగా విభజింపబడ్డాయి.

→ వీరి ప్రధాన వృత్తి వ్యవసాయం.

→ వీరు పండించే ప్రధాన పంటలు, గోధుమ, బార్లీ, బఠాని, పత్తి

→ సింధూ ప్రజలకు తెలియని లోహం ఇనుము. తెలిసినవి రాగి, తగరం, కంచు

→ వీరు పూజించిన పురుష దేవుడు పశుపతి మహాదేవుడు.

* → పశుపతి మహాదేవుడిని భవిష్యత్తు శివుడు (or) proto shiva అని అభివర్ణించాడు సర జాన్ మార్షల్.

→ వీరి స్త్రీ దేవత - అమ్మతల్లి, వీరు పూజించిన వృక్షం - రావి చెట్టు

→ పూజించిన పక్షి - పావురం.

→ వీరు ప్రకృతిశక్తులను ఎక్కువగా పూజించేవారు.

→ పునర్జన్మ పై వీరికి నమ్మకం కలదు.

→ సింధూ లిపిని చిత్రలిపి అని లేదా బొమ్మల లిపి అని లేదా సర్పలేఖన లిపి అని పిలుస్తారు.

→ వీరు లిఖించే విధానం ఎడమ నుండి కుడికి, కుడి నుండి ఎడమకు.

→ ఈ లిపిని చదవడానికి ప్రయత్నించిన వారు S.R. Rao, ఐరావతం – మహాదేవన్, ఫాదర్ హేరాస్, రాజారామన్.

*→ సింధూ నాగరికత అత్యున్నత దశ క్రీ.పూ. 2200–2000 క్రీ.పూ వరకు

→ సింధూ నాగరికత 1750 క్రీ.పూ నాటికి పతనం అయ్యింది.

*) <u>సింధూ నాగరికత పతనానికి గల కారణాలు</u> :-

* 1) ఆర్యుల దండయాత్రలు.
  2) వరదలు
  3) వాతావరణ మార్పులు

* → మధ్య ఆసియా ప్రాంతం నుండి పశుపోషణ నిమిత్తం భారతదేశంలోకి ప్రవేశించిన ఆర్యులు సింధూ నాగరికతను పతనం చేసారు.

→ ఆర్యుల ప్రధాన యుద్ధ దేవుడు ఇంద్రుడు.

→ ఇంద్రునికి పురంధరుడు అని బిరుదు కలదు.

→ ఋగ్వేదంలో వేము హరియుపియం పట్టణాన్ని ధ్వంసం చేసామని ఆర్యులు వివరించారు.

→ హరియుపియం అనే పట్టణం హరప్పాగా గుర్తింపు పొందింది.

*→ భారత నాగరికత ఆవిర్భావం అను గ్రంథాన్ని రచించిన వారు.
<u>ఆల్చిన్</u> & <u>రేమండ్స్</u>

# ఆర్య నాగరికత

భారత దేశంలో చారిత్రక యుగం ఆర్యుల రాకతోనే ప్రారంభం అవుతుంది.

ఆర్యులను గురించి వివరించే గ్రంథాలు వేదాలు. వేదాలు 4

1) ఋగ్వేదం

2) యజుర్వేదం

3) సామవేదం

4) అధర్వణ వేదం.

*) ఋగ్వేదం :- ఈ వేదాన్ని పవిత్ర వేదం అని కూడా అంటారు. ఈ వేదంలోని మొత్తం శ్లోకాల సంఖ్య 1028 (1017+11). ఈ వేదం 10 మండలాలు విభజింప బడింది.

*→ మూడవ మండలం అయిన విశ్వామిత్ర మండలంలో పవిత్ర గాయత్రీ మంత్రం ఉంది.

*→ గాయత్రీ మంత్రం సూర్యునికి (లా) గాయత్రికి (లా) వెలుగుకు అంకితం

*→ చివరి లేదా పదవ మండలాన్ని పురుష సూక్తం అని అంటారు. పురుష సూక్తంలో మొట్ట మొదట సారిగా కుల ప్రస్తావన కలదు.

→ విశ్వం ఎలా ఆవిర్భవించిందో ఈ మండలం వివరిస్తుంది.

→ ఋగ్వేదాన్ని ఆంగ్లంలోకి తర్జుమా చేసినవాడు. మాక్స్ ముల్లర్.

→ ఋగ్వేదంలోని ప్రధాన దేవుడు ఇంద్రుడు.

→ 250 పద్యాలు ఇంద్రుడిని స్తుతించును.

→ ఇంద్రుని తర్వాత ముఖ్య దేవుడు అగ్ని (200 పద్యాలు స్తుతించాయి)

*) యజుర్వేదం :- యజ్ఞ యాగాది క్రతువులను వివరించును.

→ రేఖా గణిత సిద్ధాంతాలు ఈ వేదంలో కలవు.

→ పద్య యజుర్వేదాన్ని శుక్ల యజుర్వేదం అంటారు.

→ గద్య యజుర్వేదాన్ని కృష్ణ యజుర్వేదం అంటారు.

*) సామవేదం :- సంగీతానికి మూలమైన వేదం. ఋగ్వేదంలోని శ్లోకాలను వివిధ రాగాలలో పలకాలో ఈ వేదం వివరిస్తుంది.

*→ ఆర్యులను గురించి, వారి నాగరికతను గురించి తెలుసుకోవడానికి తక్కువగా ఉపయోగ పడే వేదం సామవేదం.

*) అధర్వణ వేదం :-

→ ఈ వేదం మంత్రోచ్చారణకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తుంది.

→ రోగాలను, భూత,ప్రేత, పిశాచాలను ఎలా వదిలించవచ్చో వివరించబడింది.

* → ఈ వేదాన్ని అనార్యులు రచించవచ్చు ఉండవచ్చు.

09-07-2013

*) బ్రాహ్మణాలు := యజ్ఞ యాగాది క్రతువులను గురించి సంపూర్ణంగా గద్యభాగంలో వివరించబడిన గ్రంథాలను బ్రాహ్మణాలు అని అంటారు.

→ ఐతరేయ బ్రాహ్మణం, కౌషితకీ బ్రాహ్మణం ఋగ్వేదానికి సంబంధించినవి

→ తైత్తిరీయ బ్రాహ్మణం, శతపథ బ్రాహ్మణం యజుర్వేదానికి

→ తాండ్యమాన, జైమినీయ బ్రాహ్మణాలు సామవేదానికి

→ గోపథ బ్రాహ్మణం అధర్వణ వేదానికి సంబంధించినవి.

→ ఆంధ్రుల గురించి ప్రస్తావించిన మొట్టమొదటిది ఐతరేయ బ్రాహ్మణం. ఇందులో వివరించిన కథాంశం సునశ్శేఫుని కథ.

*) ఉపనిషత్తులు :- ఉపనిషత్ అనగా గురువు ముందు ఆసీనుడు కావడం.

→ ఉపనిషత్తుల సంఖ్య – 108

→ ఉపనిషత్తులు తాత్విక వాదాన్ని వివరించును.

→ ఉపనిషత్తులు యజ్ఞయాగాది, కర్మకాండలను ఖండించాయి.

→ 1657 లో షాజహాన్ పెద్దకుమారుడైన దారాషుకో ఉపనిషత్తులను పర్షియన్ భాషలోకి తర్జుమా చేసాడు.

ముఖ్య ఉపనిషత్తులు :-

1. బృహదారణ్యకోపనిషత్ :- దీనిలోని పవిత్ర వాక్యం తమసోమ జ్యోతిర్గమయ
2. ముండకోపనిషత్ :- దీనిలోని పవిత్ర వాక్యం సత్యమేవ జయతే
3. శ్వేతాశ్వతారోపనిషత్ :- భక్తిని గూర్చి వివరించినది.

*) వేదాంగాలు :- వీటి సంఖ్య - 6.

→ వేదాలను పరిపూర్ణంగా అర్థం చేసుకోవడానికి ఉపయోగపడతాయి.

1. శిక్ష :- శబ్ద ఉచ్ఛరణ (phoniticks)
2. నిరుక్త : శబ్ద ఉత్పత్తి.
3. కల్ప : కూర్చునే పద్ధతి
4. వ్యాకరణ : శబ్దాలు
5. జ్యోతిష్య : ఎప్పుడు చదవాలి.
6. ఛందస్సు : అలంకారాలు

*) షట్ దర్శనాలు :-

| దర్శన సిద్ధాంతం | ప్రతిపాదించినవాడు |
|---|---|
| 1. సాంఖ్య | కపిల మహర్షి |
| 2. వైశేషిక | కన్నద ఋషి |
| 3. యోగ | పతంజలి |
| 4. న్యాయ | గౌతముడు |
| 5. పూర్వ మీమాంస | జైమిని |
| 6. ఉత్తర మీమాంస | బాదరాయణ |

*) గృహ సూత్రాలు :- వీటి సంఖ్య 16.

తల్లి గర్భంలో నుండి మరణించేంత వరకు మొత్తం 16 సంస్కారాలు నిర్వహించు కోవాలి. గృహ సూత్రాలలో ముఖ్యమైనది ఉపనయనం. ఉపనయనం నిర్వహించు కున్న వ్యక్తిని ద్విజ అని పిలుస్తారు.

*) పురాణాలు :- చక్రవర్తుల వంశావలిని గురించి వివరిస్తూ వారి పరిపాలనా కాలాన్ని వివరించును. పురాణాల సంఖ్య 18.

→ అత్యంత ప్రాచీన పురాణం - వాయు పురాణం

→ పురాణాలలో ముఖ్యమైనవి - విష్ణు పురాణం, మత్స్య పురాణం, బ్రహ్మాండ పురాణం, గరుడ పురాణం.

*) ఇతిహాసాలు :- రామాయణ, మహాభారతాలను ఇతిహాసాలు అంటారు. రామాయణాన్ని సంస్కృతంలో రచించినది వాల్మీకి. దీనిలోని భాగాలను కాండాలు అంటారు.

→ మహాభారతాన్ని సంస్కృతంలో రచించినది. వేదవ్యాసుడు.

→ దీని తొలి పేరు జయసంహిత. మహాభారతానికి మరో పేర్లు పంచమ వేదం, శత సహస్ర సంహిత.

→ మహాభారతంలోని భీష్మ పర్వంలో భగవద్గీత కలదు. దీనిని ఆంగ్లంలోకి తర్జుమా చేసినది. జాన్ విల్కిన్స్, అనిబిసెంట్

## ఆర్యుల జన్మస్థలం – వివిధ సిద్ధాంతాలు.

1) సప్త సింధూ ప్రాంతం :- ఈ సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన వారు A.C దాస్ సంపూర్ణానంద.
2) ఆర్కిటిక్ ప్రాంతం :- బాల గంగాధర తిలక్
3) టిబెట్ :- దయానంద సరస్వతి
4) జర్మనీ :- పెంకా
5) యురేషియా :- మాక్స్ ముల్లర్

→ ఆర్యులు యురేషియా ప్రాంతం నుండి లేదా హంగేరి నుండి భారతదేశానికి వచ్చారని వివరించే శాసనం బోగజ్ కోయ్ శాసనం (టర్కీ). ఈ శాసనం వేయించిన సంవత్సరం క్రీ.పూ 1350.

## తొలివేద నాగరికత కాలం (లేదా) ఋగ్వేద కాలం (క్రీ.పూ 1500-1000)

→ తొలివేద కాలం నాటి ప్రజల ప్రధాన వృత్తి పశుపోషణ. వీరు గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తూ తెగలు తెగలుగా కలిసి ఉండేవారు.

→ గోవులు ఈ కాలం నాటి ప్రధాన ఆర్థిక వనరు.

→ గోవులు నిలిపి ఉంచే ప్రదేశాన్ని గోత్రం

→ అతిథిని గోఘ్న అంటారు.

→ కూతురుని దుహిత అంటారు.

→ ఋగ్వేదంలో సతిని గురించిన ప్రస్తావన ఉన్నప్పటికీ సతీసహగమనం అమలులో

→ ఈ యుగంలో బాల్య వివాహాలు లేవు.

→ స్త్రీ పరిపూర్ణ స్వేచ్ఛను అనుభవిస్తూ వేదాన్ని నేర్చుకునేది.

→ ఋగ్వేదంలో ప్రస్తావించబడిన వేదజ్ఞానం గల స్త్రీలు

1) విశ్వా
2) అపల
3) స్వయం వర
4) గోష
5) లోపముద్ర.

→ తెగను సంరక్షించడానికి తమలోని ఒకరిని నాయకుడిగా ఎన్నుకునేవారు.

→ తెగ నాయకుడిని రాజన్ అని వ్యవహరించేవారు.

→ రాజన్‌కు పరిపాలనలో సహాకరించేవారు పురోహితుడు, సేనాపతి, భాగదూగ వ్రజపతి.

→ భాగదూగ పన్నులను వసూలు చేయువాడు.

→ వ్రజపతి పశ్చిక బయళ్ళను సంరక్షించేవాడు.

→ ఈ యుగంనాటి ప్రజలు రాజన్‌కు స్వచ్ఛందంగా చెల్లించే పన్నులు బలి, భాగ

*→ బలి ధన రూపంలో చెల్లించేది, భాగ ధాన్యరూపంలో చెల్లించేది.

→ తొలివేద యుగంలో జర్గిన గొప్ప యుద్ధం దశరాజ యుద్ధం.

→ దశరాజ యుద్ధం భరత, పురు తెగలకు మధ్య జరిగింది.

→ భరత తెగకు నాయకుడు సుధాముడు, పురు తెగకు నాయకుడు పురుపుత్స.

→ సుధాముడు విశ్వామిత్రుడిని తొలగించి వశిష్టుడిని తమ పురోహితునిగా నియమిం

→ విశ్వామిత్రుడు పురు తెగలో చేరి భరత తెగకు వ్యతిరేకంగా సన్నాహాలు చేసాడు.

→ దశరాజ యుద్ధం జరిగిన ప్రదేశం రావి నది తీరం (లేదా) పరూష్ణి నది తీరం.

→ దశరాజయుద్ధాన్ని గురించి ఋగ్వేదంలోని 7వ మండలంలోని 3 శ్లోకాలు వివరిస్తాయి.

→ ఈ యుద్ధ విజేత భరత తెగ.

→ భరత, పురు తెగలు కలిసి ఆవిర్భవించిన నూతన తెగ - కురు.

## మలివేద నాగరికతా కాలం (క్రీ.పూ 1000 - 600 వరకు)

మలివేద యుగం నాటి ప్రజల ప్రధాన వృత్తి వ్యవసాయం, పశుపోషణ.

ఈ యుగంలో ఇనుమును ఎక్కువగా ఉపయోగించేవారు. ఈ యుగంలో ఇనుము కి గల పేరు (శ్యామ అనగా లోహం) కృష్ణ శ్యామ

→ ఈ యుగంలో వర్ణవ్యవస్థ బలపడింది.

→ అనులోమ, ప్రతిలోమ వివాహాలు ప్రారంభమయ్యాయి.

→ ఆశ్రమ ధర్మాలు ప్రారంభమయ్యాయి.

→ ఆశ్రమ ధర్మాలు (4) 1) బ్రహ్మచర్యం 2) గృహస్థం 3) వానప్రస్థం 4) సన్యాసం

* → ఆశ్రమ ధర్మాలను వివరించిన ఉపనిషత్తులు జబలోపనిషత్, ఛాందోగ్యపనిషత్

→ ఈ యుగంలో రాజన్ వ్యవస్థ బలపడి స్పష్టమైన రాజకీయ వ్యవస్థ ఏర్పడింది.

→ భాగ, బలి అను పన్నులు కచ్చితం అయ్యాయి.

→ ఇంద్రుడు, అగ్ని వాయువు అను దేవతలు తమ ప్రాముఖ్యతను కోల్పోయారు.

→ ఈ యుగంలో త్రిమూర్తులకు ప్రాధాన్యత పెరిగింది.

బ్రహ్మ — సృష్టించే వాడు

విష్ణువు — రక్షించే వాడు

శివుడు — చెడును నాశనం చేయువాడు. రోగాలను తగ్గించేవాడు.

→ శివునికి (లేదా) రుద్రునికి గ్రీకు దేవత అయిన అపోలోతో పోల్చుతారు.

→ ఈ యుగంలో నగరాలు ప్రారంభమయ్యాయి. అవి - కాంపిల్య, కౌశాంబి హస్తినాపుర, హస్తినాపుర.

→ ఈ యుగం చివరిలో అష్టవివాహ వ్యవస్థ ప్రారంభం అయినది.

1) బ్రహ్మ వివాహం :- ఇది ఆదర్శవంతమైన వివాహం.

2) దైవ వివాహం :- బ్రాహ్మణునికి కూతురుని దక్షిణగా ఇచ్చి జరిపించే వివాహం.

3) అర్ష వివాహం :- వధువు అనుమతిలో కొనుక్కోవడం.

4) ప్రజాపత్య వివాహం :- ఎలాంటి ఆర్థిక **లావా**దేవీలు లేని వివాహం.

5) గాంధర్వ వివాహం :- ప్రేమ వివాహం

6) అసుర వివాహం :- వధువుకు ఇష్టం లేకపోయిన బలవంతంగా డబ్బులు ఇచ్చి కొనుక్కోవడం.

7) రాక్షస వివాహం :- వధువు అనుమతితో పారిపోయి వివాహమాడడం.

8) పైశాచిక వివాహం :- వధువుకు స్పృహలో లేనప్పుడు వివాహం.

*) క్రీ.పూ. 6 వ శతాబ్దం :-

→ ఈ యుగానికి గల మరో పేర్లు 1) షోడశ మహాజనపదాల యుగం
 2) జైన, బౌద్ధ మతాల యుగం 3) రెండవ పట్టణీకరణ యుగం.

→ బ్రాహ్మణ ఆధిక్యతను తట్టుకోలేని క్షత్రియ కుటుంబాలు ఈ యుగంలో నూతన మతాలను ప్రారంభించాయి.

→ యజ్ఞ యాగాదులను, కర్మకాండలను నిరసించిన కులాలు ఈ యుగంలో నూతన మతాల పట్ల ఆకర్షితులయ్యాయి.

*) జైన మతం :- జైన అను పదం జిన అను పదం నుండి ఆవిర్భవించింది.

→ జిన అనగా - విజేత అని అర్థం.

→ జైన మతాన్ని విజేతల మతం అని కూడా అంటారు.

→ జైనమత ప్రబోధకులను తీర్థంకరులు అంటారు.

→ తీర్థంకరుడు అనగా జీవన స్రవంతిని దాటడానికి వంతెనను నిర్మించువారు. మోక్షానికి మార్గాన్ని చూపేవారు.

→ తీర్థంకరుల సంఖ్య 24. మొదట తీర్థంకరుడు వృషభ నాథుడు / ఆదినాథుడు.

→ ఇతని గుర్తు ఎద్దు లేదా వృషభం.

→ రెండవ తీర్థంకరుడు అజిత నాథుడు. ఇతని గుర్తు ఏనుగు

→ 23 వ తీర్థంకరుడు పార్శ్వనాథుడు. ఇతని గుర్తు పాము.

→ 24 వ తీర్థంకరుడు వర్ధమాన మహావీరుడు. ఇతని గుర్తు సింహం.

→ 22 వ తీర్థంకరుడి వరకు చారిత్రక పురుషులు కాదు.

→ వృషభ నాథుని యొక్క బోధనలు, అజితనాథుని యొక్క బోధనలు ఋగ్వేదంలో కనిపిస్తాయి. వృషభ నాథుని కుమారుడు గోమటేశ్వరుడు (or) బాహుబలి

→ గోమటేశ్వరుడు 4 దశలను దాటి 5వ దశను అందుకోలేక పోయాడు. గోమటేశ్వరుని విగ్రహం శ్రావణబెళగోళలో కలదు. (కర్ణాటక). దీన్ని నిర్మించిన వారు చాముండ రాయులు (గాంగ చక్రవర్తి). దీని ఎత్తు 563 అడుగులు.

## పార్శ్వ నాథుడు :-

→ ఇతని తల్లి దండ్రులు వామల , అశ్వసేన

→ ఇతని శిష్యులను నిర్గ్రంథులు అని అంటారు. అనగా ప్రాపంచిక సుఖాలను వదిలినవారు. ఇతను బోధించిన సూత్రాలు.

1) అహింస 2) అసత్య 3) అపరిగ్రహ (దొంగతనాలు చేయకుండా ఉండడం)

4) ఆస్తేయ ( ఆస్తి సమకూర్చుకోకుండటం)

## వర్ధమాన మహా వీరుడు :-

→ ఇతని వంశం జ్ఞాత్రిక

→ జన్మించిన సం॥ క్రీ.పూ. 540. ప్రదేశం "కుందా"

→ తల్లి దండ్రులు త్రిశాల, సిద్ధార్థుడు

→ భార్య యశోద, కుమార్తె ప్రియదర్శిని

→ అల్లుడు జామాలి (వర్ధమానుని మొదటి శిష్యుడు)

→ 30 సం॥ ల వయసులో తల్లిదండ్రులు మరణించడం వల్ల సన్యాసం

→ 12 సం॥ కఠోర తపస్సు చేసి జ్ఞానాన్ని పొందాడు.

→ జ్ఞానం పొందిన ప్రదేశం జృంభిక అనే గ్రామం (ఋజుపాలిక నది ఒడ్డున)

→ పార్శ్వ నాథుని 4 సిద్ధాంతాలకు ఇతను జత చేసిన అంశం — బ్రహ్మచర్యం.

→ జ్ఞానం పొందిన అనంతరం ఇతన్ని జ్ఞాన పుత్ర, జిన, కేవలి, మహావీర అని పిలిచారు.

→ ఇతను మరణించిన ప్రదేశం పావపురి.

→ మల్ల అను రాజ్యంలో శక్తి పాలుని స్వగృహంలో మరణించాడు.

→ మరణించిన సంవత్సరం క్రీ.పూ. 468 (72 సం॥ వయసులో)

→ జైన మత పవిత్ర గ్రంథాలను అంగాలు అని అంటారు.

→ అంగాల సంఖ్య ప్రారంభంలో 14 , ప్రస్తుతం 12

→ జైన మతంలోని శాఖలు శ్వేతాంబరులు , దిగంబరులు

→ శ్వేతాంబరులకు నాయకుడు — స్థూల బద్రుడు

దిగంబరులకు నాయకుడు — బద్ర బాహుడు

→ శ్వేతాంబరులు పార్శ్వనాథుని పూజిస్తారు.

→ దిగంబరులు వర్ధమానుని పూజిస్తారు.

→ జైన మత సిద్ధాంతాలను త్రిరత్నాలు అని అంటారు.

→ 1) సమ్యక్ క్రియ 2) సమ్యక్ జ్ఞానం 3) సమ్యక్ విశ్వాసం.

10-07-2013

## జైనమత సమావేశాలు లేదా పరిషత్తులు

→ మొదటి సమావేశం నిర్వహించబడిన ప్రదేశం — పాటలీపుత్రం.

→ I సమావేశానికి అధ్యక్షుడు స్థూలభద్రుడు

→ ఈ సమావేశంలో జైన గ్రంథాలైన 14 అంగాలు రచించబడ్డాయి.

→ రెండవ జైన సమావేశం నిర్వహించబడిన ప్రదేశం — వల్లభి

→ రెండవ జైన సమావేశానికి అధ్యక్షుడు దేవర్షి క్షమశ్రమణ

→ ఈ సమావేశంలో 14 అంగాలు 12 కు కుదించబడ్డాయి.

→ ఆంధ్రదేశంలోని ప్రముఖ జైన మతాచార్యుడు కొండకుందాచార్యుడు. ఇతడు అనంతపురం జిల్లాలోని గుంతకల్లుకు సమీపంలోని కొనకండ్ల నివాసి.

→ ఇతను రచించిన గొప్ప గ్రంథం — సమయసారం.

→ ఆంధ్రదేశంలో జైన మతాన్ని అభివృద్ధి చేసిన మౌర్య చక్రవర్తి — సంప్రతి

→ సంప్రతిని "జైన అశోకుడు" అని పిలుస్తారు.

→ ప్రముఖ జైన మత ప్రదేశాలు మౌంట్ అబూ (రాజస్థాన్) శ్రావణ బెళగోళ (కర్ణాటక) బోధన్ (A.P), రామతీర్థం (విజయనగరం) పిఠాపురం, ఆర్యవోలు, తాటిపాక (E.G) దానవులపాడు, సిద్దవట్టం, నందలూరు (కడప), వాకాడు (నెల్లూరు)

## బౌద్ధ మతం :-

→ స్థాపకుడు - గౌతమ బుద్ధుడు.

→ బుద్ధుని అసలు పేరు సిద్దార్థుడు, వంశం - శాక్య

→ తల్లి దండ్రులు మహామాయాదేవి, శుద్ధోధనుడు

→ శుద్ధోదనుడు పరిపాలించే నగరం - కపిల వస్తు

→ సిద్దార్థుడు జన్మించిన సంవత్సరం క్రీ.పూ 563 (రోజు వైశాఖ శుద్ధ పౌర్ణమి)
ప్రదేశం లుంబిని వనం (నేపాల్)

→ సిద్దార్థుని పెంచిన మహిళ మహాప్రజాపతి గౌతమి

→ సిద్దార్థుని సవతి సోదరుడు దేవదత్తుడు.

→ సిద్దార్థుని భార్య యశోదర, కుమారుడు రాహులుడు

→ అంగరక్షకుడు చెన్న, గుర్రం పేరు కంటకి

→ ఇతను నాలుగు దృశ్యాలను చూసిన ప్రదేశం కపిలవస్తు. అవి వరుసగా
వృద్ధుడు, రోగి, శవం, సన్యాసి

→ సిద్దార్థుడు ఇంటిని వదిలిన సంఘటన మహాభినిష్క్రమణం

→ సిద్దార్థుని తొలి గురువు రుద్రక, అలరకలామ.

→ ఈ గురువుల వద్ద ఇతను నేర్చుకున్న తత్వం - సాంఖ్య తత్వం.

→ సిద్దార్థునికి క్షీర అన్నం ఇచ్చి బ్రతికించిన మహిళ - సుజాత.

→ ధ్యానానికి ముందు సిద్దార్థుడు స్నానమాచరించిన నది - నిరంజన్

→ బోధి వృక్షం గల గ్రామం - ఉరువేల (గయ)

→ సిద్దార్థుని ధ్యానం భగ్నం చేయడానికి ప్రయత్నించిన దేవకన్య - మార

→ సిద్దార్థుడు ధ్యానం చేసిన రోజులు - 49

→ జ్ఞానోదయం అయిన రోజు - వైశాఖ శుద్ధ పౌర్ణమి.

→ జ్ఞానోదయం అయిన తర్వాత సిద్దార్థునికి గల పేర్లు బుద్ధుడు, శాక్యముని
- తథాగతుడు

→ తొలి ఉపదేశం ఇచ్చిన ప్రదేశం - సారనాథ్‌లోని జింకల వనం

→ తొలి ఉపదేశాన్ని విన్న వ్యక్తులు ఐదుగురు.

1) కొండా 2) బప్ప 3) అస్సగి 4) మహానామా 5) బదియ

→ తొలి ఉపదేశానికి గల పేరు – ధర్మచక్ర పరివర్తనం

→ బుద్ధుని బోధనలకు గల పేరు – ఆర్యసత్యాలు

1) ప్రపంచ దుఃఖమయం

దుఃఖానికి గల కారణాలు కోరికలు

కోరికలను అంతం చేస్తే దుఃఖం అంతం అవుతుంది.

కోరికల అంతానికి గల మార్గం అష్టాంగ మార్గం.

→ బుద్ధుడు ఎక్కువగా బోధించిన ప్రదేశం – శ్రావస్తి.

→ బుద్ధుని ప్రియ శిష్యుడు – ఆనందుడు

→ బుద్ధుని బోధనల వల్ల వేశ్యవృత్తిని మాని బౌద్ధమతాన్ని స్వీకరించిన మహిళ – ఆమ్రపాలి

→ బౌద్ధ మతాన్ని స్వీకరించిన దొంగ – అంగుళీమాల

→ మంగలి – ఉపాలి.

→ బౌద్ధమతాన్ని స్వీకరించిన తొలి మహిళ – గౌతమి ప్రజాపతి.

→ బౌద్ధమతాన్ని స్వీకరించిన మహిళా సన్యాసిని – ఆమ్రపాలి.

→ బుద్ధుని బోధనల వల్ల కోసల, శ్రావస్తి దేశాల మధ్య నదీ వివాదం పరిష్కారమైంది.

→ బుద్ధుడు పాళీ, ప్రాకృత భాషలలో ఎక్కువగా బోధించేవాడు.

→ బుద్ధుడు మరణించిన ప్రదేశం – కుషినగరం సంవత్సరం క్రీ.పూ 483

80 సం,ల వయసులో మరణించిన రోజు వైశాఖ శుద్ధ పౌర్ణమి.

→ మరణానికి ముందు చుండ అను వ్యక్తి గృహంలో సూకర మద్దన అను ఆహారాన్ని తీసుకున్నారు.

* బుద్ధుని పంచ కళ్యాణాలు – గుర్తులు

1) జననం – తామర పుష్పం

2) మహాభినిష్క్రమణం – గుర్రం

3) జ్ఞానం – బోధి వృక్షం

4) ధర్మచక్ర పరివర్తనం – 8 ఆకులు గల ధర్మచక్రం

5) మరణం – స్తూపం.

→ భారతదేశంలోని తొలి స్థూపం - పిప్రావాహన (U.P)

→ India లోని పెద్ద స్థూపం - సాంచి (భోపాల్ Near) మధ్యప్రదేశ్)

→ దక్షిణ భారతదేశంలోని పెద్ద స్థూపం - నేలకొండపల్లి (ఖమ్మం జిల్లా)

→ ప్రపంచంలోనే పెద్ద స్థూపం - బోరోబదూర్ (జావా)

→ A.P లోని ధాతుగర్భ స్థూపం - భట్టిప్రోలు

→ బౌద్ధ మతస్థుల ప్రార్థనా మందిరాలు - చైత్యం (ఇది గుర్రపునాడ ఆకారంలో ఉండును)

→ భారతదేశంలో ప్రముఖ చైత్య ప్రదేశం - కార్లే

→ బౌద్ధ మతస్థులు విశ్రాంతి తీసుకునే ప్రదేశం - ఆరామాలు

→ భారత్‌లో అతి పెద్ద ఆరామం - జున్నార్ (మహారాష్ట్ర) (Near నాసిక్)

→ బుద్ధుడిని ఆసియా జ్యోతి అని అభివర్ణించిన వారు - ఎడ్విన్ ఆర్నాల్డ్

→ ప్రపంచజ్యోతి అని అన్నది - రైస్ డేవిడ్

భౌద్ధమత సమావేశాలు :-

| నెం | ప్రదేశం | చక్రవర్తి | సం॥ | అధ్యక్షుడు | ముఖ్యాంశాలు |
|---|---|---|---|---|---|
| 1) | రాజగృహం | అజాతశత్రువు | క్రీ.పూ 483 | మహాకాశ్యపుడు | 1) వినయ సుత్త పిటికలు లిఖించబడ్డాయి. 2) వినయ పిటిక బౌద్ధమత నియమావళిని వివరించు దీనిని రచించిన వాడు ఉపాలి. 3) సుత్త పిటిక బుద్ధుని బోధనలను వివరించును. 4) సుత్త పిటికను లిఖించినది ఆనందుడు. |
| 2) | వైశాలి | కాల అశోకుడు | క్రీ.పూ 383 | శబాకామి | 1) బౌద్ధమతంలో మొదటసారిగా చీలిక ఏర్పడింది. ఈ సమావేశంలో ఏర్పడిన శాఖలు 1) థేరవాదులు(లేదా) స్థవిర వాదులు 2) మహా సాంఘికులు థేరవాదులను మార్పులు అంగీకరించని వారని అంటారు. మహాసాంఘికులను మార్పుని అంగీకరించే వారని థేరవాదులు పాళీ, ప్రాకృత భాషలలోనే బోధిస్తారు మహా సాంఘికులు పాళీ, ప్రాకృత భాషలతో పాటు సంస్కృతంలో కూడా బోధిస్తారు. |
| 3) | పాటలీపుత్రం | అశోకుడు | క్రీ.పూ. 255 | మొగలిపుత్త తిస్స | 1) థేరవాదులను, మహాసాంఘికులను అశోకుడు కలిపాడు. 2) అభిధమ్మ అను పిటిక సంకలనం చేయించబడింది. 3) బౌద్ధమతాన్ని విశ్వవ్యాప్తం చేయాలని నిర్ణయించబడింది. 4) బౌద్ధ మత ప్రచారం కోసం ధర్మమహామాత్రులు అనుశా-ను అశోకుడు ఏర్పాటు చేసాడు. |
| 4) | కాశ్మీర్ (లేదా) కుందనవనం | కనిష్కుడు | క్రీ.శ 1 శతాబ్దం | వసుబంధుడు (లేదా) వసుమిత్రుడు ఉపాధ్యక్షుడు అశ్వఘోషుడు | 1) బౌద్ధ మతం హీనయానం, మహాయానంగా విడిపోయింది 2) హీనయానులు బుద్ధుడిని గురువుగా భావిస్తారు. మహాయనులు బుద్ధుడిని భగవత్స్వరూపుడిగా భావిస్తారు. |

→ బౌద్ధమతంలోని మూడవ శాఖ వజ్రయానం.

→ వజ్రయాన శాఖను గొప్పగా అభిమానించిన వంశం పాలవంశం

→ వజ్రయాన శాఖ మంత్రోచ్ఛారణకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తుంది.

→ వజ్రయానం ప్రస్తుతం అమలులో వున్న దేశం – టిబెట్

→ వజ్రయానంలో భవిష్యత్ బుద్ధుని పేరు మైత్రేయ

→ మైత్రేయుని భార్య – తార

→ బౌద్ధ మతంలోని స్త్రీ భిక్షువుల వల్ల ఈ మతం ప్రారంభమైంది పతనం.
ఓ ఆనందా బౌద్ధమతంలోకి స్త్రీలను చేర్చుకోనట్లయితే ఈ మతం మరొక వెయ్యి సంవత్సరాలు మనగలిగి వుండేదని

→ లలిత కళలకు అధినేత అయిన బుద్ధుని పేరు – పద్మ పాణి

→ జ్ఞానానికి అధినేత అయిన బుద్ధుని పేరు – మంజూశ్రీ

→ నాట్య భంగిమలో ఉన్న బుద్ధుని పేరు — అమితాబ

→ ధ్యాన ముద్రలో ఉన్న బుద్ధుని పేరు — అవలోకితేశ్వర
పై పేర్లు అజంతా చిత్రకళలో కనిపించును.

*) ఆజీవక మతం :-

→ స్థాపకుడు – మాకలి గోసల పుత్ర.

→ ఇతను వర్ధమానునికి – గౌతమునికి సమకాలికుడు, వర్ధమానుని స్నేహితుడు

k→ ఆజీవక మతస్థులు నిర్ణయవాదాన్ని, కర్మ (or) తలరాత ను విశ్వసిస్తారు.

→ ఈ మతాన్ని పాటించిన మౌర్య చక్రవర్తి – బిందుసారుడు.

*) భౌతిక వాదం లేదా చార్వాక సిద్ధాంతం (or) లోకాయుత వాదం :-

→ స్థాపకుడు – అజిత కేశాంబళి. వీరు భౌతిక వాదాన్ని (or) నాస్తిక వాదాన్ని విశ్వసిస్తారు. పంచేంద్రియాలతో చూడలేని, తాకలేని వస్తువులను విశ్వసించరు.

*) షోడశ మహాజన పదాలు :- క్రీ.పూ 6 వ శతాబ్దంలో ఆవిర్భవించిన మహాజన పదాల సంఖ్య 16. షోడశ మహాజనపదాలను వివరించిన మొట్టమొదటి గ్రంథం — అంగుత్తర నికయ.

| జనపదం | రాజధాని |
|---|---|
| అంగ | — చంపా |
| అస్మక | — పోతనపురం (or) బోధన్ (నిజామాబాద్ జిల్లా) |
| అవంతి | — ఉజ్జయిని |
| చేధి | — శుక్తిమతి |
| గాంధార | — తక్షశిల |
| కురు | — హస్తినాపురం. (ఢిల్లీ) |
| కాశీ | — వారణాసి |
| కాంభోజ | — రాజపురం. |
| కోసల | — శ్రావస్తి |
| మల్ల | — పావపురి , కుశీనగరం. |
| మగధ | — రాజగృహం (or) గిరివ్రజపురం (తొలి రాజధాని); పాటలీపుత్రం (2nd) |
| మత్స్య | — విరాటనగరం |
| పాంచాల | — కాంపిల్య |
| సూరసేన | — మధుర |
| వజ్జి | — వైశాలి |
| వత్సల | — కౌశాంబి |

*→ 10 మహాజనపదాలు గంగ పరివాహక ప్రాంతంలో ఆవిర్భవించాయి.

*→ షోడశజనపదాలలో గణ రాజ్యాలు — మల్ల , వజ్జి

→ దక్షిణ భారతదేశంలోని ఏకైక జనపదం — అస్మక

*→ గోదావరి నదీతీర ప్రాంతంలో ఆవిర్భవించిన ఏకైక జనపదం — అస్మక

→ మహాజనపదాలలో శక్తివంతమైనది — మగధ

→ మగధ జనపదాన్ని పురాణకాలంలో పాలించిన గొప్ప చక్రవర్తి – జరాసంధుడు.

→ చారిత్రకంగా మగధను పాలించిన రాజవంశాలు 1) హర్యాంక 2) శిశునాగ 3) నంద

*) హర్యాంక వంశం :- స్థాపకుడు – బింబిసారుడు

→ ఇతను వైవాహిక స్నేహసంబంధాల ద్వారా రాజ్యాన్ని శక్తివంతం చేసాడు.

→ కోసల మహాదేవిని వివాహం ఆడి కాశీని కట్నంగా పొందాడు.

→ ఇతని ఆస్థాన వైద్యుడు – జీవకుడు.

→ తన సమకాలీన చక్రవర్తి అయిన చండప్రద్యోత మహాసేనుని కామెర్ల వ్యాధిని జీవకున్ని పంపి నయం చేయించాడు.

→ ఇతను గౌతమబుద్ధునికి సమకాలికుడు.

→ ఇతని కుమారుడైన అజాతశత్రువు ఇతనిని హతమార్చి రాజ్యానికి వచ్చాడు.

*) అజాత శత్రువు :- భారతదేశ చరిత్రలో మొదటి పితృహంతకుడు.

→ ఇతను నిర్మించిన నగరం – పాటలీపుత్రం.

→ పాటలీపుత్రం గంగా–శోన అను నదుల మధ్య కలదు.

→ ఆమ్రపాలి అను నర్తకిని ప్రేమించాడు.

→ బౌద్ధ సన్యాసినిగా మారిన ఆమ్రపాలి రచించిన గ్రంథం – థేరిగాథ

*) ఉదయనుడు :- పాటలీపుత్ర నగరాన్ని సర్వాంగసుందరంగా, శక్తివంతంగా తీర్చిదిద్ది

→ రాజధానిని రాజగృహం నుండి పాటలీపుత్రానికి మార్చాడు.

→ హర్యాంక వంశాన్ని పితృహంతక వంశం అని అంటారు.

* శిశునాగ వంశం :- స్థాపకుడు శైశునాగుడు.

→ ఈ వంశంలో గొప్ప చక్రవర్తి కాలఅశోకుడు.

→ ఈ వంశం మగధను 50 సం॥ పాలించింది.

* నంద వంశం :- స్థాపకుడు మహాపద్మనందుడు. ఇతను శూద్రకులం వాడు. అస్మకను ఆక్రమించాడు.

→ దక్షిణ భారతదేశంపై దండెత్తిన మొదటి మగధ చక్రవర్తి. ఇతను జైనమతాభిమాని

→ నందవంశంలో మొత్తం పరిపాలకుల సంఖ్య 9. చివరి వాడు ధననందుడు.

→ ఇతన్ని ఓడించి చంద్రగుప్త మౌర్యుడు మౌర్య సామ్రాజ్యాన్ని స్థాపించాడు.

*) **భారతదేశంపై విదేశీ - దండయాత్రలు :-**

→ భారతదేశంపై దండెత్తిన మొదటి విదేశీయులు - పర్షియన్లు (or) పారశీ

→ భారతదేశంపై దండెత్తిన మొట్టమొదటి విదేశీయుడు - మొదటి సైరస్ ది గ్రేట్.

→ సైరస్ ది గ్రేట్ పర్షియాలో 'అకామినిడ్' వంశాన్ని స్థాపించాడు.

→ అకామినిడ్ వంశానికి చెందిన మొదటి డెరియస్ ది గ్రేట్ భారతదేశంలోని సింధూ రాష్ట్రాన్ని ఆక్రమించాడు.

*) **గ్రీకుల దండయాత్రలు :-**

**అలెగ్జాండర్** :- ఇతని తండ్రి ఫిలిప్, గురువు అరిస్టాటిల్

→ ఇతని రాజ్యం మాసిడోనియా.

→ అలెగ్జాండర్‌తో పోరాడకుండానే తన సామ్రాజ్యాన్ని గ్రీకులకు అప్పగించిన తక్షశిల పాలకుడు — అంభి

* భారతదేశపు మొట్టమొదటి రాజద్రోహి — అంభి.

→ అలెగ్జాండర్‌తో పోరాడి ఓడిన జీలం పాలకుడు - పురుషోత్తముడు (or) పోరస్

→ పోరస్ అలెగ్జాండర్‌కు మధ్య జరిగిన యుద్ధం - జీలం నది యుద్ధం.

→ జీలం యుద్ధానికి మరొక పేరు - హైడాస్పస్ యుద్ధం.

→ జీలం యుద్ధం జరిగిన సం - క్రీ.పూ 326 మార్చి నెల.

→ అలెగ్జాండర్ పురుషోత్తముని ధైర్యానికి మెచ్చుకొని అతని స్వతంత్రుడిగా ప్రకటించాడు.

→ అలెగ్జాండర్ మరణించిన ప్రదేశం - బాబిలోనియా (or) బాగ్దాద్

→ మరణించిన సం. క్రీ.పూ 323

→ ఇతని మరణానంతరం గ్రీకు రాజ్యాన్ని అలెగ్జాండర్ సైనికాధికారులు పంచుకున్నారు.

* గ్రీకుల దండయాత్ర ఫలితంగా వారి శిల్పకళ భారత్‌లోకి ప్రవేశించింది.

# మౌర్య సామ్రాజ్యం (క్రీ.పూ 321 – క్రీ.పూ 184 వరకు)

→ మౌర్య సామ్రాజ్య స్థాపకుడు – చంద్రగుప్త మౌర్యుడు.

→ చివరి నందరాజు ధననందుడిని కౌటిల్యుని సహాయంతో ఓడించి మౌర్య సామ్రాజ్యాన్ని స్థాపించాడు. ఇతని పరిపాలనా కాలం క్రీ.పూ.321 – క్రీ.పూ 297

→ చంద్రగుప్త మౌర్యుని ప్రధాన మంత్రి కౌటిల్యుడు.

→ కౌటిల్యునికి గల ఇతర పేర్లు

1) విష్ణు గుప్తుడు (అసలు పేరు)

2) చాణక్యుడు

→ కౌటిల్యుడు రచించిన గ్రంథం – అర్థశాస్త్రం

*→ అర్థశాస్త్రం పరిపాలనా, రాజనీతి సిద్ధాంతాలు వివరించే గొప్ప గ్రంథం

→ ఈ గ్రంథంలో 15 అధికరణాలు, 180 ప్రకరణాలు కలవు.

→ ఈ గ్రంథాన్ని వెలుగులోకి తెచ్చిన వాడు – ఆచార్య శ్యామశాస్త్రి

*→ కౌటిల్యుడిని ( ఇండియన్ మాకియవెల్లి అని పిలుస్తారు.

→ అర్థశాస్త్రంపై రచించబడిన వ్యాఖ్యాన గ్రంథం ప్రతిపాద పంచిక.
ఈ గ్రంథాన్ని రచించినవాడు – భట్టస్వామి.

→ క్రీ.పూ 305లో అలెగ్జాండర్ సేనాని అయిన సెల్యూకస్ నికేటర్‌కి, చంద్రగుప్త మౌర్యునికి యుద్ధం జరిగింది. ఈ యుద్ధంలో చంద్రగుప్త మౌర్యుడు విజేత.

→ సెల్యూకస్ నికేటర్ కుమార్తె హెలీనాను చంద్రగుప్త మౌర్యుడు వివాహం ఆడాడు. ప్రతిగా 500 ఏనుగులను సెల్యూకస్‌కి ఇచ్చాడు.

→ సెల్యూకస్ నికేటర్ రాయబారిగా చంద్రగుప్తుని రాజ్యంలోకి ప్రవేశించిన గ్రీకు రాయబారి – మెగస్తనీస్ (ఇతను రచించిన గ్రంథం – ఇండికా)

→ ఇండికా:- (గ్రీకు భాషలో రచింపబడింది) ఈ గ్రంథం ప్రకారం భారత్‌లో కులాల సంఖ్య (7). భారతదేశంలో బానిసత్వ వ్యవస్థ లేదు. వడ్డీ వ్యవస్థ లేదు. దొంగతనాలు, కరువు కాటకాలు లేవు. భారతీయులు గొప్ప ఆతిథ్యం ఇచ్చేవారు. ఈ గ్రంథం మౌర్యుల పరిపాలనను, ప్రత్యేకంగా నగరపరిపాలనను వివరించును.

→ ఈ గ్రంథంలో మౌర్యుల కాలం నాటి సైనిక విధానం, సైనిక పరిపాలన వివరించాయి.

→ చంద్రగుప్త మౌర్యుని కాలంలో గుజరాత్ తీవ్ర కరువు కాటకాలు సంభవించాయి.

*→ చంద్రగుప్త మౌర్యుడు గుజరాత్‌లో త్రవ్వించిన తటాకం- సుదర్శన తటాకం.

*→ సుదర్శన తటాకం గురించి వివరించే శాసనం- జునాఘడ్ (or) గిర్నార్ శాసనం.

→ ఈ శాసనాన్ని వేయించిన వాడు — రుద్రదాముడు

→ జునాఘడ్ శాసనం మొట్టమొదటి సంస్కృత శాసనం.

→ సుదర్శన తటాకం సువర్ణ రేఖ, పలాసిని నదుల మధ్య కలదు.

→ చంద్రగుప్తుని కాలంలో సుదర్శన తటాకాన్ని త్రవ్వించిన గుజరాత్ గవర్నర్
—వైశ్య పుష్య గుప్తుడు

→ అశోకుని కాలంలో సుదర్శన తటాకానికి మరమ్మత్తు చేయించబడింది.

*→ చంద్రగుప్తుడు, అశోకుని పేరు కనిపించే శాసనం - జునాఘడ్ శాసనం.

→ చంద్రగుప్తునికి జైనమతం ఇప్పించిన జైనమతాచార్యుడు - భద్రబాహుడు

→ చంద్రగుప్త మౌర్యుడు జైన మతాన్ని స్వీకరించినట్లు, రాజ్యాన్ని పరిత్యజించినట్లు దక్షిణ భారతానికి వెళ్ళినట్లు వివరించే గ్రంథం పరిశిష్ట పర్వం. ఈ గ్రంథ రచయిత హేమచంద్రుడు

→ చంద్రగుప్త మౌర్యుడు శ్రావణ బెళగోల వద్ద సల్లేఖన వ్రతాన్ని పాటించి మరణించాడు. దక్షిణ భారతదేశంలో మరణించిన ఏకైక చక్రవర్తి ఇతనే.

→ చంద్రగుప్తుడు కులహీనుడిగా, వేశ్యకు పుట్టినవాడుగా వివరించే గ్రంథం ముద్రారాక్షసం (దీని రచయిత- విశాఖ దత్తుడు)

→ చంద్రగుప్తుని తల్లి మురా పేరుపై ఈ సామ్రాజ్యానికి ఆ పేరు వచ్చిందని చరిత్రకారుల అభిప్రాయం. గ్రీకులు గుప్తున్ని సాండ్రకోటస్ అని పిలిచారు.

*) బిందుసారుడు :- (క్రీ.పూ 297 — క్రీ.పూ 272 వరకు)

→ ఇతను చంద్రగుప్త మౌర్యుడి కుమారుడు. ఇతని బిరుదు అమిత్రఘాతి.
ఇతనిని గ్రీకులు అమిట్రకేటస్ అని అభివర్ణించారు.

→ ఇతను ఆజీవక మతాన్ని ఆచరించాడు.

→ ఇతని సమకాలికుడైన గ్రీకు చక్రవర్తి ఆంటియోకస్ సిడాన్స్

→ ఆంటియోకస్ సిడాన్స్‌కు మద్యాన్ని, అత్తిపండ్లను, తత్వవేత్తలను తన దేశానికి పంపించమని బిందుసారుడు లేఖలు రాసాడు.

→ ఇతని కాలంలో ఇతని కుమారుడైన అశోకుడు ఉజ్జయిని ప్రాంతానికి గవర్నర్‌గా ఉంటూ తక్షశిల తిరుగుబాటుని అణిచివేశాడు.

→ అశోకుడు తక్షశిలలో ఉండగా ప్రేమించి వివాహమాడిన రాణి – – విదిష్ట మహాదేవి.

4) అశోకుడు :-

→ క్రీ.పూ. 268 – 232

→ ఇతను బిందుసారుని కుమారుడు

→ సింహాసనం కోసం 4 సం॥ వారసత్వ యుద్ధాలను చేసి సొంత సోదరులను హత్య మార్చి సింహాసనానికి వచ్చాడు

→ అశోకుని చేతిలో హతమార్చబడని అతని సోదరుడు – మొగలి పుత్ర తిస్స.

→ అశోకుడు చేసిన ఏకైక యుద్ధం – కళింగ యుద్ధం.

→ కళింగ యుద్ధం జరిగిన సం, – క్రీ.పూ 261

→ కళింగ యుద్ధం జరిగిన ప్రదేశం – ధౌళి (ఒరిస్సా)

→ కళింగ యుద్ధాన్ని గురించి సమాచారం ఇచ్చే ఏకైక ఆధారం అశోకుని 13 వ పెద్ద రాతి శిలా శాసనం.

→ కళింగ యుద్ధానంతరం యుద్ధాలకు స్వస్తి పలికి ధర్మమార్గాన్ని అనుసరించాడు.

*→ ఉపగుప్తుడు అను బౌద్ధ మతాచార్యుని ప్రోత్సాహంతో అశోకుడు బౌద్ధమతాన్ని స్వీకరించాడు.

→ అశోకుడు తన ధర్మాన్ని, బౌద్ధ ధర్మాన్ని శాసనాల రూపంలో ప్రచారం చేసాడు

*→ అశోకుడు బౌద్ధమతంపై విశ్వాసం ఉంచినట్లు, ఈ మతాన్ని స్వీకరించినట్లు వివరించే శాసనం – భబ్రూ శాసనం.

→ అశోకుని శాసనాలలో ఉపయోగించిన భాష – పాళీ, ప్రాకృతం.

→ అశోకుని శాసనాలలో ఉపయోగించిన లిపి – బ్రాహ్మి, ఖరోష్ఠి, అరామిక్

*→ 1837 లో బ్రాహ్మి లిపిని కనుగొన్నవాడు – జేమ్స్ ప్రిన్సెప్

→ ఖరోష్ఠి లిపిని కనుగొన్నవాడు – నోరిస్

→ అశోకుని శాసనాలను ఆంగ్లంలో ప్రచురించిన సంస్థ – ఏసియాటిక్ సొసైటీ ఆఫ్ బెంగాల్

→ వాయవ్య ప్రాంతాలలోని శాసనాలలో అశోకుడు ఉపయోగించిన లిపి, భాష – అరామిక్, గ్రీకు.

→ అశోకుని శిలా శాసనాలు A.P లో లభించిన ప్రాంతాలు – ఎర్రగుడి, రాజులమందగిరి (కర్నూల్ జిల్లా గుత్తిదగ్గర)

→ ఎర్రగుడి శిలాశాసనంలో బ్రాహ్మి లిపి స్పర్పలేఖన లిఖి పద్ధతిలో లిఖించబడింది.

→ ఎర్రగుడి ప్రాంతాన్ని మౌర్యుల కాలంలో సువర్ణగిరి అని పిలిచేవారు.

→ అశోకుడు 14 పెద్దరాతి శిలాశాసనాలను,
7 స్తంభపు శాసనాలను,
6 చిన్నరాతి శిలా శాసనాలను వేయించాడు.

→ 2 వ పెద్ద రాతి శిలాశాసనంలో దేశంలోని అంత్య రాజ్యాలను గురించి (సరిహద్దు రాజ్యాలు) వివరించాడు. ఈ శాసనంలో ఆంధ్రుల ప్రస్తావన గురించి ఉంది.

→ అశోకుని శాసనాలలో సుదీర్ఘమైనది – 13 వ పెద్దరాతి శిలాశాసనం.

→ ఈ శాసనంలో ధర్మ భేరిని గురించి, విదేశీ సరిహద్దు రాజ్యాలను గురించి వివరించాడు.

→ శాసనాల ప్రకారం అశోకుని బిరుదు – "దేవానాం ప్రియ ప్రియదర్శి లాజా మగధే"
– దేవానాం ప్రియ ప్రియదర్శిని

→ అశోక అను పేరును వివరించే శాసనాలు – మస్కి, నిత్తూరు, గుజ్జర, ఉడెంగోళం
– జునాఘడ్.

→ రుమిందై శాసనంలో అశోకుడు లుంబిని వనాన్ని సందర్శించినట్లు, ఈ ప్రాంతపు ప్రజలపై భాగ, బలి అను పన్నులు మినహాయించినట్లు తెలుస్తుంది.

→ బారాబర్ శాసనం ప్రకారం అశోకుడు మతసహనాన్ని పాటించునట్లు తెలియును.

→ లౌర్యనందన్‌ఘర్ అను స్తంభపు శాసనంపై కనిపించే జంతువు – సింహం

→ రాంపూర్వా అను స్తంభపు శాసనంపై కన్పించే జంతువు – ఎద్దు

→ రుమిందై అను స్తంభపు శాసనంపై కన్పించే జంతువు – గుర్రం.

→ అశోకుని సారనాథ్ స్తంభపు శాసనాన్ని భారత ప్రభుత్వం తన రాజముద్రగా స్వీకరించింది. బౌద్ధ మతాన్ని విశ్వవ్యాప్తం చేయడం కోసం తన కుమారుడు కుమార్తె అయిన మహేంద్ర, సంఘమిత్రలను శ్రీలంకకు

→ సోన, ఉత్తరలను సువర్ణ భూమికి పంపించాడు

→ కల్హణుడు రాజ తరంగిణి ప్రకారం అశోకుడు నిర్మించిన నగరం – శ్రీ నగరం.

→ బోధి వృక్షాన్ని నాశనం చేయడానికి ప్రయత్నించిన అశోకుని భార్య తిస్సరక్షిత

→ శాసనాల ప్రకారం అశోకుని భార్య – కారువాకి

→ గ్రంథాల ప్రకారం అశోకుని పట్టపు రాణి – విదిష్ట మహాదేవి.

→ అశోకుడు తన చివరి పరిపాలనా కాలంలో రాజ్యాన్ని తూర్పు-పడమరలుగా విభజించాడు. (వారసత్వ యుద్ధాలు రాకుండా ఉండడం కోసం)

→ పశ్చిమ ప్రాంతాన్ని పాలించిన వాడు – కునాల

→ తూర్పు ప్రాంతాన్ని పాలించిన వాడు – దశరథ

*→ అశోకుని అనంతరం మౌర్య సామ్రాజ్యాన్ని ఏకం చేసి గొప్పగా పాలించిన వాడు – సంప్రతి.

→ సంప్రతి కునాల కుమారుడు.

*→ సంప్రతి జైన మతాభిమాని

→ సంప్రతికి జైనమతం ఇప్పించిన జైన మతాచార్యుడు – సుహస్తిన్

→ సంప్రతి జైన మతస్థుల కోసం విశ్రాంతి గృహాలను నిర్మించి విశేష సేవ చేశాడు.

*→ సంప్రతిని జైన అశోకుడు అని పిలుస్తారు.

→ సంప్రతి అనంతరం మౌర్య సామ్రాజ్యం బలహీన పడింది.

→ చిట్ట చివరి మౌర్య చక్రవర్తి – బృహద్రథుడు.

→ ఇతని సర్వసైన్యాధి నేత అయిన పుష్యమిత్ర శుంగుడు హతమార్చి శుంగ వంశాన్ని స్థాపించాడు.

*→ మౌర్యుల అనంతరం పాటలీపుత్రాన్ని పరిపాలించిన వంశం – శుంగ వంశం.

## మౌర్యుల పరిపాలన విధానం :-

→ మౌర్యుల పాలనకు ముఖ్య ఆధారాలు 1) అర్థశాస్త్రం 2) ఇండికా 3) శాసనాలు

→ మౌర్యులు తమ రాజ్యాన్ని వివిధ ప్రదేశాలుగా విభజించి వాటికి రాజధానులు ఏర్పాటు చేసి రాజకుటుంబీకులను గవర్నర్లుగా నియమించారు.

→ ఉత్తరా పథంకు రాజధాని – తక్షశిల

→ దక్షిణా పథం – సువర్ణగిరి

→ కళింగా పథం – తోసాలి (లేదా) ధౌలి

→ అవంతి పథం – ఉజ్జయిని

→ పరిపాలనా సౌలభ్యం కోసం తమ రాజ్యాన్ని జనపదాలుగా, జనపదాలను ప్రదేశాలుగా, ప్రదేశాలను ఆహారాలుగా, ఆహారాలను గ్రామాలుగా విభజించారు.

→ మౌర్యుల పరిపాలనలో గొప్ప విషయం – నగర పాలన (లేదా)

→ మౌర్యుల నగరపాలనను గురించి స్పష్టమైన సమాచారం ఇచ్చే గ్రంథం –

*→ భారతదేశ చరిత్రలో మొట్టమొదట సారిగా స్థానికపాలనను ఏర్పాటు చేసిన రాజవంశం – మౌర్యులు

→ నగరపాలనాధి నేత పేరు – నగర వ్యవహారిక

→ నగరపాలనను పర్యవేక్షించడానికి 30 మంది సభ్యులతో కూడిన ఒక ఉత్తేజ సంఘం ఏర్పాటు అయ్యింది. ఈ సంఘం 6 ఉపసంఘాలుగా ఏర్పడేవి.

→ నగరంలోని విదేశీయుల సౌకర్యాలను పర్యవేక్షించటం, నగరంలోని జనాభాను గణించటం వీరి ప్రధాన విధులు.

*→ తొలి విదేశాంగ శాఖను ఏర్పాటు చేసిన వారు – మౌర్యులు

*→ జనాభాను గణించిన తొలి రాజవంశీకులు – మౌర్యులు

→ మౌర్యుల కాలంనాటి సైనిక పరిపాలనను వివరించిన గ్రంథం – ఇండికా

→ మౌర్యుల కాలంలో న్యాయ నిర్ధారణ దివ్యత్వ పరీక్షల ఆధారంగా జరిగేవి.

→ మౌర్యుల కాలం నాటి సివిల్ న్యాయస్థానాలు – ధర్మస్థీయ

క్రిమినల్ న్యాయ స్థానాలు – కంటక శోధన

→ మౌర్యులు తొలి కాలంలో శిక్షలను కఠినంగా విధించేవారు.

→ అశోకుని కాలం నుండి శిక్షల కాఠిన్యం తగ్గింది.

→ అశోక ది డిక్లైనస్ ఆఫ్ ది మౌర్యాన్ ఎంపైర్ అను గ్రంథ రచయిత
(Ashoka the Declaince of the empaire) — రొమిల్లా థాపర్

*) సంగమ యుగం :-

- సంగమం అనగా కవి పండిత పరిషత్
- తమిళ కవులందరు పాండ్యుల రాజధాని మధురైలో సమావేశమయ్యే
- తమిళ సాహిత్యాన్ని అభివృద్ధి పరచడం కోసం మధురైలో 3 సంగమ సమావేశా-లు నిర్వహించబడ్డాయి.
- మొదట సంగమ సమావేశానికి అధ్యక్షుడు - అగస్త్య మహాముని.
- ఈ సమావేశానికి దేవతలు హాజరయ్యారని
- 2 వ సంగమ సమావేశానికి అంగస్త్య మహాముని యొక్క 12 మంది శిష్యులు ప్రముఖ పాత్రను వహించారు.

*→ దక్షిణ భారత దేశాన్ని ఆర్యీకరించిన వాడు — అగస్త్య మహాముని

→ 3 వ సంగమ సమావేశానికి అధ్యక్షుడు — నకీరార

- సంగమ యుగంలో తమిళ సాహిత్యం, వ్యాకరణం గొప్పగా అభివృద్ధి చెందాయి.

*) సంగమ యుగంలో రచించిన గ్రంథాలు :-

1) శిలప్పాధికారం :- రచయిత ఇలంగో అడిగళ్
2) మణిమేఖలై : సిత్తలై సత్తనార
3) జీవక చింతామణి — తిరుత్తక దేవర
4) తిరుక్కురళ్ :- తిరువళ్ళువర
5) తోల్కాపియం — తోల్కాపియర్

పై గ్రంథాలతో పాటు పదినెన్ మేల్కనక్కు, పదినెన్ కీల్కనక్కు ఎత్తుతొగై, పత్తు పత్తు అను గ్రంథాలు లభించబడ్డాయి.

→ తిరుక్కురళ్ అను గ్రంథాన్ని తమిళ వేదం

- శిలప్పాధికారం అను గ్రంథంలో కన్నగి అను పతివ్రతా శిరోమణిని గురించి వివరించబడింది.
- కన్నగి విగ్రహాన్ని తయారు చేయించిన వాడు - సెంగుత్తవాన్.
- మణి అను నాట్య కళాకారిణి గురించి వివరించిన గ్రంథం - మణిమేఖలై.
- సంగమ యుగంలో రచింపబడిన వైద్యశాస్త్ర గ్రంథం - జీవక చింతామణి.
- పాండ్య - చేర - చోళ అను రాజ్యాలను సంగమ రాజ్యాలను అని అంటారు.
- ఈ రాజ్యాలకు గల మరో పేరు - తమిళకం.

| రాజ్యం | రాజధాని | గుర్తు | గొప్ప చక్రవర్తి | పరిపాలించిన ప్రాంతం. |
| --- | --- | --- | --- | --- |
| 1) పాండ్య | మధురై (or) తేన్ మధురై | కరి | నెడుంజెళియన్ | దక్షిణ తమిళనాడు ప్రాంతం. |
| 2) చేర | వంజి / కరూర్ / ఉరైయూర్ | విల్లు / బాణం | సెంగుత్తవాన్ | కేరళ |
| 3) చోళ | పుహార్ / కావేరి / ఉరైయూర్ | పులి | ఎలార మొదటి వాడు గొప్పచక్రవర్తి కరికాలచోళుడు | దక్షిణ ఆంధ్రప్రదేశ్ ఉత్తర తమిళనాడు ప్రాంతాలు. |

→ సంగమ రాజ్యాలను ప్రస్తావించిన తొలి విదేశీ గ్రంథం - ఇండికా (మెగస్తనీస్)

→ సంగమ రాజ్యాలను ప్రస్తావించిన అశోకుని శిలాశాసనం 2వ పెద్దరాతి శిలాశాసనం.

*) ఇండో - గ్రీకులు :

- భారతదేశంలోని వాయవ్య ప్రాంతాలను పరిపాలించిన చక్రవర్తులలో గొప్ప
  - వారు - ఇండో గ్రీకులు
- ఇండో గ్రీకులలో ముఖ్యమైన వాడు - మినాండర్.
- మినాండర్, డెమిట్రియస్ యొక్క సేనాని
- డెమిట్రియస్ భారత వాయవ్య భూభాగంపై దండయాత్ర చేసి సింధూ ప్రాంతాన్ని ఆక్రమించి మినాండర్‌ను తన ప్రతినిధిగా నియమించాడు.
- మినాండర్ స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకొని ప్రత్యేక ఇండోగ్రీకు రాజ్యాన్ని స్థాపించాడు.

*→ మినాండర్ రాజధాని - సకల (ప్రస్తుతం పాకిస్తాన్‌లోని సియాల్‌కోట్)
- మినాండర్‌ను భారత బౌద్ధ మత గ్రంథాలు మిళిందుడు అని వ్యవహరించాయి.
- ఇతని ఆస్థానంలోని గొప్ప బౌద్ధ మత పండితుడు - నాగసేనుడు.
- మినాండర్‌కు, నాగసేనునికి మధ్య జరిగిన బౌద్ధమత చర్చల వల్ల రచించబడిన గ్రంథం - మిళింద పన్హా
- మిళింద పన్హా అను గ్రంథం పాళీ భాషలో రచించిన హీనయాన గ్రంథం.
- మినాండర్ కాలంలో ప్రారంభమైన శిల్పకళ - గాంధార శిల్పకళ.
- ఈ శిల్పకళ కనిష్కుని పరిపాలనా కాలంలో అత్యున్నత దశను అందుకుంది.
- గాంధారా (లేదా) తక్షశిల అను ప్రాంతంలో ఈ శిల్ప కళ అభివృద్ధి చెందింది.

*→ గాంధార శిల్పకళ ముఖ్య లక్షణం - వస్త్రాల ముడతలు, ఉంగరాల జుట్టు, సహజత్వం.

→ భారత దేశ చరిత్రలో మొట్ట మొదట సారిగా బంగారు నాణేలను వేయించిన వారు - ఇండో గ్రీకులు.

- ఇండోగ్రీకుల కన్నా ముందుగల నాణేలను P.M.C (Punch Marked Coins) అనే వారు. (విద్ధాంతక నాణేలు)

*) <u>కుషాణులు</u>

- వీరు యూచీ అనే జాతికి చెందినవారు.
- కుషాణ సామ్రాజ్య స్థాపకుడు – కుజుల కాడ ఫైసిస్ (or)
- రెండవ చక్రవర్తి వేమకాడ ఫైసిస్ (or) II వ కాడ ఫైసిస్
- ఇతను శైవ మతాభిమానిగా మారి మహేశ్వర అను బిరుదును
- కుషాణులలో 3 వ చక్రవర్తి కనిష్కుడు (క్రీ.శ 78 – 102 వరకు)
- ఇతని రాజధానులు 1) పురుషపురం (పెషావర్) 2) మధుర (U.P)
- ఇతని బిరుదులు – దేవపుత్ర, సీజర్, రెండవ అశోకుడు
- క్రీ.శ 78 లో ఇతను స్థాపించిన నూతన శకం – శకయుగం
- ఈ యుగాన్ని ప్రస్తుతం భారత ప్రభుత్వం తన అధికారిక క్యాలెండర్‌గా తీసుకుంది.
- ఇతను చైనా పై దాడి చేసి పాన్-చౌ అను వ్యక్తి చేతిలో ఓడిపోయాడు.
- పాటలీపుత్రంపై దండెత్తి అశ్వఘోషుడిని పురుషపురానికి తరలించాడు.
- అశ్వఘోషుడు రచించిన సంస్కృత గ్రంథాలు బుద్ధచరితం,
  సౌందర నందనం, శారిపుత్ర ప్రకరణం, వజ్రసూచి
- కనిష్కుడు నాల్గవ బౌద్ధ మత సమావేశాన్ని కుందనవనంలో నిర్వహించాడు.
  ఈ సమావేశానికి అధ్యక్షుడైన వసుమిత్రుడు రచించిన గ్రంథం మహావిభాషశాస్త్రం
- కనిష్కుడు మహాయాన బౌద్ధమతాన్ని గొప్పగా
- మహాయాన బౌద్ధ మతాన్ని విదేశాలలో వ్యాప్తి చేసాడు.

*→ కనిష్కుని ఆస్థాన ఆయుర్వేద రచయిత – చరకుడు
- చరకుడు రచించిన గ్రంథం – చరక సంహిత.

*) శుంగ వంశం :-

- స్థాపకుడు - పుష్యమిత్ర శుంగుడు
- ఈ సామ్రాజ్యం స్థాపించబడిన సంవత్సరం క్రీ.పూ. 184
  చివరి మౌర్య చక్రవర్తి అయిన బృహద్రథుని హతమార్చి పుష్యమిత్రుడు
  ఈ వంశాన్ని స్థాపించాడు.
- ఇతను అశ్వమేధ యాగాన్ని నిర్వహించాడు.
- తన రాజధానిని పాటలీపుత్రం నుండి విదిశ (మధ్యప్రదేశ్)కు మార్చాడు
- ఇతని కాలంలో బ్రాహ్మణ మతం అభివృద్ధి చెందింది.
- ఇతని కుమారుడు అగ్నిమిత్రుడు
- కాళిదాసు రచించిన మాళవికాగ్ని మిత్రం అను నాటకంలో అగ్నిమిత్రుడు
  కథానాయకుడు.
- ఇతని కాలంలో శుంగ సామ్రాజ్యం విస్తరించింది.
- అగ్నిమిత్రుని కుమారుడు - కాశీపుత్ర భాగభద్రుడు.
- కాశీపుత్ర భాగభద్రుని కాలంలో భారత్‌ని సందర్శించిన గ్రీక్ రాయబారి
  - హెలియోడోరస్

*→ హెలియోడోరస్ వేయించిన శాసనం - బేసానగర్ శాసనం.

- ఈ శాసనంలో హెలియోడోరస్ భాగవత మతాన్ని పాటించడం తనను
  పరమ భాగవతా అని వివరించుకోవడం జరిగింది.
- భాగవత మతంలో కృష్ణునికి సంబంధించిన 5 కుటుంబ సభ్యులను
  ప్రధానంగా పూజిస్తారు.

1) వాసుదేవ కృష్ణ
2) బలరామ
3) సంకర్షణ
4) ప్రద్యుమ్న
5) అనిరుధ

*→ పాణిని రచించిన అష్టాధ్యాయి అను గ్రంథం ప్రకారం శుంగవంశీయులు భరద్వాజ గోత్రానికి చెందిన వారు.

— శుంగ వంశాన్ని అంతం చేసిన వంశం — కణ్వ వంశం.

* కణ్వ వంశం : స్థాపకుడు — వాసుదేవ కణ్వ.

— ఇతను రాజధానిని విదిశ నుండి పాటలీపుత్రానికి మార్చాడు.

— ఈ వంశాన్ని ఆంధ్ర శాతవాహనులు అంతం చేసారు.

*) గుప్త సామ్రాజ్యం :-

→ గుప్త వంశ స్థాపకుడు — శ్రీ గుప్తుడు

→ గుప్తుడు వైశ్యకులానికి చెందిన వారని చరిత్రకారుల విశ్వాసం

→ శ్రీగుప్తుడు మృగశిఖావనం వద్ద ఒక బౌద్ధ విహారాన్ని నిర్మించినట్లు ఇత్సింగ్ వివరించాడు.

→ గుప్తుల వంశంలో రెండవ పాలకుడు — ఘటోత్కచ గుప్తుడు.

*) మొదటి చంద్రగుప్తుడు (క్రీ.శ 320-335)

→ గుప్త వంశంలో మొట్టమొదటి గొప్ప చక్రవర్తి

*→ ఇతని పట్టాభిషేకాన్ని గురించి వివరించే గ్రంథం — కౌముది మహోత్సవం ఈ గ్రంథ రచయిత — వజ్జికుడు

→ మొదటి చంద్రగుప్తుడు లిచ్ఛావీ రాకుమార్తె అయిన కుమారదేవిని వివాహమాడాడు.

→ వివాహ సంబంధాల ద్వారా గుప్త రాజ్యాన్ని శక్తివంతం చేసాడు.

→ క్రీ.శ. 320 Feb 26 న గుప్త శకాన్ని ప్రారంభించారు.

→ ఇతని కాలంలో హైందవ మతం అభివృద్ధి చెందింది.

→ తన కుమారుడైన సముద్ర గుప్తుడిని తదుపరి చక్రవర్తిగా ప్రకటించాడు.

*) సముద్ర గుప్తుడు.

→ గుప్త చక్రవర్తుల్లో కెల్లా గొప్పవాడు.

→ ఇతని గొప్పతనాన్ని గురించి వివరించే శాసనాలు

1) అలహాబాద్ శాసనం

2) ఎరాన్ శాసనం

→ అలహాబాద్ శాసనాన్ని ఇతని యుద్ధ మంత్రి (లేదా) సంధి విగ్రహ మంత్రి హరిసేనుడు కావ్య శైలిలో లిఖించాడు. ~~ఈ~~ శాసనం ప్రకారం సముద్ర గుప్తుడు జయించిన రాజ్యాలు

1) ఆర్యావర్త రాజ్యాలు – 8

2) ప్రత్యాంత రాజ్యాలు – 5

3) గణ రాజ్యాలు – 9

4) ఆటవిక రాజ్యాలు – 18

5) దక్షిణ భారత దేశ రాజ్యాలు – 12

→ సముద్ర గుప్తునిచే ఓడించబడిన ప్రముఖ దక్షిణ భారత్ చక్రవర్తులు

1) కంచి – విష్ణుగోపుడు

2) స్వామిదత్తుడు – పిఠాపురం

3) హస్తి వర్మ – వేంగి

→ సముద్ర గుప్తుడు దక్షిణ భారత రాజ్యాలపై అనుసరించిన విధానం "గ్రహణ – అనుగ్రహణ – మోక్ష"

→ పై విజయాల వల్ల అశ్వమేధ యాగాన్ని నిర్వహించాడు.

→ గుర్రం ముద్రతో నాణాలను వేయించాడు.

→ వీణ వాయిస్తున్నట్లు నాణాలను వేయించాడు.

→ నాణేల ప్రకారం ఇతని బిరుదులు

1) కవి రాజ

2) అశ్వమేధ యోగి

→ నాణేల ప్రకారం ఇతని అసలు పేరు — ఖచ

*→ సముద్ర గుప్తుడిని ఇండియన్ నెపోలియన్ అని కీర్తించిన చరిత్ర కారుడు — V.A స్మిత్

→ శ్రీలంక చక్రవర్తి అయిన మహామేఘ వర్మడు సముద్రగుప్తుని అనుమతితో గయ వద్ద ఒక బౌద్ధ ఆరామాన్ని నిర్మించాడు.

*→ ఈ ఆరామానికి సముద్రగుప్తుడు ఒక గ్రామాన్ని దానం చేస్తూ గయదాన శాసనాన్ని వేయించాడు

*→ సముద్ర గుప్తుడు ప్రపంచ విజేత అని వివరించే శాసనం – ఎరాన్ శాసనం.

*) <u>రామ గుప్తుడు</u> :-

→ సముద్ర గుప్తుని అనంతరం అతని పెద్ద కుమారుడు రామగుప్తుడు గుప్త సింహాసనాన్ని అధిష్ఠించాడు.

→ ఇతనిని II – చంద్రగుప్తుడు హతమార్చి గుప్త సామ్రాజ్యాన్ని ఆక్రమించాడు.

*) <u>రెండవ చంద్రగుప్త విక్రమాదిత్యుడు</u> :- (క్రీ.శ 380 – 414)

→ ఇతని బిరుదులు — శకారి, విక్రమాదిత్య

→ రామ గుప్తుడిని హతమార్చడం అతని భార్య ధృవాదేవిని వివాహమాడడం మొ॥న విషయాల గురించి వివరించే గ్రంథం

→ ఈ గ్రంథ రచయిత — విశాఖ దత్తుడు

→ నాగ వంశానికి చెందిన కుబేరనాగను వివాహం ఆడాడు.

*→ ఉజ్జయిని రెండవ రాజధానిగా ప్రకటించాడు.

→ తన కుమార్తె ప్రభావతీ గుప్తను వాకాటక చక్రవర్తి రుద్రసేనునికి ఇచ్చి వివాహం చేసాడు.

రుద్రసేనుడు మరణించగా వాకాటక రాజ్యాన్ని ప్రభావతీ గుప్త పాలించింది.

→ గుప్తుల కాలంలో మహిళా పరిపాలకురాలు — ప్రభావతీ గుప్త

→ ఇమె వేయించిన శాసనం — పూణా తామ్ర శాసనం

→ ఈ శాసనంలో గుప్తుల కాలం నాటి భూమి సర్వే వివరాలు

→ II-చంద్రగుప్తుని కాలంలో గుప్త రాజ్యాన్ని సందర్శించిన చైనా బౌద్ధమత యాత్రికుడు — ఫాహియాన్

→ ఫాహియాన్ రచించిన గ్రంథం — ఫో-కూ-వో-కి

→ ఫో-కూ-వో-కి అనగా ది హిస్టరీ ఆఫ్ సదరన్ కింగ్‌డమ్స్

→ ఫాహియాన్ 15 సం॥ల పాటు భారతదేశంలో పర్యటించాడు.

→ గుప్తుల కాలం నాటి సామాజిక స్థితిగతులు ఇతని రచనల వల్ల తెలిసాయి.

→ పంచములను లేదా చండాలులను లేదా అంటరాని వారులను వివరించిన తొలి విదేశీ రచయిత —

→ II-చంద్రగుప్తుని కాలంలో నవరత్నాలు అని పిలువబడిన 9 మంది గొప్ప కవులు కలరు. వీరిలో గొప్పవాడు — కాళిదాసు

→ కాళిదాసు బిరుదు — ఇండియన్ షేక్స్పియర్.

→ కాళిదాసు రచించిన నాటకాలు — కావ్యాలు

| నాటకాలు | కావ్యాలు |
|---|---|
| 1) అభిజ్ఞాన శాకుంతలం | 1) మేఘ సందేశం |
| 2) విక్రమోర్వశీయం | 2) కుమార సంభవం |
| 3) మాళవికాగ్నిమిత్రం | 3) ఋతు సంహారం |
| | 4) రఘు వంశం. |

*→ కాళిదాసు రచనలలో అసంపూర్తిగా మిగిలిన రచన — రఘువంశం

→ ఆర్యభట్టుడు రచించిన గ్రంథాలు.

1) సూర్య సిద్ధాంతక (ఖగోళ శాస్త్ర గ్రంథం)

2) ఆర్యభట్టీయం (గణిత శాస్త్ర గ్రంథం)

→ ఆర్యభట్టుడు భూమికి, సూర్యునికి గల దూరాన్ని, భూమికి చంద్రునికి మధ్య గల దూరాన్ని, భూవ్యాసార్థాన్ని తన ఊహాశక్తితో తెలిపాడు.

→ దశాంశ మానాన్ని, π విలువను కనుగొన్నాడు

→ గుప్తుల కాలం నాటి ఖగోళ జ్యోతిష్య రచయిత – బ్రహ్మగుప్తుడు

→ ఇతడు రచించిన గ్రంథాలు 1) బృహస్పతి సిద్ధాంత
2) ఖండ – ఖండ్య – ఖండ్యక

→ బ్రహ్మగుప్తుడిని ఇండియన్ న్యూటన్ అని అంటారు.

→ కామాంధకుడు రచించిన గ్రంథం – నీతిసారం.

→ నీతిసారంను "గుప్తుల అర్థశాస్త్రం" అని అంటారు.

→ పలకప్య రచించిన గ్రంథం – హస్త్యాయుర్వేదం.

*→ ఈ గ్రంథం పశువైద్య శాస్త్రంలో రచింపబడిన మొట్టమొదటి గ్రంథం.

→ II వ చంద్రగుప్త విక్రమాదిత్యుడు గుప్తయుగంలో మొట్టమొదట సారిగా వెండి నాణేలను వేయించాడు.

*) <u>కుమార గుప్తుడు</u> :-

→ ఇతను నలంద విశ్వవిద్యాలయాన్ని స్థాపించాడు.

→ ఈ విశ్వవిద్యాలయం మహాయాన బౌద్ధమత విశ్వవిద్యాలయం

→ ఈ విశ్వవిద్యాలయ అభివృద్ధికి హర్షవర్ధనుడు 100 గ్రామాలను

→ ఈ విద్యాలయం భౌతిక, ఖగోళ, జోతిష్య, వైద్య మొ॥న శాస్త్రాలను ప్రపంచానికి అందించింది.

→ హుయాన్ త్సాంగ్, ఇత్సింగ్ ఈ విశ్వవిద్యాలయంలో సంస్కృతాన్ని అభ్యసించారు.

→ ఈ విశ్వవిద్యాలయంలో 15000 మంది విద్యార్థులు, 1500 మంది ఆచార్యులు 3 గ్రంథాలయాలు ఉన్నట్లు హుయాన్‌త్సాంగ్, ఇత్సింగ్ రచనల వల్ల తెలుస్తాయి.

→ ఈ విశ్వ విద్యాలయంలోని గ్రంథాలయాలు —

1) రత్నధరి 2) రత్నరంజిక 3) రత్నసాగరి.

*→ ఈ విశ్వవిద్యాలయాన్ని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ఆఫ్ ఇండియా అనిపిలుస్తారు.

→ ఈ విశ్వవిద్యాలయానికి కుల అమాత్యులుగా విధులు నిర్వహించిన వారు.

ధర్మపాలుడు, శీలభద్ర, ధర్మకీర్తి.

→ కుతుబుద్దీన్ ఐబక్ సేనాని అయిన భక్తియార్ ఖిల్జీ ఈ విశ్వవిద్యాలయాన్ని సర్వనాశనం చేసాడు.

*→ SAARC సభ్యదేశాలు ఈ విశ్వవిద్యాలయాన్ని పునఃప్రారంభించాలని నిర్ణయించింది.

*→ ఈ విద్యాలయానికి ఇటీవల ఆచార్య అమర్త్యసేన్ ఛాన్సలర్‌గా నియమించబడ్డారు.

→ కుమార గుప్తుని కాలంలో హూణుల దండయాత్రలు ప్రారంభమయ్యాయి.

→ హూణులలోని తెల్లహూణ తెగ భారతదేశంపైకి దండెత్తింది.

→ తెల్ల హూణుల నాయకుడు — తోరమానుడు.

→ కుమార గుప్తుడు సింహాన్ని, ఖడ్గమృగాన్ని చంపుతున్నట్లు రాగి నాణేలను వేయించాడు.

→ నాణేలపై గల కుమార గుప్తుడు బిరుదు 'వ్యాఘ్ర బలపరాక్రమాంక'

*) భాను గుప్తుడు :-

→ ఇతను వేయించిన శాసనం — ఎరాన్

*→ ఎరాన్ శాసనం సతీసహగమనాన్ని గురించి వివరించే మొట్టమొదటి శాసనం.

→ ఇతని కాలంలో హూణుల దండయాత్రలు గుప్త సామ్రాజ్యంపై ఎకువగా జర్గాయి.

*→ చిట్ట చివరి గుప్త పాలకుడు — విష్ణు గుప్తుడు.

*→ గుప్త సామ్రాజ్యం పతనం కావడానికి ప్రధాన కారణం. హూణుల దండయాత్రలు.

## గుప్తుల కాలం నాటి సాహిత్య సాంకేతిక ప్రగతి

→ గుప్తుల యుగంలో లోహశాస్త్ర పరిజ్ఞానం అత్యున్నత దశను

→ 2వ చంద్రగుప్త విక్రమాదిత్యుడు వేయించిన ఇనుప స్తంభశాసనం

- మెహరౌలి ఇనుప స్తంభ శాసనం.

→ ఈ శాసనం నేటికి త్రుప్పు పట్టని శాసనం

→ ఈ శాసనాన్ని ఉజ్జయిని నుండి ఢిల్లీలోని మెహరౌలికి తరలించిన ఢిల్లీసుల్తాన్

ఫిరోజ్ షా తుగ్లక్

→ ఈ శాసనం కుతుబ్ మినార్ అను చారిత్రక కట్టడం ప్రక్కన కలదు.

→ గుప్తుల కాలంలో సుల్తాన్‌గంజ్ అను ప్రదేశం వద్ద 7½ అడుగుల కంచు

బుద్ధ విగ్రహం

→ చిదంబరంలోని కంచునటరాజస్వామి విగ్రహం గుప్తులకాలం

→ గుప్తుల కాలంలో దేవాలయ శిల్పకళ గొప్ప ప్రగతిని సాధించింది.

→ గుప్తుల కాలం నాటి దేవాలయాలు-శిల్పకళ

1) దశావతార దేవాలయం – దియోఘర్ (మధ్యప్రదేశ్, సాగర్ జిల్లా)

2) పార్వతి దేవాలయం – నాచనకుతార (మధ్యప్రదేశ్, సాగర్ జిల్లా)

3) విష్ణు, వరాహస్వామి దేవాలయం – ఎరాన్ (మధ్యప్రదేశ్)

4) తిగవ దేవాలయం – తిగవ (జబల్‌పూర్ దగ్గర)

→5) గుప్తుల కాలంలో విష్ణువు దశావతారాలకు దేవాలయాలను నిర్మించే

సాంప్రదాయం ప్రారంభం అయ్యింది.

→ గుప్తుల చిత్రకళ కనిపించే ప్రదేశం – అజంతా

→ గుప్తుల కాలం నాటి గొప్ప శస్త్రచికిత్స నిపుణుడు – శుశ్రుతుడు

→ ఇతను రచించిన గ్రంథం – శుశ్రుత సంహిత

→ ఇతను ప్లాస్టిక్ సర్జరీని నిర్వహించాడు.

*→ గుప్తుల కాలంనాటి సామాజిక స్థితిగతులను, శూద్రుల పరిస్థితులను వివరించిన

గ్రంథం – మృచ్ఛకటికం. (రచయిత శూద్రకుడు)

→ ఈ గ్రంథంలో చారుదత్త అను షూద్రుడు వసంతసేన అను నాట్య కళాకారిణిని వివాహం ఆడడం, సమాజంలో వీరు ఎదుర్కొన్న పరిస్థితులను ఈ గ్రంథం వివరించింది.

*→ సంస్కృత భాషలో రచించిన మొట్టమొదటి నిఘంటువు

అమరకోశం —(రచయిత అమరసింహుడు)

→ సంస్కృతంలో రచించిన మొట్టమొదటి పూర్తి నాటకం

స్వప్న వాసవదత్త (రచయిత — భాసన)

→ మితాక్షరి అను గ్రంథం యజ్ఞవల్క స్మృతిపై రచింపబడిన వ్యాఖ్యానగ్రంథం.

→ ఈ గ్రంథ రచయిత విజ్ఞానేశ్వరుడు

నవరత్నాలు

1) కాళిదాస
2) అమరసింహ
3) శంకూ
4) వరూరుచి
5) ధన్వంతరి
6) ఘటకూర్పుడు
7) క్షపణికుడు
8) బేతాళభట్టు
9) ఆర్యభట్టు

గుప్త అనంతర యుగం :-

→ గుప్త అనంతర యుగంలో రాజకీయ అనైక్యత ఏర్పడి ఉత్తర దక్షిణ భారత దేశాలలో చిన్న చిన్న రాజ్యాలు ప్రారంభం అయ్యాయి.

→ స్థానేశ్వరం రాజధానిగా పరిపాలించిన వంశం — పుష్యభూతి వంశం.

→ కనౌజ్ రాజధానిగా పరిపాలించిన వంశం — మౌఖరి వంశం.

- ప్రాక్ జ్యోతిష్య పురం రాజధానిగా పరిపాలించిన వంశం - వర్మ వంశం.
- ప్రాగ్ జ్యోతిష్య పురాన్ని ప్రస్తుతం గౌహతి అని పిలుస్తున్నారు.
- బెంగాల్ ప్రాంతాన్ని పరిపాలించిన వంశం - గౌడ వంశం
- బాదామి రాజధానిగా పరిపాలించిన వంశం - పశ్చిమ చాళుక్య వంశం
- కంచిని రాజధానిగా పాలించిన వంశం - పల్లవ వంశం

## ✱) పుష్యభూతి వంశం - హర్షవర్ధనుడు

→ పుష్యభూతి సామ్రాజ్య స్థాపకుడు - ప్రభాకర వర్ధనుడు

→ ప్రభాకర వర్ధనుని కుమారులు - రాజ్య వర్ధనుడు, హర్ష వర్ధనుడు
కుమార్తె - రాజశ్రీ

→ రాజశ్రీ మౌఖరి పరిపాలకుడైన గృహవర్మను వివాహం చేసుకుంది.

→ గౌడ శశాంకుడు గృహవర్మను చంపాడు.

→ రాజ్యవర్ధనుడు గౌడశశాంకునిపై దాడి చేసాడు.

→ ఈ దాడిలో రాజ్యవర్ధనుడు హతమార్చబడ్డాడు.

→ ఈ సమయంలో హర్షవర్ధనుడు శిలాదిత్య అను బిరుదుతో పుష్యభూతి సింహాసనాన్ని అధిష్టించాడు

## ✱) హర్షవర్ధనుడు :-

→ ఇతని గురించి వివరించే గ్రంథం - హర్ష చరిత్ర

→ ఇతని గురించి వివరించే శాసనాలు

- బన్స్ ఖేరా
- మదుబన్
- నౌసారి

→ రాజశ్రీ కోరిక మేరకు కనోజ్‌ను తన సామ్రాజ్యంలో కలుపుకొని పాలించాడు.

→ హర్షవర్ధనునికి సైనిక సహాయం అందించిన అస్సాం యువకుడు - భాస్కర వర్మ

→ హర్షవర్ధనునికి సమకాలికుడైన బాదామి-చాళుక్య చక్రవర్తి – 2వ పులకేశి.

→ II-పులకేశికి, హర్షవర్ధనునికి మధ్య జరిగిన యుద్ధం – నర్మదా నదీయుద్ధం.

→ ఈ యుద్ధాన్ని గురించి వివరించే శాసనం – ఐహోళే శాసనం

→ ఐహోళే శాసనం ప్రకారం హర్షవర్ధనుని బిరుదు- సకల ఉత్తరపథాధీశుడు.

→ నర్మదా నది యుద్ధంలో ఓడి హర్షవర్ధనుడు II పులకేశితో సంధి చేసుకున్నాడు.

→ ఈ సంధి ప్రకారం నర్మదా నది ఇరువురికి సరిహద్దుగా నిలిచింది.

→ హర్షవర్ధనుని కాలంలో భారత్‌ను సందర్శించిన చైనా బౌద్ధ మత యాత్రికుడు – హుయాన్ త్సాంగ్

→ హుయాన్ త్సాంగ్ బిరుదు – యాత్రికులలో యువరాజు

→ ఇతని రచన – సి-యు-కి

→ సి-యు-కి అనగా The Record of Westran World.

→ హర్షవర్ధనుడు ప్రారంభంలో శైవమతాభిమాని

→ సోదరి రాజశ్రీ, బౌద్ధ సన్యాసి అయిన దివాకర మిత్రుల ప్రభావంతో హర్షుడు బౌద్ధ మతాభిమానిగా మారాడు.

→ హర్షుని ఆస్థాన కవి – బాణుడు.

→ బాణుడు రచించిన గ్రంథాలు

1) హర్ష చరిత్ర

2) కాదంబరి

3) పార్వతీ పరిణయం

→ హర్షుడు రచించిన సంస్కృత గ్రంథాలు

1) ప్రియదర్శిని

2) రత్నావళి

3) నాగానందం.

→ హర్షుడు నిర్వహించే సర్వాధాన కార్యక్రమం – మహామోక్ష పరిషత్

→ మహా మోక్ష పరిషత్ నిర్వహించబడే ప్రదేశం – ప్రయాగ

ప్రతి 5 సం॥ లకు ఒకసారి 75 రోజుల పాటు ఈ కార్యక్రమం నిర్వహించబడును.

→ 6 వ మహామోక్ష పరిషత్‌కు హుయాన్‌త్సాంగ్ హాజరు అయ్యారు.

→ క్రీ.శ 643 లో హుయాన్‌త్సాంగ్ అధ్యక్షతన కనోజ్‌లో సర్వమతసమ్మేళనాన్ని

హర్షుడు ఏర్పాటు చేసాడు.

*→ భారత్‌ను పరిపాలించిన చిట్టచివరి గొప్ప హిందూ చక్రవర్తి – హర్షవర్ధనుడు.

## బాదామి చాళుక్యులు (or) పశ్చిమ (or) తొలి చాళుక్యులు

→ బాదామికి పూర్వపు పేరు వాతాపి

→ చాళుక్య వంశ క్రమాన్ని, చాళుక్యులు ఏవిధంగా ఉద్భవించారో స్పష్టంగా వివరించే గ్రంథం — విక్రమాంక దేవ చరిత్ర

→ ఈ గ్రంథాన్ని లిఖించిన వాడు - బిల్హణుడు

→ బిల్హణుడు కళ్యాణి చాళుక్య వంశానికి చెందినవాడు.

→ బాదామి చాళుక్య రాజ్య స్థాపకుడు — మొదటి పులకేశి

→ ఇతను అశ్వమేధ యాగాన్ని నిర్వహించి చాళుక్య వంశ ప్రతిష్ఠను పెంచాడు.

→ ఇతని బిరుదులు - సత్యాశ్రయ, రణవిక్రమాంక

### I - కీర్తివర్మ :-

→ ఇతను బాదామి చాళుక్య రాజ్యాన్ని విస్తరించాడు

→ ఇతని కుమారుడు రెండవ పులకేశి.

→ రెండవ పులకేశి బాలుడు అవడం వలన కీర్తివర్మ మరణానంతరం ఇతని తమ్ముడు అయిన మంగళేశుడు రాజ్యాన్ని పాలించాడు.

→ మంగళేశుడు రేవతి ద్వీపాన్ని (గోవా) ఆక్రమించాడు.

→ పినతండ్రి అయిన మంగళేశుని హత్యమార్చి రెండవ పులకేశి సింహాసనాన్ని ఆక్రమించాడు.

### రెండవ పులకేశి (609-642)

→ ఇతను బాదామి చాళుక్య రాజవంశంలో గొప్పవాడు.

→ ఇతని గొప్పతనాన్ని గురించి వివరించే శాసనం — ఐహోలు శాసనం.

→ ఐహోలు శాసనాన్ని రచించిన వాడు — రవి కీర్తి.

→ ఈ శాసనం మేఘూటి అను జైన దేవాలయ గోడపై లిఖించబడింది.

→ II- పులకేశి క్రీ.శ 624 లో తీరాంధ్రంపై దాడి చేసి ఆ ప్రాంతాలను ఆక్రమించి సోదరుడైన కుబ్జ విష్ణువర్ధనుడిని తన ప్రతినిధిగా నియమించాడు.

→ కుబ్జ విష్ణువర్ధనుడు 'వేంగి' రాజధానిగా తీరాంధ్రను పాలించాడు.

→ II - పులకేశికి సమకాలీకుడైన ఉత్తర భారతదేశ చక్రవర్తి హర్షవర్ధనుడు.

→ II-పులకేశికి సమకాలీకులైన పల్లవ చక్రవర్తులు మొదటి మహేంద్రవర్మ, మొదటి నరసింహ వర్మ.

→ బాదామి చాళుక్యులకు, పల్లవులకు జరిగే నిరంతర యుద్ధాలకు కారణం కావేరి నది పరీవాహక ప్రాంతం.

→ II పులకేశి పల్లవ చక్రవర్తి అయిన మొదటి మహేంద్రవర్మను పుల్లలూరు యుద్ధం -లో (క్రీ.శ 630) ఓడించాడు.

→ పల్లవ చక్రవర్తి I నారసింహ వర్మ మణిమంగళై యుద్ధంలో ఓడించి హతమార్చాడు.

*→ పులకేశి రాజ్యాన్ని సందర్శించిన చైనా బౌద్ధమత యాత్రికుడు - హుయాన్ త్సాంగ్.

→ పర్షియా చక్రవర్తి ఖుస్రూ ఒక రాయబార వర్గాన్ని II పులకేశి రాజ్యానికి పంపాడు.

→ ఈ రాయబార వర్గం ఇతని ఆస్థానాన్ని సందర్శించడాన్ని అజంతా చిత్రకళలో చిత్రించారు.

→ II పులకేశి మరణానంతరం I విక్రమాదిత్యుడు, II-విక్రమాదిత్యుడు బాదామి చాళుక్య రాజ్యాన్ని పరిపాలించారు.

→ బాదామి చాళుక్య చివరి చక్రవర్తి - రెండవ కీర్తివర్మ

→ ఇతని దంతిదుర్గుడు హతమార్చి రాష్ట్రకూట రాజ్యాన్ని స్థాపించాడు.

→ బాదామి చాళుక్యుల దేవాలయ నిర్మాణ శైలి - వేసర

→ ఈ రాజవంశీకుల దేవాలయాలు గల ప్రదేశాలు

1) బాదామి

2) పట్టడకల్

3) ఐహోళే

4) మహాకూట

5) అలంపూర్ - మహబూబ్‌నగర్ జిల్లా / తుంగభద్ర నది తీరం.

6) మహానంది - కర్నూల్ జిల్లా

7) కడమల కాలువ - కర్నూల్ జిల్లా 8) పంచ ఆరామాలు.

→ బాదామిలో గల గొప్ప దేవాలయాలు

1) లాడ్ఖాన్ ఆలయం

2) హుచిమల్లి గుడి ఆలయం.

3) దుర్గ ఆలయం (బౌద్ధ చైత్యం వలె నిర్మించబడింది)

→ పట్టడకల్‌లో గల గొప్ప దేవాలయాలు

1) విరూపాక్ష ఆలయం

2) పాపనాథ ఆలయం

*→ విరూపాక్ష ఆలయ నిర్మాత - విక్రమాదిత్య

→ ఈ ఆలయం కంచి కైలాసనాథ దేవాలయ నమూనాలో నిర్మించబడింది.

→ కంచిలోని శిల్పులు ఈ ఆలయ నిర్మాణంలో పాలుపంచుకున్నారు.

→ ఆలంపురంలో బాలబ్రహ్మేశ్వర ఆలయం, ఒక ప్రముఖ జ్యోతిర్లింగం,

→ అలంపురంలోని జోగులాంబ ఒక శక్తి పీఠం.

→ వీరి దేవాలయాలలో ఆమ్లశిఖరం ప్రముఖంగా దర్శనం ఇస్తుంది.

# పల్లవ సామ్రాజ్యం.

→ పల్లవులు పలనాడు ప్రాంతానికి చెందిన వారని వివరించిన చరిత్రకారుడు
నేలటూరి వెంకటరమణయ్య

→ పల్లవుల రాజధాని – కంచి

→ పల్లవుల రాజముద్ర (లాంఛనం) – వృషభం

→ పల్లవుల రాజ భాష – సంస్కృతం.

→ మహాపల్లవ వంశ స్థాపకుడు – సింహవిష్ణువు.

→ ఇతని బిరుదు – అవని సింహ

→ మహా పల్లవ వంశంలో మొదట గొప్ప చక్రవర్తి – మొదటి మహేంద్రవర్మ.

*) మొదటి మహేంద్ర వర్మ (క్రీ.శ 600-630)

→ ఇతని బిరుదులు

1) విచిత్ర చిత్త

2) చిత్రకార పులి

3) మత్త విలాస

4) గుణ భద్ర

→ ప్రారంభంలో ఇతను జైన మతాభిమాని.

→ అప్పర్ బోధనల వల్ల శైవమతాభిమానిగా మారాడు

→ అప్పర్ అసలు పేరు – తిరునావుక్కరసు

→ I మహేంద్రవర్మ రచించిన గ్రంథాలు

1) మత్త విలాస ప్రహసనం

2) భాగ వదజ్జుకీయ

→ ఇతను రెండవ పులకేశి చేతిలో ఓడిపోయాడు.

*) మొదటి నారసింహ వర్మ :-

పల్లవ చక్రవర్తులలో గొప్పవాడు. ఇతని బిరుదులు

1) మామల్ల 2) వాతాపి కొండ

→ క్రీ.శ. 642 లో రెండవ పులకేశిని హతమార్చి వాతాపిని ధ్వంసం చేసాడు
*→ తన బిరుదుపై మహాబలిపురం అను రేవు పట్టణాన్ని నిర్మించాడు.
→ ఇతని కాలంలో హుయాన్‌త్సాంగ్ కంచిని దర్శించాడు.
→ కంచిలో బౌద్ధమతం క్షీణదశలో ఉన్నట్లు హుయాన్‌త్సాంగ్ వివరించాడు
→ I నారసింహవర్మ ఆస్థాన కవి – భారవి
→ భారవి రచించిన గ్రంథాలు – కిరాతార్జునీయం , శిశుపాలవధ
→ మహాబలిపురంలో అర్జునుని తపస్సు శిల్పం (Arjuna's penence),
పంచపాండవ రథాలు ఇతని కాలంలో నిర్మించబడ్డాయి.
*→ మహాబలిపురంలోని పంచపాండవ రథాల సంఖ్య – 8

*) రెండవ నారసింహ వర్మ :-
→ ఇతని బిరుదులు – ఆగమ ప్రియ, రాజసింహ
*→ ఇతని కాలంలో పల్లవ దేవాలయ నిర్మాణ శైలి అత్యున్నతదశను అందుకుంది.
→ ఇతని కాలంలో కంచిలో నిర్మించిన దేవాలయం కైలాసనాథ ఆలయం
→ ఇతని కాలంలో మహాబలిపురంలో నిర్మించిన దేవాలయాలు
1) తీర దేవాలయం (The First Structural Temple in South India)
2) ఈశ్వర దేవాలయం
3) ముకుంద దేవాలయం.
→ ఇతని కాలానికి చెందిన దండి
దశకుమార చరిత్ర 2) కావ్య దర్శనం

*) రెండవ నందివర్మ :-
→ ఇతను వైష్ణవ మతాచార్యుడు
→ ఇతను కంచిలో నిర్మించిన ఆలయం – వైకుంఠ పెరుమాళ్ ఆలయం (విష్ణుకంచి)
→ ఇతను గుడిమల్లంలో నిర్మించిన ఆలయం – పరశురామేశ్వర ఆలయం
→ గుడిమల్లం చిత్తూరు జిల్లాలో రేణిగుంటకు సమీపంలో కలదు.
→ గుడిమల్లంలోని శివలింగం శాతవాహనుల కాలంలో పూజలను అందుకున్న
అత్యంత ప్రాచీన శివలింగం.

→ పల్లవుల చివరి చక్రవర్తి – అపరాజిత వర్మ.

→ పల్లవుల కాలంలో అభివృద్ధి చెందిన విద్యాలయాలు – ఘటిక

→ ఘటికలలో ముఖ్యమైనది – కంచి ఘటిక

→ దేవాలయానికి అనుబంధంగా ఉంటూ సంస్కృత విద్యను ప్రోత్సహించే విద్యా సంస్థలను ఘటికలు అంటారు

→ పల్లవుల సంగీత శాసనాలు కల ప్రదేశం – కుడిమియామలై

→ పల్లవుల కాలం నాటి నాట్యరీతులు గల చిత్రాలు – సిత్తన్నవాసల్.

*) ఆళ్వారులు :-

→ వీరు వైష్ణవమత ప్రబోధకులు

→ వీరి సంఖ్య 12

→ వీరి రచనలు – ప్రబంధాలు

→ ఆళ్వారులలోని ఏకైక స్త్రీ ఆండాళ్ (గోదాదేవి)

→ ఆండాళ్ రచించిన పద్యాలు – తిరుప్పావై

*) నాయనార్లు :-

→ వీరు శైవ మత ప్రబోధకులు.

→ వీరి సంఖ్య – 63

→ వీరు రచించిన గ్రంథాలు – తేవారం

→ శైవ మతంలోని ప్రధాన శాఖలు – పాశుపత, కాలముఖ, కాపాలిక, కాలాచూరి వీరశైవ, అఘోర.

→ వీరశైవ మత స్థాపకుడు – బసవేశ్వరుడు (బసవ)

→ శైవ మతంలోని సంస్కరణ ఉద్యమమే వీరశైవమతం.

→ బసవేశ్వరుడు కాలాచూరి బిజ్జలుని యొక్క మంత్రి.

→ వీరశైవ మతస్థులను ఆంధ్రదేశంలో లింగాయత (లే) జంగం అని పిలుస్తారు.

## *) సామ్రాజ్య చోళులు :-

→ వీరి మొదటి రాజధాని - తంజావూరు

→ రెండవ రాజధాని - గంగైకొండ చోళపురం

→ రాజ్య చిహ్నం - పులి.

→ వీరు పల్లవులకు సామంతులు

→ చోళసామ్రాజ్య స్థాపకుడు - శ్రీ విజయాలయ చోళ

→ చోళులలో రెండవ పాలకుడు - ఆదిత్య చోళ

మొదటి పరాంతక చోళుడు (క్రీ.శ 907-953)

→ ఇతని బిరుదులు - మధురై కొండ, వీరపరాంతక

→ పాండ్యుల నుండి మధురై ప్రాంతాన్ని ఆక్రమించుకున్నాడు.

→ ఇతని కాలం నుండి చోళ, రాష్ట్రకూట వైరం ప్రారంభమైంది.

→ రాష్ట్రకూట చక్రవర్తి II-కృష్ణున్ని వల్లల అను యుద్ధంలో ఓడించాడు.

→ రాష్ట్రకూట చక్రవర్తి III-కృష్ణుడి చేతిలో తక్కోళం అనుయుద్ధంలో ఓడిపోయాడు.

*→ ఇతను వేయించిన శాసనం - ఉత్తర మేరూర్ శాసనం (క్రీ.శ 917-921)

## *) మొదటి రాజ రాజ చోళ :- (క్రీ.శ 985-1014)

→ ఇతని బిరుదులు - ముమ్మడి చోళ, చోళమార్తాండ, జయంగొండ

→ ఇతని అసలు పేరు - అరుమోలి వర్మ

→ ఇతను శక్తివంతమైన నౌకాదళాన్ని ఏర్పాటు చేసాడు.

→ శ్రీలంకలోని ఉత్తర భాగాన్ని ఆక్రమించాడు.

→ ఈ ప్రాంతానికి ముమ్మడి చోళ మండలం అని నామకరణం చేసాడు.

*→ ఇతను నిర్మించిన గొప్ప ఆలయం - బృహదీశ్వర ఆలయం (తంజావూరు)

→ ఈ ఆలయం నిర్మించిన సంవత్సరం - 1009

→ ఈ ఆలయానికి గల మరో పేరు - రాజరాజేశ్వరి ఆలయం
- భూమి మీద నీడ పడని

→ శ్రీలంక దండయాత్ర సమయంలో దోచుకున్న సొమ్ముతో ఈ ఆలయం నిర్మించబడింది.

→ ఇతని కాలంలో లక్షదీవులు, మాల్దీవులు చోళులచే ఆక్రమించబడ్డాయి.

*→ కాంబోడియా పాలకుడు, మొదట సూర్యవర్మ ఇతనికి ఒక బంగారు రథాన్ని కానుకగా పంపించాడు.

*→ ఇతని కాలంలో చోళ సామ్రాజ్యంలో భూసర్వే పద్ధతి ప్రారంభం అయ్యింది.

*→ ఇతని కాలం నుండి వేంగి చాళుక్యులకు, చోళులకు వైవాహిక సంబంధాలు ప్రారంభం

→ ఇతని కుమార్తె అయిన కుందవిని వేంగిచాళుక్య చక్రవర్తి విమలాదిత్యునికి ఇచ్చి వివాహం జరిపించాడు. శక్తివర్మను వేంగిచాళుక్య చక్రవర్తిగా సింహాసనం అధిష్టింప చేసాడు.

## * రాజేంద్ర చోళ (క్రీ.శ 1014-1044)

→ ఇతని బిరుదులు - గంగైకొండ, ఉత్తమచోళ, మహాదండనాయక
*- సౌత్ ఇండియన్ నెపోలియన్

→ ఇతను శ్రీలంకను పూర్తిగా ఆక్రమించాడు.

→ ఇండోనేషియాను పాలించే సంగ్రామ విజయోత్తుంగ వర్మను ఓడించి రాజధాని కడారంను పూర్తిగా ఆక్రమించాడు.

→ బెంగాల్ పై దండెత్తి గంగానది వరకు దిగ్విజయ యాత్రలను నిర్వహించాడు.

→ ఇతని బిరుదుపై నిర్మించిన నూతన నగరం - గంగైకొండ చోళపురం (1022)

→ తన కుమార్తె అయిన అమ్మంగిని వేంగి చాళుక్య చక్రవర్తి రాజరాజ నరేంద్రునికి ఇచ్చి వివాహం జరిపించాడు.

## * రాజాధి రాజ చోళ (1044-1052)

→ కళ్యాణి చాళుక్య చక్రవర్తి I-సోమేశ్వరుడిని ఓడించి విజయస్తంభాన్ని

→ 1052 లో మొదట సోమేశ్వరుడి చేతిలో ఓడి హతమార్చబడ్డాడు.

→ ఇతని సోదరుడైన వీర రాజేంద్రుడు (లే) రెండవ రాజేంద్రుడు యుద్ధ భూమిలోనే పట్టాభిషేక్తుడై మొదట సోమేశ్వరుడిని హతమార్చాడు.

→ ఈ విజయ సూచికగా II రాజేంద్రుడు వీరాభిషేకాన్ని చేసుకున్నాడు.

→ వీర రాజేంద్రుని కుమార్తె మధురాంతకిని వేంగి చాళుక్య చక్రవర్తి రాజేంద్రునికి ఇచ్చి వివాహం జరిపించాడు.

→ వీర రాజేంద్రునికి వారసులు లేని కారణంగా వేంగి చక్రవర్తి రాజేంద్రుడు

→ చోళ సింహాసనాన్ని అధిష్టించి కులోత్తుంగకు చోళుడు అని బిరుదు స్వీకరించాడు.

* మొదటి కులోత్తుంగ చోళులు :-

→ ఇతను మొదటి చోళ-చాళుక్య చక్రవర్తి.

→ ఇతని బిరుదు – సుంకనివత్త (పన్నులను తొలగించినవాడు)

→ 72 మంది దౌత్యాధికారులను వ్యాపారాభివృద్ధి నిమిత్తం చైనాకు పంపాడు.

→ కాంబోడియా పాలకుడైన రెండవ సూర్యవర్మ ఇతనికి విలువైన కానుకలను పంపించాడు.

→ రెండవ సూర్యవర్మ కాంబోడియాలో నిర్మించిన ఆలయం – అంకోర్ వాట్

→ ఇది ఒక విష్ణువు ఆలయం. ప్రపంచంలోనే అతి పెద్ద హిందూ దేవాలయం

→ చోళులలో చివరి పాలకుడు – మూడవ కులోత్తుంగుడు.

*) చోళుల పరిపాలన విధానం :-

→ చోళ చక్రవర్తులు పరిపూర్ణ సార్వభౌములు

→ పరిపాలనా సౌలభ్యం కోసం తమ రాజ్యాన్ని ⟶ మండలం ↓ వలనాడు ↓ నాడు ↓ గ్రామం.

→ చోళుల కాలం నాటి గ్రామాలు పరిపూర్ణ స్వయం పోషకాలు

→ ఆనాటి గ్రామాలకు గల పేర్లు కుర్రం, కొట్టం.

→ గ్రామ కమిటీలను వరియం అని వ్యవహరించేవారు.

→ గ్రామ సభను 'ఉర్' అని వ్యవహరించేవారు.

→ గ్రామ కమిటీలో సభ్యులు కావడానికి అర్హతలు :-

1) 35 సంవత్సరాల నుండి 70 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి వుండాలి.

2) గ్రామంలో 1½ ఎకరం వెలి భూమి ఉండాలి.

3) ధర్మశాస్త్రాలపై సంపూర్ణ అవగాహన ఉండాలి.

అనర్హతలు :- ఒకసారి సభ్యుడై ఉండి వెంటనే పోటీ చేయడానికి

→ ఒకసారి సభ్యుడై లెక్కలు సరిగా అప్పగించని వాడు.

→ పంచ మహా పాతకాలు చేసి వుండరాదు.

*→ ఒరియం (or) గ్రామకమిటీలో సభ్యుల సంఖ్య – 30

ఒరియం పదవీ కాలం – 3 సంవత్సరాలు

→ గ్రామసభ సభ్యులను ఎన్నుకునే విధానం – లాటరీ పద్ధతి (or) కుడవోలై

→ గ్రామ పరిపాలనా వ్యవస్థలో కేంద్రం జోక్యం చేసుకునేది కాదు.

→ గ్రామ పరిపాలనా వ్యవస్థను గురించి సంపూర్ణ సమాచారం ఇచ్చేది – ఉత్తరమేరూర్ శాసనం.

→ మరణించిన చోళ చక్రవర్తులను పూజించే సాంప్రదాయం ఈ యుగంలో ప్రారంభం.

→ చక్రవర్తి యుద్ధంలో మరణించినట్లయితే అతని అంగరక్షకులు ఆత్మార్పణ చేసుకునే సాంప్రదాయం ఈ యుగంలో ప్రారంభమైంది.

*) రాష్ట్రకూటులు :-

→ వీరి మొదట రాజధాని – ఎల్లోరా రెండవ రాజధాని

→ రాష్ట్రకూట సామ్రాజ్య స్థాపకుడు – దంతిదుర్గుడు.

→ చివరి బాదామి చాళుక్య చక్రవర్తి అయిన రెండవ కీర్తివర్మను పాతమార్చి దంతిదుర్గుడు రాష్ట్రకూట రాజ్యాన్ని స్థాపించాడు.

*→ ఈ వంశంలోని మొదట కృష్ణుడు ఎల్లోరాలో కైలాసనాథ గుహాలయాన్ని తొలిపించాడు.

*→ ఈ ఆలయం కంచి కైలాసనాథ ఆలయానికి నమూనాగా నిర్మించబడింది.

→ ఈ గుహాలయం పూర్తి కావడానికి 100 సంవత్సరాలు పట్టింది.

→ ఈ ఆలయాన్ని యునెస్కో సంస్థ ఆస వారసత్వ జాబితాగా గుర్తించింది.

→ రాష్ట్రకూటులు వేంగి చాళుక్యులతో, చోళ చక్రవర్తులతో నిరంతరయుద్ధాలను చేసేవారు.

→ ఈ వంశంలో మొదట గొప్ప చక్రవర్తి ధృవుడు

→ ఈ వంశంలో గొప్ప చక్రవర్తి – అమోఘవర్షుడు

*) అమోఘవర్షుడు (క్రీ.శ 814-878)

→ వేంగి చాళుక్య చక్రవర్తి గుణగ విజయాదిత్యుడిని ఓడించాడు.

→ ఇతను నిర్మించిన నూతన నగరం మాన్యకేటం (మహారాష్ట్రలోని మాల్ఖేడ్)

→ రాజధానిని ఎల్లోరా నుండి మాన్యఖేటానికి మార్చాడు.

*→ ఇతని కాలంలో రాష్ట్రకూట రాజ్యాన్ని సందర్శించిన అరబ్ యాత్రికుడు – సులేమాన్.

→ సులేమాన్ అమోఘవర్షుడిని ప్రపంచపు నలుగురు చక్రవర్తులలో ఒకడు అని కీర్తించాడు.

→ అమోఘవర్షుడు కొల్హాపూర్‌లోని అమ్మవారికి తనచేతి వేళ్ళను బలి

→ జైన మతంలోని సల్లేఖన వ్రతాన్ని పాటించి జలసమాధి అయి మరణించాడు.

*→ అమోఘవర్షుడు రచించిన గ్రంథాలు :-

1) కవిరాజ మార్గం : కన్నడ వ్యాకరణంపై లిఖించబడిన తొలి గ్రంథం.

2) రత్నమాలిక : జైన మతం యొక్క గొప్పతనం గురించి వివరించబడింది.

→ అమోఘవర్షుని మరణానంతరం రాష్ట్రకూట సామ్రాజ్యం బలహీనపడింది.

→ రాష్ట్రకూటులలో చివరి గొప్ప చక్రవర్తి – 3వ ఇంద్రుడు.

→ ఇతని పరిపాలన కాలంలో రాజ్యాన్ని సందర్శించిన అరబ్ యాత్రికుడు – అల్ మసూది.

→ చివరి రాష్ట్రకూట చక్రవర్తి – రెండవ కర్కుడు

→ రాష్ట్రకూట రాజ్యాన్ని యాదవులు, కళ్యాణి చాళుక్యులు పంచుకున్నారు.

→ రాష్ట్రకూట యుగంలో లిఖించబడిన గ్రంథాలు

1) ఆదిపురాణం (రచయిత జినసేనుడు)

2) అమోఘవృత్తి (రచయిత శకటాయనుడు)

3) మహాగణితసార సంగ్రహం (మహావీరాచార్య)

*) కళ్యాణి చాళుక్యులు :-

→ వీరికి గల మరో పేరు పశ్చిమ చాళుక్యులు.

→ వీరి రాజధాని – కళ్యాణి (ప్రస్తుతం కర్ణాటకలోని బీజాపూర్ జిల్లాలో కలదు)

→ రాజ్య స్థాపకుడు – తైలపుడు

→ ఈ వంశంలో గొప్ప చక్రవర్తి – 6వ విక్రమాదిత్యుడు

→ ఇతను 1076 లో చాళుక్య శకాన్ని ప్రారంభించాడు

→ ఇతని ఆస్థాన కవి – బిల్హణుడు (విక్రమాంకదేవ చరిత్ర)

→ ఇతని ఆస్థాన మరోకవి – జీమూతవాహన (గ్రంథం – దయాభాగ)

*→ దయాభాగ అను గ్రంథం యజ్ఞవల్క్య స్మృతిపై నిర్మిం లిఖించబడింది.

→ ఈ వంశంలోని 3వ సోమేశ్వరుడు అను చక్రవర్తికి గల బిరుదు – సర్వజ్ఞ

→ 3-సోమేశ్వరుడు లిఖించిన గ్రంథం – మానసోల్లాస.

→ మానసోల్లాసకు మరొక పేరు – అభిలాషిత చింతామణి.

→ మానసోల్లాస కన్నడలో లిఖించిన విజ్ఞాన సర్వస్వం (Encyclopedia)

→ ఈ వంశపు చిట్టచివరి చక్రవర్తి – 4వ సోమేశ్వరుడు.

→ రాష్ట్రకూటుల కాలంలో, కళ్యాణి చాళుక్యుల కాలంలో కన్నడభాష వికాసం జరిగింది.

→ పంపా, రన్న, పొన్న అను వీరి ముగ్గురిని కన్నడ కవిత్రయం అంటారు.

→ పంపా రచించిన గ్రంథాలు –

1) హరివంశం 2) పంపా భారతం 3) ఆదిపురాణం

→ రన్న రచించిన గ్రంథం – అజిత పురాణం

→ పొన్న రచించిన గ్రంథం – శాంతి పురాణం.

*→ నరహరి అను వ్యక్తి తొరవి రామాయణం అను గ్రంథాన్ని కన్నడలో లిఖించాడు.

→ ఈ గ్రంథం కన్నడ భాషలో లిఖించబడిన తొలి రామాయణం.

→ నరహరిని కన్నడ వాల్మీకి అని అంటారు.

# రాజపుత్ర రాజ్యాలు

## *) చౌహాన్ రాజవంశం:-

→ వీరు రాజస్థాన్ పరిసర ప్రాంతాలలో శాకాంభరి అను ప్రాంతాన్ని మొదట రాజధానిగా పరిపాలన ప్రారంభించారు.

→ ఈ వంశ స్థాపకుడు వాసుదేవ.

→ ఈ వంశానికి చెందిన రెండవ అజయ్‌రాజు నిర్మించిన నూతన నగరం - అజ్మీర్

→ ఈ వంశంలో గొప్ప పాలకుడు - పృథ్వీరాజ్ చౌహాన్ (లేదా) III వ పృథ్వీరాజ్

→ ఇతని గొప్పతనాన్ని గురించి వివరించే గ్రంథం - పృథ్వీరాజ్ రాసో

→ ఈ గ్రంథ రచయిత - చాంద్ బరదాయ్

→ పృథ్వీరాజ్ వివాహం ఆడిన మహిళ - రాణి సంయుక్త.

→ ఈమె జయచంద్రుని కుమార్తె.

→ ఘోరి మహమ్మద్‌కు, పృథ్వీరాజ్ చౌహాన్‌కు మధ్య జరిగిన యుద్ధాలు తరైన్

→ తరైన్ యుద్ధాలకు మరొక పేరు స్థానేశ్వర యుద్ధాలు.

→ క్రీ.శ 1191 లో జరిగిన మొదటి తరైన్ యుద్ధంలో చౌహాన్, ఘోరీమహమ్మద్‌ను ఓడించాడు.

→ 1192 లో జరిగిన రెండవ తరైన్ యుద్ధంలో ఘోరీ చేతిలో చౌహాన్ ఓడి హతమార్చబడ్డాడు.

## *) చందేల రాజవంశం:-

→ వీరి రాజధాని - ఖజరహో

→ ఈ వంశ స్థాపకుడు - ననూక

→ ఈ వంశ కాలంలో హిందీ రాజభాషగా మారింది.

→ హిందీలో శాసనాలను వేయించిన మొదటి భారత చక్రవర్తులు

→ ఖజరహోలోని దేవాలయాలను ఈ రాజవంశీకులు నిర్మించారు.

→ ఖజరహోలోని దేవాలయాలు

1) కందరీయ మహాదేవ ఆలయం
2) దేవి జగదాంబ ఆలయం
3) పార్శ్వనాథ ఆలయం
4) మూలదేవి ఆలయం (ఈ దేవాలయంపై నగ్న చిత్రాలు కలవు)
5) విశ్వనాథ ఆలయం 6) లక్ష్మణ ఆలయం.

## ※) గూర్జర ప్రతీహారులు :-

→ ప్రతీహారులు అనగా ద్వారపాలకులు అని అర్థం.

→ ఈ చక్రవర్తులు తమను తాము లక్ష్మణుని సంతతికి చెందినవారని చెప్పుకునేవారు.

→ ఈ వంశ స్థాపకుడు మొదటి నాగభట్టు.

→ ఈ వంశంలో గొప్పవాడు - మిహిరభోజుడు

ఇతనికి గల బిరుదులు 1) ఆదివరాహ, 2) శ్రీవైష్ణవ.

→ ఇతని కాలంలో ఈ రాజ్యాన్ని సందర్శించిన అరబ్ యాత్రికులు

— సులేమాన్, అల్ మసూది.

→ అల్ మసూది తాను రచించిన గ్రంథాలలో మిహిరభోజుడిని 'భౌర' అని రచించాడు

→ ఈ వంశంలో మొదటి మహేంద్రపాలుని ఆస్థానంలో రాజశేఖరుడు అను కవి కలడు.

→ రాజశేఖరుడు రచించిన గ్రంథం

1) కర్పూర మంజరి

2) కావ్య మీమాంస

3) బాల భారతం

4) బాల రామాయణం

5) విద్ధసాల భంజిక

## ※) పాల వంశము :-

→ ఈ వంశం వారు బెంగాళ్, బీహార్ ప్రాంతాలను పరిపాలించారు.

→ ఈ రాజ్య స్థాపకుడు - గోపాలుడు.

→ ఈ రాజ్యానికి చెందిన ధర్మపాలుడు వజ్రయాన శాఖను అభిమానించి ప్రోత్సహించాడు.

→ ధర్మపాలుడు స్థాపించిన విశ్వవిద్యాలయాలు

1) ఉద్దండపురి 2) విక్రమశిల 3) సోమపురి.

→ లామాతారనాథ్ రచించిన గ్రంథం - ది హిస్టరీ ఆఫ్ టిబెట్.

→ ఈ గ్రంథం వీరు స్థాపించిన విశ్వవిద్యాలయాలను గురించి, వీరి వజ్రయాన పోషణను గురించి సమాచారం ఇస్తుంది.

→ ధర్మపాలుని కాలంలో వజ్రయాన శాఖను టిబెట్‌లో ప్రచారం చేసిన వారు

పద్మసంభవ, అతిశ దీపాంకర.

→ దేవపాలుని కాలంలో రాజధాని పాటలీపుత్రం నుండి మాంగీర్‌కు మార్చారు.

→ వజ్రయాన బౌద్ధమతాన్ని ఆదరించిన చిట్టచివరి భారత వంశం – పాల వంశం.

→ చిట్టచివరి పాల చక్రవర్తి – మదన పాల.

## ※) పరమార వంశం :-

→ వీరు మాల్వా ప్రాంతాన్ని పరిపాలించారు.

→ వీరి మొదట రాజధాని ఉజ్జయిని రెండవ రాజధాని ధార్

→ ఈ వంశ స్థాపకుడు – ఉపేంద్ర

→ ఈ వంశానికి చెందిన – వాక్పతి ముంజ అను చక్రవర్తి కవులను పోషించి సాహిత్య సేవ చేసాడు.

→ ఇతని ఆస్థాన కవులు 1) పద్మగుప్తుడు (గ్రంథం – నవసాహసాంక చరిత్ర)

2) ధనంజయుడు (గ్రంథం – దశరూప చరిత్ర)

※ → ఈ వంశంలో గొప్ప చక్రవర్తి – భోజుడు.

→ భోజుడు రచించిన గ్రంథాలు.

1) సమరాంగణ సూత్రధార (ఈ గ్రంథం శిల్పశాస్త్రంపై లిఖించబడింది)

2) ఆయుర్వేద సర్వస్వం (వైద్యశాస్త్రంపై)

3) యుక్తి కల్పతరు (రాజ్యపరిపాలనా సిద్ధాంతాలపై లిఖించబడింది)

4) రాజమృగాంగ (యోగశాస్త్రం పై)

5) తత్వ ప్రకాశం (తత్వశాస్త్రం పై)

6) సరస్వతీ కంఠాభరణం (సాహిత్యం పై)

→ ఇతను 24 సంస్కృత గ్రంథాలను రచించాడు.

→ ఇతని బిరుదు – 'కవిరాజ'

## ※) సోలంకి వంశం :-

→ రాజధాని – అనహిల్వార

→ వీరు గుజరాత్ ప్రాంతాన్ని పరిపాలించారు.

→ ఈ రాజ్య స్థాపకుడు – మూలరాజు.

→ ఈ రాజవంశానికి చెందిన మొదటి భీముని కాలంలో గజనీ మహమ్మద్

గుజరాత్‌లోని సోమనాథ దేవాలయంపై దండెత్తినాడు.

→ ఈ వంశానికి చెందిన కుమారపాల ఆస్థాన కవి – హేమచంద్రుడు

→ హేమచంద్రుడు రచించిన గ్రంథాలు పరిశిష్టపర్వాన్,

2) త్రిశష్టి సకల పురుష

3) కుమార పాల చరిత్ర

4) అభిధాన చింతామణి

→ ఈ వంశీకుల కాలంలో మౌంట్ అబూలో దిల్వారా ఆలయం నిర్మించబడింది.

→ దిల్వారా ఆలయం ప్రముఖ జైనమత కేంద్రం.

*) <u>గహద్వాల</u> :-

→ వీరి మొదటి రాజధాని – కనోజ్, రెండవ రాజధాని – కాశీ

→ ఈ వంశ స్థాపకుడు – యశో విగ్రహ

→ ఈ వంశానికి చెందిన చంద్రదేవుడు అను చక్రవర్తి ప్రజలపై విధించిన

నూతన పన్ను – తురుష్క దండ.

→ ఈ వంశానికి చెందిన జయచంద్ర దేవ ఆస్థానకవి – శ్రీ హర్ష

→ శ్రీ హర్షుడు రచించిన గ్రంథాలు

1) నైషధ చరిత్ర

2) ఖండ – ఖండ్య

→ ఈ వంశంలో ఏకైక మహిళా పరిపాలకురాలు – దిద్ద

→ ఈమె కాశ్మీర్ ప్రాంతాన్ని పరిపాలించింది.

# అరబ్బుల దండయాత్రలు (క్రీ.శ 712)

→ భారతదేశంపైకి దండెత్తిన మొట్టమొదటి ముస్లిం జాతి - అరబ్ జాతి.

→ అరబ్బుల సింధూ ఆక్రమణను గురించి వివరించే గ్రంథం - చాచ్‌నామా.

→ ఈ గ్రంథ రచయిత - అబుబకర్

→ ఖలీఫా కోసం శ్రీలంక నుండి బహుమానాలతో కూడిన నౌక పర్షియాకు వెళుతున్న మార్గమధ్యంలో దేబాల్ అను రేవు వద్ద సముద్రపు దొంగలు దోచుకున్నారు.

→ దేబాల్ రేవు సింధూరాష్ట్రంలోని భాగం.

→ నాటి సింధూ పాలకుడు - దాహిర్.

→ దొంగతనంపై వివరణ ఇవ్వవలసిందిగా పర్షియా పాలకుడైన అల్‌హజాజ్ దాహిర్‌ను ఆదేశించాడు. దాహిర ఈ ఆదేశాలను తిరస్కరించాడు.

→ దాహిర్‌ను ఓడించడానికి అల్‌హజాజ్ తన మేనల్లుడైన మహమ్మద్ బిన్ ఖాసిమ్ ను పంపించాడు.

*→ క్రీ.శ 712 లో ఖాసిమ్ కు, దాహిర్‌కు మధ్య జరిగిన యుద్ధం బ్రాహ్మణాబాద్ యుద్ధం. ఈ యుద్ధానికి మరొక పేరు అరోర్ యుద్ధం.

→ ఈ యుద్ధంలో దాహిర ఓడి హతమార్చబడ్డాడు.

→ ఖాసిం సింధూ ప్రాంతాన్ని ఆక్రమించాడు.

→ 713 లో ముల్తాన్ ను ఆక్రమించే సమయంలో ఖాసిం మరణించాడు.

→ ఖాసిం మరణంతో అరబ్బులు సింధూ ప్రాంతాన్ని కోల్పోయారు.

*→ భారతదేశ ప్రజలపై జిజియా పన్నును విధించిన మొట్టమొదటి ముస్లిం పాలకుడు- మహమ్మద్ బిన్ ఖాసిం.

→ "అరబ్బుల సింధూ ఆక్రమణ ఎలాంటి ఫలితం ఇవ్వని ఆక్రమణ" అని ఆచార్య లేన్‌పూర్ వ్యాఖ్యానించాడు.

→ అరబ్బులు ముల్తాన్ అను ప్రాంతాన్ని "ది సిటీ ఆఫ్ గోల్డ్" అని కీర్తించారు.

# *) భారతదేశంపై తురుష్కుల దండయాత్రలు (*

## *) గజినీ మహమ్మద్:-

→ ఇతను మధ్య ఆసియా ప్రాంతంలోని సమానిద్ వంశానికి చెందినవాడు

→ ఇతని తండ్రి సభక్త్ జిన

→ ఇతని బిరుదులు - భూత్ షికాన (విగ్రహాలను ధ్వంసం చేయువాడు)

- యామిన్ - ఉద్ - దౌలా

→ క్రీ.శ 1000 నుండి 1030 వరకు 17 సార్లు భారత్‌పైకి దండెత్తాడు.

→ ఇతని దండయాత్ర లక్ష్యాలు

1) భారతదేశంలోని ధనాన్ని దోచుకొని వెళ్ళడం.
2) భారతదేశంలోని విగ్రహాలను ధ్వంసం చేయడం.

→ ఇతని మొదట దండయాత్ర లాంఘన్ కోటపై జరిగింది.

→ నాటి లాంఘన్ కోట పాలకుడు జయపాలుడు

→ గజిని దండయాత్రలను తట్టుకోలేక జయపాలుడు ఆత్మహత్య చేసుకున్నాడు.

*→ క్రీ.శ 1025 లో ఇతని 16 వ దండయాత్ర గుజరాత్‌లోని సోమనాథ దేవాలయంపై జరిగింది. నాటి గుజరాత్ పాలకుడు మొదటి భీముడు.

→ సోమనాథ స్ఫటిక లింగాన్ని బద్దలుచేసి దేవాలయంలోని అపారధనరాశులను గజిని దేశానికి తరలించాడు.

→ ఇతని చివరి దండయాత్ర ఉత్తరప్రదేశ్‌లోని ఝాట్ అను తెగపై జరిగింది.

*→ గజినితో పాటు భారతదేశానికి వచ్చిన అతని ఆస్థాన కవి - అల్ బెరూని.

→ అల్‌బెరూని రచించిన గ్రంథం - కితాబ్ - ఉల్ - హింద్

*→ ఈ గ్రంథం 11 వ శతాబ్దానికి చెందిన భారతదేశాన్ని తెలుసుకొనడానికి అద్దం వలె ఉపయోగపడును.

→ అల్‌బెరూని భారత్‌లోని ముఖ్య సంస్కృత గ్రంథాలను అరబ్బీ, పర్షియన్ భాషల్లోకి తర్జుమా చేసాడు.

→ గజిని దండయాత్రల వల్ల భారతదేశం ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయింది.

## ఘోరీ మహమ్మద్ : (ముయిజుద్దీన్)

→ మహమ్మద్‌గా పేరు మార్చుకొని మధ్య ఆసియాలోని ఘోరీ అను ప్రాంతాన్ని పాలించాడు.

→ ఇతని దండయాత్ర ముఖ్య లక్ష్యం భారతదేశంలో ఇస్లాం రాజ్యాన్ని స్థాపించడం.

→ 1175 లో ముల్తాన్‌పై దాడి చేసాడు.

→ భారతదేశంపైకి దండెత్తి రమ్మని ఇతన్ని ఆహ్వానించిన చక్రవర్తి – జయచంద్రుడు.

→ పృథ్వీరాజ్ చౌహాన్‌కు, ఘోరీకి మధ్య జరిగిన యుద్ధాలు – తరైన్ యుద్ధాలు.

→ క్రీ.శ 1191 లో జరిగిన మొదట తరైన్ యుద్ధంలో పృథ్వీరాజ్ చౌహాన్ విజేత.

→ క్రీ.శ 1192 లో జరిగిన రెండవ తరైన్ యుద్ధంలో ఘోరీ మహమ్మద్ విజేత.

→ II-తరైన్ యుద్ధంలో పృథ్వీరాజ్ ఓడి హతమార్చబడ్డాడు.

* తరైన్ యుద్ధాలకు మరో పేరు- స్థానేశ్వర యుద్ధాలు.

→ 1194 లో జయచంద్రుని ఓడించాడు.

→ భారతదేశంలోని వాయువ్య ప్రాంతాలను ఆక్రమించుకొని తన ప్రతినిధిగా "కుతుబుద్దీన్ ఐబక్"ను నియమించాడు.

→ 1206 లో జీలం నది ప్రాంతంలో జరిగిన స్థానిక గొడవల వల్ల ఘోరీ మహమ్మద్ మరణించాడు.

→ ఇతనికి ఖలీఫా ఇచ్చిన బిరుదు – జహసాద్.(ప్రపంచాన్ని కాపాడేవాడు)

→ ఇతని విజయాలను వివరించే గ్రంథం – తబాకత్-ఇ-నాసిరి.

→ ఈ గ్రంథ రచయిత – మిన్హాజ్-ఉస్-సిరాజ్

→ చరిత్రకారులు ఘోరీ మహమ్మద్‌ను – ది ఫౌండర్ ఆఫ్ ఇస్లామిక్ కింగ్‌డమ్ ఇన్ - ఇండియా అని వ్యవహరిస్తారు.

→ భారతదేశంలో ఇతని ప్రతినిధి అయిన ఐబక్ స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకొని ఢిల్లీ సుల్తాన్ రాజ్యాన్ని స్థాపించాడు.

* ఐబక్ సేనాధిపతి అయిన భక్తియార్ ధ్వంసం చేసిన విశ్వవిద్యాలయాలు.

– నలంద, విక్రమశిల, ఒదంతపురి, సోమపురి

*) ఢిల్లీ సుల్తానత్ (క్రీ.శ 1206 - క్రీ.శ 1526)

→ ఈ సామ్రాజ్యాన్ని 5 రాజవంశాలు పరిపాలించాయి.

1) బానిస వంశం (లేదా) మామ్లూక్ వంశం (క్రీ.శ 1206—1290) (84 సం॥)

2) ఖిల్జీ వంశం (క్రీ.శ 1290 - 1320) (30 సంవత్సరాలు)

3) తుగ్లక్ వంశం (క్రీ.శ 1320 - 1414) (94 సంవత్సరాలు)

4) సయ్యద్ వంశం (క్రీ.శ 1414 - 1451) (37 సంవత్సరాలు)

5) లోడి వంశం (క్రీ.శ 1451 - 1526) (75 సంవత్సరాలు)

*→ లోడి వంశం తప్ప పైనాలుగు వంశాలు తురుష్క తెగకు చెందినవి.

→ లోడి వంశీకులు ఆఫ్ఘన్ తెగకు చెందినవారు.

*) బానిస వంశము :-

→ ఈ వంశ స్థాపకుడు - కుతుబుద్దీన్ ఐబక్

*) కుతుబుద్దీన్ ఐబక్ :- (క్రీ.శ 1206 - 1210)

→ ఇతని బిరుదులు — మాలిక్, సిఫాల్ సర్, లక్ బక్ష్
(లక్ బక్ష్ అనగా లక్షలను విరాళాలుగా ఇచ్చేవాడు)

→ ఇతను లాహోర్ నుంచి పరిపాలన ప్రారంభించాడు.

→ ఇతను ఢిల్లీలో నిర్మించిన నూతన నగరం - మెహరౌలీ

→ మెహరౌలీలో ఇతను నిర్మించిన కట్టడం - కుతుబ్ మినార్

→ ఖ్వాజా కుతుబుద్దీన్ భక్తియార్ కాకీ అను సూఫీ భక్తి ఉద్యమకారుని పేరుపై ఈ నిర్మాణానికి కుతుబ్ మినార్ అను నామకరణం చేయబడింది.

*→ భారత్‌లో ఇస్లాం సామ్రాజ్య స్థాపనకు గుర్తుగా ఈ నిర్మాణం ప్రారంభించాడు.

*→ ఈ నిర్మాణాన్ని పూర్తి చేసిన వాడు - ఇల్‌టుట్ మిష్ (1231)

→ ఈ నిర్మాణానికి మరమత్తులు చేయించిన వాడు - ఫిరోజ్ షా తుగ్లక్.

→ భారత్‌లోని అత్యంత ఖ్యాతమైన మినార్ కుతుబ్ మినార్ అని వ్యాఖ్యానించిన వాడు.
— ఫెర్గూసన్

→ ఐబక్ నిర్మించిన నూతన మసీదులు

1) అరై దిన్ కా జోప్రా – అజ్మీర్ – 2½ రోజులలో పూర్తిచేయబడినది.

2) కువాతుల్ ఇస్లాం – ఢిల్లీ

→ లాహోర్ లో చౌగాన్ లేదా పోలో ఆడుతూ 1210 లో మరణించాడు.

→ ఇతని మరణానంతరం ఇతని కుమారుడైన ఆరాంషా చానిన సింహాసనాన్ని అధిష్ఠించాడు.

4) ఇల్ టుట్ మిష్ (క్రీ.శ 1210 – 1236 వరకు)

→ ఇతను కుతుబుద్దీన్ ఐబక్ అల్లుడు.

→ ఆరాంషా ను తొలగించి అధికారాన్ని హస్తగతం చేసుకున్నాడు.

*→ రాజధానిని లాహోర్ నుండి ఢిల్లీకి మార్చాడు.

→ 1229 లో ఖలీఫా నుండి మన్సూర్ ను పొందాడు.

→ మన్సూర్ అనగా ఖలీఫా ఇచ్చే అనుమతి పత్రం.

*→ మన్సూర్ని పొందిన మొట్టమొదట భారత చక్రవర్తి – ఇల్ టుట్ మిష్

→ టంకా అను వెండి నాణాన్ని, జిటాల్ అను రాగి నాణాన్ని ప్రవేశపెట్టాడు.

→ 1 టంకా = 48 జిటాల్ లకు సమానం. (16×3)

→ ఇతని కాలంలో చిహాల్గని అను సంస్థ ప్రారంభించబడింది.

→ చిహాల్గని అనగా 40 మంది టర్కీ సర్దారుల కూటమి.

→ ఈ సంస్థను బదానీ, ఛాలీసా, అని వ్యవహరించాడు.

*→ ఇతని కాలంలో మంగోలుల నాయకుడైన **చెంఘీజ్ ఖాన్** దండయాత్ర ఢిల్లీ సుల్తానుల పై తృటిలో పై తప్పిపోయింది.

→ చెంఘీజ్ ఖాన్ ను తైమూచిన్ అని పిలుస్తారు.

→ ఇల్ టుట్ మిష్ ఇక్తా అను నూతన పద్ధతిని ప్రారంభించాడు.

→ ఇక్తా అనగా సైనికులకు నెలజీతాలకు బదులుగా కొంత భూమిని రాసి ఇచ్చే పద్ధతి.

→ ఇల్ టుట్ మిష్ 1236 లో మరణించాడు. ఇతని మరణానంతరం రుక్నుద్దీన్ ఢిల్లీ సింహాసనాన్ని అలంకరించాడు.

→ ఇల్టుట్ మిష్ కుమార్తె అయిన రజియా రుక్నుద్దీన్‌ను తొలగించి అధికారాన్ని హస్తగతం చేసుకుంది.

## ✱ రజియా సుల్తానా (క్రీ.శ. 1236–1240)

→ ఢిల్లీని పరిపాలించిన ఏకైక మహిళ.

→ ఈమె ప్రేమించిన బానిస – జమాలుద్దీన్ యాకుత్.

→ జమాలుద్దీన్ యాఖుత్‌ను అశ్విక దళాధిపతిగా నియమించింది.

→ ఈ నియమకాన్ని చిహాల్గనీ అంగీకరించలేదు.

→ భటిండా పాలకుడైన అల్తునియా రజియాపై తిరుగుబాటు చేసాడు.

→ రజియాను బంధించి భటిండాకు తరలించాడు.

→ రజియా అల్తునియాతో ఒప్పందాన్ని కుదిర్చుకుని అతన్ని వివాహమాడింది.

→ రజియా అల్తునియాలు, ఢిల్లీ వైపు ప్రయాణించడంతో వీరు ఇరువురు చిహాల్గని కుట్రకు బలి అయ్యారు.

→ రజియా స్త్రీ రూపంలో ఉన్న పురుషుడు అని వ్యాఖ్యానించినది–మిన్హాస్-ఉస్-సిరాజ్

→ రజియా అనంతరం బలహీనమైన పాలకులు ఢిల్లీని పరిపాలించారు.

## ✱ బాల్బన్ (క్రీ.శ 1246–1266)

→ ఇతను ఒక బానిస– ఇల్బారీ అను తెగకు చెందినవాడు

→ ఇతని అసలు పేరు బహువుద్దీన్.

→ అధికారంలోకి రాగానే చిహాల్గని అను సంస్థను అంతం చేసాడు.

→ తనకు తాను అఫ్రసియాబ్ తెగకు చెందిన వాడినని ప్రకటించుకున్నాడు.

→ జిల్లుల్లా అను నూతన సిద్ధాంతాన్ని ప్రచారం చేసాడు.

→ జిల్లుల్లా అనగా భగవంతుని నీడ అని అర్థం.

→ రాజు దైవాంశ సంభూతుడని, రాజుని అందరు గౌరవించాలని ప్రచారం చేసాడు.

→ నిరంతరం రాజదుస్తులతోనే దర్శనం ఇచ్చేవాడు. అనవసరంగా మాట్లాడటం, నవ్వడం చేసేవాడు కాదు.

→ అంతరంగికులైన ఛాంబర్లీన్‌లతో మాత్రమే మాట్లాడేవాడు.

→ బెంగాల్ గవర్నర్ అయిన తుగ్రిల్ ఖాన్ తిరుగుబాటును కఠినంగా అణిచివేసి ఇతనిని బహిరంగంగా ఉరితీసాడు.

→ తన సార్వభౌమాధికారాన్ని నిలుపెట్టుకోవడానికి అంతఃపురంలో నూతన పర్షియన్ సాంప్రదాయాలను ప్రవేశ పెట్టాడు. అవి.

1) సిజ్దా :- చక్రవర్తి ముందు సాష్టాంగ పడి నమస్కరించడం.

2) పైబోస్ :- చక్రవర్తి కుడి పాదాన్ని కానీ, సింహాసనాన్ని కానీ ముద్దు పెట్టుకోవడం.

3) నౌరోజ్ :- పర్షియా నూతన సంవత్సర పండుగ,
చక్రవర్తికి తులాభారం నిర్వహించటం.

→ ఇతని కాలంలో భారతదేశంపై మంగోలుల దండయాత్రలు

→ ఈ దండయాత్రలు అణిచి వేయడం కోసం ఉత్తర ప్రాంతంలో సైన్యాన్ని, కోటలను పటిష్ఠ పరిచారు.

→ ఇతని ప్రియకుమారుడైన మహమ్మదను కోటలకు అధిపతిగా నియమించాడు.

→ మంగోలులు మహమ్మదను హతమార్చారు.

→ మహమ్మద్ మరణంతో కృంగిపోయిన బాల్బన్ 1266 లో మరణించాడు.

### *) కైకుబాద్ (or) కైమూర్స్ :-

→ బాల్బన్ అనంతరం బానిసవంశపు పాలకుడు

→ ఇతను బాల్బన్ మనుమడు, మహమ్మద్ కుమారుడు

→ క్రీ.శ 1266 - 1290 వరకు పాలించాడు.

→ జలాలుద్దీన్ ఖిల్జీ ఇతన్ని హతమార్చి బానిస వంశాన్ని అంతం చేసాడు.

### *) ఖిల్జీ వంశం :-

→ స్థాపకుడు - జలాలుద్దీన్ ఖిల్జీ

→ ఇతని కాలంలో నయా ముస్లింలు అను నూతన శాఖ ప్రారంభం అయ్యింది.

→ నయా ముస్లింల నాయకుడు ఉలుగ ఖాన్

→ ఇతను థగ్గులు అను దారిదోపిడి దొంగలను అణిచివేసాడు.

→ థగ్గులు కాళీ మాత భక్తులు.

→ ఇతని మేనల్లుడు అయిన అల్లావుద్దీన్ ఖిల్జీ కారా అను ప్రదేశం వద్ద ఇతణ్ని హతమార్చాడు.

## *) అల్లావుద్దీన్ ఖిల్జీ (1296-1316)

→ ఇతని అసలు పేరు - అలీ గుర్షప్.

→ ఇతని బిరుదు - సికిందర్-ఇ-సాని (II^nd అలెగ్జాండర్)

→ ఇతని దండయాత్రలు :-

→ ఇతని సైనికాధికారి అయిన నస్రత్ షా గుజరాత్‌ను జయించాడు.

→ గుజరాత్ రాణి అయిన కమలాదేవిని అల్లావుద్దీన్ ఖిల్జీ వివాహం ఆడాడు.

→ కమలాదేవి కుమార్తె అయిన దేవలదేవిని అల్లావుద్దీన్ ఖిల్జీ కుమారుడు ఖిజిర్ ఖాన్ వివాహమాడాడు.

*→ ఖిజిర్‌ఖాన్, దేవల దేవి ల ప్రేమవృత్తాంతాన్ని వివరించిన గ్రంథం - ఆషికి (ప్రేయసి)

→ ఈ గ్రంథ రచయిత - అమీర్ ఖుస్రూ.

→ తన సైనికాధికారి అయిన నస్రత్ షాను పంపి మేవాడ్ రాజ్యాన్ని ఆక్రమించుకున్నాడు.

→ మేవాడ్ రాజధాని చిత్తోడ్.

*→ చిత్తోడ్‌ను చరిత్రకారులు హిందువుల స్వర్గసీమ (The paradise of the Hindus) అని పిలుస్తారు.

→ మేవాడ్ రాణి పద్మావతి. ఈమె అందచందాలను ధైర్యాన్ని గురించి వివరించిన గ్రంథం - పద్మావత్. ఈ గ్రంథ రచయిత మాలిక్ మహమ్మద్ జైసి.

→ పద్మావతి జోహర్ చేసుకుంది.

→ రాజపుత్ర మహిళలు తమ మాన రక్షణకోసం అగ్నిలోకి దూకి ఆత్మార్పణ చేసుకోవడం జోహర్. అంటారు.

*→ జోహర్‌ను గురించి వివరించిన మొట్టమొదట గ్రంథం - పద్మావత్.

*→ అల్లావుద్దీన్ ఖిల్జీ చిత్తోడ్ అను నగరానికి ఖిజిరాబాద్ అని నామకరణం చేసాడు.

## *) దక్షిణ దిగ్విజయ యాత్రలు :-

→ అల్లావుద్దీన్ ఖిల్జీ దక్షిణ దిగ్విజయ యాత్రలకు నాయకత్వం వహించిన వాడు. మాలిక్ కాఫర్.

→ మాలిక్ కాఫర్ జయించిన రాజ్యాలు →

| రాజ్యం | రాజధాని | పరిపాలకుడు |
| --- | --- | --- |
| 1) యాదవ రాజ్యం | దేవగిరి | యాదవ రామచంద్రదేవుడు (1305). |
| 2) కాకతీయ రాజ్యం | ఓరుగల్లు | రెండవ ప్రతాపరుద్రుడు (1309) |
| 3) హోయసాల రాజ్యం | ద్వారసముద్రం | వీర బల్లాల (1310) |
| 4) పాండ్య రాజ్యం | మధురై | వీర సుందర పాండ్యుడు. (1311) |

పై విజయాల వల్ల మాలిక్ కాఫర్ కీర్తిప్రతిష్ఠలు ఢిల్లీలో మారుమ్రోగిపోయాయి.

→ 1316 లో అల్లావుద్దీన్ ఖిల్జీ మాలిక్ కాఫర్ చేత హతమార్చబడ్డాడు.

*) అల్లావుద్దీన్ ఖిల్జీ పరిపాలన సంస్కరణలు :-

→ మతాన్ని రాజకీయాల నుండి వేరు చేసి పరిపాలించాడు.

→ ప్రభు వర్గాల మధ్య, ఇద్దరి మంత్రుల మధ్య వివాహ సంబంధాలను రద్దు చేసాడు.

→ మంత్రుల కదలికపై పటిష్ఠ గూఢాచారి దళాన్ని నియమించాడు.

*) సైనిక సంస్కరణలు :-

→ సైన్యంలో అశ్విక దళానికి ప్రాధాన్యతను ఇచ్చాడు.

→ ఇక్తా పద్ధతిని రద్దు పరిచి సైనికులకు నెలజీతాలు ఇచ్చే పద్ధతిని ప్రవేశపెట్టాడు.

→ సామంత సైన్యాన్ని తొలగించి విశాల సిద్ధ సైన్యాన్ని ఏర్పాటు చేసాడు.

→ గుర్రాల మార్పిడి నిరోధానికి వాటిపై ముద్రలు వేసే పద్ధతిని ప్రవేశపెట్టాడు.

→ ఈ పద్ధతిని 'దాగ్' పద్ధతి అని పిలుస్తారు.

→ సైనికుని వ్యక్తిగత వివరాలను నమోదు చేసే హులియా అను నూతన పుస్తకాన్ని ప్రారంభించెను

→ విశాల సైన్యాన్ని ఏర్పాటు చేసుకోవడం కోసం, సైన్యం తక్కువ జీతంతోనే సుఖప్రదమైన జీవితాన్ని గడపడం కోసం మార్కెట్ సంస్కరణలను ప్రారంభించాడు.

*) మార్కెట్ సంస్కరణలు :-

*→ ఇతని పరిపాలన సంస్కరణల్లో ముఖ్యమైనవి మార్కెట్ సంస్కరణలు.

→ ధరలను స్థిరీకరించి, నిర్ణయించి నూతన మార్కెట్లను ఏర్పాటు చేసారు.

→ ఈ మార్కెట్లను షహానా-యా-మండి అని పిలుస్తారు.

→ తాము నిర్ణయించిన ధరకే వస్తువులను అమ్మాలని వ్యాపారస్తులపై కఠిన ఆదేశాలను జారీ చేసాడు. మార్కెట్ సంస్కరణల వల్ల హిందూ వ్యాపారులు తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యారు.

→ హిందువులు గుర్రాలను ఎక్కరాదని, ఖడ్గాలను ధరించరాదని, తమలపాకులను వేసుకోరాదని ఆదేశాలను జారీ చేసాడు.

*) అల్లావుద్దీన్ ఖిల్జీ నిర్మించిన నిర్మాణాలు :-

ఢిల్లీలో ఇతను నిర్మించిన నూతన నగరం –1) సిరి

–(2) అలై దర్వాజా – ఈ కట్టడం మెహరౌలీ లోని కుతుబ్‌మినారకు ప్రవేశ ద్వారం.

→ ఈ కట్టడం పై శిఖరం గుర్రపునాడ ఆకారంలో ఉంటుంది.

(3) హజార్ సాతూన్ :- వెయ్యి స్తంభాలు కలిగిన ఒక గొప్ప భవనాన్ని నిర్మించాలను–కున్నాడు. కానీ నిర్మించలేక పోయాడు.

* ముబారక్ ఖిల్జీ :-

→ అల్లావుద్దీన్ ఖిల్జీ అనంతరం ఢిల్లీ పాలకుడు.

*→ ఇతను ఖలీఫాను గుర్తించకుండా పరిపాలించాడు.

*→ నేనే ఖలీఫా అని ప్రకటించుకున్న ఢిల్లీ పాలకుడు.

* ఖుస్రూ ఖాన్ :-

→ దళితుడైన ఖుస్రూ ఖాన్ సింహాసనం కోసం ఇస్లాం మతాన్ని స్వీకరించిన హిందువు.

→ ఢిల్లీ సింహాసనంపై కూర్చున్న ఏకైక హిందూ పాలకుడు ఖుస్రూ ఖాన్

→ గియాజుద్దీన్ తుగ్లక్ అను వ్యక్తి ఖుస్రూ ఖానను హతమార్చి తుగ్లక్ వంశాన్ని స్థాపించాడు.

# తుగ్లక్ వంశము

## *) గియాజుద్దీన్ తుగ్లక్ (1320-1326)

→ ఇతని కుమారుడైన జునాఖాన్ 1323 లో కాకతీయ సామ్రాజ్యాన్ని ఆక్రమించి ఢిల్లీ సుల్తానత్‌లో విలీనం చేసాడు.

→ కాకతీయ సామ్రాజ్యాన్ని పతనం చేసిన ఢిల్లీ సుల్తాన - గియాజుద్దీన తుగ్లక్.

→ రెండవ ప్రతాపరుద్రుని బంధించి ఢిల్లీకి తరలించాడు.

→ మార్గ మధ్యంలో నర్మదానదిలోకి దూకి రెండవ ప్రతాపరుద్రుడు ఆత్మహత్య చేసుకున్నాడు.

→ ఓరుగల్లు నగరానికి సుల్తానపూర్ అని నామకరణం

→ 1326 లో జునాఖాన్ తండ్రి గియాజ్-ఉద్దీన్-తుగ్లక్‌ను హతమార్చి సింహాసనాన్ని ఆక్రమించుకున్నాడు.

## *) మహమ్మద్ బిన్ తుగ్లక్ (1326-1351)

→ ఇతని అసలు పేరు జునాఖాన్

→ ఇతను పర్షియన్ భాషలో, అరబ్బీ భాషలో గణితం, భూగోళం, తర్కశాస్త్రం, వైద్య శాస్త్రం, ఖగోళశాస్త్రాలలో గొప్ప పండితుడు.

→ ఇతని చేతి వ్రాత అందంగా ఉండేది.

→ ఇతను ఖలీఫా ను గుర్తించకుండా పరిపాలించాడు. కానీ ఖలీఫా ఇతనికి మన్సూర్‌ను మంజూరు చేసాడు.

## *) ఇతని పరిపాలనా సంస్కరణలు :-

→ 1327 లో రాజధానిని ఢిల్లీ నుండి దేవగిరికి మార్చాడు.

*→ దేవగిరికి దౌలతాబాద్ అని నామకరణం చేసాడు.

→ ఇతని రాజధాని మార్పు ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంది.

→ ఖొరసాన్ దండయాత్రలోను, ఖిరాజిల్ దండయాత్రలోను విఫలం అయ్యాడు.

→ 1329 లో రాగి నాణెలను ముద్రించి వాటిపై బంగారం విలువను ముద్రించాడు.

→ రాగి నాణెల ముద్రణ ప్రజల నుండి, వ్యాపారస్తుల నుండి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంది.

→ గంగా యమునా అంతర్వేదులలో రెండు నూతన పన్నులను ప్రజలపై విధించాడు. అవి 1) ఘరి - ఇంటి పన్ను 2) చర్రి - పశువుల దానాపై వేసే పన్ను.

→ ఇతను పై పన్నులు విధించే నాటికి గంగా యమునా ప్రాంతాలలో తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు ప్రారంభమయ్యాయి.

→ రైతులను ఆదుకొనడానికి పన్నులన్నింటిని రద్దు చేసి తక్కువ వడ్డీకి తక్కావి ఋణాలను మంజూరు చేసాడు.

→ దివాన్-ఇ-కోహి అను నూతన వ్యవసాయ శాఖను ఏర్పాటు చేసాడు.

→ ఇతని పరిపాలన కాలంలో దేశవ్యాప్తంగా తిరుగుబాటు ప్రారంభం అయ్యాయి.

*→ ఇతని పరిపాలనా కాలంలో దక్షిణ భారత దేశంలో ప్రారంభమయిన రాజ్యాలు.

1) విజయనగర సామ్రాజ్యం (1336)

2) బహమనీ సామ్రాజ్యం (1347)

→ 1351 లో తిరుగుబాట్లను అణచివేస్తూ తట్టా అనే ప్రదేశం వద్ద తుగ్లక్ మరణించాడు.

*→ ఇతని మరణంతో ప్రజల నుంచి ఇతనికి, ఇతని నుండి ప్రజలకు నేటితో బాధను విముక్తి చేసేను. అని వ్యాఖ్యానించిన వాడు. — బరౌని.

*→ మహమ్మద్ బిన్ తుగ్లక్‌ను తెలివైన మూర్ఖుడు అని అన్నది — ఆచార్య లేన్‌పూల్.

→ బిన్ తుగ్లక్ ను విరుద్ధ స్వభావాల కలయిక (Mixture of the opposites) అని పేర్కొన్న చరిత్రకారుడు — మహమ్మద్ ఇస్సామి.

*) ఫిరోజ్ షా తుగ్లక్ - (1351 – 88)

→ ఇతను మహమ్మద్ బిన్ తుగ్లక్ అన్న రజ్జాక్ యొక్క కుమారుడు.

→ బిన్ తుగ్లక్ చర్యల వల్ల బాధపడిన ప్రజలకు బహిరంగ క్షమాపణను చెప్పాడు.

→ ఇతను రాజ్యాన్ని ధార్మిక సంస్థగా మార్చి షరియత్ ప్రకారం పరిపాలించాడు.

(షరియత్ – ఇస్లాం న్యాయ-చట్టం)

→ 1/10 వ వంతు భూమిశిస్తును విధించాడు.

*→ ముస్లిం చక్రవర్తులలో అత్యంత తక్కువగా భూమిశిస్తును వసూలు చేసాడు.

→ సంపన్న ముస్లిమీయులపై జకాత్ అను పన్నును విధించాడు.

→ బ్రాహ్మణులపై జిజియా పన్నును విధించాడు.

* → బ్రాహ్మణులపై జిజియా పన్నును విధించిన ఏకైక ముస్లిం ఫిరోజ్ షా తుగ్లక్.

→ దేశ రాజధాని నగరంలో బానిసలను పోషించడానికి దివాన్-ఇ-బందెగామి అను ప్రత్యేక శాఖను ఏర్పాటు చేసాడు.

→ ప్రజాధనంతో (ప్రభుత్వమే) నిర్వహించే వైద్యశాలలను ఏర్పాటు చేసాడు.

→ ఈ వైద్యశాలలకు గల పేరు. — దార్-ఉల్-షిఫా

→ నిరుద్యోగుల కోసం ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్‌లను ఏర్పాటు చేసాడు

→ వృద్ధాప్య పింఛన్‌లను మంజూరు చేసాడు

→ తోటల పెంపకానికి అధిక ప్రాధాన్యం ఇచ్చి బందుసేద్య పద్ధతిని ప్రవేశపెట్టాడు.

→ ఇతను నిర్మించిన నూతన నగరాలు

1) ఫిరోజాబాద్
2) జౌన్ పూర్
3) కోట్ల
4) హిస్సార్

* → జౌన్‌పూర్‌ను చరిత్రకారులు Siraj of the East అని వ్యవహరిస్తారు.

→ కోట్ల ఒక విశాలమైన మైదానాన్ని, తోటలను, వేసవి విడిది గృహాలను నిర్మించాడు

→ ఇతను నిర్మించిన వేసవి విడిది గృహాలకు House Khasa అని పేరు.

→ అశోకుడు వేయించిన మీరట్, తోప్రా అను శాసనాలను ఢిల్లీకి తరలించాడు.

→ కుతుబ్ మినార్ నిర్మాణానికి మరమ్మత్తులు చేయించాడు.

→ ఇతను రచించుకున్న స్వీయ-చరిత్ర గ్రంథం — ఫుతూహాత్-ఇ-ఫిరోజ్ షాహి.
(Victory of the Firoj she)

→ సంస్కృత గ్రంథాలను పర్షియన్ భాషలోకి అనువదించడానికి ప్రత్యేక అనువాద శాఖను ఏర్పాటు చేసాడు.

→ చరిత్రకారులు ఇతనిని అక్బర్ ఆఫ్ ది ఢిల్లీ సుల్తానత్ అని, నిర్మాణాల సుల్తాన్ అని వ్యవహరిస్తారు.

→ ఇతని పరిపాలనా కాలం నాటి లోపాలు ఇక్తా పద్ధతిని పునః ప్రవేశపెట్టాడు.

→ పరిపాలనలో 'ఉలేమాల' ఆధిపత్యం పెరిగి అవినీతి పెచ్చుమీరింది.

→ భూస్వామ్య వ్యవస్థ ఎక్కువై సామాన్య రైతులు ఇబ్బంది పడ్డారు.

→ ఖలీఫాను గౌరవించి అతని ఆదేశానుసారం పరిపాలించాడు.

*→ రెండు సార్లు మన్సూరుని పొందాడు.

→ పూరీ లోని జగన్నాథ ఆలయాన్ని, గుజరాత్ లోని సోమనాథ ఆలయాన్ని దోచుకున్నాడు.

*→ సింధూ ప్రాంతంలో దండయాత్రకి వెళ్ళి థార్ ఎడారిలో దారి తప్పాడు.

## నాసిరుద్దీన్ తుగ్లక్ (1388-1414)

→ ఇతను చిట్టచివరి తుగ్లక్ సుల్తాన్.

→ ఇతని పరిపాలన కాలంలో భారత్ పైకి దండెత్తి వచ్చిన సమర్ ఖండ్ పరిపాలకుడు — తైమూర్.

→ తైమూర్ ను తామర్లేన్ అని కూడా పిలుస్తారు.

→ దాదాపు 90 వేల సైన్యంతో తైమూర్ ఢిల్లీ పైకి దండెత్తాడు.

→ తైమూరు దండయాత్రల వల్ల తుగ్లక్ వంశం పతనం అయి ఢిల్లీ సుల్తానత్ బలహీన పడింది.

## సయ్యుద్ వంశం

→ స్థాపకుడు — ఖిజిర్ ఖాన్

→ ఇతను తైమూర్ వంశపు ప్రతినిధిగా భారత్ ను పరిపాలించాడు.

*→ స్వతంత్ర్యంగా పరిపాలించని ఏకైక ఢిల్లీ సుల్తాన్ ఖిజిర్ ఖాన్

→ సయ్యుద్ వంశ చివరి పాలకుడు — అల్లావుద్దీన్ ఆలంషా.

→ ఇతనిని బహలాల్ లోడి పతవుర్చి లోడి వంశాన్ని స్థాపించాడు.

## లోడి వంశము

→ వీరు ఆఫ్ఘన్ తెగకు చెందినవారు.

→ స్థాపకుడు - బహలాల్ లోడి

→ ఈ వంశంలో గొప్ప చక్రవర్తి — సికిందర్ లోడి.

*) సికందర్ లోడి :-

→ ఇతను పర్షియా భాషలో గొప్పకవి.

→ ఇతని కలం పేరు Gul Rukhi

→ ఇతను నిర్మించిన నూతన నగరం – ఆగ్రా).

→ రాజధానిని ఢిల్లీ నుండి ఆగ్రాకు మార్చాడు.

→ భూమిని సర్వే చేయడానికి సికందర్ ఘజ్ అను నూతనకొలబద్దను తయారు చేయించాడు (32 units)

→ ఇతని సమకాలికుడైన భక్తి ఉద్యమకారుడు – కబీర్ (కారల్‌మార్క్స్ of ఇండియా)

→ కబీర్ ఒక వితంతు బ్రాహ్మణ స్త్రీకి కాశీలో జన్మించాడు.

→ నీరు, నీమా. అను దూదేకుల కులస్థులు ఇతనిని పెంచి పెద్ద చేసారు.

→ ఇతను నిర్గుణ భక్తి ఉద్యమ కారుడు.

→ ఇతని పద్యాలను దోహా అని అంటారు.

→ ఇతను హిందూ ముస్లింల ఐకమత్యం కోసం పాటుపడుతూ రామ్ రహీమ్ ఒకాడేనని బోధించాడు. ఇతని దోహాలలో ముఖ్యమైనవి.

రాయిని పూజిస్తే అది నీకు వరమిస్తే
నేనొక పెద్ద పర్వతాన్నే పూజిస్తాను

→ గంగా నదిలో మునగడం ద్వారా నీకు ముక్తి లభిస్తే
నీకన్నా కప్ప పిల్లకే ముందుగా ముక్తి లభిస్తుంది.

→ తల కొరిగించుకోవడం ద్వారా నీకు మోక్షం లభిస్తుంది అనుకుంటే
నీ కన్నా గొర్రె పిల్లకు ఎక్కువసార్లు మోక్షం లభిస్తుంది.

→ కల్మషమైన మనసులో కాబా శిలవైపు నడిస్తే నీకు ముక్తి రాదు.
కాళ్ళ నొప్పులు వస్తాయి.

→ సంస్కృత భాష బావిలోని నీరు లాంటిది.
సామాన్యుల భాష ప్రవహిస్తున్న నది లాంటిది.

→ ప్రేమ ద్వారా ద్వేషాన్ని జయించండి.
మానవులకు ప్రేమను పంచండి.

→ కబీర్ సమాధి మాంఘీర్ అను ప్రదేశం వద్ద ఉంది.

→ చిట్టచివరి లోడి సుల్తాన్ - ఇబ్రహీం లోడి.

→ 1526 April 21 న జరిగిన మొదటి పానిపట్ యుద్ధంలో బాబర్ ఇతనిని ఓడించి ఢిల్లీ సుల్తానత్‌ను అంతం చేసాడు.

→ ఢిల్లీ సుల్తానుల యుగంలో హిందుస్థానీ సంగీతం ప్రారంభం అయి గొప్పగా అభివృద్ధి చెందింది

→ ఈ యుగంనాటి గొప్ప హిందుస్థానీ గాయకుడు, రచయిత - అమీర్ ఖుస్రూ.

## అమీర్ ఖుస్రూ :-

→ ఇతను తన జీవితకాలంలో <u>8 మంది</u> సుల్తానుల పాలనాకాలాన్ని చూసాడు.

→ ఇతని బిరుదు తూతీ - ఏ - హింద్ (భారతదేశపు రామచిలుక)

→ ఇతను హిందుస్థానీ సంగీతంలో <u>19</u> నూతన రాగాలను ఆవిష్కరించాడు.

→ <u>కవాలీ</u> అను హిందుస్థానీ సంగీత పద్ధతిని భారత్‌లో అభివృద్ధి పరిచాడు.
(The Father of the Indian Khevali)

→ ఇతను కనుగొన్న సంగీత పరికరాలు -

1) సితార
2) సారంగి
3) తబలా

→ ఇతను రచించిన గొప్ప గ్రంథాలు

1) ఆషికి
2) మిఫ్తా - ఉల్ - మిఫ్తా (జలాలుద్దీన్ ఖిల్జీ విజయాలు)
3) ఖైన్ - ఉల్ - ఫుతా (అల్లావుద్దీన్ ఖిల్జీ విజయాలు)
4) తుగ్లక్ - ఇ - తుగ్లక్ నామా (గియాజుద్దీన్ తుగ్లక్ విజయాలు)

→ ఇతను హజరత్ నిజాముద్దీన్ యొక్క శిష్యుడు.

→ ఇతని సమాధి నిజాముద్దీన్ సమాధి ప్రక్కనే ఢిల్లీలో కలదు.

→ ఇతని వాక్యానాలు - "పర్షియాలో మానవునిగా పుట్టడం కన్నా భారత్‌లో కుక్కగా పుట్టడానికే నేను ఇష్టపడతాను."

→ భారతదేశం పవిత్ర కర్మభూమి.

→ చక్రవర్తి ధరించిన ప్రతి ముత్యం, రైతు కన్నీటి చుక్క.

→ భూమిపై స్వర్గమనేది ఉంటే –

– అది భారత దేశమే

– అది భారత దేశమే.

– అది భారత దేశమే

→ ఢిల్లీ సుల్తానుల కాలంలో సమాధుల శిల్పకళ గియాజుద్దీన్ తుగ్లక్ కాలంలో ప్రారంభించబడి అనంతర కాలంలో గొప్పగా అభివృద్ధి చెందింది.

## భక్తి ఉద్యమం

→ మధ్యయుగ భారతదేశ చరిత్రలో హిందూ సిద్ధాంతాలను భక్తి ఉద్యమకారులు ప్రచారం చేసారు.

*→ భక్తి అను సిద్ధాంతాన్ని మొట్టమొదటిసారిగా వివరించిన గ్రంథం – శ్వేతాశ్వతరోపనిషత్.

→ భగవద్గీతలో భాగవత పురాణంలో ఈ సిద్ధాంతాలు వివరించబడ్డాయి.

*) భక్తి ఉద్యమం యొక్క లక్షణాలు :–

1) యజ్ఞ యాగాలను నిరసించడం.
2) బ్రాహ్మణాధిక్యతను నిరసించడం.
3) కుల వ్యవస్థలోని అసమానతలను ప్రశ్నించడం.
4) ప్రాంతీయ భాషలలో భక్తిని ప్రబోధిస్తూ ప్రజలలో మమేకమవడం.

→ భక్తి ఉద్యమ కారులు 2 రకాలు

1) సగుణ భక్తి ఉద్యమ కారులు
2) నిర్గుణ భక్తి ఉద్యమ కారులు.

→ భగవంతుని ఉనికిని అంగీకరించి విగ్రహాల రూపంలో అతడిని పూజించమని బోధించేవారు సగుణ భక్తి ఉద్యమకారులు.

→ భగవంతుని ఉనికిని వ్యతిరేకించి విగ్రహారాధనను వ్యతిరేకించే వారు నిర్గుణ భక్తి ఉద్యమ -కారులు.

దక్షిణ భారతదేశంలో మొదటిసారిగా భక్తిని ప్రచారం చేసినవారు

— ఆళ్వారులు, నాయనారులు.

*) <u>జగద్గురు</u> <u>ఆదిశంకరాచార్య</u> (క్రీ.శ 788 – 820) (only 32yr)

→ ఇతని తల్లిదండ్రులు శివగురు, ఆర్యాంబ

→ జన్మించిన ప్రదేశం – కేరళలోని కలాడి.

→ ఇతను వివరించిన సిద్ధాంతం — అద్వైతము.

*→ ఈయన కార్యాకారణ సంబంధ సిద్ధాంతాన్ని వివరించాడు.

→ ఈ సిద్ధాంతం బుద్ధుడు ప్రతిపాదించిన ప్రతీత్య సముత్పాద సిద్ధాంతాన్ని పోలి వుంటుంది.

*→ ఆదిశంకరాచార్యుడిని ప్రచ్ఛన్న బుద్ధుడు (Cripto Bhudda) అని పిలుస్తారు.

→ ఈయన జగం మిథ్యా అను పదాన్ని ఎక్కువగా ప్రచారం చేసాడు.

→ ఆత్మ, పరమాత్మ ఒకటేనని, ఆత్మ పరమాత్మలో విలీనం కావడమే మోక్షమని, మోక్షానికి వేదాలు మార్గమని పేర్కొన్నాడు.

→ ఉపనిషత్తులపైన బ్రహ్మసూత్రాలపైన భగవద్గీతపైన వ్యాఖ్యానాలు రచించాడు.

→ అద్వైత సిద్ధాంతాన్ని ఆచరించే వారిని స్మార్తులు అని పిలుస్తారు.

→ 32 సంవత్సరాల వయస్సులో కేదార్‌నాథ్‌లో మరణించాడు.

→ హిందుత్వ సిద్ధాంతాన్ని ప్రతిపాదించడానికి, ప్రచారం చేయడానికి 4 మఠాలను ప్రారంభించాడు.

1) ఉత్తర భారతదేశంలో కేదార్‌నాథ్ లేదా బద్రీనాథ్
(ఈ మఠాన్ని జ్యోతిర్లింగ మఠం అని అంటారు)

2) దక్షిణ భారత దేశంలో శృంగేరి వద్ద మరొక మఠాన్ని స్థాపించాడు.
— శారద మఠం

3) తూర్పు భారత్‌లో పూరీ వద్ద మఠం — గోవర్ధన మఠం

4) పశ్చిమ భారత్‌లో ద్వారకా మఠం — కాళికా మఠం.

→ కేరళలోని ఆలయాన్ని ఆది శంకరాచార్యుడు పునః ప్రారంభించాడు.

* శ్రీమాన్ రామానుజాచార్య :-

→ మొట్టమొదట భక్తి ఉద్యమకారుడు.

→ ఈయన వివరించిన సిద్ధాంతం — విశిష్టాద్వైతం.

→ చోళ చక్రవర్తుల ఇబ్బందుల వల్ల తమిళనాడు ప్రాంతాన్ని వదిలి మహారాష్ట్రలో భక్తిని ప్రభోదించాడు

→ ఆత్మ, పరమాత్మ వేరని ఆత్మ పరమాత్మలో విలీనం కావడమేనని మోక్షమని మోక్షానికి మార్గం విష్ణువు అని బోధించాడు.

→ ఈయన మోక్షానికి సూచించిన మార్గం — శ్రీ వైష్ణవ మార్గం.

→ భగవంతుడు "సత్యం శివం సుందరం" అని బోధించాడు.

* మధ్వాచార్యుడు

→ ఇతను శ్రీవైష్ణవ భక్తుడు.

→ ఇతను వివరించిన సిద్ధాంతం — ద్వైతం

→ ప్రపంచం వాస్తవమని విష్ణువుని ఎరుగుటయే మోక్షమని ఇతను వివరించాడు.

→ ఆది శంకరాచార్య, రామానుజాచార్య, మధ్వాచార్యులను త్రిమతాచార్య అనిపిలుస్తారు.

→ *) వల్లభాచార్యుడు :-

→ ఇతని పూర్వీకులు తెలంగాణ ప్రాంతానికి చెందినవారు.

→ ఇతను శ్రీకృష్ణుని భక్తుడు.

→ జ్ఞానానికి ఇతను చెప్పిన మార్గం — కరుణ

→ మోక్షానికి ఇతను వివరించిన సిద్ధాంతం — శుద్ధ అద్వైతం.

* నింబార్కుడు :-

→ ఇతను ఆంధ్ర ప్రాంతానికి చెందిన వాడు.

→ కృష్ణ తత్వాన్ని ప్రభోధించాడు.

→ మోక్షానికి ఇతను వివరించిన సిద్ధాంతం ద్వైతాద్వైతం

→ ద్వైతాద్వైతానికి మరొక పేరు భేదాభేద

→ ఇతను రచించిన గ్రంథాలు — 1) వేదాంత 2) పారిజాత సౌరభం (2 తెలుసులో రాసాడు)

* ) **రామానందుడు :-**

→ ఇతను శ్రీరాముని భక్తుడు.

→ భక్తి ఉద్యమాన్ని ఉత్తర భారతదేశంలో ప్రచారం చేసాడు.

→ ఇతను శ్రీమాన్ రామానుజాచార్యున్ని గురువుగా అంగీకరించాడు.

→ శ్రీమాన్ రామానుజాచార్యున్ని సిద్ధాంతాలను అలహాబాద్‌లో ప్రచారం చేసాడు

→ తక్కువ కులంలో పుట్టిన వాడే మోక్షానికి అర్హుడనీ, వారిని భగవంతుడు ఎక్కువగా ప్రేమిస్తాడని వివరించాడు.

→ వివిధ కులాలకు చెందిన 12 మంది ఇతని శిష్యులుగా చేరారు.

→ ఇతని శిష్యులలో ముఖ్యమైనవాడు — కబీర్

* ) **గురూనానక్ :-**

→ సిక్కు మత స్థాపకుడు

→ ఇతను జన్మించిన ప్రదేశం — తల్వాండి (పాకిస్తాన్ పంజాబ్)

→ తన 30వ ఏట బియాస్ నది తీరంలోని సుల్తాన్ పూర్ అను గ్రామం వద్ద జ్ఞానోదయాన్ని పొందాడు.

→ విగ్రహారాధనను ఖండించి కులవ్యవస్థను నిరసించి విశ్వమానవ సౌభ్రాతృత్వాన్ని ప్రచారం చేసాడు.

→ ఇతను శిష్యులను సిక్ అని పిలుస్తారు. (శిష్)

→ ఇతను కర్తార్ పూర్ అను గ్రామంలో మరణించాడు.

* ) **గురు అంగద్ :-** రెండవ సిక్కు మత గురువు.

→ గురుకా లంగర్ అను సిద్ధాంతాన్ని ప్రచారం చేసాడు.

→ సహపంక్తి భోజనాలు ఈ సిద్ధాంతం ముఖ్య లక్షణం.

→ ఇతను గురుముఖి లిపిని అభివృద్ధి పరిచాడు.

* ) **గురు అమర్‌దాస్ :-** 3వ సిక్కు మత గురువు.

→ సతీసహగమన వ్యవస్థను, పరదా పద్ధతిని ఖండించాడు.

*) **గురు రాందాస్** :- 4 వ సిక్కు మతగురువు.

→ ఇతను అక్బరకు సమకాలికుడు.

→ అక్బర్ ఇతని ఆశీస్సులను పొందాడు.

→ అమృత్‌సర్ వద్ద కొంత భూమిని ఇతనికి అక్బర్ విరాళంగా

→ ఆ భూమిలో ఇతను ఒక సరస్సును త్రవ్వించాడు.

→ 1577 లో సరస్సు మధ్యలో స్వర్ణ దేవాలయ నిర్మాణాన్ని ప్రారంభించాడు.

*) **గురు అర్జున్ సింగ్** :- 5 వ సిక్కు మత గురువు.

→ ఆదిగ్రంథ్ అను గ్రంథాన్ని గురుముఖి లిపిలో

→ ఆదిగ్రంథ్ లో గురునానక్ బోధనలు కలవు

→ ఈ గ్రంథానికి మరొక పేరు - గురుగ్రంథ్ సాహెబ్.

→ ఈ గ్రంథం సిక్కులకు పవిత్ర గ్రంథం.

*→ స్వర్ణదేవాలయ నిర్మాణాన్ని ఇతను పూర్తి చేసాడు.

→ ఇతను జహాంగీర్ కు సమకాలికుడు.

→ జహాంగీర్ కుమారుడైన ఖుస్రూకు రాజకీయ ఆశ్రయం ఇచ్చాడు. ఫలితంగా జహాంగీర్ ఇతనికి మరణ శిక్ష విధించాడు.

→ మొగల్ చక్రవర్తుల చేతిలో మరణశిక్షకు గురికాబడిన మొదటి సిక్కు మతగురువు.

*) **గురు హర గోవింద్** :- 6 వ సిక్కు మత గురువు

*) **గురు హర రాయ్** :- 7 వ సిక్కు మత గురువు.

*) **గురు హర కిషన్** :- 8 వ సిక్కు మత గురువు

→ చిన్నతనంలోనే మశూచి వ్యాధి సోకి మరణించాడు.

*) **గురు తేజ్ బహదూర్** :- 9 వ సిక్కు మతగురువు.

→ గురు హరగోవింద్ కుమారుడు.

→ ఇతను ఔరంగజేబుకు సమకాలికుడు.

→ ఇస్లాం మతాన్ని స్వీకరించనందుకు ఔరంగజేబు ఇతనికి మరణశిక్ష విధించాడు.

→ మొగలాయిల చేతిలో మరణశిక్షకు గురికాబడిన 2 వ సిక్కు మతగురువు ఈయనే.

→ సిక్కులు ఇతనిని సచ్చా పాదుషా అని కీర్తిస్తారు.

*) గురుగోవింద్ సింగ్ :- 10 వ & చివరి సిక్కు మతగురువు.

→ మొగల్ చక్రవర్తులైన ఔరంగజేబ్ కు & I-బహదూర్ షాకు సమకాలికుడు.

→ సిక్కులను సైనిక శక్తిగా మార్చాడు.

→ ఔరంగజేబుతో నిరంతరం పోరాడాడు.

→ పిచ్చుకలను డేగలు లాగా, పిల్లిని పులి లాగా మార్చే శక్తి ఇతనికి కలదని సిక్కుల నమ్మకం.

*→ సిక్కులలో 'ఖల్సా' అను వ్యవస్థను ప్రారంభించాడు.

→ 'ఖ' అను అక్షరంతో కలిగిన 5 వస్తువులను సిక్కులు ఖచ్చితంగా ధరించాలని ఆదేశించాడు.

1) కేశ్ - జుట్టు
2) కంఘ - దువ్వెన
3) కఛ - పొట్టి లాగు
4) కర్హ - ఇనుప కడియం
5) కృపాణ్ - పెద్ద ఖడ్గం.

→ మొఘల్ చక్రవర్తి మొదటి బహదూర్ షా ఇతనితో సంధిని చేసుకున్నాడు.

*→ ఇతని అనంతరం సిక్కుల సైనిక నాయకునిగా ఎదిగిన వాడు-బందా బహదూర్.

→ ఆంగ్లేయుల కాలంలో సిక్కులు ఏకమై వీరితో నిరంతరం పోరాడారు.

→ భారత స్వాతంత్ర్యానంతరం శిరోమణి గురుద్వార ప్రబంధక్ కమిటీ ఏర్పాటు చేయబడింది.

*) సూర్ దాస్ :-

→ ఇతను శ్రీకృష్ణుని భక్తుడు, వల్లభాచార్యుని శిష్యుడు.

→ కృష్ణ తత్వాన్ని ప్రచారం చేసాడు. ఇతను రచించిన గ్రంథాలు

1) సూర సాగర్
2) సూర్ సురావళి

*) మీరాబాయి :-

→ ఈమె సిసోడియా వంశానికి చెందిన మహిళ.

→ మేవాడ్ ను పరిపాలించే రాణా సంగ్రామ సింహుని కుమారుడు భోజరాజుని వివాహం చేసుకుంది.

→ భోజరాజు మరణానంతరం వితంతువుగా రాగమార్గం ద్వారా కృష్ణ ప్రచారం చేసింది.

→ మోక్షానికి ఈమె సూచించిన మార్గం – రాగమార్గం.

*) తులసీ దాస్ :-

→ ఇతను శ్రీరాముని భక్తుడు.

→ ఇతను రచించిన గ్రంధాలు – రామ చరిత మానస్ (హిందీ రామాయణ గ్రంథం) కవితావళి, వినయ పత్రిక

*) చైతన్యుడు :-

→ బెంగాల్ ప్రాంతంలో విష్ణు తత్వాన్ని ప్రచారం చేసాడు.

→ శ్రీకృష్ణుని జీవితం, శ్రీకృష్ణుని బోధనలు మానవులకు అవసరమని, ఆచరించమని ప్రబోధించాడు.

→ ఇతని అసలు పేరు – విశ్వంభర మిత్ర.

→ ఇతన్ని ఇతని శిష్యులు చైతన్య దేవ్ గా కీర్తించారు.

*) శంకర దాస :-

→ అస్సాం ప్రాంతంలో, ఈశాన్య భారతదేశంలో భక్తిని ప్రచారం చేసాడు.

→ ఇతని ప్రభావం వల్ల అస్సాం ప్రాంతాన్ని పరిపాలించే అహోం వంశానికి చెందిన సుహాంగ్ ముంగ్ ఉంగ్ హిందూ మతాన్ని స్వీకరించాడు.

→ హిందూ మత స్వీకరణ అనంతరం స్వర్గ నారాయణ అని పేరు మార్చుకున్నాడు.

*) నామ్ దేవ్ :- ఇతను నిర్గుణ భక్తి ఉద్యమకారుడు.

* ముస్లింలు విగ్రహాలను ధ్వంసం చేస్తున్నప్పుడు అవి ఎడవలేదు కావునా వాటికి జీవం లేదు.

*) <u>ఏకనాథ్</u> :- మహారాష్ట్ర భక్తి ఉద్యమకారుడు.

→ అంటరాని కులానికి చెందిన వాడు.

→ ఇతను మరాఠి భాషలో రచించిన గ్రంథాలు చతుశ్లోకి భాగవతం, రుక్మిణి స్వయంవరం, భావార్థ రామాయణం.

→ ఇతని పద్యాలను అభాంగాలు అని అంటారు.

*) <u>సమర్థ రామదాసు</u> :-

→ మహారాష్ట్ర ప్రాంతంలో పాండురంగ స్వామి భక్తిని ప్రచారం చేసాడు.

*→ శివాజీ యొక్క ఆధ్యాత్మిక గురువు.

*) <u>జ్ఞానేశ్వర</u> :-

→ మరాఠా దేశంలో మరాఠీ భాషలో భక్తిని ప్రచారం చేసాడు.

→ ఇతను రచించిన గ్రంథం - జ్ఞానేశ్వరి. (భగవద్గీతపై రాసిన మరాఠీవ్యాఖ్యానం)

→ జ్ఞానేశ్వరికి మరొక పేరు - భావార్థ దీపిక

*) <u>సూఫీ ఉద్యమం</u> :-

→ ఇస్లాం మతంలో వచ్చిన సంస్కరణ ఉద్యమమే - సూఫీ మతం.

→ సూఫీ ఉద్యమ కారులు మధ్య ఆసియా నుండి భారత్‌లోకి ప్రవేశించి స్థానిక భాషలలో భక్తిని ప్రచారం చేసారు.

→ సూఫీ అను పదం సూఫ్ అనుపదం నుండి ఉద్భవించింది.

→ సూఫ్ అనగా గొంగళి లేదా పవిత్రుడు అని అర్థం.

→ సూఫీ మతంలోని పరంపరను షిల్ షిలా అని అంటారు.

→ అబుల్ ఫజల్ ప్రకారం భారత్‌లోని సూఫీ మఠాల సంఖ్య - 14

*) <u>చిస్తి షిల్ షిలా</u> :- స్థాపకుడు - ఖ్వాజా మొయినుద్దీన్ చిస్తి

→ ఇతని మరో పేరు - ఖ్వాజా గరీబ్ నవాబ్

→ అజ్మీర్ ప్రాంతంలో భక్తిని ప్రచారం చేసాడు.

→ ఇతని సమాధి (లేదా) దర్గా అజ్మీర్‌లో కలదు.

→ ఇతని ముఖ్య శిష్యులు

1) ఖ్వాజా కుతుబుద్దీన్ భక్తియార్ కాకి.

2) హజరత్ నిజాముద్దీన

3) బాబా ఫరీద్ — బాల్బన్ ఇతని శిష్యుడు.

4) నూరుద్దీన ఋషి — కాశ్మీర్‌లో భక్తిని ప్రచారం చేసాడు.
ఇతని సమాధి షరారే షరీఫ్ లో (జమ్ము & కాశ్మీర) కలదు.

5) ఖ్వాజా గేసుదరాజ్ — గుల్బర్గాలో భక్తిని ప్రచారం చేసాడు.
— ఇతని సమాధి గుల్బర్గాలో కలదు.

*) వివిధ సూఫీ శాఖలు — స్థాపకులు

1) సుహ్రావర్ది — షేక్ షహాబుద్దీన్
2) ఖద్రి — షేక్ అబ్దుల్ ఖాదిర
3) నక్షబంది — ఖ్వాజా ఒబేదుల్లా
4) రౌషనీయు — బయాజిత్
5) సత్తారీ — అబ్దుల్ సత్తార్
6) ఫిరదౌసీ — బద్రుద్దీన్

*→ హిందూ వేదాంతంచే ఎక్కువగా ప్రభావితం అయిన సూఫీ మతస్థుడు
— ఖ్వాజా షేక్ ఇస్మాయిల్.

# మొఘల్ సామ్రాజ్యం

→ 1526-1707 వరకు గల యుగాన్ని గొప్ప మొఘలాయిల యుగం అంటారు.

→ 1707-1857 వరకు గల యుగాన్ని మలి మొఘల్ చక్రవర్తుల యుగం అంటారు.

→ మొఘల్ సామ్రాజ్య స్థాపన కాలంలో భారతదేశంలో వివిధ రాజ్యాల మధ్య రాజకీయ ఐక్యత లేకుండేది.

→ ఈ కాలంలో ఢిల్లీని పరిపాలిస్తున్న వాడు ఇబ్రహీం లోడి.

→ మేవాడ్ రాజపుత్ర రాజ్యాన్ని పరిపాలిస్తున్న వాడు రాణా సంగ్రామ సింహుడు.

→ పంజాబ్‌ను పరిపాలిస్తున్నవాడు. దౌలత్ ఖాన్ లోడి

→ బెంగాల్‌ను పరిపాలిస్తున్న వాడు నస్రత్ షా.

→ విజయనగరాన్ని పరిపాలిస్తున్న వాడు శ్రీకృష్ణ దేవ రాయలు.

→ బహమనీ సామ్రాజ్యం 5 రాజ్యాలుగా విడిపడి ఉండేది. అవి

1) అహ్మద్ నగర్‌ను పరిపాలిస్తున్న వంశం నిజాం షాహీ
2) బీదర్ — బరీద్ షాహీ
3) బీజాపూర్ - ఆదిల్ షాహీ
4) బీరార్ - ఇమ్మాత్ షాహీ
5) గోల్కొండ - కుతుబ్ షాహీ

→ గోల్కొండ పాత పేరు - మంగళవరం తర్వాత గొల్లకొండగా పేరు వచ్చింది.

→ మొఘల్ సామ్రాజ్య స్థాపకుడు - బాబర్

## ✱) బాబర్ : (1526-30)

→ ఇతని అసలు పేరు జహీరుద్దీన్ మహ్మద్

→ టర్కీ భాషలో బాబర్ అనగా పులి అని అర్థం.

→ 1483 లో ఫర్గానాలో జన్మించాడు.

→ తల్లి వైపున ఛంగీజ్ ఖాన్ వంశానికి, తండ్రి వైపున తైమూర్ వంశానికి చెందిన వాడు.

→ 1494 లో వంశపారంపర్యంగా ఫర్గానాకు పాలకుడు అయ్యాడు.

→ సింహాసనం అధిష్టించిన సంవత్సర అనంతరం సమర్‌ఖండ్‌ను ఆక్రమించాడు.

→ దురదృష్టవశాత్తు ఫర్గానాను, సమర్‌ఖండ్‌ను కోల్పోయాడు.

→ రాజ్య భ్రష్టుడు అయి అడవుల వెంట తిరుగుతూ 1504 లో కాబుల్‌ను

→ 1522 లో ఖాందహార్‌ను ఆక్రమించుకున్నాడు.

*→ బాబర్‌ను భారత్‌పైకి దండెత్తి రమ్మని ఆహ్వానించిన వారు

1) దౌలత్ ఖాన్ లోడి 2) రాణా సంగ్రామ సింహుడు.

*) మొదటి పానిపట్టు యుద్ధం (1526 April 21)

→ ఈ యుద్ధంలో లోడి పాలకుడైన ఇబ్రహీం లోడిని ఓడించాడు.

→ ఈ యుద్ధంలో ఇబ్రహీం లోడి సైన్యం దాదాపు 150000.

→ బాబర్ సైన్యం 12000.

*→ ఈ యుద్ధంలో బాబర్ అనుసరించిన నూతన యుద్ధ పద్ధతి — రూమి.

→ ఫిరంగి దళాన్ని, కందకాలను ఎక్కువగా ఉపయోగించడం రూమి యుద్ధ పద్ధతి.

→ బాబర్ ఫిరంగి దళానికి అధిపతులు ఉస్తాద్ అలీ, ముస్తఫా అలీ.

→ I-పానిపట్టు యుద్ధ విజయంతో భారతదేశంలో మొఘల్ సామ్రాజ్యం స్థాపించబడింది.

*) కాణ్వా యుద్ధం :- (1527 March-17)

→ ఈ యుద్ధంలో బాబర్ మేవాడ్ పాలకుడైన రాణా సంగ్రామ సింహుడిని

→ యుద్ధ ప్రారంభంలో మద్యం మానివేస్తానని ఇక మీదట మీకోసమే బ్రతుకుతానని బాబర్ సైనికులకు మాట ఇచ్చాడు.

→ స్వయంగా మద్యం సీసాలను బద్దలు చేసాడు.

*→ మేవాడ్ రాజ్యంపై జిహాద్‌ను ప్రకటించాడు.

*→ బాబర్ జిహాద్ ప్రకటించిన ఏకైక యుద్ధం — కాణ్వా

→ ఫిరంగి దళాన్ని సమర్థవంతంగా ఉపయోగించి ఈ యుద్ధంలో విజయం సాధించాడు.

→ ఈ విజయానంతరం బాబర్ స్వీకరించిన బిరుదు — ఘాజీ

→ ఘాజీ అనగా యోధుడు అని అర్థం.

*→ కాణ్వా యుద్ధ విజయంలో భారతదేశంలో మొఘలాయిల అధికారం సుస్థిరం అయ్యింది.

*) **చందేరి యుద్ధం:-** (1528 Jan 29)

→ ఈ యుద్ధంలో మాల్వా పరిపాలకుడైన మేదినీరాయ్‌ని ఓడించాడు.

*) **ఘోఘ్రా యుద్ధం:** (1529 మే 6)

→ ఈ యుద్ధంలో ఆఫ్ఘన్ కూటమిని ఓడించాడు.

→ నిరంతరం యుద్ధాలలో మునిగి తేలడం వలన ఆరోగ్యం క్షీణించి 1530 Dec 26 -న బాబర్ మరణించాడు

→ బాబర్ సమాధి గల ప్రదేశం — కాబుల్

→ బాబర్ రచించుకున్న ఆత్మకథ — తుజుక్-ఇ-బాబరీ (or) బాబర్ నామా

→ ఈ గ్రంథం తుర్కీ భాషలో

→ తన జీవితంలోని సంఘటనలను, భారత్‌లోని ప్రకృతి సౌందర్యాన్ని బాబర్ ఈ గ్రంథంలో వివరించాడు.

*→ బాబర్ చే పెద్ద మోసగాడిగా అభివర్ణించబడిన భారతదేశ పాలకుడు — రాణా సంగ్రామ సింహుడు.

→ బాబర్ చే గొప్పగా పొగడబడిన దక్షిణ భారతదేశ పాలకుడు — కృష్ణ దేవరాయలు

→ బాబర్ నామాను పర్షియన్ భాషలోకి తర్జుమా చేసిన వాడు — అబ్దుల్ రహీమ్

→ ఈ గ్రంథాన్ని ఆంగ్లంలోకి తర్జుమా చేసిన వాడు — Henry Bewardik

→ బాబర్ రచించిన మరో గ్రంథం — ముస్నవి

→ ఒక ప్రఖ్యాత సూఫీ భక్తి ఉద్యమకారుడు పర్షియన్ భాషలో రచించిన గ్రంథాన్ని బాబర్ ముస్నవి అనే పేరుతో టర్కీ భాషలోకి అనువదించాడు.

→ బాబర్ బిరుదులు — స్వీయ చరిత్రల రారాజు (THE PRINCE OF AUTOBIOGRAPHY) 2) ప్రకృతి ప్రేమికుడు, 3) ఘాజీ (యోధుడు) 4) పులి.

*) <u>హుమాయున్</u> (1530-1540, 1555-56)

→ ఇతని గురించి వివరించే గ్రంథం – హుమాయున్

→ ఈ గ్రంథ రచయిత – గుల్‌బదన్ బేగం (హుమాయున్ సోదరి)

*→ హుమాయున్ అనగా – అదృష్టవంతుడు

→ సింహాసనం అధిష్ఠించిన వెంటనే తైమూర్ సాంప్రదాయం ప్రకారం సోదరులకు రాజ్యాన్ని పంచి ఇచ్చాడు.

→ గుజరాత్ పాలకుడు బహదూర్ షా మేవాడ్ రాజ్యంపై దాడి చేసాడు. నాటి మేవాడ్ పరిపాలకురాలు – రాణి కర్ణావతి.

*→ తనకు సహాయం చేయమని అర్థిస్తూ రాణి కర్ణావతి హుమాయున్‌కు రాఖీని పంపింది. రాణి కర్ణావతి రాణా సంగ్రామ సింహుని

→ బీహార్ పాలకుడైన షేర్‌ఖాన్ హుమాయున్‌తో నిరంతర యుద్ధాలు చేసాడు.

*) <u>హుమాయున్ – షేర్‌ఖాన్‌ల మధ్య జరిగిన యుద్ధాలు</u> :-

→ 1) <u>చౌసా యుద్ధం</u> : (<u>1539</u>) ఈ యుద్ధంలో షేర్‌ఖాన్ విజేత.

2) <u>కనోజ్</u> లేదా <u>బిల్‌గ్రాం</u> (<u>1540</u>) : ఈ యుద్ధంలో షేర్‌ఖాన్ విజేత.

కనోజ్ యుద్ధంలో ఓడిపోయి హుమాయున్ రాజ్యభ్రష్టుడు అయ్యాడు. అమర్‌కోట పాలకుడు అయిన రాణా ప్రసాద్ వీరసాల వద్ద రాజకీయ ఆశ్రయం పొందాడు.

→ అమర్ కోటలోనే హమీదా బేగంకు అక్బర్ జన్మించాడు.

భార్య, బిడ్డను అమర్ కోటలోనే వదిలి బైరాంఖాన్ సహాయంతో పర్షియా పాలకుడైన

→ షా తమస్ప్ వద్ద రాజకీయ ఆశ్రయాన్ని పొందాడు.

→ షా తమస్ప్‌కు హుమాయున్‌కు మధ్య ఒప్పందాన్ని కుదిర్చిన వాడు – బైరాంఖాన్

→ షా తమస్ప్ సహాయంతో <u>1555</u> లో జరిగిన సర్‌హింద్ యుద్ధంలో సికిందర్ షా సూర్‌ను ఓడించి మొఘల్ సామ్రాజ్యాన్ని పునః స్థాపించాడు.

→ <u>1556 Jan</u> లో ఢిల్లీలో తన గ్రంథాలయ మెట్లను దిగుతూ కాలుజారి మరణించాడు.

→ ఇతని సమాధి గల ప్రదేశం – ఢిల్లీ.

→ హుమాయున్ సమాధి ప్రత్యేకత – పాలరాతితో నిర్మించిన విశాలమైన గోపురం (లేదా) గుమ్మటం (లేదా) డోమ్.

→ హుమాయున్ ఢిల్లీలో నిర్మించిన నూతన నగరం – దిన్ పనాహ్.

→ <u>1540–1555</u> వరకు భారతదేశాన్ని పరిపాలించిన వంశం – <u>సూర్ వంశం</u>.

## 4) సూర్ వంశం – షేర్ షా :-

→ సూర్ సామ్రాజ్య స్థాపకుడు – షేర్ షా

→ షేర్ షా అసలు పేరు – ఫరీద్

→ <u>1472</u> లో పంజాబ్‌లో జన్మించాడు.

→ ఇతని విద్యాభ్యాసం జాన్‌పూర్‌లో జరిగింది.

→ ఇతను గణిత శాస్త్రంలో ప్రతిభావంతుడు.

→ తమ పూర్వీకుల నుండి సంక్రమించిన ససారామ్ అను ప్రాంతంలో పరిపాలన అధికారాలను చేపట్టాడు.

→ సవతి తల్లి నిర్లక్ష్యానికి గురి అయి ససారాం ను వదులుకొన్నాడు.

→ బీహార్ పాలకుడైన బహారూ ఖాన్ లోహాని కొలువులో చేరాడు.

→ బహారూ ఖాన్ లోహాని కుమారుడైన జమాల్ ఖాన్‌కు ఉపాధ్యాయునిగా జీవితాన్ని ప్రారంభించాడు.

→ ఆయుధం లేకుండా పులిని చంపి బహారూ ఖాన్ లోహానిని కాపాడాడు.

→ బహారూఖ్ ఖాన్ లోహాని ఫరీద్‌కు షేర్‌ఖాన్ అను బిరుదును ప్రధానం చేశాడు.

→ జమాల్ ఖాన్‌ను తొలగించి బీహార్ పరిపాలకునిగా మారాడు.

→ మొఘల్ పాలకుడైన హుమాయున్‌తో జరిగిన యుద్ధాలలో విజయం సాధించి సూర్ వంశాన్ని స్థాపించాడు.

→ సూర్ వంశ పరిపాలన కాలం <u>1540</u> – <u>1555</u> వరకు.

→ భారతదేశ పరిపాలకుడైన తర్వాత షేర్‌షా గా పిలువబడ్డాడు.

→ షేర్‌షా పరిపాలకుని పరిపాలనా కాలం (1540 – 1545) వరకు.

→ 1545 లో కలంజర్ కోట ఆక్రమణ సమయంలో ప్రమాదవశాత్తు గాయపడి మరణించాడు

→ ఇతని సమాధి ససారామ్ లో (బీహార్) గంగానది ఒడ్డున కలదు.

→ (ఒక సరస్సు మధ్యలో కలదు)

*) ఇస్లాం షా సూర్ :-

→ షేర్‌షా మరణానంతరం అతని కుమారుడైన ఇస్లాం షా సూర్ సూర్ సింహాసనాన్ని అధిష్టించాడు.

→ ఇతను ముస్లిం చట్టాలను క్రోడీకరించాడు.

*) సికిందర్ షా సూర్ :-

→ సూర్ వంశంలో చిట్టచివరి పాలకుడు.

→ 1555 లో జరిగిన సర్‌హింద్ యుద్ధంలో హుమాయున్ చేతిలో ఓడిపోయాడు.

*→ సర్‌హింద్ యుద్ధంలో భారతదేశంలో మొఘల్ సామ్రాజ్యం పునః స్థాపించబడింది.

*) షేర్ షా పరిపాలన సంస్కరణలు:-

→ 5 సం॥ల పాలనా కాలంలో మంచి పాలనా విధానాలు ప్రవేశపెట్టి ప్రజలకు చేరువయ్యాడు.

*→ పరిపాలనా సౌలభ్యం కోసం తన రాజ్యాన్ని సర్కార్‌లుగా

*→ షేర్ షా పరిపాలనా కాలంలో సర్కార్‌ల సంఖ్య – 47

సర్కార్‌లలో పాలనాధికారులు

1) మున్సిఫ్ –ఇ– మున్సిఫాన్ : పౌరపరిపాలనాధికారి.

2) షిగ్దార్ –ఇ– షిగ్దారన్ : శాంతి భద్రతాధికారి.

3) ఫౌజ్‌దార్ –ఇ– ఫౌజ్‌దారన : ఆర్థిక, ఖజానాధికారి.

→ సర్కారులను పరగణాలుగా విభజించారు.

→ పరగణాధికారులు

1) మున్సిఫ్ (పౌర పరిపాలనాధికారి)

2) షిగ్దార్ (శాంతి భద్రతాధికారి)

3) ఫౌజ్‌దార్ (ఆర్థిక ఖజానాధికారి)

→ పరగణాలను గ్రామాలుగా విభజించారు.

→ గ్రామానికి అధికారులు పట్వారి, చౌకీధారి

*→ షేర్ షా ప్రతి 2 or 3 సం॥ల కొకసారి ప్రభుత్వాధికారులను బదిలీ చేసేవాడు.

## *) షేర్ షా రెవెన్యూ విధానం :-

→ పటిష్ఠమైన రెవెన్యూ విధానాన్ని అమలుపరిచి రైతు యోగక్షేమానికి పాల్పడ్డాడు.

→ సికిందర్ ఘజ్ అను కొలబద్దతో భూమిని సర్వే చేయించాడు.

→ రాజ్యంలోని భూమిని బిగ అను యూనిట్లుగా విభజించాడు.

→ భూసారం ఆధారంగా భూమిని ఉత్తమ, మధ్యమ, అధమ అను విభాగాలుగా విభజించాడు.

→ 1/3 వవంతును శిస్తుగా వసూలు చేసాడు

→ రైతుకు భూ యజమాన్యపు హక్కును కల్పించే పట్టాలను పంచాడు.

→ రైతు నుండి కాబూలియత్ అను వాగ్దాన పత్రాన్ని స్వీకరించాడు.

→ శిస్తు వసూలుకు ప్రభుత్వ అధికారులను నియమించి రైత్వారీ విధానాన్ని ప్రవేశ పెట్టాడు.

→ శిస్తును ధన రూపంలో గాని, ధాన్య రూపంలో గాని చెల్లించే అవకాశాన్ని కల్పించాడు.

## షేర్‌షా సైనిక విధానం:-

→ ఈ విధానంలో షేర్‌షా అల్లావుద్దీన్ ఖిల్జీ పద్ధతులను అనుసరించాడు.

→ సిద్ధ సైన్యాన్ని ఏర్పాటు చేసాడు.

→ సైనికుని వ్యక్తిగత వివరాలను, హాజరు పట్టికను తయారు చేయించాడు.

→ ఈ పట్టికను షేర్‌షా కాలంలో చెహ్రా (హులియా) అని పిలుస్తారు.

*→ షేర్‌షా విశాలమైన రహదారులకు రూపకల్పన చేశాడు. వీటిని (గ్రాండ్‌ట్రంక్ రోడ్డు అని పిలుస్తారు.

→ రహదారులలో ప్రతి 8 km లకు ఒక విశ్రాంతి భవనాన్ని నిర్మించాడు.

*→ ఈ విశ్రాంతి భవనాలకు సరై అని పేరు.

*→ షేర్‌షా అనంతరం ఈ విశ్రాంతి భవనాలు చిన్న పట్టణాలుగా అభివృద్ధి చెందాయి. వీటికి 'కస్బ' అని పేరు.

→ షేర్‌షా ఢిల్లీలో నిర్మించిన నగరం పురానాఖిల్లా

→ షేర్‌షా రూపొందించిన వెండి నాణెం – టంకా.

→ షేర్‌షా కాలం నాటి సాహితీ వేత్తలు 1) మాలిక్ మహ్మద్ జైసీ (పద్మావతి గ్రంథం)

2) అబ్బాల్లా ఖాన్ – ఇ – షేర్వాణి (రచించిన గ్రంథం – తారిఖ్ – ఇ – షేర్షా)

## * అక్బర్ :- (1555 – 1605)

→ 1542 లో అమరకోటలో జన్మించాడు.

→ తల్లి దండ్రులు – హమీదా బేగం, హుమాయున్.

→ ఇతని పెంపుడు తల్లి – మహ అంగ

*→ ఈమె పరిపాలనా కాలాన్ని పరదాపాలన అంటారు. (1560–1562)

→ అక్బర్ సంరక్షకుడు – బైరాంఖాన్

→ అక్బర్ బైరాంఖాన్ ను ఖాన్ బాబా అని సంబోధించేవాడు.

→ హుమాయున్ మొగల్ సామ్రాజ్యాన్ని పునః స్థాపించిన అనంతరం అక్బర్‌ని పంజాబ్ పాలకుడిగా నియమించాడు.

→ హుమాయున్ మరణ వార్త వినగానే బైరాంఖాన్ అక్బర్‌ని పట్టాభిషిక్తున్ని చేసాడు

→ అక్బర్ పట్టాభిషేకాన్ని పొందిన ప్రదేశం – కలనేర్ దుర్గం

→ పట్టాభిషిక్తుడు అయిన రోజు — 1556 - Feb - 14.

## *) రెండవ పానిపట్టు యుద్ధం – (1556 NOV 5)

→ ఈ యుద్ధంలో అక్బర్ హేముని ఓడించాడు.

*→ విక్రమాదిత్య అను బిరుదుతో హేము ఢిల్లీ సింహాసనాన్ని ఆక్రమించుకున్నాడు.

→ హేము బీహార్‌కు చెందిన మహమ్మద్ ఆదిల్‌షా వద్ద మంత్రిగా పనిచేసేవాడు.

*→ హేము బనియా అను తెగకు చెందినవాడు.

*→ మధ్యయుగంలో ఢిల్లీ సింహాసనాన్ని ఆక్రమించుకున్న ఏకైక హిందువు – హేము.

→ రెండవ పానిపట్టు యుద్ధంలో ఎడమ కంటిలో బాణం గుచ్చుకోవడం వల్ల హేము ఓటమిని పొందాడు.

→ 2వ పానిపట్ యుద్ధ విజయంతో అక్బర్ ఢిల్లీని పూర్తిగా ఆక్రమించుకున్నాడు.

→ బైరాంఖాన్ నిజమైన అధికారాలను అనుభవించేవాడు.

→ 1560 లో బైరాంఖాన్‌ను తొలగించి అక్బర్ సర్వాధికారాలను హస్తగతం చేసుకున్నాడు.

→ బైరాంఖాన్‌ను మక్కాకు వెళ్ళమని ఆదేశించాడు.

→ మక్కాకు వెళుతూ సింధూ వద్ద ముబారక్ అను పఠాన్ చేతిలో బైరాంఖాన్ హతమయ్యాడు.

→ 1572 లో బహదూర్ షాను ఓడించి గుజరాత్‌ను ఆక్రమించుకున్నాడు.

* గుజరాత్ విజయ చిహ్నంగా అక్బర్ నిర్మించిన నగరం – ఫతేపూర్ సిక్రీ (ఆగ్రాకు 12 మైళ్ళ దూరంలో)

→ ఫతేపూర్ సిక్రీకి ప్రవేశ ద్వారం – బులంద్ దర్వాజా

→ భారత్‌లోనే అతి ఎత్తైన ప్రవేశ ద్వారం – బులంద్ దర్వాజా

→ 1576 July 18 న జరిగిన హల్దీఘాట్ యుద్ధంలో అక్బర్ రాణా ప్రతాప్‌ని ఓడించాడు.

→ ఈ యుద్ధానికి మరొక పేరు – కామనేర్ యుద్ధం.

→ విపరీతంగా గాయపడిన రాణాప్రతాప్ 1597 లో రాజస్థాన్ అడవులలో మరణించాడు.

→ రాణా ప్రతాప్ సింగ్ గుర్రం పేరు – చేతక్.

→ 1581 లో అక్బర్ కాబూల్‌ను ఆక్రమించుకున్నాడు.

→ 1595 లో కాందహార్‌ను ఆక్రమించుకున్నాడు.

→ కాందహార్ పాలకుడైన రెండవ షా-తమస్ప్ కు కానుకలను పంపినాడు.

→ దక్షిణ భారత్‌లోని అహ్మద్‌నగర్ పరిపాలకురాలైన చాంద్‌బీబీని ఓడించి తన సామంతరాజ్యంగా చేసుకున్నాడు.

## *) అక్బర్ రాజపుత్ర విధానం :-

→ ఈ విధానాన్ని చరిత్రకారులు బిస్మార్క్ విధానం అని అభివర్ణిస్తారు.

→ రాజపుత్ర కుటుంబాలపై అక్బర్ సామ దాన భేద దండోపాయాలను ప్రయోగించాడు.

→ రాజపుత్రులతో వైవాహిక సంబంధాలను ప్రారంభించి నూతన సాంప్రదాయానికి తెరతీసాడు.

→ అక్బర్ వివాహమాడిన తొలి రాజపుత్ర మహిళ – రాణి హర్కాబాయ్.

→ ఈమె అంబర్ పరిపాలకుడైన బార్మాల్ కుమార్తె.

→ రాథోడ్ ప్రాంతానికి చెందిన రాణి జోదాను అక్బర్ వివాహమాడాడు.

→ జోదా కోసం ఫతేపూర్ సిక్రిలో జోద్‌బాయ్ భవన్ అను పేరుతో ఒక అద్భుత రాజ ప్రాసాదాన్ని నిర్మించినాడు.

→ ఈ రాజ ప్రాసాదంలో జోద్‌బాయ్ కోరిక మేరకు బాలకృష్ణ విగ్రహాన్ని ప్రతిష్ఠించాడు.

→ తన కుమారుడైన సలీంకు రాణి జగత్‌గోస్వామిని ఇచ్చి వివాహం జరిపించాడు.

→ ఈ వివాహం రాజపుత్ర సాంప్రదాయం ప్రకారం జరిగింది.

→ అక్బర్ కొలువులో రాజపుత్రులకు ఉన్నతోద్యోగాలు ఇచ్చేవాడు.

→ ఉన్నతోద్యోగాలను పొందినవారు

రాజా తోడరమల్ – రెవెన్యూ శాఖ మంత్రి

రాజా బీర్బల్ – అక్బర్ ప్రియ మిత్రుడు.

(బీర్బల్ అసలు పేరు – రాజా మహేశ్ దాస్)

→ అక్బర్ రాజపుత్ర విధానాన్ని జహంగీర్ షాజహానులు కొనసాగించారు.

## *) అక్బర్ మత విధానం :-

→ అక్బరకు చిన్నతనం నుండే లౌకికత్వం అలవడింది.

→ అక్బర్ సంరక్షకుడు బైరాంఖాన్ షియా మతస్థుడు.

→ అక్బర మతగురువు – అబ్దుల్ లతీఫ్.

→ అబ్దుల్ లతీఫ్ వివరించిన సిద్ధాంతం — సుల్-ఎ-కుల్ (విశ్వశాంతి)

→ 1562 లో బలవంతపు మత మార్పిడి నిషేధ చట్టాన్ని జారీ చేసాడు.

→ 1563 లో తీర్థయాత్రికులపై పన్నును రద్దు చేసాడు.

→ 1564 లో జిజియా పన్నును రద్దు చేసాడు.

→ 1572 లో అజ్మీర్‌లోని మొయినుద్దీన్ చిష్టీ దర్గాను సందర్శించాడు. నాటి నుండి అక్బర్ నిరంతరంగా ధ్యాన నిమగ్నుడై ఉండేవాడు.

*→ 1575 లో ఫతేపూర్ సిక్రీలో ఇబాదత్-ఖానా అను ప్రార్థనామందిరాన్ని నిర్మించాడు.

→ ఈ ప్రార్థనా మందిరంలో ప్రతీ గురువారం సాయంకాలం వివిధ మత పెద్దలతో మత చర్చలు జరిపేవాడు.

ఈ మత-చర్చలకు హాజరైన వారు.

1) మెహర్జీ రాణా — జోరాస్ట్రియన్ మతం.
2) హీర విజయ సూరి — జైన మతం.
3) దేవి పురుషోత్తమ్ — హిందూయిజం
4) అక్వావివా, మాన్సెరేట్, రూడాల్ఫ — క్రైస్తవ మతం

→ ఈ మత-చర్చల వల్ల ప్రతీ మతంలోనూ సత్యం ఉందని అన్ని మతాలసారం ఒకటేనని అక్బర్ తెలుసుకున్నాడు.

**→ 1579 sep-02 న అక్బర్ అమోఘత్వ ప్రకటనను జారీ చేసాడు.

→ ఈ ప్రకటనను తయారు చేసినవాడు షేక్ ముబారక్.

→ ఈ ప్రకటన ప్రకారం చక్రవర్తి రాజ్యానికి మాత్రమే కాక మత విషయాలలో సర్వాధికారి.

→ ఆగ్రాలోని మసీదులో శుక్రవారం జరిగే మత ప్రార్థనలలో తానే స్వయంగా ఖుత్బా చదివాడు.

**→ 1582 లో అక్బర్ స్థాపించిన నూతన మతం — దీన్-ఇ-ఇల్లాహీ

మరొక పేరు — తౌహీద్-ఇ-ఇల్లాహీ.

→ ఈ మతానికి ప్రధాన మతాచార్యుడు – అబుల్ ఫజల్

→ ఈ మతంలో సభ్యులుగా చేరిన సంఖ్య – 18

→ ఈ మతంలో సభ్యుడైన ఏకైక హిందువు – రాజా బీర్బల్.

→ అన్ని మతాల సారమే దీన్-ఇ-ఇల్లాహీ.

→ ఈ మతస్థులు అన్ని మతాల పండుగలను సమానంగా జరుపుకోవాలి.

→ ఒకరికొకరు ఎదురుపడినప్పుడు అల్లాహో అక్బర్ అని సంబోధించుకోవాలి
(భగవంతుడు గొప్పవాడు)

→ "దీన్-ఇ-ఇల్లాహీ మతం అక్బర్ మూర్ఖత్వానికి ప్రతీక" అని వ్యాఖ్యానించిన వాడు.
– V.A. SMITH.

→ అక్బర్ నూతన మత విధానం అతని జాతీయ ఆదర్శవాదానికి ప్రతీక, అతని తాత్విక తత్వానికి సూచిక అని వ్యాఖ్యానించిన వాడు – RAMSHARAN SHARMA.

*) అక్బర్ సైనిక విధానం:-

→ అక్బర్ తన సైనిక విధానంలో అల్లావుద్దీన్ ఖిల్జీ పద్ధతులను కొన్నింటిని కొనసాగించాడు.

→ అకబర్ సైనిక విధానాన్ని మన్సబ్ దారీ విధానం అని పిలుస్తారు.

→ మన్సబ్ అనగా - హోదా అని అర్థం.

→ తన 19 వ రాజ సంవత్సరంలో అక్బర్ (1575లో) ఈ విధానాన్ని ప్రవేశపెట్టాడు.

→ మన్సబ్ దారీ విధానాన్ని ప్రపంచంలో మొట్టమొదట సారిగా ప్రవేశపెట్టిన వాడు
– చెంఘీజ్ ఖాన్

→ మన్సబ్ దారీ విధానంలో 2 హోదాలు కలవు.

1) జాత్ – వ్యక్తిగత హోదా, ప్రియమైన వారికి కల్పించే హోదా

2) సవార్ – వాస్తవ హోదా

→ అక్బర్ కాలంలో 10 – 7000 వరకు వివిధ హోదాలలో మన్సబ్ దారులు కలరు.

→ అక్బర్ కాలంలో మన్సబ్ దారుల సంఖ్య – 2000.

*→ 7000 మన్సబ్ హోదాను పొందిన వారు – రాజా మాన్ సింగ్, రాజా బీర్బల్,
– మీర్జా అజీజ్ కోకా.

*) అక్బర్ రెవెన్యూ విధానము:-

→ అక్బర్ రెవెన్యూ విధానానికి మార్గదర్శకుడు – షేర్ షా.

→ 1582 లో రాజా తోడరమల్‌ను తన రెవెన్యూ శాఖ మంత్రిగా నియమించుకున్నాడు.

→ తోడరమల్ భూమిని సర్వే చేయడానికి ఉపయోగించిన పరికరం – ఇల్లాహీ-ఘజ్.

→ భూసారం ఆధారంగా రాజ్యంలోని భూమిని 4 విభాగాలుగా విభజించాడు.

1) పోలజ్ – అత్యంత శ్రేష్ఠమైన భూమి, ప్రతి సం॥ పంటనిచ్చేది.

2) పరౌటీ – 1 or 2 సం॥ కు ఒకసారి పంటనిచ్చేది

3) ఛచార్ – 2 or 3 సం॥ కు ఒకసారి పంటనిచ్చేది.

4) బంజర్ – తక్కువ సారవంతమైన భూమి.

పై పంట పొలాలలో 10 సం॥ల సగటు పంట ఆధారంగా శిస్తు నిర్ణయం జరిగేది.

→ శిస్తును ధన రూపంలో గానీ, ధాన్య రూపంలో గానీ చెల్లించే అవకాశం కల్పించబడేది.

→ తోడర్ మల్ రెవెన్యూ విధానానికి గల పేర్లు –

1) జప్తి పద్ధతి

2) బందోబస్తు పద్ధతి

3) దహసాల. పద్ధతి.

→ పర్షియన్ బాషలో జప్తి అనగా శిస్తును మాఫీ చేయడం లేదా పొలాన్ని సర్వేచేయడం

*) అక్బర్ కాలం నాటి నిర్మాణాలు:-

1) ఆగ్రా కోట:- ఈ కోట గ్వాలియర్ కోట నమూనా ఆధారంగా నిర్మించబడింది. ఇందులోని నిర్మాణాలు రాజపుత్ శైలిని ప్రతిబింబిస్తాయి.

2) ఫతేపూర్ సిక్రి:- అక్బర్ నిర్మించిన నూతన రాజధాని మందిరం. ఆగ్రాకు 12 మైళ్ళ దూరంలో (యమునా నది ఒడ్డున) నిర్మించబడింది. 1572–1586 వరకు మొగలుల రాజధానిగా సేవలనందించింది. నీటి కొరత కారణంగా రాజధాని ఫతేపూర్‌సిక్రీ నుండి ఆగ్రాకు మార్చారు.

3) బులంద్ దర్వాజా :- ఆగ్రా కోటకు ప్రవేశ ద్వారం.

*→ భారతదేశంలోని అతి ఎత్తైన ప్రవేశ ద్వారం.

→ ఈ నిర్మాణం ఎత్తు 34 అడుగులు.

4) పంచ మహల్ :- ఈ నిర్మాణం బుద్ధ విహారాన్ని పోలి వుంటుంది.

5) లాహోర్ కోట ; అలహాబాద్ కోట , షేక్ సలీమ్ చిస్తి దర్గా అక్బర్ నిర్మాణాలకి మచ్చుతునకలు.

→ అక్బర్ సమాధి సికిందర లో కలదు.

→ క్రీ.శ 1600 లో సమాధి నిర్మాణాన్ని అక్బర్ ప్రారంభించాడు.

→ 1613 లో జహాంగీర్ ఈ సమాధిని పూర్తి చేసాడు.

→ అక్బర్ సమాధి ప్రత్యేకత గుమ్మటం (డోమ్) లేకుండా ఉండటం.

→ అక్బర్ కాలంలో పంజాబ్ రాష్ట్రంలో పింజోర్ అను పూలతోటను అభివృద్ధి పరిచాడు.

4) జహాంగీర్ :- అసలు పేరు – సలీమ్

→ జహాంగీర్ అనగా ప్రపంచ విజేత అని అర్థం.

→ మొగల్ చక్రవర్తులలో 4 వ చక్రవర్తి.

→ క్రీ.శ 1605 లో మొగల్ సింహాసనాన్ని అధిష్ఠించాడు.

→ సింహాసనం అధిష్ఠించిన వెంటనే 12 రాజ ఆజ్ఞలను జారీ చేసాడు.

ఈ ఆజ్ఞలు అలహాబాద్ శాసనంలో లిఖింప చేసాడు.

మద్యాన్ని మానమని , ఋజు ప్రవర్తనతో బ్రతుకమని , ఇస్లాం ధర్మసూత్రాలను పాటించమని ప్రజలను ఆదేశించాడు.

**→ ఆగ్రా వద్ద యమునా నది ఒడ్డున ఒక న్యాయగంటను ఏర్పాటు చేసాడు.

ఈ న్యాయ గంటకు గల మరొక పేరు జంజీర్ (CHAIN) – ఎ – ఆదిల్ (BELL)

→ జహాంగీర్ పై తిరుగుబాటు చేసిన అతని కుమారుడు ఖుస్రు.

→ ఖుస్రు తిరుగుబాటును అణిచివేసిన వాడు – ఖుర్రం (షాజహాన్)

→ ఖుస్రుకు ఆశ్రయం ఇచ్చిన 5వ సిక్కుమత గురువు – గురు అర్జున్ సింగ్.

→ గురు అర్జున్ సింగ్‌ను జహంగీర్ ఉరి తీయించాడు.

→ ఇంగ్లాండు చక్రవర్తి అయిన మొదట జేమ్స్ తన ప్రతినిధి వర్గాన్ని జహంగీర్ ఆస్థానానికి పంపించాడు.

→ జహంగీర్ ఆస్థానాన్ని సందర్శించిన ఈస్ట్ ఇండియా కంపెనీ ప్రతినిధులు

1) కెప్టెన్ హాకిన్స్
2) సర్ థామస్ రో

→ ఈస్ట్ ఇండియా కంపెనీ వారికి సూరత్‌లో వ్యాపారం చేసుకోవడానికి అనుమతిని మంజూరు చేసాడు.

→ క్రీ.శ. 1611 లో నూర్జహాన్‌ను వివాహం ఆడాడు.

→ నూర్జహాన్ అసలు పేరు – మెహరున్నీసా.

*→ సలీం రాకుమారునికి మెహరున్నీసాకు మధ్య జరిగిన ప్రేమ వృత్తాంతాన్ని వివరించిన విదేశీ రచయిత — '<u>డిలాయిట్</u>'

→ నూర్జహాన్ అనగా ప్రపంచపు వెలుగు అని అర్థం.

→ నూర్జహాన్ అధికారాన్ని అస్తగతం చేసుకొని చక్రవర్తిని అంతఃపురానికి పరిమితం చేసింది. నూర్జహాన్ ఒక ముఠాను ఏర్పాటు చేసింది. ఈ ముఠాలో సభ్యులు 1) ఇత్మత్ ఉద్-దౌలా / మీర్జా ఘియాజ్ బేగ్ (నూర్జహాన్ తండ్రి) – ఇతన్ని ప్రధాన మంత్రిగా నియమించింది.

2) అసఫ్ ఖాన్ (నూర్జహాన్ సోదరుడు) – సర్వసైన్యాధిపతిగా నియమించింది.
3) ఖుర్రం (జహంగీర్ కుమారుడు) – యువరాజుగా ప్రకటించింది.

→ ముఠాను పటిష్ట పరచడం కోసం ముఠాలోని సభ్యుల మధ్య వైవాహిక సంబంధాలను నూర్జహాన్ ప్రారంభించింది. తన కుమార్తె అయిన లాడ్లి బేగంను జహంగీర్ కుమారుడైన షెహ్రియార్ కి ఇచ్చి వివాహం చేసింది.

→ అసఫ్ ఖాన్ కుమార్తె అయిన అర్జుమంద్ బానూ బేగంను (ముంతాజ్) జహంగీర్ కుమారుడైన ఖుర్రంకు ఇచ్చి వివాహం చేసింది.

→ నూర్జహాన్ గులాబీల నుండి అత్తరను తయారు చేయటంలో సిద్ధహస్తురాలు.

→ జహాంగీర్ చివరి పాలనాకాలంలో ముఘాల్లో సభ్యుల మధ్య వారసత్వ పోరాటం ప్రారంభమైంది.

→ ఖుర్రం ఆసఫ్ ఖాన్ సహాయంతో షెహ్రియార్ ను హతమార్చి మొగల్ సింహాసనాన్ని అధిష్టించినాడు.

→ జహాంగీర్ లాహోర్ వద్ద మరణించాడు.

→ జహాంగీర్ సమాధి లాహోర్ దగ్గరలో షాద్రా వద్ద కలదు.

→ నూర్జహాన్ తన తండ్రి ఇత్మత్ ఉద్-దౌలా సమాధిని ఆగ్రాలో నిర్మించింది.

*→ ఈ సమాధిలో ఉపయోగించిన ముఖ్య కళ — పిత్రదుర శైలి.

→ మొగలాయిల కాలంలో సంపూర్ణ పాలరాయితో నిర్మించిన మొట్టమొదటి కట్టడం — ఇత్మత్ ఉద్-దౌలా సమాధి

→ జహాంగీర్ పాలనాకాలం చివరిలో అంతర్యుద్ధ సమయంలో పర్షియా చక్రవర్తి రెండవ షా తమస్ప్ కాందహార్ ను ఆక్రమించుకున్నాడు.

*→ కాందహార్ మొఘలులకు శాశ్వతంగా దూరమైనప్పుడు భారతను పాలిస్తున్న మొగల్ చక్రవర్తి — జహాంగీర్.

→ జహాంగీర్ అభివృద్ధి పరిచిన గార్డెన్ — షాలిమార్ పూలతోట (జమ్ము&కాశ్మీర్) (దాల్ సరస్సు వద్ద)

4) షాజహాన్ {(క్రీ.శ. 1688) - 1658 వరకు}

→ ఇతని అసలు పేరు — ఖుర్రం

→ ఖుర్రం అనగా — సంతోషం అని అర్థం.

→ ఇతని తల్లి దండ్రులు — జగత్ గోసాయి, జహాంగీర్.

→ చిన్నతనం నుండి అక్బర్ వద్ద పెరిగాడు.

→ అంతర్యుద్ధంలో విజయం సాధించి షాజహాన్ అను బిరుదుతో మొగల్ సింహాసనాన్ని అధిష్టించాడు.

→ మొఘల్ చక్రవర్తులలో 5 వ చక్రవర్తి.

→ షాజహాన్ అనగా 'ప్రపంచ చక్రవర్తి' అని అర్థం.

→ ఇతని పరిపాలనా కాలంలో మొఘల్ సామ్రాజ్యం స్వర్ణయుగాన్ని కాందహార్‌ను తిరిగి పొందడానికి 16 కోట్ల రూపాయలను ఖర్చు చేసాడు.

→ బీజాపూర్, అహ్మద్ నగర్, గోల్కొండ మొ॥న బహుమని రాజ్యాలు షాజహాన్ సార్వభౌమత్వాన్ని అంగీకరించాయి.

→ షాజహాన్‌కు సమకాలీకుడైన కుతుబ్ షాహీ చక్రవర్తి — అబ్దుల్లా కుతుబ్‌షా.

*) షాజహాన్ కాలం నాటి కట్టడాలు :-

1) తాజ్ మహల్ :- ఆగ్రా వద్ద యమునా నది ఒడ్డున తన భార్య ముంతాజ్ బేగం చివరి కోరిక మేరకు ఈ కట్టడం నిర్మించబడింది.
ఈ కట్టడం 1632 లో ప్రారంభించబడి 1653 లో పూర్తిగావించబడింది.
ఈ నిర్మాణానికి గుమ్మటం (డోమ్) నమూనాను హుమాయున్ సమాధి నుండి,
మినార్‌లను — అక్బర్ సమాధి నుండి,
పిత్రదుర శైలిని — శ్రేష్ఠమైన పాలరాతిని ఉపయోగించడాన్ని ఇత్మత్ ఉద్ దౌలా సమాధి నుండి స్వీకరించారు.

→ తాజ్ మహల్ నిర్మాణ ప్రధాన రూపశిల్పి — ఉస్తాద్ ఇషా or ఉస్తాద్ అహ్మద్ —(టర్కీ)

→ ఈ నిర్మాణానికి వెచ్చించిన ధనం — 4.5 మిలియన్ పౌండ్లు.

→ షాజహాన్ ఢిల్లీలో నిర్మించిన నూతన నగరం — షాజహానాబాద్ (Old Delhi)
రాజధాని ఆగ్రా నుండి షాజహానాబాద్‌కు మార్చాడు.

*) ఎర్ర కోట (or) లాల్ కిల్లా :-

→ ఈ కట్టడం నిర్మించబడిన ప్రదేశం — షాజహానాబాద్.

→ ఈ నిర్మాణం 1638 లో ప్రారంభమై 1648 నాటికి పూర్తిగావించబడింది.

→ ఈ నిర్మాణపు ప్రధాన రూపశిల్పి — అబ్దుల్ హమీద్.

→ ఈ కోటలోని అద్భుత భవనాలు —

1) దివాన్ - ఇ - ఖాస్ — చక్రవర్తి యొక్క అంతరంగిక మందిరం.

2) దివాన్ - ఇ - ఖాస్ — చక్రవర్తి సమావేశ మందిరం.

*→ నెమలి సింహాసనం దివాన్ - ఇ - ఖాస్‌లో ఉంచబడింది. ఈ భవంతుల గోడలపై "భూమి మీద స్వర్గమనేది ఉంటే అది ఇదే, అది ఇదే అది ఇదే" అను అమీర్ ఖుస్రూ వాక్యాన్ని లిఖించుకున్నాడు.

*) నెమలి సింహాసనం :- 240 kg ల బంగారాన్ని పోతపోసి సింహాసనాన్ని రూపొందించుకున్నాడు.

→ ఈ సింహాసనాన్ని తయారు చేసిన ప్రధాన స్వర్ణకారుడు బెదలత్ ఖాన్

→ ఈ సింహాసనంలో పొదగబడిన వజ్రం – కోహినూర్ వజ్రం (37.21 (గా) – (540 క్యారెట్లు)

→ కోహినూర్ వజ్రాన్ని షాజహాన్‌కు బహూకరించిన వాడు – మీర్ జుమ్లా.

→ కోహినూర్ వజ్రం కృష్ణానది తీరంలో (లేదా) గుంటూరు పరిసర ప్రాంతాలలో లభ్యం అయ్యింది.

→ నెమలి సింహాసనాన్ని, కోహినూర్ వజ్రాన్ని ఎక్కువగా పొగిడిన విదేశీ వజ్రాల వ్యాపారి – ట్రావెర్నియర్.

*) జుమ్మా మసీద్ :-

→ ఈ మసీద్ ఎర్రకోటకు ఎదురుగా నిర్మించబడింది.

→ ఈ మసీద్ నిర్మాణం 1650లో ప్రారంభమై 1656 లో పూర్తిగావించబడింది.

→ ఈ నిర్మాణానికి ఎర్రని ఇటుక రాయిని ఉపయోగించారు.

→ ఒకేసారి 70000 మంది సామూహికంగా ప్రార్థన నిర్వహించుకోవడానికి అనుకూలంగా ఈ నిర్మాణం చేపట్టబడింది.

→ భారత్‌లో అతి విశాలమైన, అతిపెద్ద మసీదు.

షాజహాన్ పెద్ద కుమారుడైన దారాషుకో పర్షియన్, సంస్కృత భాషలలో గొప్ప పండితుడు.

→ 1657 లో ఉపనిషత్తులను, భగవద్గీతను పర్షియన్ భాషలోకి అనువదించాడు.

→ దారాషుకో రచించిన గ్రంథం :- ముజ్మా-ఉల్-బహరైన్
(మహా సముద్ర సంగమం)

→ హిందూ మతం, ముస్లిం మతాల సంగమాన్ని వాటి గొప్పతనాన్ని ఈ గ్రంథంలో వివరించాడు.

→ షాజహాన్ చివరికాలంలో సింహాసనం కోసం వారసత్వ పోరాటం ప్రారంభమయింది.

→ ఔరంగజేబ్ షాజహాన్‌ను ఆగ్రాకోటలో బంధించి మొఘల్ సింహాసనాన్ని అధిష్టించాడు.

→ క్రీ.శ. 1666 లో షాజహాన్ మరణించాడు.

4) ఔరంగజేబ్ :- (1658-1707)

ఇతని బిరుదులు — ఆలంగీర్ - విశ్వవిజేత
— ఘాజి — యోధుడు
— జిందాపీర్ - సజీవ సన్యాసి.

→ ఇతన్ని గురించి వివరించే గ్రంథాలు — 1) కితాబ్-ఉల్-లుబాబ్ (ఖాఫీఖాన్)

→ ఖాఫీఖాన్ అసలు పేరు - మహమ్మద్ - అబు - హాష్మిమ్.

→ ఈ గ్రంథం ఔరంగజేబ్, శివాజీల మధ్య జరిగిన పోరాటాలను వివరించును.

→ ఈ గ్రంథాన్ని నేను అత్యంత రహస్యంగా రచిస్తున్నానని ఖాఫీఖాన్ పేర్కొన్నాడు.

2) ఆలంగీర్ నామా — రచయిత - మహమ్మద్ - ఖాజిమ్

3) ఫుతూహత్-ఇ-ఆలంఘీర్ - రచయిత — ఈశ్వరీదాస్.

4) ఔరంగజేబ్ మత విధానం:-

→ నాణెలపై ఖలిమాను ముద్రించడాన్ని నిషేధించాడు

→ సున్నీ మతాన్ని గొప్పగా గౌరవించాడు.

→ దీపావళిని, హోళిని, నౌరోజ్ పండుగలను నిషేధించాడు.

→ తన ఆస్థానంలో చరిత్రకారులను, సంగీత నాట్య కళాకారులను, జ్యోతిష్యులను నిషేధించాడు.

→ మత్తు పానీయాలను, వేశ్యావృత్తిని, ఆర్భాటమైన జీవితవిధానాన్ని నిషేధించాడు.
ప్రజలను సామాన్యంగా బతకమని పొదుపును పాటించమని సలహా ఇచ్చాడు.

*→ ప్రజలలో నైతిక విధానాలను పెంపొందించటం కోసం 'ముహతసిబ్' అను అధికారులను నియమించాడు.

→ షియా రాజ్యాలైన అహ్మద్ నగర్, బీజాపూర్, గోల్కొండలను ఆక్రమించాడు.

→ ఔరంగజేబ్ గోల్కొండను ఆక్రమించేనాటికి గోల్కొండను పాలిస్తున్న సుల్తాన్ అబుల్-హసన్-తానీషా.

*→ 1679 లో జిజియా పన్నును పునఃప్రవేశ పెట్టాడు.

→ ఇస్లాం మతాన్ని స్వీకరించనందుకు గురుతేజ్ బహదూర్ ను ఉరితీయించాడు.

→ సిక్కులు గురుగోవింద్ సింగ్ నాయకత్వంలో ఔరంగజేబ్ పై తిరుగుబాటు చేసారు.

→ జాట్ అను రైతు తెగ నాయకులు – రాజారాం, చూరామన్, గోకుల నాయకత్వంలో ఔరంగజేబ్ పై తిరుగుబాటు చేసారు.

→ మహారాష్ట్రులు శివాజీ నాయకత్వంలో ఔరంగజేబ్ పై తిరుగుబాటు చేసారు.

→ రాజపుత్రులు దుర్గాదాస్ నాయకత్వంలో తిరుగుబాటు చేసారు.

*) ఔరంగజేబ్ కాలం నాటి – నిర్మాణాలు :-

1) మోతీ మసీద్ (ఎర్రకోటలో) :- తాను మాత్రమే ప్రార్థన చేసుకోవటానికి వీలుగా పాలరాతితో ఈ మసీదును నిర్మించుకున్నాడు.

→ ఔరంగాబాద్ లో తన భార్య రబియా-ఉద్-దరౌనీ కోసం తక్కువ ఖర్చుతో తాజ్ మహల్ ను పోలిన సమాధిని నిర్మించాడు.

→ ఈ నిర్మాణానికి మరొక పేరు – బీబీ-కా-మక్బరా

→ ఈ నిర్మాణాన్ని పేదవాడి తాజ్ మహల్ గా పేర్కొన్నవాడు – షైర్హాసన్.

→ ఔరంగజేబ్ 1707 లో మరణించాడు.

→ ఇతని సమాధి ఔరంగాబాద్ సమీపంలోని ఖుల్దాబాద్ లో కలదు.

## *) మొగల్ పరిపాలనా విధానం:-

→ మొగల్ పరిపాలనకు స్పష్టమైన రూపాన్ని ఇచ్చినవాడు అక్బర్.

→ మొగల్ పరిపాలన కేంద్రీకృత పరిపాలన.

→ మొగల్ పరిపాలనలో చక్రవర్తి లేదా పాదుషా సర్వాధికారి.

→ చక్రవర్తికి సలహాలు ఇవ్వడానికి ఒక ప్రత్యేక మంత్రిమండలి ఉండేది.

## *) మంత్రి మండలి :-

వకీల్ :- ప్రధానమంత్రి, చక్రవర్తి తర్వాత సర్వోన్నతాధికారి

వజీర్ :- ఆర్థికమంత్రి,

-అక్బర్ పరిపాలనా కాలంలో ఆర్థికమంత్రులుగా పనిచేసిన వారు

1) అబుల్ ఫజల్
2) రాజా తోడర్‌మల్
3) మాన్ సింగ్

→ మరొక మంత్రి ఖాన్-ఇ-సమాన్ - అంతఃపుర వ్యవహారాలను పర్యవేక్షించేవాడు.

→ మీర్ బక్షి - సేనాధిపతి

→ సదర్-ఉస్-సదర్- మతసంబంధ వ్యవహారాలను

→ ఖాజీ - న్యాయమంత్రి

→ దరోగా-ఇ-తోఫ్ ఖానా - ఫిరంగులకు అధిపతి.

→ పరిపాలనా సౌలభ్యం కోసం మొగల్ చక్రవర్తులు తమ రాజ్యాన్ని వివిధ విభాగాలుగా విభజించారు.

రాజ్యము
↓
సుభా → సుబేదార్ పరిపాలనాధికారి
↓
సర్కార్ — ఫౌజ్‌దార్ పరిపాలనాధికారి
↓
పరగణా — అమిల్ / కానూంగో
↓
గ్రామం → పట్వారీ, చౌకీదారీ, ముకద్దమ్

{నగరపరిపాలనాధికారి — కొత్వాల్}

→ నగర పరిపాలనాధికారి – కోత్వాల్

→ అక్బర్ పరిపాలనా (ప్రారంభ కాలంలో) సుభాల సంఖ్య — 12
చివరికాలంలో సుభాల సంఖ్య — 15

→ షాజహాన్ పరిపాలనా కాలంలో సుభాల సంఖ్య — 19

→ ఔరంగజేబ్ కాలంలో సుభాల సంఖ్య — 21

→ మొగల్ పరిపాలనలో చిట్టచివరిగా చేరిన సుభా – గోల్కొండ

→ అక్బర్ రెవెన్యూ విధానాన్ని, సైనిక పరిపాలనా విధానాన్ని మొగల్ చక్రవర్తులు చివరి వరకు కొనసాగించారు.

*) మొగల్ చిత్రకళ :-

→ మొగల్ చిత్రకళను మినియేచర్ చిత్రకళ అంటారు.

→ పెద్ద చిత్రాలను చిన్నవిగా, చిన్న చిత్రాలను పెద్దవిగా తయారు చేయడం,

→ వస్తువులపై చిత్రాలను చిత్రీకరించడం, గోడల పైకప్పులపై చిత్రాలను చిత్రించడం మొగల్ చిత్రకళ ముఖ్య లక్షణం.

→ అక్బర్ పరిపాలనా కాలంలో 13 మంది హిందూ చిత్రకారులు ఉన్నట్లు అబుల్ ఫజల్ పేర్కొన్నాడు.

*) అక్బర్ కాలం నాటి ముఖ్య చిత్రకారులు

- దస్వంత్
- బస్వంత్
- జస్వంత్
- కేశవలాల్
- మాధవ & ఫరూక్ బేగ్

*→ జహంగీర్ పరిపాలన కాలంలో మొగల్ చిత్రకళ అత్యున్నత దశను అందుకుంది. స్వర్ణ యుగాన్ని అనుభవించింది.

→ మొగల్ చిత్రకళకు జహంగీర్ పితామహుడు లాంటి వాడు. ఇతని కాలంలో గొప్ప చిత్రకారుడు — ఉస్తాద్ మన్సూర్.

→ ఉస్తాద్ మన్సూర్ కు జహంగీర్ ఇచ్చిన బిరుదు — షరీన్ కలాం (SWEET PEN)

→ ఉస్తాద్ మన్సూర్‌ను ఆధునిక చిత్రకారులు RAFEL OF THE EAST అని కీర్తిస్తారు.

→ షాజహాన్ పెద్ద కుమారుడైన దారాషుకో మొగల్ చిత్రాలను సేకరించి ఒక ఆల్బమ్‌గా తయారు చేసాడు. ప్రస్తుతం ఈ ఆల్బమ్ ఇంగ్లాండ్‌లోని బ్రిటిష్ ఇండియన్ మ్యూజియంలో కలదు.

*) మొగల్ కాలం నాటి సాహిత్యము:-

| గ్రంథం | | రచయితలు |
|---|---|---|
| తుజుక్ -ఇ- జహాంఘీరి | — | జహంగీర్ |
| అక్బర్‌నామా ఐన్-ఇ- అక్బరి | — | అబుల్ ఫజల్ |
| తబాకత్ -ఇ- అక్బరి | — | నిజాముద్దీన్ అహ్మద్ |
| ముంతకాబ్ -ఇ- తవారిక్ | — | మీర్జా మహమ్మద్. |

పర్షియన్ భాషలోకి తర్జుమా చేయబడిన గ్రంథాలు:-

| | | |
|---|---|---|
| రజ్మ్‌నామా (or) మహాభారత | — | అబుల్ ఫజల్, అబుల్ ఫైజీ, నకీఖాన్ |
| రామాయణ్ | — | బదాయుని |
| అధర్వణ వేద | — | బదాయుని |
| కలియ దామన్ | — | అబుల్ ఫజల్ |
| రాజతరంగిణి | — | షాబాద్ |

మొగల్ కాలం నాటి సంస్కృత - సాహిత్యం:-

| | | |
|---|---|---|
| రసగంగాధరం, గంగాలహరి | — | జగన్నాథ పండితుడు |
| అక్బర్ షాహి శృంగార దర్పణం | — | పద్మ శంకరుడు. |

→ మొగలాయిల కాలంలో పొగాకును, మొక్కజొన్నను, మిరపను ప్రవేశపెట్టిన వారు పోర్చుగీస్ వారు.

→ మొగలాయిల కాలంలో విలాసవంతమైన నిత్యావసర వస్తువు. — ఉప్పు.

→ వీరి కాలంలో ప్రామాణికమైన నాణెం — మొహర్

## మొగలాయిల కాలంలో భారత్‌ను సందర్శించిన విదేశీ యాత్రికులు :

| విదేశీ యాత్రికుడు | నాటి మొగల్ చక్రవర్తి | ముఖ్యాంశాలు |
|---|---|---|
| 1) రాల్ఫ్ పిచ్ | అక్బర్ | 1) భారతదేశాన్ని సందర్శించిన మొదట<br>2) ఆగ్రా నగరం లండన్ కంటే పెద్దదని వివరించాడు<br>3) వారణాసిలోని ప్రజలు నగ్నంగా సంచరించేవారని వివరించారు. |
| 2) ట్రావెర్నియర్ | షాజహాన్, ఔరంగజేబ్ | 1) 6 సార్లు భారతదేశాన్ని సందర్శించాడు.<br>2) గోల్కొండ నగరం వజ్రాలకు, ముత్యాలకు ప్రధానకేంద్రం అని తెల్పాడు<br>3) నెమలి సింహాసనాన్ని, కోహినూర్ వజ్రాన్ని గొప్పగా పొగిడాడు.<br>4) ఇతను రచించిన గ్రంథం – 6 VOYAGE TO INDIA |
| 3) ఫ్రాంకోయిస్ బెర్నియర్ (ఫ్రెంచ్ జాతీయుడు) | షాజహాన్ | 1) షాజహాన్ సైన్యంలో వైద్యుడిగా పని చేసాడు.<br>2) భారత దేశంలో మధ్యతరగతి వర్గం లేదని వివరించాడు.<br>3) ఇతను రచించిన గ్రంథం – ట్రావెల్స్ ఇన్ మొగల్ ఇండియా |
| 4) నికోలాయి మనుకి (వెనిస్/ఇటలీ) | షాజహాన్ | 1) దారాషుకో సైన్యంలో వైద్యాధికారిగా పని చేసాడు.<br>2) ఇతను రచించిన గ్రంథం – Storo-da-Mogaso.<br>3) ఈ గ్రంథం 17 వ శతాబ్దాన్ని గూర్చి తెల్సుకోవడానికి అర్థం వలె ఉపయోగపడును. |
| 5) పీటర్ ముండి | షాజహాన్ | 1) బీహార్ బెంగాల్ కరువును వివరించాడు.<br>2) ఈ కరువును గూర్చి ఇతను రచించిన వాఖ్య<br>"ఆకాశంలో గద్దలు ఎగిరేవి కావు భూమి మీద నుండి గద్దలు తేచేవి కావు" |

## ✱) మరాఠీలు :-

మరాఠాలు విజృంభించడానికి గల కారణాలు -

1) మరాఠా భౌగోళిక స్థితిగతులు, మరాఠీల వేదఐకం.

2) మహారాష్ట్ర భక్తి ఉద్యమ కారుల ప్రభావం.

3) దక్షిణ భారత దేశంలో ముస్లిం సామ్రాజ్యం బలహీన పడటం

4) హిందూ మత పునరుద్ధరణ

5) మరాఠీలకు శివాజీ నాయకత్వం వహించడం.

## ✱) ఛత్రపతి శివాజీ :-

→ శివాజీ జన్మించిన సం - 1627, జన్మించిన ప్రదేశం

→ తల్లి జిజియాభాయి, తండ్రి షాజిభోంస్లే

→ శివాజీ సంరక్షకుడు, యుద్ధ గురువు దాదాజీ కొండదేవ్.

→ శివాజీ ఆధ్యాత్మిక గురువు సమర్థ రామదాసు

→ శివాజీ యుద్ధ విధానం గొరిల్లా యుద్ధ విధానం

✱→ గొరిల్లా యుద్ధ విధాన రూపకర్త, పిత - మాలిక్ అంబర్ (రాజపుత్ర పరిపాలకుడు)

→ దాదాజీ కొండదేవ్ మరణానంతరం 20 సం॥ వయసులో శివాజీ దండయాత్రలను ప్రారంభించాడు

→ 1647 లో శివాజీ తోరణ, పురంధర, కళ్యాణ్ అను ప్రాంతాలను ఆక్రమించుకునెను

→ ఈ ప్రాంతాలు బీజాపూర్ సుల్తాన్ ఆధీనంలో ఉండేవి.

→ శివాజీని అణిచి వేయడానికి ఇస్మాయిల్ ఆదిల్ షా అను బీజాపూర్ చక్రవర్తి పంపిన సేనాని — అఫ్జల్ ఖాన్

→ శివాజీ ఉపాయంతో విషపు గోర్ల సహాయంతో అఫ్జల్‌ఖాన్‌ను హతమార్చాడు.

→ 1664 లో శివాజీ దోపిడి చేసిన ప్రాంతం — సూరత్

→ సూరత్‌లోని వర్తక వర్గ అను వ్యాపార జాతిపై దాడి చేసి కోటి రూపాయల ధనాన్ని దోచుకున్నాడు.

→ శివాజీని అణచివేయడం కోసం ఔరంగజేబ్ తన మేనమామ అయిన షయిస్తఖాన్-ను పంపించాడు.

→ శివాజీ షయిస్తఖాన్ దాడిని తిప్పి కొట్టాడు.
→ శివాజీని ఓడించడానికి ఔరంగజేబ్ నియమించిన రాజపుత్ర యోధుడు
— రాజా జైసింగ్.
→ శివాజీ జైసింగ్‌తో యుద్ధంలో గెలవలేనని సంధిని చేసుకున్నాడు.
→ శివాజీ కి జైసింగ్‌కు మధ్య జరిగిన సంధి – పురందర్ సంధి (1665 June)
→ పురందర్ సంధి షరతుల ప్రకారం శివాజీ సగరాజ్య భాగాన్ని కోల్పోయాడు.
→ సంధి షరతుల ప్రకారం తన కుమారుడైన శంభాజీ తో కలిసి ఔరంగజేబ్ దర్బారును సందర్శించాడు.
→ ఔరంగజేబ్ శివాజీ శంభాజీలను ఆగ్రా కోటలో బంధించాడు.
→ మాయోపాయంచే శివాజీ ఆగ్రా కోట నుండి తప్పించుకున్నాడు.
→ శివాజీ ఖడ్గం పేరు — చంద్రహాస్.
→ రాజా జైసింగ్ శివాజీ కి ఔరంగజేబుకు మధ్య స్నేహపూర్వక సంధిని కుదిర్చాడు.
→ ఔరంగజేబ్ శివాజీని పాలకుడిగా అంగీకరించాడు.
→ శివాజీ 'ఛత్రపతి' అను బిరుదును ధరించి పట్టాభిషిక్తుడయ్యాడు.
→ పట్టాభిషిక్తుడు అయిన ప్రదేశం – రాయఘడ్
→ పట్టాభిశిక్తుడైన సంవత్సరం – 1674 June 16
→ పట్టాభిశేక మహోత్సవాన్ని జరిపించిన వారణాసి వేద పండితుడు-గార్గభట్టు
→ పట్టాభిషేకానికి హాజరైన ఆంగ్లేయుడు – ఆక్సన్ డెన్
→ శివాజీ నిర్మించుకున్న రాజ్యానికి గల పేరు – స్వరాజ్
→ అక్కన్న, మాదన్నల ప్రోత్సాహంతో శివాజీ అబుల్ హసన్ తానీషా తో సంధిని చేసుకున్నాడు.
→ ఆదోని, రాయచూర్, జింజి, వేలూరు, శ్రీశైలం మొ॥న ప్రాంతాలను శివాజీ జయించాడు.
→ శివాజీ నౌకదళ ప్రదాన కేంద్రం – కోలాభ
→ శివాజీ తన రాజ్యంలో పటిష్ఠమైన పాలనా విధానాన్ని
→ శివాజీ పాలన కేంద్రీకృతమైన పాలన.
→ శివాజీ మంత్రి మండలిని 'అష్టప్రధాన్' అని పిలుస్తారు.

*) అష్ట ప్రధానులు :-

1) పీష్వా – ప్రధాన మంత్రి ఛత్రపతి తర్వాత పాలనలో ముఖ్యమైనవాడు.

2) అమాత్య – ఆర్థికమంత్రి

3) మంత్రి – రాజదర్బార్ వ్యవహారాలను నిర్వహించే వాడు.

4) సుమంత్ – విదేశీ వ్యవహారాలను నిర్వహించేవాడు.

5) సచివ – ఉత్తర ప్రత్యుత్తరాలను

6) సేనాపతి (సర్ నౌబత్) – సర్వ సైన్యాధి పతి

7) పండితరావ్ – మత వ్యవహారాలను

8) న్యాయదీష్ – అత్యున్నత న్యాయాధికారి.

→ పండితరావ్, న్యాయాదీష్ లు తప్ప మిగిలిన మంత్రులందరు అవసరమైనప్పుడు సైన్యానికి నాయకత్వం వహించాలి.

→ శివాజీ తన స్వరాజ్యాన్ని 4 రాష్ట్రాలుగా విభజించాడు.

→ రాష్ట్ర పాలనాధికారి – ప్రతినిధి.

→ శివాజీ భూమిని సర్వే చేయడానికి ఉపయోగించిన పరికరం – ఖాఠి

→ 1/3 వ వంతు పన్నును భూమి శిస్తుగా వసూలు చేసాడు.

→ శివాజీ విధించిన నూతన పన్నులు చౌథ్, సర్దేశ్ ముఖి

→ చౌథ్ అనగా 1/4 వ వంతు

→ సర్దేశ్ముఖి అనగా 1/10 వంతు

→ తాను నేరుగా పరిపాలించని ప్రజలపై శివాజీ ఈ పన్నులను విధించాడు.

→ శివాజీ సతీసహగమనాన్ని రూపుమాపడానికి బాల్య వివాహాలను నిషేధించడానికి ప్రయత్నించాడు.

→ క్రీ.శ 1680 April 13 న శివాజీ మరణించాడు.

* శంభాజీ : (1680 - 89)

→ శివాజీ మరణానంతరం అతని కుమారుడు శంభాజీ ఛత్రపతిగా పట్టాభిషిక్తుడయ్యాడు.

→ 1689 లో జరిగిన సంగమేశ్వర యుద్ధంలో ఔరంగజేబ్ శంభాజీని హతమార్చాడు.

→ శంభాజీ కుమారుడైన సాహును ఔరంగజేబ్ బంధీ చేసాడు.

* రాజారాం : (1689 - 1700)

→ శివాజీ మరో కుమారుడైన రాజారాం శంభాజీ మరణానంతరం ఛత్రపతిగా పట్టాభిషిక్తుడు అయ్యాడు.

*→ అష్టప్రధానులకు 9 వ మంత్రిని జతపరిచాడు

*→ 9 వ మంత్రి పేరు ప్రతినిధి.

→ ఇతను ఔరంగజేబ్ కు భయపడి రాజధాని రాయ్‌ఘడ్ నుండి జింజికి జింజీనుండి సతారాకు మార్చాడు.

→ ఇతని మరణానంతరం ఇతని కుమారుడైన రెండవ శివాజీని సింహాసనం అధిష్టింప చేసి తారాబాయ్ నిజమైన పరిపాలకురాలిగా చలామణి అయ్యింది.

→ తారాబాయ్ రాజారాం సతీమణి.

* సాహూ :-

→ మొగల్ చక్రవర్తి మొదటి బహదూర్ షా ఇతనిని విడుదల చేసాడు.

→ తారాబాయ్ నుండి అధికారాన్ని హస్తగతం చేసుకొని తారాబాయ్‌ని చంపాడు.

→ సతారా వద్ద పట్టాభిషిక్తుడు అయ్యాడు.

*→ బాలాజి విశ్వనాథ్ ను పీష్వాగా నియమించుకున్నాడు.

# ఆధునిక భారత దేశ చరిత్ర

→ 1800 శతాబ్దం ద్వితీయ అర్థభాగంలో భారతదేశం ఆధునిక యుగంలోకి ప్రవేశించింది.

→ 15 వ శతాబ్దం ద్వితీయ అర్థభాగంలోనే యూరోపా ఖండం ఆధునిక యుగంలోకి ప్రవేశించింది.

→ యూరోపా ఆధునిక యుగారంభానికి ముఖ్య కారణం పారిశ్రామిక విప్లవం.

→ పారిశ్రామిక విప్లవం 15 వ శతాబ్దం ఇంగ్లాండులో ప్రారంభం అయ్యింది.

→ పారిశ్రామిక విప్లవ ఫలితంగా అభివృద్ధి చెందిన పరిశ్రమ వస్త్రపరిశ్రమ.

→ పారిశ్రామిక విప్లవ ఫలితంగా తక్కువ సమయంలో ఎక్కువ వస్తువు ఉత్పత్తి జరిగింది. ఈ వస్తువుల కోసం మార్కెట్లను అన్వేషించటం జరిగింది.

→ ప్రాచీన కాలం నుండి దక్షిణ భారత దేశంలో లభ్యమయ్యే సుగంధ ద్రవ్యాలకు యూరోపాలో మంచి గిరాకీ ఉండేది.

→ సుగంధ ద్రవ్యాల రారాజు అని మిరియాలని పిలుస్తారు

→ క్రీ.శ 1453 లో టర్కీ సుల్తాన్ రెండవ మహమ్మద్ కానిస్టాంటినోపుల్ ను ఆక్రమించుకున్నాడు.

→ ఈ ఆక్రమణలో యూరోపా దేశాలకు, భారత దేశానికి మధ్య జరుగుతున్న భూ మార్గ వ్యాపారం కుంటు పడింది.

→ ఈ సంఘటనతో నూతన సముద్ర మార్గ అన్వేషణ ప్రారంభమైంది.

→ కానస్టాంటినోపుల్ ను ప్రస్తుతం ఇస్తాంబుల్ అని వ్యవహరిస్తున్నారు.

→ కాన్స్టాంటనోపిల్ కు ఇస్తాంబుల్ అని పేరు మార్చింది - ముస్తాఫా కెమల్ పాషా

→ ఇతన్ని ఫాదర్ ఆఫ్ టర్కీ సుల్తాన్ (టర్కీ జాతిపిత) అని పిలుస్తారు.

→ భారత దేశానికి సముద్ర మార్గాన్ని కనుగొనడానికి ప్రయత్నించిన మొదటి దేశం - పోర్చుగల్

→ నాటి పోర్చుగల్ యువరాజు - హెంద్రి

→ ఇతను పోర్చుగల్‌లో నౌక కళాశాలను ఏర్పాటు చేసాడు.

→ భారతదేశానికి సముద్రమార్గాన్ని కనుగొనడానికి ఆఫ్రికా తీరం నుండి గుండా బయలు దేరిన నావికుడు – బర్తలోమియోడయాజ్

→ దక్షిణాఫ్రికా దక్షిణ భాగానికి బర్తలోమియోడయాజ్ తుఫానుల అగ్రం అని నామకరణం చేసాడు.

→ ఈ ప్రాంతానికి ది కేప్ ఆఫ్ గుడ్‌హోప్ అని నామకరణం చేసిన వాడు – రెండవ జాన (పోర్చుగల్ చక్రవర్తి)

→ క్రిస్టఫర్ కొలంబస్ స్పెయిన్ దేశానికి చెందిన ఫెర్డినాండ్ ఇసబెల్లాల ఆర్థిక సహాయంతో భారతదేశానికి సముద్రమార్గాన్ని కనుగొనే సమయంలో బార్బడోజ్ ద్వీపానికి (కరేబియన్ దీవులు) చేరుకున్నాడు.

→ ఇటలీకి చెందిన అమెరిగో వెస్పూచి పేరుపై ఈ ఖండానికి అమెరికా అని నామకరణం చేయబడింది.

→ భారతదేశాన్ని కనుగొనే సమయంలో అమెరికాను కనుగొనడం చరిత్రలో మహోన్నతమైన సంఘటన అని ఆడమ్‌స్మిత్ వ్యాఖ్యానించాడు.

→ పోర్చుగీస్ దేశానికి చెందిన వాస్కోడిగామా గుడ్‌హోప్ మార్గం ద్వారా భారతదేశంలోకి ప్రవేశించాడు.

→ వాస్కోడిగామాకు భారతదేశానికి మార్గం చూపిన గుజరాత్ వర్తకుడు – అబ్దుల్ మజీద్.

→ వాస్కోడిగామా భారతదేశానికి చేరుకున్న సం॥ 1498 MAY 17

→ ఇతను చేరుకున్న భారతదేశ ప్రాంతం – కాలికట్

→ అప్పుడు కాలికట్‌ను పాలిస్తున్న హిందూ చక్రవర్తి – జామోరిన్

→ వాస్కోడిగామా వచ్చిన మార్గాన్ని కేప్ రూట్ అని పిలుస్తారు.

→ పోర్చుగీసు వారి మొట్టమొదటి వ్యాపార స్థావరం – కొచ్చిన్

→ బెంగాల్‌లో వీరి వ్యాపారస్థావరాలు

హుగ్లీ (పోర్ట్ పిక్వెయినో)

చిట్టగాంగ్ (పోర్ట్ గ్రాండ్)

సత్‌గావ్ (పోర్ట్ అటిల్)

→ కేరళలో వీరి వ్యాపార స్థావరాలు

1) కొచ్చిన్
2) కాలికట్
3) కన్ననూర్

→ తమిళనాడులో వీరి వ్యాపార స్థావరాలు

1) నాంథోమ్
2) పులికాట్

→ మహారాష్ట్రలో వీరి వ్యాపార స్థావరాలు

1) బొంబాయి
2) సాల్‌సెట్, బేసిన్

→ గుజరాత్‌లో వీరి వ్యాపార స్థావరాలు

1) డయ్యూ డామన్

*) **పోర్చుగీస్ గవర్నర్లు** :-

**ఫ్రాన్సిస్ డి అల్మీడా** :- పోర్చుగీస్ వ్యాపార స్థావరాలకు మొదటి గవర్నర్.

→ ఇతను 1505 నుండి 1509 వరకు గవర్నర్‌గా విధులు నిర్వర్తించాడు.

→ ఇతని వ్యాపార విధానాన్ని నీలి నీటి విధానం అంటారు.

→ ఇతను భారత రాజకీయాలలో తలదూర్చకుండా వ్యాపారం మీద మాత్రమే దృష్టిని కేంద్రీకరించాడు.

→ టర్కీ ప్రాంతానికి చెందిన వ్యాపారులు, ఈజిప్టు వ్యాపారులు, గుజరాత్ చక్రవర్తి బహదూర్ షా ఒక కూటమిగా ఏర్పడి ఇతనిపై యుద్ధం ప్రకటించారు.

→ కూటమికి అల్మీడాకు మధ్య జరిగిన యుద్ధాలు

1) చౌల్ యుద్ధం
2) డయ్యూ యుద్ధం.

→ 1509 లో ఈజిప్టు శత్రువుల చేతిలో హతమయ్యాడు.

*) అల్బుకర్క్:- (1509 - 1515)

→ భారత్‌లో పోర్చుగీస్ సామ్రాజ్య స్థాపకుడు

→ నీలి నీటి విధానానికి స్వస్తి పలికి రాజకీయ ఆధిపత్యాన్ని ప్రారంభించాడు.

→ శ్రీకృష్ణ దేవరాయలుతో సంధిని చేసుకున్నాడు.

→ కృష్ణ దేవరాయల సహాయంతో 1510 లో బీజాపూర్ సుల్తాన్‌ను ఓడించి గోవాను ఆక్రమించాడు.

→ భారతీయ మహిళలను వివాహమాడమని పోర్చుగీస్ వారిని ప్రోత్సహించాడు.

→ భారతీయులను పరిపాలన విభాగంలో నియమించుకున్నాడు.

→ 1515 లో గోవాలో మరణించాడు.

*) నికోలో డి కన్టూ:

→ 1530 లో పోర్చుగీస్ వారి ప్రధాన వర్తక కేంద్రాన్ని కొచ్చిన్ నుండి గోవాకు మార్చాడు.

*) మార్టిన్ అల్ఫోన్సో డి సౌజా:-

→ ఇతడి కాలంలో క్రైస్తవ మత ప్రచారం పోర్చుగీస్ స్థావరాలలో ప్రారంభమైంది.

→ ఇతని కాలంలో భారత్‌లోకి ప్రవేశించిన క్రైస్తవ మతసన్యాసి

— St. ఫ్రాన్సిస్ జేవియర్.

→ జేవియర్ కృషి ఫలితంగా నాగపట్నంలోని మత్స్యకార కుటుంబాలు క్రైస్తవ మతాన్ని అవలంభించాయి.

→ జేవియర్ పార్థివ దేహాన్ని గోవా చర్చిలో భద్రపరిచారు.

→ 1961 వరకు పోర్చుగీస్ వారి ఆధీనంలో గల ప్రాంతాలు

1) గోవా

2) డయ్యూ, డామన్

→ ఆపరేషన్ 'విజయ్' అను సైనిక చర్య ద్వారా సర్దార్ వల్లభాయ్ పటేల్ వీరిని ఈ ప్రాంతం నుండి తరిమి కొట్టారు.

*→ వ్యాపారం కోసం మొదటిసారిగా వచ్చి చివరిసారిగా వెళ్ళిన ఐరోపా జాతి — పోర్చుగీస్‌వారు.

## *) డచ్ (హాలెండ్) :-

→ హాలెండ్ దేశీయులను డచ్ జాతీయులు అని అంటారు.

→ 1602 March 20 తేదీన Duch United East India company ని

→ ఆమ్‌స్టర్ డామ్ వర్తకులు స్థాపించారు.

→ వీరి మొదటి వ్యాపార స్థావరం మచిలీపట్నం లేదా బందరు (1605)

→ ఆంధ్రదేశంలోకి ప్రవేశించిన మొదటి ఐరోపాజాతి డచ్‌వారు.

→ వీరి ఇతర వ్యాపార స్థావరాలు

పులికాట్ — 1610
సూరత్ — 1616
భీమిలిపట్నం — 1641
T.M. కరైకల్ — 1645
చిన్సురా — 1653
నాగపట్నం, బాలాసోర్, కాశింబజార్, పాట్నా — 1658
కొచ్చిన్ — 1663

→ ఇండోనేషియాను కనుగొన్న అనంతరం వీరి వ్యాపారదృష్టి ఇండోనేషియాపై పడింది.

→ అంబాయినా హత్యాకాండ అనంతరం ఇండోనేషియాను డచ్‌వారు పరిపూర్ణంగా స్వాధీన పరుచుకున్నారు.

*→ అంబాయినా హత్యాకాండలో డచ్‌వారు ఆంగ్లేయులను ఇండోనేషియాలో ఊచకోత కోశారు.

## *) డేన్స్ (or) డెన్మార్క్ :- 1608 లో వీరు భారత్‌లోకి ప్రవేశించినారు.

→ వీరి మొదటి వ్యాపార స్థావరం ట్రాంకూబార్ (బెంగాల్)

→ వీరి ముఖ్య వ్యాపార స్థావరం — సేరాంపూర్ (బెంగాల్)

→ భారత వస్త్రములను చైనాలో, చైనా వస్త్రములు భారత్‌లో అమ్మేవారు.

→ అన్ని ఐరోపా కంపెనీల వారితో స్నేహసంబంధాలను పాటించేవారు.

→ 1845 లో తమ స్థావరాలన్నిటిని ఆంగ్లేయులకు అమ్మి భారత్ నుండి నిష్క్రమించారు

## *) ఆంగ్లేయులు :-

→ తూర్పు దేశాలలో వ్యాపారం నిర్వహించు కొనడానికి 72 వేల పౌండ్లతో 124 మంది వ్యాపారస్తులతో ఇంగ్లీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ ఏర్పాటు అయింది.

→ తూర్పు దేశాలలో వ్యాపారం నిర్వహిస్తామని, తమకు అనుమతిని మంజూరు చేయమని కంపెనీ ఇంగ్లాండు రాణికి విజ్ఞాపనలు చేసింది.

→ క్రీ.శ. 1600 Dec 31 న కంపెనీకి ఎలిజెబెత్ మహారాణి కంపెనీకి వ్యాపార అనుమతిని మంజూరు చేసింది.

→ ఈ కంపెనీని పర్యవేక్షించడానికి 24 మంది సభ్యులతో ఒక డైరెక్టర్ల బోర్డు ఏర్పడింది.

## *) మొదటి జేమ్స్ :-

ఇతని ప్రతినిధులుగా జహాంగీర్ ఆస్థానాన్ని సందర్శించిన ఆంగ్లేయులు కెప్టెన్ హాకిన్స్, సర్ థామస్ రో.

→ మొదటి జేమ్స్ ఈ కంపెనీకి పూర్తి కాలపు గుత్తాధిపత్యాన్ని మంజూరు చేసాడు.

→ ఆంగ్లేయుల మొదటి వ్యాపార స్థావరం — సూరత్ (1608)

→ ఆంధ్రదేశంలో వీరి మొదటి స్థావరం — మచిలీపట్నం (or) బందరు —(1613)

→ భారత్‌లో వీరు నిర్మించిన మొదటి కోట — దుగ్గరాజ పట్నం (ఆర్మగాన్)

→ భారత్‌లో వీరి ప్రధాన వ్యాపార స్థావరాలు

1) మద్రాస్
2) బొంబాయి
3) కలకత్తా.

## *) మద్రాస్ :-

ఈ ప్రదేశంలో ఆంగ్లేయులు నిర్మించిన కోట సెయింట్ జార్జ్ కోట.

→ ఈ కోట నిర్మాత (or) మద్రాస్ నగర నిర్మాత ఫ్రాన్సిస్ డే.

→ ఆరవీటి వంశ పాలకుడైన మూడవ వేంకటపతి రాయలు మద్రాస్ ప్రాంతాన్ని ఆంగ్లేయులకు అమ్మివేసాడు.

→ ఆంగ్లేయులకు మూడవ వేంకటపతి రాయలకు మధ్య వర్తిత్వం నడిపిన వారు దామెర్ల వెంకటాద్రినాయుడు, దామెర్ల అయ్యప్ప నాయుడు.

→ దామెర్ల సోదరులు శ్రీకాళహస్తికి చెందిన వెలుగోటి వంశావళికి చెందినవారు.

→ క్రీ.శ. 1639 Aug 22 న సెయింట్ జార్జ్ కోట నిర్మాణం ప్రారంభించబడింది.

→ 1641 - Sep - 24 న సెయింట్ జార్జ్ కోట తూర్పు ప్రాంతాలన్నిటికి ప్రధాన కేంద్రంగా ప్రకటించబడింది.

→ సెయింట్ జార్జ్ కోట ప్రాంతాన్ని వైట్ సిటీ అని కోట పరిసర ప్రాంతాలను

→ బ్లాక్ సిటీ అని లేదా మదరాసు పట్నం అని వ్యవహరించేవారు.

→ బ్లాక్ సిటీ, వైట్ సిటీని కలిపి చెన్నపట్నం అని వ్యవహరించేవారు.

→ దామెర్ల సోదరుల తండ్రి చెన్నప్పపేరుపై ఈ ప్రాంతానికి ఆ పేరు వచ్చింది.

→ 1684 లో మద్రాస్ ప్రెసిడెన్సీగా మారింది.

→ 1688 లో మద్రాస్ మున్సిపాలిటీగా మారింది.

→ భారతదేశపు మొట్ట మొదటి మునిసిపాలిటీ — మద్రాస్.

→ ఆంగ్లేయుల స్థావరాలలో ఆంధ్రదేశంలో ముఖ్యమైనవి.

1) ఇంజరం — తూర్పుగోదావరి
2) మొగల్తూరు — పశ్చిమ గోదావరి
3) కోరంగి — తూర్పుగోదావరి
4) తాళ్ళ రేవు — తూర్పుగోదావరి
5) బెండ్లమూడుకల —

4) బొంబాయి :- ఈ నగర నిర్మాత గెరాల్డ్ అంజీర్

→ ఇంగ్లాండ్ యువరాజు రెండవ ఛార్లెస్ పోర్చుగీస్ యువరాణి కేథరీనా బ్రిగాంజాను వివాహం ఆడాడు.

→ పోర్చుగీసు వారు తమ ఆధీనంలోని బొంబాయి ప్రాంతాన్ని 2 వ ఛార్లెస్‌కు కట్నంగా ఇచ్చారు.

→ అంజీర్ బొంబాయి ప్రాంతంలో నిర్మించిన కోట బొంబే కోట.

→ క్రీ.శ. 1687 లో పశ్చిమతీర వ్యాపార ప్రాంతాలన్నిటికి బొంబాయి ప్రధానకేంద్రం అయ్యింది.

→ తమిళనాడులోని కడలూరులో Company నిర్మించినకోట సెయింట్ డేవిడ్ కోట

→ సెయింట్ డేవిడ్ కోట నిర్మాత — చార్లెస్

4) కలకత్తా :- ఈ నగర నిర్మాత — జాబ్ చార్నాక్

→ గోవిందపూర్, కాళీపట్నం, సతెన్హతి అను ప్రాంతాలను జాబ్ చార్నాక్ బెంగాల్ నవాబు నుండి కొనుగోలు చేసాడు.

→ సత్లైతి వద్ద చార్నాక్ నిర్మించిన కోట సెయింట్ విలియం కోట.

→ ఈ కోట ఇంగ్లాండ్ చక్రవర్తి మూడవ విలియం పేరుపై నిర్మించబడింది.

→ 1744 నాటికి ఈ మూడు ప్రాంతాల జనాభా

1) మద్రాస్ — 30000
2) బొంబాయి — 70000
3) కలకత్తా — 100000

4) ఫ్రెంచి వారు :- 14 వ లూయి ఆర్థిక మంత్రి అయిన కోల్బర్ట్, ప్రభుత్వరంగ

→ కంపెనీగా ఫ్రెంచి ఈస్టిండియా కంపెనీని ఏర్పాటు చేసాడు. వీరి మొదటి వ్యాపార స్థావరం సూరత్ -(1668)

→ ఆంధ్రదేశంలో వీరి మొదటి స్థావరం — మచిలీపట్నం (లేదా) బందరు (1669)

→ వీరి ముఖ్య స్థావరాలు :-

— యానాం.
— మహే
— పాండిచ్చేరి
— చంద్రనాగూర్ (Bengal)
— కారైకల్ (తమిళనాడు)

→ వీరి ప్రధాన వ్యాపార స్థావరం — పాండిచ్చేరి.

→ బీజాపూర్ తూర్పు ప్రాంతపు గవర్నర్ అయిన షేర్ఖాన్ లోడి పాండిచ్చేరి ప్రాంతాన్ని ఫ్రెంచివారికి అప్పగించాడు.

→ పాండిచ్చేరి నగర నిర్మాత — ఫ్రాంకోయిస్ మార్టిన్.

→ భారతదేశంలో ఫ్రెంచి అధికార స్థాపనకు మూలపురుషుడు — ఫ్రాంకోయిస్ మార్టిన్

→ పాండిచ్చేరి మొదటి గవర్నర్ — ఫ్రాంకోయిస్ మార్టిన్

→ పాండిచ్చేరిలో నిర్మించబడిన కోట — ఫోర్ట్ లూయి.

→ 1731 లో యానాం అను ప్రాంతాన్ని కేంద్రంగా చేసుకొని ఆంధ్రదేశంలో తమ వ్యాపారాన్ని అభివృద్ధి చేసాడు.

## *) ఆంగ్లో – ఫ్రెంచి సంఘర్షణలు (కర్ణాటక యుద్ధాలు)

→ దక్షిణ భారతదేశంలో వ్యాపార గుత్తాధిపత్యం కోసం ఆంగ్లో ఫ్రెంచి కంపెనీలు యుద్ధాలకు తెరతీసాయి.

→ ఈ యుద్ధాల సమయంలో కర్ణాటక రాజధాని ఆర్కాట్

→ కర్ణాటక నవాబు – అన్వరుద్దీన్

## *) మొదటి కర్ణాటక యుద్ధం –(1744 – 48)

→ యుద్ధ కారణం ఆస్ట్రియా వారసత్వ పోరాటం

→ మద్రాస్ గవర్నర్ – నికోలస్ మోర్స్.

→ తమ మాతృ దేశాలు ఆస్ట్రియా వారసత్వ పోరాటంలో శత్రురాజ్యాలుగా పోరాడుతున్నాయి.

→ కావున దక్షిణ భారతదేశంలో డూప్లే యుద్ధానికి తెరతీసాడు.

→ ఫ్రెంచ్ నౌకాదళ ప్రధానాధికారి అయిన లాంబోర్డ్ నాయి సహకారంతో డూప్లే మద్రాసును ఆక్రమించాడు.

→ ఆంగ్లేయులు కర్ణాటక నవాబు అయిన అన్వరుద్దీన్‌కు ఫిర్యాదు చేసారు.

→ అన్వరుద్దీన్‌కు, ఫ్రెంచివారికి మధ్య జరిగిన యుద్ధం – శాంథోమ్ యుద్ధం (or) అడయార్ యుద్ధం (1746)

*→ ఆధునిక భారతదేశ చరిత్రలో స్వదేశీ, విదేశీ సైన్యాలకు జరిగిన తొలి యుద్ధం – శాంథోమ్ యుద్ధం.

→ ఈ యుద్ధంలో అన్వరుద్దీన్ సైన్యం 50 వేలు

→ 700 తక్కువ సైన్యంతో డూప్లే అన్వరుద్దీన్ పై విజయం సాధించాడు.

→ ఆస్ట్రియా వారసత్వ యుద్ధం – Ax-Law-Chapel సంధి ఫలితంగా ముగిసింది.

→ సంధి షరతులుగా ప్రకారం, మద్రాస్ ఆంగ్లేయులకు ఇవ్వబడింది.

→ మొదటి కర్ణాటక యుద్ధ ఫలితంగా స్వదేశీ సైన్యాల బలహీనత ఇరుకంపెనీల వారికి తెలిసింది.

## *) రెండవ కర్ణాటక యుద్ధం (1748-49) నుండి 1754 వరకు (or) 56

→ మాతృదేశాల ప్రమేయం లేకుండా రెండు కంపెనీల వారు ప్రారంభించిన యుద్ధం. — రెండవ కర్ణాటక యుద్ధం.

→ 1748 June-2 న అసఫ్‌జాహి వంశపాలకుడు హైదరాబాద్ నిజాం అయిన నిజాం-ఉల్-ముల్క్ మరణించాడు.

→ నిజాం పదవి కోసం నిజాం కుమారుడైన నాసర్ జంగ్‌కు, నిజాం మనుమడైన ముజఫర్ జంగ్‌కు వారసత్వ పోరాటం ప్రారంభం అయ్యింది.

→ ముజఫర్ జంగ్ నిజాం ఉలేమాల్క్ కూతురి కుమారుడు.

→ ముజఫర్ జంగ్‌కు ఫ్రెంచివారు or డూప్లే సహాయం అందించారు.

→ మహారాష్ట్రుల వద్ద బందీగా వున్న చందాసాహెబ్‌ను డూప్లే విడుదల చేయించాడు.

→ అన్వరుద్దీన్ కన్నా ముందు కర్ణాటక నవాబుగా పనిచేసిన అల్లుడు చందాసాహెబ్.

→ డూప్లే, ముజఫర్ జంగ్, చందా సాహెబ్‌లు ఒక కూటమిగా ఏర్పడ్డారు.

→ కూటమికి, అన్వరుద్దీన్‌కు మధ్య జరిగిన యుద్ధం – అంబూర్ యుద్ధం. (1749)

→ ఈ యుద్ధంలో అన్వరుద్దీన్ హతమార్చబడ్డాడు.

→ అన్వరుద్దీన్ కుమారుడు మహ్మద్ అలీ తిరుచురాపల్లికి పారిపోయాడు.

→ డూప్లే చందాసాహెబ్‌ను కర్ణాటక నవాబుగా నియమించాడు.

→ ఈ కూటమి నాసర్‌జంగ్‌పై దాడిచేసి అతడిని ఓడించి ముజఫర్ జంగ్‌ను హైదరాబాద్ నిజాంగా నియమించింది.

→ నాసర్ జంగ్ తిరుచురాపల్లికి పారిపోయాడు.

→ 1750 లో డూప్లే కుట్రవల్ల నాసర్‌జంగ్‌ను కడప, కర్నూలు నవాబైన హిమ్మత్ ఖాన్ హతమార్చాడు.

→ రాబర్ట్ క్లైవు రెండవ కర్ణాటక యుద్ధంలోకి ప్రవేశించి ముజఫర్ జంగ్‌ను ఓడించాడు.

→ ముజఫర్ జంగ్ పాండిచ్చేరికి పారిపోయాడు.

→ ఫ్రెంచి సైనికాధికారి అయిన బుస్సీ సంరక్షకత్వంలో ముజఫర్ జంగ్ హైదరాబాద్‌కు బయలుదేరాడు.

→ మార్గమధ్యంలో కడప జిల్లాలోని రాయచోటికి సమీపంలోని లక్కిరెడ్డి పల్లె వద్ద హిమ్మత్ ఖాన్ ముజఫర్ జంగ్‌ను హతమార్చాడు.

→ బుస్సీ నిజాం మరో కుమారుడైన సలాబత్ జంగ్‌ను హైదరాబాద్ నిజాంగా ప్రకటించాడు.

→ సలాబత్ జంగ్ ఫ్రెంచివారికి ఉత్తర సర్కారులను ధారాదత్తం చేశాడు.

→ ఉత్తర సర్కారులు – 5

1) శ్రీకాకుళం చికాకోల్
2) ఏలూరు
3) రాజమండ్రి
4) ముస్తఫానగర్ (కొండపల్లి)
5) ముర్తుజానగర్ (గుంటూరు)

## రెండవ కర్ణాటక యుద్ధ సమయంలో ఉత్తర సర్కారులలో జరిగిన ముఖ్య యుద్ధాలు :-

*) బొబ్బిలి యుద్ధం (1757) Jan 24

→ బొబ్బిలి యుద్ధం గ్రంథ రచయిత – ఆశుపాద కృష్ణమూర్తి.

→ బొబ్బిలి పులిగా గుర్తింపు పొందినవాడు – తాండ్ర పాపరాయుడు.

*) చందుర్తి యుద్ధం పెందుర్తి యుద్ధం (1758 - Dec - 7th)

→ ఈ యుద్ధంలో ఆంగ్లేయులు ఫ్రెంచివారిపై విజయం సాధించి వారిని ఉత్తర సర్కారుల నుండి తరిమికొట్టారు.

→ 1752 లో రాబర్ట్ క్లైవ్ ఆర్కాట్ వద్ద జరిగిన యుద్ధంలో చందాసాహెబ్ ను హతమార్చి మహ్మద్ అలీ ని కర్ణాటక నవాబుగా నియమించాడు.

→ ఈ విజయం వల్ల క్లైవ్‌కు లభించిన బిరుదు – ఆర్కాట్ వీరుడు.

→ రెండవ కర్ణాటక యుద్ధం పాండిచ్చేరి సంధి ఫలితంగా ముగిసింది.

→ రెండవ కర్ణాటక యుద్ధంలో కర్ణాటకను కోల్పోయిన ఫ్రెంచి ప్రభువు

*) మూడవ కర్ణాటక యుద్ధం (1758 – 63)

→ ప్రధాన కారణం – సప్తవర్ష సంగ్రామం.

→ ఈ యుద్ధ సమయంలో ఫ్రెంచి గవర్నర్ – కౌంట్ - డి - లాలి.

→ లాలి ఆదేశం మేరకు బుస్సీ హైదరాబాద్‌ను వదిలి తన సైన్యంతో పాండిచ్చేరికి బయలు దేరాడు.

→ బుస్సీ HYD ని వదిలిన వెంటనే ఆంగ్లేయులు హైదరాబాద్‌ను ఆక్రమించుకున్నారు.

→ సలాబత్ జంగ్ ఆంగ్లేయులతో సంధిని చేసుకున్నాడు.

→ కౌంట్ - డి - లాలి కి, ఆంగ్లేయులకు మధ్య జరిగిన యుద్ధం వాందవాసి యుద్ధం (1761)

→ ఈ యుద్ధంలో ఆంగ్ల సైన్యాన్ని నడిపిన సైన్యాధికారి – సర్ ఐర్ కూట్

*→ కర్ణాటక యుద్ధాలలో ఫ్రెంచివారు పూర్తిగా పతనం అయిన యుద్ధం – వాందవాసి యుద్ధం.

→ మూడవ కర్ణాటక యుద్ధం, సప్తవర్ష సంగ్రామం పారిస్ సంధితో ముగిసింది.

*→ పారిస్ సంధి షరతుల ప్రకారంగా ఫ్రెంచివారు వ్యాపారానికి మాత్రమే పరిమితం అయ్యారు.

✱) ఫ్రెంచి వారి పరాజయానికి గల కారణాలు:-

1) ఫ్రెంచి కంపెనీ ప్రభుత్వ కంపెనీ.

2) తమ మాతృ దేశం నుండి ఫ్రెంచి వారికి ఎలాంటి సహాయ సహకారాలు అందలేదు.

3) ఫ్రెంచి కంపెనీ వ్యాపారాన్ని నిర్లక్ష్యం చెయ్యడంతో ఆర్థికంగా బలహీనపడింది.

4) ఫ్రెంచి వారికి నౌకాబలం బలహీనంగా ఉండేది.

5) కౌంట్-డి-లాలీకి రాజకీయ విజ్ఞత భారత పరిస్థితులపై అవగాహన లేదు.

✱) మలి మొఘల్ చక్రవర్తులు ✱

① మొదటి బహదూర్ షా (or) మొదటి షా ఆలం (1707 to 1712)

② జహాందర్ షా (1712–13 వరకు) – 1 సంవత్సరం

③ ఫరూక్ షియార్ (1713 – 19) - 7 సంవత్సరాలు

④ మహమ్మద్ షా (or) రంగీలా (1719–1747)

⑤ అహ్మద్ షా (1748–1754) — 6 సంవత్సరాలు

⑥ అజీజుద్దీన్ (or) రెండవ ఆలంఘీర్ (1754–59) 6 సం॥లు

⑦ రెండవ షా ఆలం (1759–1806) 47 సం॥ మలి మొగల్ చక్రవర్తులలో ఎక్కువ సంవత్సరాలు పరిపాలించిన వాడు.

⑧ రెండవ అక్బర్ (1806 – 1837) 31 సం॥లు

⑨ రెండవ బహదూర్ షా జాఫర్ (1837–57) 20 సం॥

✱) మొదటి బహదూర్ షా :- ఇతని అసలు పేరు మూఆజామ్.

బిరుదులు : బహదూర్ షా, షా ఆలం.

→ బహదూర్ షా అనగా పర్షియన్ భాషలో ధైర్యవంతుడు

→ ఇతను రాజ్యానికి వచ్చే నాటికి 63 సం॥ వృద్ధుడు.

→ మొగల్ చరిత్రలో 7 వ చక్రవర్తి.

→ తమ వద్ద బంధీగా ఉన్న మరాఠా నాయకుడు సాహూనూ విడుదల చేసాడు.

→ బుందేల ఖండ్ నాయకుడు చత్రసాల్ ను తన కొలువులో చేర్చుకున్నాడు.

→ జాట్ తెగ నాయకుడైన చేరామన్ ను విడుదల చేసి గొప్ప మన్సబ్‌దారీ ఇచ్చాడు.

→ సిక్కు 10 వ గురువు అయిన గురుగోవింద్ సింగ్‌తో సంధిని చేసుకున్నాడు.

→ గురుగోవింద్ సింగ్ ఔరంగజేబ్ సమాధిని సందర్శించి ప్రార్థన నిర్వహించాడు.

→ గురుగోవింద్ సింగ్ అనంతరం సిక్కుల సైనిక నాయకుడు బందాబహదూర్.

→ బందాబహదూర్ నిర్మించిన కోట – లోహఘడ్.

→ లోహఘడ్ కోట కేంద్రంగా బందాబహదూర్ మొగలాయిలపై తిరుగుబాటు చేసాడు.

→ చేరామన్ సహాయంతో మొదటి బహదూర్ షా బందాబహదూర్ ను హతమార్చాడు.

→ 1712 లో జిజియా పన్నును

* కాఫీఖాన్ అను రచయిత కితాబ్ ఉల్ రుబాబ్ అను గ్రంథంలో మొదటి బహదూర్‌షా ను "షాహీ బేఖబర్" (ఏ విషయాలను పట్టించుకొనేవాడు కాదు) అని విమర్శించాడు.

→ బహదూర్ షా మెహరౌలి వద్ద ఒక చిన్న పాలరాతి మసీదును నిర్మించాడు.

→ ఇతని సమాధి ఢిల్లీలో కలదు.

*) జహాందర్ షా : ఇతన్ని వివాహమాడిన రాజపుత్ర మహిళ "లాల్ కుల్వార్ బేగమ్"

→ లాల్ కున్వార్ బేగమ్ అధికారం హస్తగతం చేసుకొని నూర్జహాన్‌ను అనుసరించింది.

→ మొదటి బహదూర్‌షా రాజా సవాయ్ జైసింగ్‌ను గుజరాత్ పాలకునిగా నియమించాడు.

*) రాజా సవాయ్ జయసింగ్ :- ఇతను గణిత, ఖగోళ, జ్యోతిష్య శాస్త్రాల్లో అద్భుత మేధావి

→ 5 ప్రదేశాల వద్ద నక్షత్రశాలలను నిర్మించాడు.

→ ఈ నక్షత్రశాలలకు గల పేరు – జంతర్ మంతర్.

→ జంతర్ మంతర్‌లు గల ప్రదేశాలు.

1) ఢిల్లీ
2) జైపూర్
3) మధుర
4) ఉజ్జయిని
5) బెనారస్

→ ఇతని పేరుపై నిర్మింపబడిన నగరం జైపూర్

→ జైపూర్‌ను నిర్మించిన ఇంజనీర్ – దలూరాం.

→ ఇతను నక్షత్రాల కదలికలపై రచించిన గ్రంథం – జీజ్ – మహ్మద్ – షాహీ

→ అశ్వమేధ యాగాన్ని, వాజపేయ యాగాన్ని నిర్వహించాడు.

→ అశ్వమేధ యాగాన్ని నిర్వహించిన చివరి చక్రవర్తి.

4) ఫరూక్ షియార్ :-

→ ఇతను జహాందర్ షా మేనల్లుడు

→ సయ్యద్ సోదరుల సహకారంతో మొగల్ సింహాసనాన్ని అధిష్టించాడు.

→ సయ్యద్ సోదరులు అనగా

1) సయ్యద్ అబ్దుల్లా ఖాన్ (వజీర్ (or) ప్రధాని)

2) సయ్యద్ హుస్సేన్ అలీఖాన్ (సర్వసైన్యాధిపతి)

→ ఫరూక్ షియార్ సయ్యద్ సోదరులు చేతిలో కీలుబొమ్మగా మారాడు.

→ 1716 లో ఆంగ్లేయులకు బంగారు ఫర్మానాలను జారీ చేసాడు.

→ సయ్యద్ సోదరులు పీష్వా బాలాజీ విశ్వనాథ్ తో ఢిల్లీ ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు.

4) మహ్మద్ షా :-

→ అసలు పేరు రోషన్ అక్తర్ ; ఇతని బిరుదు – రంగీలా

→ ఉంపుడు గత్తె – ఉద్దం బాయ్

→ ఇతను కథక్ నృత్యంలో అత్యంత ప్రతిభావంతుడు.

→ పరిపాలన పట్టించుకోకుండా నిరంతరం నాట్యసాధనలో మునిగి తేలేవాడు.

→ ఇతని కాలంలో రాజ్యంలోని మంత్రులు ఇరానీ, తురానీ వర్గాలుగా విడిపోయారు.

→ ఇరానీ వర్గం షియా శాఖకు చెందినది.

→ ఇరానీ వర్గ నాయకుడు – సాదత్ ఖాన్

సాదత్ ఖాన్ – అయోధ్య, బెంగాల్, రాష్ట్రాల వద్ద స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించాడు.

→ తురానీ వర్గం సున్నీ శాఖకు చెందినది.

→ తురానీ వర్గ నాయకుడు – మీర్ ఖమ్రుద్దీన్ ఖాన్ (or) చిన్ కులిజ్ ఖాన్ (or) అసఫ్ జా.

→ మీర్ ఖమ్రుద్దీన్ ఖాన్ కు మహ్మదషా ప్రధానం చేసిన బిరుదు – ఆసఫ్ జా.

→ ఈ బిరుదుతో 1724 లో ఔరంగబాద్ వద్ద స్వతంత్ర్య రాజ్యాన్ని స్థాపించాడు.

→ చిన్ ఖులిజ్ ఖాన్, సాదత్ ఖాన్ ల సహాయంతో మహ్మద్ షా సయ్యద్ సోదరులను హతమార్చాడు.

→ 1738 – 39 లో పర్షియా పాలకుడైన నాదిర్ షా భారత్ పైకి దండెత్తాడు.

→ 1739 లో కర్నాల్ యుద్ధంలో నాదిర్ షా మహ్మద్ షాను ఓడించాడు.

→ 90 వేల సైన్యంతో ఢిల్లీని దోచుకున్నాడు.

→ 15 కోట్ల ధనాన్ని, నెమలి సింహాసనాన్ని, కోహినూర్ వజ్రాన్ని ఇరాన్‌కు తరలించాడు.

→ నెమలి సింహాసనం మీద కూర్చొన్న చిట్టచివరి మొగల్ సుల్తాన్ – మహ్మద్‌షా.

→ నాదిర్ షా ను Nepolian of the Iron అని పిలుస్తారు.

*) అహ్మద్ షా :- ఇతను ఉద్ధం బాయ్ కుమారుడు.

→ ప్రధాన మంత్రి — ఇమ్మద్ ఉల్ ముల్క్

→ ఇమ్మద్ ఉల్ ముల్క్ King Maker గా ఎదిగాడు.

→ ఇతను అహ్మద్ షా ను గుడ్డివాడుగా చెరసాలలో బంధించాడు.

*) అజీజుద్దీన్ (or) రెండవ ఆలంఘీర్ :-

→ జీతాలు చెల్లించక పోతే సైనికులు ఇతనిపై తిరుగుబాటు చేసారు.

→ ఇమ్మత్ ఉల్ ముల్క్ ఇతనిని చంపి నగ్నంగా యమునానదిలో పడవేసాడు.

*) రెండవ షా ఆలం :- ఇతని అసలు పేరు ఆలీ గౌహార్.

ఇమ్మత్ ఉల్ముల్క్‌కు భయపడి 12 సంవత్సరాలు అయోధ్య వద్ద శరణార్థిగా ఉన్నాడు.

ఇతని కాలంలో జరిగిన యుద్ధాలు

1) ప్లాసీ యుద్ధం – 1757

2) III పానిపట్ యుద్ధం – 1761

3) బక్సార్ యుద్ధం – 1764

→ అలహాబాద్ సంధి షరతుల ప్రకారం ఆంగ్లేయులు ఇతనిని పెంక్షనర్‌గా మార్చారు.

→ పెన్షనర్‌గా మారిన మొదటి మొగల్ చక్రవర్తి రెండవ షా ఆలం.

రెండవ అక్బర్ అత్యంత పేదరికంలో గడిపాడు.

→ రామ్ మోహన్ రాయ్‌కి రాజా అను బిరుదును ప్రధానం చేసాడు.

రెండవ బహుదూర్ షా జాఫర్ :-

→ ఇతను పర్షియన్ ఉర్దూ బాషల్లో గొప్పకవి.

→ జాఫర్ అను కలం పేరుతో కవితాలు రాసేవాడు.

→ 1857 సిపాయిల తిరుగుబాటులో పాల్గొన్నాడు.

→ ఆంగ్లేయులు ఇతన్ని బంధించి రంగూన్‌కు ప్రవాసానికి పంపించారు

→ 1862 లో రంగూన్‌కు లో మరణించాడు.

→ ఇతని సమాధి రంగూన్‌లో కలదు.

"చూసావా ఓ జాఫర్ నువ్వు పుట్టిన, నీ వంశం పరిపాలించిన ఈ దేశంలో నీకు 6 అడుగుల నేల కూడా లేకపోయింది. ఏం బ్రతుకురా నీది" అని ఎర్రకోట పై లిఖించుకున్నారు.

*) ఆంగ్లేయుల భారతదేశ ఆక్రమణ :-

*) బెంగాల్ :- ఆంగ్లేయులు ఆక్రమించిన మొదటి రాజ్యం — బెంగాల్

→ బెంగాల్‌లో రాజ్యాన్ని స్థాపించి విస్తరించిన వాడు — ముర్షిద్ అలీ కులీఖాన్

→ ఇతను తెలంగాణ ప్రాంతానికి చెందిన బ్రాహ్మణుడు.

→ ఔరంగజేబు కాలంలో ఇస్లాం మతాన్ని స్వీకరించి ఉన్నతోద్యోగిగా మారాడు.

*) సిరాజ్-ఉద్-దౌలా :-

→ సింహాసనం అధిష్టించే నాటికి 23 సం॥ల యువకుడు.

→ తన రాజ్యంలో కోటల నిర్మాణాన్ని ఆపమని సైన్యాన్ని పెంచుకోవద్దని యూరోపా కంపెనీలకు ఆదేశాలు జారీ చేసాడు.

→ ఆంగ్లేయ కంపెనీ తప్ప మిగిలిన యూరోపా కంపెనీలు ఇతని ఆదేశాలను పాటించాయి.

→ సిరాజ్ ఆంగ్లేయులపై దాడి చేసి ఖాసిం బజార్ అను ప్రాంతాన్ని ఆక్రమించాడు.

→ ఈ ప్రాంతానికి అలీనగర్ అని నామకరణం చేసాడు.

→ కలకత్తాలోని విలియం కోటపై దాడి చేసి 146 మంది ఆంగ్ల సైనికులను ఒక చీకటిగది -లో బంధించాడు.

→ ఊపిరి ఆడక చాలా మంది సైనికులు మరణించారు.

*→ ఈ సంఘటనను కలకత్తా చీకటి గది ఉదంతం అంటారు.

→ చీకటి గది ఉదంతంలో బ్రతికిన వాడు — హావెల్

→ హావెల్ రచించిన గ్రంథం — THE BLOCK HOLE TRAGEDY.

→ ఆంగ్ల కంపెనీ సిరాజ్‌ను అణిచివేయమని రాబర్ట్‌క్లైవ్ ను ఆదేశించింది.

→ క్లైవ్ కాశింబజారను పునః ఆక్రమించి సిరాజ్‌తో సంధి చేసుకున్నాడు.

→ రాబర్ట్ క్లైవ్ సిరాజ్ సేనాని పతి అయిన మీరజాఫర్‌తో, వడ్డీ వ్యాపారి అయిన జగత్ సేథ్ తో ఒక ఒప్పందాన్ని కుదుర్చుకున్నాడు.

→ క్లైవ్‌కు పై ఇరువురికి మధ్య మధ్యవర్తిత్వం నడిపిన వాడు – ఓమిచంద్.
→ రాబర్ట్ క్లైవ్ సిరాజ్ ఉద్దౌలా మధ్య జరిగిన యుద్ధం – ప్లాసీ యుద్ధం.
→ ప్లాసీ యుద్ధం జరిగిన సంవత్సరం – 1757 June 23.
→ ప్లాసీ అను గ్రామం గంగానది ఒడ్డున కలదు.
→ ప్లాసీ యుద్ధంలో సిరాజ్‌ను సంహరించిన వాడు మిరాన్ (S/o : మీర్జాఫర్)
→ ఒప్పందం ప్రకారం మీర్జాఫర్‌ను బెంగాల్ నవాబుగా నియమించాడు.
→ కృతజ్ఞతగా మీర్జాఫర్ ఆంగ్లేయులకు దారాదత్తం చేసిన ప్రాంతం – 24 పరగణాలు.
→ భారత్‌లో బ్రిటిష్ సామ్రాజ్య స్థాపనకు పునాది వేసిన యుద్ధం – ప్లాసీయుద్ధం.
→ ఆంగ్ల అధికారులు ధనం కోసం మీర్జాఫర్‌ను తీవ్ర ఇబ్బందులకు గురి చేసారు.
→ ఆంగ్ల అధికారులు మీర్జాఫర్‌ను తొలగించి అతని అల్లుడైన మీర్‌ఖాసిమ్‌ను బెంగాల్ నవాబుగా చేసారు.
→ కృతజ్ఞతగా మీర్‌ఖాసిం ఆంగ్లేయులకు దారాదత్తం చేసిన ప్రాంతాలు :
1) చిట్టగాంగ్
2) బుర్ద్వాన్
3) మిడ్నాపూర్
→ మీర్ ఖాసిం ఫ్రెంచ్, డచ్ వారితో స్నేహం చేసారు.
→ ఆ దేశ సైనికాధికారులతో తమ సైన్యానికి శిక్షణ ఇప్పించాడు.
→ దిగుమతి సుంకం లేకుండా భారతీయ వర్తకులకు వ్యాపార అవకాశాలను కల్పించారు.
→ పై సంఘటనల వల్ల కంపెనీ అధికారులు మీర్ ఖాసింను తొలగించి మీర్‌జాఫర్‌ను నవాబుగా నియమించారు.
→ మీర్ ఖాసిం అయోధ్యకు వెళ్ళిపోయాడు.
→ బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా స్వదేశీ చక్రవర్తులతో ఒక కూటమిని మీర్‌ఖాసిం ఏర్పాటు చేసాడు. ఈ కూటమిలోని సభ్యులు.
1) రెండవ షా ఆలం (మొఘల్ చక్రవర్తి)
2) షూజా ఉద్దౌలా (అయోధ్య నవాబు)
3) మీర్ ఖాసిం (బెంగాల్ మాజీ నవాబ్)
→ ఈ కూటమికి, ఆంగ్లేయులకు మధ్య జరిగిన యుద్ధం – బక్సార్ యుద్ధం –(1764 oct 22)
→ బక్సార్ గంగానది ఒడ్డున గల ఒక గ్రామం.
→ ఈ యుద్ధంలో భారతీయ చక్రవర్తుల కూటమి ఓటమి పాలయింది.

→ ఈ యుద్ధంలో ఆంగ్ల సైన్యానికి నాయకత్వం వహించిన వారు — మేజర్ స్మిత్, మేజర్ హెక్టర్ మన్రో.

→ బక్సార్ యుద్ధం అలహాబాద్ సంధితో ముగిసింది.

*→ భారత్ లో బ్రిటిష్ సామ్రాజ్య విస్తరణను సుస్థిరపరచి బ్రిటిష్ పరిపాలనకు నాంది పలికిన యుద్ధం — బక్సార్ యుద్ధం.

## *) అలహాబాద్ సంధి (1765) :-

→ అలహాబాద్ సంధి షరతులపై సంతకాలు చేసిన భారత పాలకులు

1) రెండవ షా ఆలం — మొగల్
2) షూజా ఉద్దౌలా — అయోధ్య.

→ ఈ సంధి కుదుర్చుకున్న ఆంగ్ల అధికారి — రాబర్ట్ క్లైవ్.

**సంధి షరతులు :-**

1) మొగల్ చక్రవర్తి ఎర్రకోటను వదిలి అలహాబాద్‌లో నివసించాలి.
2) అయోధ్య నవాబు ఆధీనంలోని కారా అను ప్రాంతాన్ని మొగల్ చక్రవర్తికి ఇవ్వాలి.
3) మొగల్ చక్రవర్తికి సాలీన 26 లక్షలు పెన్షను ఇవ్వబడుతుంది.
4) బెంగాల్‌లో ద్వంద్వ ప్రభుత్వం ఏర్పడుతుంది.

## *) బెంగాల్‌లో ద్వంద్వ పాలన :-

→ పరిపాలన అధికారులను దివాని, నిజామత్ అధికారులుగా విభజించారు.

→ దివానీ అధికారం అనగా భూమి శిస్తును వసూలు చేసుకొనే అధికారం. దీనిని కంపెనీ స్వీకరించింది.

→ నిజామత్ అధికారం అనగా పరిపాలన బాధ్యత వహించే అధికారం. దీనిని బెంగాల్ నవాబుకు ఇవ్వబడింది.

→ అలహాబాద్ సంధి షరతుల ప్రకారంగా బెంగాల్ నవాబుగా పున: నియామకం చేసిన వాడు — మీర్ జాఫర్. మీర్జాఫర్ కుష్టు రోగంతో మరణించాడు.

→ 1772 వారన్ హేస్టింగ్స్ బెంగాల్‌లో ద్వంద్వ పాలనను రద్దు చేసి నిజామత్ అధికారాన్ని స్వీకరించాడు.

→ 1773 రెగ్యులేటింగ్ చట్టం ప్రకారం బెంగాల్ కంపెనీ ప్రత్యక్ష పరిపాలన క్రిందకు వచ్చింది.

*) ఆంగ్లో మైసూర్ యుద్ధాలు :-

→ విజయనగర సామ్రాజ్య పతనానంతరం ఒడయార్ వంశీకులు మైసూర్ ప్రాంతాన్ని పరిపాలించారు.

*) హైదర్ అలీ :- ఇతను నిరక్షరాస్యుడు

→ మొగల్ చక్రవర్తులు ఇతనిని సిరా అను ప్రాంతానికి జాగీర్దార్‌గా నియమించారు.

→ ఒడయార్ వంశీకులను తొలగించి మైసూరు సంస్థానాన్ని ఆక్రమించారు.

→ ఇతను సైన్యాన్ని పెంచి పోషించి మైసూర్ రాజ్యాన్ని శక్తివంతం చేసాడు.

→ మైసూర్ సంస్థానం పై ఆధిపత్యం కోసం ఆంగ్లేయులు ఆంగ్లో మైసూర్ యుద్ధాలకు తెరతీసారు.

*) మొదటి ఆంగ్లో మైసూరు యుద్ధం (1761 – 1769)

→ ఈ యుద్ధ ప్రారంభంలో హైదరాలి ఆంగ్ల సైనికాధికారి అయిన జనరల్ స్మిత్‌ను ఓడించాడు.

→ యుద్ధం చివరి నాటికి ఆంగ్లేయులు హైదరాలిపై అదుపును సాధించారు.

→ విజయం ఎవరి పక్షం లేకపోవడం వల్ల ఇరువురూ శాంతియుత సంధిని చేసుకున్నారు.

→ మొదటి మైసూరు యుద్ధం మద్రాస్ సంధి ఫలితంగా ముగిసింది.

*) రెండవ మైసూరు యుద్ధం (1780 – 84)

→ ఈ యుద్ధ సమయంలో గవర్నర్ జనరల్ లార్డ్ వారన్ హేస్టింగ్స్

→ ఈ యుద్ధం జరుగుతుండగానే 1782 Dec 6 న హైదర్ అలీ క్యాన్సర్ వ్యాధి తో మరణించాడు.

→ ఈ యుద్ధాన్ని హైదరాలీ కుమారుడు టిప్పుసుల్తాన్ కొనసాగించాడు.

→ తన రాజ్యంలో పరిపాలన స్థిరీకరణ కోసం టిప్పుసుల్తాన్ ఆంగ్లేయులతో సంధిని చేసుకున్నాడు

→ రెండవ మైసూర్ యుద్ధం మంగుళూరు సంధితో ముగిసింది 1784 లో.

*) టిప్పు సుల్తాన్ :- 1750 NOV 20 తేదీన దేవన హళ్ళి అను ప్రాంతంలో జన్మించాడు.

→ తండ్రి : హైదరాలీ ; తల్లి – ఫకర్

→ సూఫీ మత ప్రవక్త అయిన (టిప్పు సుల్తాన్) టిప్పు – మస్తాన్ – హౌలియా పేరుపై

→ ఇతనిని టిప్పు సుల్తాన్ అని నామకరణం చేయబడింది.

→ ఆంగ్లేయ అధికారులు టిప్పు సుల్తాన్‌ను అత్యంత ప్రమాదకర శత్రువుగా గుర్తించారు.

→ ఇతని బిరుదు మైసూర్ పులి.

→ తన రాజ్యంలో నూతన క్యాలెండర్‌ను, నూతన తూనికలు, కొలతలను, నూతన పంచాంగము –ను స్థాపించాడు.

→ వ్యాపారాభివృద్ధి కోసం విదేశాలకు దౌత్య బృందాలను పంపించాడు.

→ ఫ్రెంచి సైనికాధికారులతో తన సైన్యానికి శిక్షణను ఇప్పించాడు.

→ ఫిరంగుల తయారీ కోసం, నూతన తుపాకుల నిర్మాణం కోసం ఆధునిక పరిశ్రమలను స్థాపించాడు.

→ ఫ్రెంచి విప్లవంలో అతివాద పార్టీ అయిన జాకోబిన్ లో సభ్యత్వాన్ని స్వీకరించాడు.

*→ ఫ్రెంచి విప్లవ విజయ చిహ్నంగా తన రాజ్యంలో స్వేచ్ఛా వృక్షాలను నాటించాడు.

*→ భారతదేశం పైకి దండెత్తి రమ్మని నెపోలియన్‌కు లేఖలు రాసాడు.

→ ఆదిశంకరాచార్యున్ని జగద్గురు అని కీర్తించాడు.

→ 1791 లో మరాఠీలు శృంగేరి ఆలయాన్ని కొల్లగొట్టినప్పుడు దేవతా ప్రతిమల పునః ప్రతిష్టకు టిప్పు సుల్తాన్ భూరి విరాళాన్ని ప్రకటించారు.

→ శ్రీరంగంలోని రంగనాథ స్వామి ఆలయం ప్రక్కన (100 అడుగులు) తన విడిది గృహాన్ని నిర్మించుకున్నాడు.

→ రాకెట్లను ప్రయోగించడాన్ని, తయారీని అభివృద్ధి పరిచాడు.

→ ఈ రాకెట్లను కౌజెన్ అని పిలుస్తారు. (Cushoons)

→ Dr. A.P.J. అబ్దుల్ కలాం టిప్పును 'క్షిపణి పిత' (The Father of missile) అని కొనియాడాడు.

→ నాసాలో చిత్రపటం ఉన్న ఏకైక భారత చక్రవర్తి.

→ మతంలేని మట్టి పెదవుల మీద ఆధారపడి జీవించడం కన్నా వీరునిగా మరణించడం మేలు — అని

→ "పింఛను పుచ్చుకొని బతుకును వెళ్ళబుచ్చే రాజుల, నవాబుల జాబితాలో చేరదలుచుకోలేదు. అలా చేరడం కన్నా సైనికునిగా మరణించడం మిన్న" అని అన్నది — టిప్పు.

*) మూడవ ఆంగ్లో — మైసూరు యుద్ధం :-

→ ఈ యుద్ధ సమయంలో గవర్నర్ జనరల్ లార్డ్ కారన్ వాలీస్.

→ టిప్పు సుల్తాన్ - కారన్ వాలీస్ చేతిలో ఓడిపోయాడు.

→ ఈ యుద్ధం 1792 లో జరిగిన శ్రీరంగ పట్నం సంధితో ముగిసింది.

సంధి షరతులు :- 1) టిప్పు తన సగ రాజ్య భాగాన్ని ఆంగ్లేయులకు అప్పగించాడు.

2) అధిక మొత్తంలో నష్టపరిహారం చెల్లించాలి.

3) నష్టపరిహారం చెల్లించేంతవరకు తన ఇద్దరి కుమారులను ఆంగ్లేయుల వద్ద పూచీకత్తుగా ఉంచాలి.

4) టిప్పు జీవితంలో జరిగిన అత్యంత అవమానకర సంధి — శ్రీరంగపట్న సంధి.

## *) నాల్గవ ఆంగ్లో మైసూర్ యుద్ధం (1799-

→ ఈ యుద్ధ సమయంలో గవర్నర్ జనరల్ లార్డ్ వెల్లస్లీ

→ ఈ యుద్ధంలో ఆంగ్ల సైనికాధికారిగా వ్యవహరించి టిప్పును హతమార్చిన వాడు

— ఆర్థర్ వెల్లస్లీ (వెల్లస్లీ కుమారుడు)

→ టిప్పు 1799 May 4 న హత మార్చ బడ్డాడు

→ టిప్పు మరణానంతరం మైసూరు సంస్థానాన్ని వడయార్ కుటుంబీకుడైన మూడవ చిక్క కృష్ణ వడయార్‌కు అర్పించబడింది.

→ వెల్లస్లీ ప్రవేశ పెట్టిన సైన్య సహకార పద్ధతిపై సంతకం చేసిన మైసూరు పాలకుడు — మూడవ చిక్క కృష్ణ రాజ వడయార్.

→ 1831 లో పరిపాలన సక్రమంగా లేదు అను నెపంతో లార్డ్ విలియం బెంటింగ్ మైసూరు సంస్థానాన్ని ఆక్రమించాడు.

→ 1880 లో వైస్రాయ్ లార్డ్ రిప్పన్ మైసూర్ సంస్థానాన్ని తిరిగి ఒడయార్ కుటుంబీకులకు అప్పగించాడు.

## *) పీష్వాల యుగం 1713 నుండి 1818 వరకు

→ మహారాష్ట్రలో 1713 నుండి 1818 వరకు గల కాలాన్ని పీష్వాల యుగం అంటారు.

→ మొగలుల చెర నుండి విడుదల చేయబడిన సాహూ 1713 లో ఛత్రపతిగా పట్టాభిషిక్తుడయ్యాడు.

→ సాహూ బాలాజీ విశ్వనాథ్‌ను పీష్వాగా నియమించాడు.

## *) బాలాజీ విశ్వనాథ్ (1713 - 1720)

→ ఇతను పీష్వా పదవిని వంశ పారంపర్యం చేసాడు.

→ ఇతను మహారాష్ట్రలోని చిత్పవన్ బ్రాహ్మణ కులానికి చెందిన వాడు.

→ బాలగంగాధర తిలక్, V.D సావర్కర్, గణేష్ సావార్కర్, శివరాం రాజ్‌గురు మొదలైన చిత్పవన్ బ్రాహ్మణ కులానికి చెందిన వారు.

→ ఇతని బిరుదు సేనాకర్త - THE MAKER OF THE ARMY

*) మొదటి బాజీరావు (1720 – 40)

→ పీష్వాగా నియమించబడే నాటికి ఇతని వయస్సు 20 సంవత్సరాలు.

→ ఇతని పోరాట విధానాన్ని పొందూపత్ పత్ సాహో అంటారు.

→ ఇతను గెరిల్లా యుద్ధ విధానంలో ఆరితేరిన వాడు.

→ ఇతని సైనిక విజయాలు :– శివాజీతో పోల్చదగినవి.

→ ఇతనికి నిజాంకు మధ్య జరిగిన యుద్ధం – భోపాల్ యుద్ధం

→ భోపాల్ యుద్ధం దొరై సరై సంధితో ముగిసింది.

→ ఇతను నిజాం రాజ్యంలో చౌత్, సర్దేశ్‌ముఖి అను పన్నులను వసూలు చేసాడు.

→ పోర్చుగీస్ వారి నుండి సాల్‌సెట, బేసిన్ ప్రాంతాలను ఆక్రమించాడు.

→ ఇతని నినాదం – చెట్టు మొదళ్ళను నరకండి, కొమ్మలు వాటంతట అవే వాడి పోతాయి.

→ ఇతని కాలంలో మహారాష్ట్ర సర్దారుల కూటములు ఏర్పడ్డాయి. అవి

1) భాన్‌స్లే (నాగపూర్)
2) సింధియా (గ్వాలియర్)
3) హోల్కర్ (ఇండోర్)
4) గైక్వాడ్ (బరోడా)

*) బాలాజీ బాజీరావు : (1740 – 61)

→ ఇతని కాలంలో మహారాష్ట్రుల రాజధాని సతారా నుండి పూనా కు మార్చబడింది.

→ ఇతనికి గల మరో పేరు – నానాసాహెబ్

→ ఇతని కాలంలో జరిగిన గొప్ప యుద్ధం – మూడవ పానిపట్టు యుద్ధం.

*) మూడవ పానిపట్టు యుద్ధం (1761 జనవరి 14)

→ ఈ యుద్ధం మహారాష్ట్ర సర్దారుల కూటమికి, వారు బలపరిచిన మొగలాయిలకు అహ్మద్ షా అబ్దాలికి మధ్య జరిగింది.

→ ఈ యుద్ధంలో మరాఠా కూటమికి సైనిక నాయకత్వం వహించిన వాడు – – సదాశివ రావు భవే.

→ ఈ యుద్ధంలో గాయపడిన మరాఠీలకు వైద్య సహాయం అందించిన వాడు – – సూరజ్ మల్.

→ సూరజ్ మల్ ను "ప్లేటో ఆఫ్ ది జాట్స్" అని పిలుస్తారు.

→ ఇతను జాట్ అను రైతు తెగ నాయకుడు.

→ ఈ యుద్ధంలో మరాఠా సైన్యం పరిపూర్ణంగా ఓడిపోయింది.

→ ఈ యుద్ధంలో ఓడిపోయిన మరాఠీలు నిర్వీర్యం అయ్యారు.

→ ఈ యుద్ధంలో మరాఠీలు ఓడిపోవడానికి ప్రధాన కారణం గెరిల్లా యుద్ధాన్ని వదిలి ముఖాముఖి యుద్ధంలో పాల్గొనడం.

→ ఈ యుద్ధం నుండి తప్పించుకున్న మరాఠా నాయకుడు నానా ఫడ్నవిస్, మహాదాజీ — సింధియా

*) <u>మొదటి మాధవరావు</u> (<u>1762–72</u>)

→ ఇతను పీష్వాల్లో చివరి గొప్పవాడు.

→ క్షయ వ్యాధితో మరణించాడు.

*) <u>నారాయణ రావు</u> (<u>1772–74</u>)

→ ఇతని పిన తండ్రి అయిన రఘునాథ రావు (రఘోబా) హతమార్చాడు.

→ పీష్వా పదవి కోసం రఘుబా ఆంగ్లేయులతో చేసుకున్న సంధి — సూరత్ సంధి (1775)

→ సూరత్ సంధి ప్రకారం రఘోబా — ఆంగ్లేయులకు ఇవ్వబడిన ప్రాంతాలు — సాల్‌సెట్, బేసిన్

*) <u>మాధవ నారాయణ రావు</u> (or) <u>రెండవ మాధవరావు</u> (<u>1774–82</u>)

→ ఇతను పీష్వా నారాయణ రావు కుమారుడు.

→ నానా ఫడ్నవీస్ సహాయంతో పీష్వాగా నియమించబడ్డాడు.

→ ఇతని కాలంలో మరాఠా సర్దారులు ఆంగ్లేయులతో తలపడ్డారు.

*) <u>మొదటి ఆంగ్లో మరాఠా యుద్ధం</u> (<u>1775–82</u>)

→ ఈ యుద్ధ సమయంలో గవర్నర్ జనరల్ — లార్డ్ వారెన్ హేస్టింగ్స్

→ రఘునాథరావు ను పీష్వాగా ప్రకటించిన ఆంగ్లేయుల నిర్ణయానికి వ్యతిరేకంగా

→ మరాఠీలు ఆంగ్లేయులపై యుద్ధం ప్రకటించారు.

→ ఈ యుద్ధంలో మరాఠా సర్దారుల కూటమి ఓటమి పాలయింది.

→ నానా ఫడ్నవీస్, మహాదాజీ సింధియాలు ఆంగ్లేయులతో చేసుకున్న సంధి సాల్బేసంధి — 1776 మే.

→ సాల్బే సంధి ప్రకారం నానాఫడ్నవీస్ ఆంగ్లేయులకు ఇవ్వజూపిన ప్రాంతాలు సాల్‌సెట్, బేసిన్.

→ ఈ సంధి షరతుల ప్రకారం మాధవ నారాయణ రావును పీష్వాగా ఆంగ్లేయులు అంగీకరించారు.

★) **రెండవ బాజీరావు** :- పీష్వాల యుగంలో చివరి వాడు. ఇతను రఘునాథ రావు కుమారుడు.

→ వారసులు లేకుండా మాధవ నారాయణ రావు మరణించడం వల్ల ఆంగ్లేయులు ఇతనికి పీష్వాగా పదవిని కట్టబెట్టారు.

→ వెల్లస్లీ ప్రవేశపెట్టిన సైన్య సహకార ఒడంబడికపై సంతకం చేసిన పీష్వా రెండవ బాజీరావు.

→ సైన్య సహకార పద్ధతిని అంగీకరించని కొన్ని మరాఠా కూటములు ఆంగ్లేయులతో తలపడ్డారు.

**రెండవ ఆంగ్లో మరాఠా యుద్ధం** :- (1802-05)

→ ఈ యుద్ధ సమయంలో గవర్నర్ జనరల్ లార్డ్ వెల్లస్లీ

→ ఈ యుద్ధంలో మరాఠా కూటములు ఓడిపోయాయి.

★) **మూడవ ఆంగ్లో మరాఠా యుద్ధం** (1817-18)

→ ఈ సమయంలో గవర్నర్ జనరల్ లార్డ్ మార్క్వెస్ ఆఫ్ హేస్టింగ్స్

→ స్వతంత్ర్య రాజ్యాన్ని పున: నిర్మించుకొనడానికి చివరి ప్రయత్నంగా మరాఠాలు చేసిన యుద్ధం.

→ ఈ యుద్ధంలో మరాఠా కూటములు పూర్తిగా పతనం అయ్యాయి.

→ మరాఠా యుద్ధాలు మాండసోర్ సంధి ఫలితంగా ముగిసాయి.

→ రెండవ బాజీరావు పెన్షనరుగా మార్చి కాన్పూర్‌కు పంపించారు.

→ శివాజీ వంశానికి చెందిన రాజా ప్రతాప్‌కు ఛత్రపతి అను బిరుదు ఇచ్చి సతారాకు పాలకునిగా నియమించారు.

→ మరాఠా యుద్ధాల అనంతరం ఆంగ్లేయులు సృష్టించిన మరాఠా రాజ్యం — సతారా.

★) **సింధూ ఆక్రమణ** :-

→ వీరు సింధూను ఆక్రమించడానికి ప్రధాన కారణం — రష్యా భయం

→ నాటి సింధూ పరిపాలకుడు ఖాన్ షేర్ మహ్మద్.

→ ఇతను 1839లో సైన్య సహకార ఒడంబడికపై సంతకం చేసాడు.

→ ఆంగ్లేయులకు అనుకూలంగా, మంచి మిత్రునిగా వ్యవహరించేవారు.

→ 1843 లో గవర్నర్ జనరల్ లార్డ్ ఎలెన్‌బరో సింధూను ఆక్రమించడానికి సర్ చార్లెస్ నేపియర్ అను సైన్యాధికారిని నియమించాడు.

→ నేపియర్ సింధూను ఆక్రమించాడు.

"We have Sindh" – Charles Nepeir'

*) **పంజాబ్ ఆక్రమణ** :- పంజాబ్‌లో ఉన్న చిన్న చిన్న సిక్కు రాజ్యాలను మిజిల్స్ అని వ్యవహరించేవారు.

→ మిజిల్స్‌ల సంఖ్య – 12

→ సుఖర్ – చెకియా కి పరిపాలకుడు – మహారాజ రంజిత్ సింగ్.

*) **మహారాజా రంజిత్ సింగ్** :- 1780 లో పంజాబ్‌లోని 'గుజరన్ వాలా' లో జన్మించాడు.

→ చిన్నతనంలో మసూచి సోకి ఒక కూటమి కంటిని పోగొట్టుకున్నాడు.

→ సిక్కు మిజిల్స్‌ను జయించి విశాల సిక్కు రాజ్యాన్ని ఏర్పాటు చేసాడు.

→ ఇతని రాజధాని లాహోర్

→ ఇతని బిరుదులు

1) ఒంటి కన్ను వీరుడు

2) The King of Seven Rivers

3) The Nepolian of the East.

→ స్వర్ణ దేవాలయాన్ని బంగారు పూత పూయించాడు.

→ లాహోర్‌లో ఆయుధగారాన్ని నిర్మించాడు.

→ ఆంగ్లేయులకు, రంజిత్ సింగ్‌కు మధ్య జరిపిన స్నేహపూర్వక సంధి – అమృత్‌సర్ సంధి.

*) **అమృత్ సర్ సంధి (1809)** :-

→ ఈ సంధి చేసుకున్న గవర్నర్ జనరల్ – లార్డ్ మొదటి మింటో

→ ఈ సంధి ప్రకారం సట్లెజ్ నది ఇరువురికి సరిహద్దుగా నిర్ణయించబడింది.

→ అహ్మద్ షా అబ్దాలి కుమారుడైన షాషుజా కోహినూర్ వజ్రాన్ని రంజిత్ సింగ్‌కు బహుకరించాడు.

→ రంజిత్ సింగ్ సహకారంతో షాషూజా ఇరాన్ పరిపాలకుడిగా నియమింపబడ్డాడు.

→ రంజిత్ సింగ్ తన రాజ్యాన్ని 4 రాష్ట్రాలుగా విభజించాడు.

1) లాహోర్
2) ముల్తాన్
3) కాశ్మీర్
4) పెషావర్

→ నాటి రాష్ట్ర పాలకుని నజీర్ అని వ్యవహరించేవాడు.

→ విశాల సిక్కు రాజ్యాన్ని నిర్మించిన వారు కనుక సిక్కులు ఇతన్ని 'పంజాబ్ సింహం' అని కీర్తిస్తారు.

→ 1839 లో రంజిత్ సింగ్ మరణించాడు.

→ రంజిత్ సింగ్ కుమారుడైన దులీప్ సింగ్ సింహాసనంపై కూర్చొనబెట్టి నిజమైన పరిపాలకురాలిగా ఇతని తల్లి జిందాల్ వ్యవహరించింది.

→ ఈమె లాల్‌సింగ్ అనే సైనికుడి ప్రేమలో పడి పాలనను నిర్లక్ష్యం చేసింది.

→ పంజాబ్ ప్రాంతాన్ని ఆక్రమించడానికి ఆంగ్లేయులు ఆంగ్లో సిక్కు యుద్ధాలకు తెరతీసాడు.

## *) మొదటి ఆంగ్లో సిక్కు యుద్ధం (1845-46) :-

→ ఈ యుద్ధ సమయంలో గవర్నర్ జనరల్ లార్డ్ మొదటి హార్డింజ్

→ ఈ యుద్ధ సమయంలో సిక్కు సైన్యాలు ఓడిపోయాయి.

→ ఈ యుద్ధం లాహోర్ సంధి ఫలితంగా ముగిసింది.

→ ఈ సంధి ప్రకారం ముల్తాన్, కాశ్మీర్‌లను ఆంగ్లేయులు స్వీకరించారు.

→ 1½ కోట్ల రూపాయలను యుద్ధ నష్ట పరిహారంగా జిందాల్ నుండి స్వీకరించారు.

## *) రెండవ ఆంగ్లో సిక్కు యుద్ధం (1848-49) :-

→ ఈ యుద్ధ సమయంలో గవర్నర్ జనరల్ లార్డ్ డల్హౌసీ.

→ ఈ యుద్ధంలో సిక్కు సైన్యాలు పరిపూర్ణంగా ఓటమి చెందాయి.

→ దూలిప్ సింగ్‌ను పెన్షనర్‌గా మార్చి కోహినూర్ వజ్రంతో సహా లండన్‌కు పంపించారు.

→ పంజాబ్ బ్రిటీషు సామ్రాజ్యంలో అంతర్భాగం అయింది.

→ ఆంగ్లేయులు ప్రత్యక్ష యుద్ధం ద్వారా జయించిన చివరి భారత రాజ్యం — పంజాబ్.

## *) అవధ్ ఆక్రమణ (అయోధ్య) :- అవధ్ మొదటి రాజధాని – ఫైజాబాద్
రెండవది – లక్నో

→ సైన్య సహకార పద్ధతిని అంగీకరించిన అవధ్ పాలకుడు — రెండవ సాదత్ ఖాన్

→ 1856 లో గవర్నర్ జనరల్ లార్డ్ డల్హౌసి దుష్పరిపాలన అను నెపంతో అయోధ్య రాజ్యాన్ని ఆక్రమించాడు. అయోధ్య ప్రాంతాన్ని తిరిగి పొందడం కోసం అవధ్ పంపాలకురాలు బేగం హజరత్ మహల్ సిపాయిల తిరుగుబాటులో ప్రముఖ పాత్ర వహించింది.

→ ఆంగ్లేయులు ఆక్రమించిన చిట్టచివరి భారత రాజ్యం — అయోధ్య.

# ✱) గవర్నర్ జనరల్స్ ✱

## ✱) లార్డ్ వారన్ హేస్టింగ్స్ :- పరిపాలనా కాలం -(1773-1785)

→ 1772 లో బెంగాల్ గవర్నర్‌గా నియమింపబడ్డాడు.

→ 1773 రెగ్యులేషన్ చట్టం ప్రకారం గవర్నర్ జనరల్‌గా నియమింపబడ్డాడు.

→ కంపెనీకి మొదటి గవర్నర్ జనరల్.

→ 1773 చట్టం ప్రకారం కలకత్తాలోని విలియం కోటలో సుప్రీంకోర్టు ఏర్పాటుచేయబడింది.

→ మొదటి ప్రధాన న్యాయమూర్తి ఎలియాజ్ ఇంపే.

→ బెంగాల్‌లో ద్వంద్వ పాలనను రద్దు పరిచాడు.

→ కంపెనీ ఖజానా గారాన్ని ముర్షిదాబాద్ నుండి కలకత్తాకు మార్చాడు.

→ హిందూ న్యాయ సూత్రాలను క్రోడీకరించాడు.

→ భారతీయులపైన, యూరోపియన్లపైన సమానమైన పన్నులను విధించాడు.

→ 1784 ఏసియాటిక్ సొసైటీ ఆఫ్ బెంగాల్ స్థాపించబడింది.

→ విలియం జోన్స్ ఈ సంస్థను స్థాపించి మనుస్మృతిని ఇంగ్లీష్‌లోకి తర్జుమా చేసాడు.

→ ఇతని కాలంలో నందకుమార్ న్యాయబద్ధ హత్య జరిగింది.

→ ఇతను సన్యాసి ముఠాను అదుపు చేసాడు.

→ ధనవంతుల, యాత్రికుల పిల్లలను ఎత్తుకొని వెళ్ళే ముఠా సన్యాసుల ముఠా

→ వారన్ హేస్టింగ్స్ కాలంలో కంపెనీ అధికారులు విపరీతంగా బహుమానాలు స్వీకరించేవారు.

→ 1785 ఇతనిపై ఇంగ్లాండ్ పార్లమెంట్ అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టబడింది.

→ "పుట్టుకతోనే ఆంగ్లేయులు ప్రభువులు, భారతీయులు పాలితులు"

## ✱) లార్డ్ కారన్ వాలీస్ :- 1786-93 వరకు.

→ అమెరికా స్వాతంత్ర్య పోరాటంలో ఆంగ్ల సైన్యాన్ని నడిపిన వాడు.

✱→ గవర్నర్ జనరల్‌గా కంపెనీ సైన్యాలకు సర్వసైన్యాధ్యక్షుడిగా వ్యవహరించిన ఏకైక వ్యక్తి.

→ భారతీయులు నమ్మదగిన వారు కారని, వారెందుకూ పనికి రారని విశ్వసించేవారు.
కంపెనీ ఉద్యోగులుగా యూరోపియన్లను మాత్రమే నియమించేవారు.

→ కారన్ వాలీస్ కోడ్ అను పేరుతో న్యాయసూత్రాలను క్రోడీకరించారు.
న్యాయశాఖ నుండి కార్యనిర్వాహణ శాఖను వేరుపరిచాడు.

→ ఇంగ్లీష్ న్యాయ సూత్రాల ప్రకారం న్యాయవిచారణను చేపట్టాడు.

→ నాలుగు సంచార న్యాయస్థానాలను ఏర్పాటు చేసాడు.

→ సివిల్ సర్వీసులను ప్రారంభించాడు. (The Father of the Sévil Services)

→ 1793 – జమీందారీ పద్ధతిని (or) శాశ్వత శిస్తు నిర్ణయ పద్ధతిని ప్రవేశపెట్టాడు.

## *) సర్ జాన్ షోర్ : (1793 – 1798)

→ బోర్డ్ ఆఫ్ రెవెన్యూకు డైరెక్టర్‌గా ఉంటూ గవర్నర్ జనరల్‌గా పదోన్నతిని పొందాడు.

→ జమీందారీ పద్ధతి రూపకర్త.

→ ఇతని విధానాన్ని "జోక్య రహిత విధానం" అని పిలుస్తారు.

→ మహారాష్ట్రుల, నిజాం ల మధ్య జరిగిన యుద్ధంలో ఎవరి పక్షం వహించకుండా తటస్థంగా వ్యవహరించాడు.

## *) లార్డ్ వెల్లస్లీ (1798 – 1805)

→ ఇతను లక్ష్యాలతో భారత్‌లో అడుగుపెట్టారు.

1) బ్రిటిష్ సామ్రాజ్యాన్ని విస్తరించడం.
2) భారత్ నుండి ఫ్రెంచి వారిని వెళ్ళగొట్టడం.

→ సైన్య సహకార పద్ధతిని ప్రవేశపెట్టి స్వదేశీ పాలకులపై దాన్ని బలవంతంగా రుద్దాడు.

→ సైన్య సహకార పద్ధతిని అంగీకరించిన మొదటి స్వదేశీ పాలకుడు — హైదరాబాద్ – నిజాం అలీఖాన్ (1798)

## *) సైన్య సహకార పద్ధతి :-

1) స్వదేశీ చక్రవర్తులు ఈ పద్ధతిపై సంతకం చేసిన వెంటనే తమ సైన్యాన్ని పూర్తిగా రద్దు చేసి సైనిక అవసరాల కోసం ఆంగ్లేయులపై ఆధారపడాలి.
2) ఈ పద్ధతిని అంగీకరించిన స్వదేశీ చక్రవర్తులు ఆంగ్ల సైనిక పోషణ కోసం కొంత ధనాన్ని (or) కొన్ని భూభాగాలను కంపెనీకి దత్తత చేయాలి.
3) ఆంగ్లేయులను తప్ప మిగిలిన యూరోపియన్ లందరినీ తమ రాజ్యాల నుండి బహిష్కరించాలి.
4) ఆంగ్లేయుల అనుమతి లేనిదే స్వదేశీ చక్రవర్తులు యుద్ధాలను కాని సంధులను కానీ చేసుకోరాదు.
5) ఈ పద్ధతిని అంగీకరించిన ఏ రెండు స్వదేశీ రాజ్యాలు యుద్ధాలు చేయకూడదు.
6) ఈ పద్ధతిని పర్యవేక్షించడం కోసం ఒక ఆంగ్ల ప్రతినిధిని తమ రాజ్యంలో ఉంచుకొని అతనిని పోషించాలి.

*7) వెల్లస్లీ తనను తాను బెంగాల్ పులిగా అతనిని అభివర్ణించుకున్నాడు.

→ కలకత్తాలో ఆంగ్లేయుల కోసం ఉద్దేశించబడిన ఫోర్ట్ విలియం కళాశాలను స్థాపించాడు.

*) లార్డ్ కారన్ వాలీస్ (1805) :- రెండవ సారి గవర్నర్ జనరల్‌గా నియమింపబడి
1805 oct నెలలో మరణించాడు.

*) లార్డ్ బార్లో (1805-07)

1806 లో వేలూరులో సిపాయిలు తిరుగుబాటు చేసారు.
ఈ తిరుగుబాటును కఠినంగా అణిచి వేసాడు.

*) లార్డ్ మొదటి మింటో : (1807-1813)

→ 1809 లో రంజిత్ సింగ్‌తో సంధిని చేసుకున్నాడు.
→ రంజిత్‌సింగ్‌కు, మింటోకు మధ్య మధ్యవర్తిత్వం వహించిన వాడు – చార్లెస్ మెట్‌కాఫ్
→ 1813 లో ఛార్టర్ చట్టం ఇతని కాలంలో వెలువడింది.
→ ఈ చట్టం ప్రకారం ఇంగ్లీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ ఏకస్వామ్యం పాక్షికంగా రద్దు పరచబడింది. (Tea, chaine వ్యాపారం తప్ప)
→ ఈ చట్టం ప్రకారం క్రైస్తవ మత మిషనరీలు అధికారికంగా భారత్‌లోకి ప్రవేశించాయి.
→ ఈ చట్టం ప్రకారం కంపెనీ బడ్జెట్‌లో భారత విద్యాభివృద్ధి కోసం 1 లక్ష రూపాయలు కేటాయించారు.

*) లార్డ్ మార్క్వెస్ ఆఫ్ హేస్టింగ్స్ (1813-23)

→ 60 సం॥ల వయసులో గవర్నర్ జనరల్ అయ్యాడు.
→ సప్తవర్ష సంగ్రామంలో అమెరికా స్వాతంత్ర్య పోరాటంలో ఆంగ్ల సైన్యం తరపున సైనికుడిగా పని చేసాడు.
→ 1814 లో నేపాల్‌పై గుర్ఖా యుద్ధాన్ని చేసాడు.
→ ఈ యుద్ధం సగౌలి సంధి ఫలితంగా ముగిసింది.
→ నేపాల్ నుండి సిమ్లా, ముస్సోరి, నైనిటాల్‌ను ఆక్రమించాడు.
→ పిండారీలు అను దారి దోపిడి దొంగలను అణిచివేసాడు (హేస్టిక్ అను అధికారితో)
→ ఎక్కువ రాజపుత్ర రాజ్యాలను ఆంగ్ల భూభాగంలో కలిపారు.
→ రాజపుత్ర రాజ్యాల పరిపాలనను పర్యవేక్షించడానికి కల్నల్ టాడ్‌ను నియమించాడు.
→ టాడ్ రచించిన గ్రంథం – 'రాజస్థాన్ కథావళి'

*) లార్డ్ అమరేస్ట్ (1823 – 1828) :-

→ 1824 లో ఇతను మొదట బర్మా యుద్ధాన్ని చేసాడు. ఈ యుద్ధం యాండబూ సంధితో ముగిసింది.

*→ 1824 లో బేరాక్‌పూర్ అను ప్రాంతంలో సిపాయిలు తిరుగుబాటు ఈ తిరుగుబాటును ఇతను కఠినంగా అణిచి వేసాడు.

*) లార్డ్ విలియం బెంటింగ్ := (1828 – 1835)

→ 1829 Dec 04 న 17th రెగ్యులేటింగ్ చట్టం ప్రకారం సతీసహగమనాన్ని నిషేదించాడు.

→ ఇందుకు సహకరించిన భారత సాంఘిక సంస్కరణోద్యమ కారుడు – రాజారామ్‌మోహన్‌రాయ్

→ థగ్గులు అను దారి దోపిడి దొంగలను స్లీమెన్ అను అధికారిని నియమించి అణిచివేసాడు.

→ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచటానికి నల్లమందు వ్యాపారాన్ని చట్టబద్ధం చేసాడు.

*→ 1833 చార్టర్ చట్టం ప్రకారం గవర్నర్ జనరల్ ఆఫ్ ఇండియాగా నియమించబడ్డాడు

*→ 1833 చార్టర్ చట్టం ప్రకారం ఇంగ్లీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ వ్యాపార గుత్తాధిపత్యం పూర్తిగా రద్దు పరచబడింది.

→ ఈ చట్టం ప్రకారం గవర్నర్ జనరల్ కౌన్సిల్‌లో ఒక న్యాయశాఖ సభ్యుడు నియమితుడయ్యాడు. అతనే లార్డ్ మెకాలే.

→ మెకాలే అధ్యక్షతన భారత విద్యావిధానంపై ఒక నివేదికను తయారుచేయించాడు.

→ 1835 Feb 02 న మెకాలే తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించాడు.

*→ " నల్లవాళ్ళను తెల్లవాళ్ళుగా మార్చడానికి, అనాగరికులను నాగరికులుగా మార్చడానికి భారతీయులకు ఆంగ్ల విద్య అవసరం అని మెకాలే వ్యాఖ్యానించాడు.

→ మెకాలే నివేదిక ప్రకారం 1835 march 7 న ఆంగ్ల విద్య అధికారికంగా ప్రవేశ పెట్టబడింది.

*→ పర్షియన్ స్థానంలో ఆంగ్లం రాజభాషగా మారింది.

*) లార్డ్ ఆక్లాండ్ : (1836 – 1842)

→ ఇతని కాలంలో మొదట ఆంగ్లో ఆఫ్ఘన్ యుద్ధం జరిగింది.

→ ఇతని కాలంలో 1838 లో బొంబాయిలో బాంబే టైమ్స్ అను ఆంగ్ల పత్రిక ప్రారంభం అయ్యింది.

→ బాంబే టైమ్స్ పత్రిక స్థాపకుడు – రావు బహుద్దూర్ నారాయణ దీనానాథ్ వేలకర్.
→ ఈ పత్రిక ఇటీవల సంవత్సరంలో 175 సంవత్సరాలను పూర్తి చేసుకుంది.
→ ఈ పత్రిక ప్రస్తుతం TIMES OF INDIA గా వెలువడుతుంది.

*) లార్డ్ ఎలిన్‌బరో (1842-1844)

* 1843 లో బానిసత్వ నిషేధ చట్టాన్ని జారీ చేసాడు.

*) లార్డ్ I హార్డింజ్ : (1844-1848)

→ 1847 లో రూర్కీ వద్ద ఇంజనీరింగ్ కళాశాలను స్థాపించబడింది.
(ఇది ఇండియాలో మొదటి ఇంజనీరింగ్ కాలేజీ)
* రాజపుత్రులలో జరుగుతున్న బాలిక హత్యలను నిషేధించాడు.
→ ఒరిస్సాలో జరుగుతున్న గోండ్స్ నరహత్యను నిషేధించాడు

*) లార్డ్ డల్హౌసీ (1848-1856)

→ ఇతను గవర్నర్ జనరల్ అయ్యేనాటికి 35 సం॥లు కలిగిన వాడు.
→ 1849 లో పంజాబ్‌ను పరిపూర్ణంగా ఆక్రమించాడు.
→ పంజాబ్‌లో పరిపాలన చక్కబరచడం కోసం లారెన్స్ అధ్యక్షతన ఒక సంఘాన్ని నియమించాడు.
→ పరిపాలన సక్రమంగా లేదు అను నెపంతో అయోధ్యను ఆక్రమించాడు.
→ బెంగాల్‌లోని ఆయుధాగారాన్ని కలకత్తా నుండి మీరట్‌కు మార్చాడు.
→ సైనిక కేంద్ర కార్యాలయాన్ని సిమ్లాకు మార్చాడు.
* 1853 April 06 న రైల్వే వ్యవస్థను ప్రారంభించాడు.
→ ఇతనిని భారత రైల్వేల పితామహుడు అని పిలుస్తారు.
→ మొదటి రైల్వే లైను ప్రయాణికులతో బొంబాయి to థానే 14 బోగీలు, 200 మందితో నడిచింది.
→ రెండవ రైలు హౌరా నుండి రాణిగంజ్‌కు నడిచింది.
→ మూడవ రైలు మద్రాస్ నుండి అరక్కోణం వరకు నడిచింది.
→ 1854 లో భారత విద్యాభివృద్ధి కొరకు సర్ చార్లెస్ ఉడ్స్ అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేసారు.

చార్లెస్ ఊడ్స్ బోర్డ్ ఆఫ్ రెవెన్యూకు అధ్యక్షుడిగా ఉండేవాడు.

*) ఊడ్స్ నివేదిక ముఖ్యాంశాలు :-

1) ప్రాథమిక విద్యను, స్త్రీ విద్యను భారతీయ భాషలను ప్రోత్సహించాలి.
2) లౌకిక విద్యకు, వృత్తివిద్యకు ప్రాధాన్యతను
3) ప్రాంతీయ భాషలలో ప్రాథమిక విద్యాభ్యాసం జరగాలి.
4) విశ్వవిద్యాలయాలను స్థాపించాలి.
5) DOWN WORDS FILTARATION THEORY ని రద్దు పరిచి ప్రతీ భారతీయునికి ఆంగ్ల విద్యను అందించారు.
6) ఊడ్స్ కమిటీ నివేదికను THE MAGNACARTA OF INDIAN EDUCATION అని పిలుస్తారు. ఊడ్స్ నివేదిక ప్రకారం 1857 లో 3 విశ్వవిద్యాలయాల స్థాపన జరిగింది.
   1) కలకత్తా విశ్వవిద్యాలయం (1857 January)
   2) బొంబే విశ్వవిద్యాలయం (1857 June )
   3) మద్రాస్ విశ్వవిద్యాలయం (1857 September)

*→ డల్హౌసీ కాలంలో లాహోర్‌లో రావి నది ఒడ్డున మొదట పోస్టల్ స్టాంపు విడుదల చేయబడింది.
→ డల్హౌసీని భారత పోస్టల్ పితామహుడు అని కూడా పిలుస్తారు.
→ ఇతని కాలంలో PWD (PUBLIC WORKS DEPORTMENT) ఏర్పాటు చేయబడింది.
→ ఈ శాఖ ద్వారా కలకత్తా నుండి పంజాబ్‌కు గ్రాండ్‌ట్రంక్ రోడ్ వేయబడింది.
ఈ శాఖ ద్వారా గంగా నదికి వ్యవసాయ కాలువలను త్రవ్వించాడు.
*→ ఇతని కాలంలో 1853 ఛార్టర్ చట్టం వెలువడింది.
(1853 ఛార్టర్ చట్టం — చట్టచివరి ఛార్టర్ చట్టం)
*→ 1856 July 26 న వితంతు పునర్వివాహ చట్టాన్ని ప్రవేశపెట్టాడు.
→ ఈ చట్టం వెలువడటానికి డల్హౌసీకి సహకరించిన సాంఘిక సంస్కరణోద్యమకారుడు.
— ఈశ్వర చంద్ర విద్యాసాగర్.
→ 1856 DEC 07 న చట్టబద్ధంగా మొదట వితంతు పునర్వివాహాన్ని నిర్వహించిన వాడు — ఈశ్వర చంద్ర విద్యాసాగర్.

→ దక్షిణ భారతదేశంలో మొదట వితంతు పునర్వివాహాన్ని నిర్వహించిన వాడు —
కందుకూరి వీరేశలింగం. పంతులు (1881 - Dec - 11)
దంపతులు — గోగులపాటి శ్రీరాములు & సీతమ్మ / గౌరమ్మ
కందుకూరి 53 వితంతు వివాహాలను జరిపించాడు.
దీనికి ఆర్థిక సహాయం చేసిన వాడు. — పైడా రామకృష్ణయ్య.
కందుకూరి ని దక్షిణ భారతదేశ ఈశ్వరచంద్ర విద్యాసాగర్ అని కీర్తించిన వాడు
— మహాదేవ గోవింద రానడే.

→ డల్హౌసీ రాజ్య సంక్రమణ సిద్ధాంతాన్ని (LAPSE THEORY) ని కఠినంగా అమలు పరిచాడు.

→ పురుష సంతానం లేని స్వదేశీ రాజ్యాలను హస్తగతం చేసుకునే సిద్ధాంతమే రాజ్యసంక్రమణ సిద్ధాంతం. ఈ సిద్ధాంతం ద్వారా ఇతను ఆక్రమించిన రాజ్యాలు.

1) సతారా — 1848
2) సంబాల్ పూర్ — 1849
3) భగత్ పూర్ — 1850
4) ఉదయ్ పూర్ — 1852
5) ఝాన్సీ — 1853
6) నాగపూర్ — 1854
7) జగదీశ్ పూర్ — 1855 (బీహార్)

→ 8) ఇతని విధానాలు 1857 సిపాయిల తిరుగుబాటుకు కారణమయ్యాయి.
ఇతన్ని చరిత్రకారులు వివిధ పేర్లతో సంబోధించారు.

1) ప్రాచ్య దేశపు అబ్రహం లింకన్
2) ఆధునిక భారతదేశ నిర్మాతగా ఉన్న గవర్నర్ జనరల్.

*) కంపెనీ అనుసరించిన వివిధ భూమి శిస్తు విధానాలు :-

*) జమీందారీ విధానం : (శాశ్వత శిస్తు నిర్ణయ పద్ధతి) :-

→ ఈ విధానాన్ని ప్రవేశపెట్టిన గవర్నర్ జనరల్ — లార్డ్ కారన్ వాలిస్.
→ ఈ విధాన రూపకర్త — సర్ జాన్ షోర్

→ ఈ విధానం అమలు పరిచిన సంవత్సరం – 1793

→ ఈ విధానంలో ప్రభుత్వానికి రైతుకు మధ్య ప్రత్యక్ష సంబంధం ఉండదు.

→ జమీందారు భూమిశిస్తును చెల్లిస్తున్నంత కాలం

→ మొత్తం బ్రిటిష్ ఇండియన్ భూభాగంలో ఈ విధానం అమలుపరుస్తున్న శాతం

→ ఈ విధానం అమలువుతున్న ప్రాంతాలు –

– బీహార్, బెంగాల్, ఒరిస్సా, వారణాసి, ఉత్తర కర్ణాటక (లేదా) కూర్గ్.

*) రైత్వారి విధానము:-

→ రూపకర్త – కెప్టెన్ రీడ్

→ 1796 లో బారామహల్ జిల్లాలో ఈ విధానం మొదటిసారిగా అమలుపరుచబడింది.

→ 1803 లో సర్ థామస్ మన్రో దత్త మండలాలలో ఈ విధానాన్ని అమలుపరిచాడు.

→ 1820 లో లార్డ్ మార్క్వెస్ ఆఫ్ హేస్టింగ్స్ కాలంలో ఈ విధానం పూర్తి స్థాయిలో అమలుపరుచబడింది.

→ ఈ విధానంలో రైతుకి, ప్రభుత్వానికి మధ్య ప్రత్యక్ష

→ ఈ విధానం అమలుపరుచబడిన ప్రాంతాలు

1) బొంబే

2) మద్రాస్ ప్రెసిడెన్సీ (ఉత్తర సర్కారులు, దత్త మండలాలు)

3) తూర్పు బెంగాల్ (బంగ్లాదేశ్)

4) అస్సాం

→ బ్రిటిష్ ఇండియన్ భూభాగంలో 52% భూభాగంలో రైత్వారి అమలులో ఉంది.

→ ఈ విధానంలో వున్న ఏకైక లోపం అధిక భూమి శిస్తు – 50 → 60%

* గ్రామవారి (లేదా) మహల్వారి పద్ధతి:-

→ రూపకర్త – కెప్టెన్ బర్డ్.


→ ఈ విధానం అమలుపరుచబడినప్పుడు గవర్నర్ జనరల్ – లార్డ్ విలియం బెంటింక్

→ ఈ విధానం అమలులోకి వచ్చిన సం, – 1833

→ ఈ విధానంలో రైతుకు, ప్రభుత్వానికి మధ్య ప్రత్యక్ష సంబంధం ఉండదు

→ ఈ విధానం అమలుపరుచబడుతున్న ప్రాంతాలు

1) ఆగ్రా 2) వాయవ్య భారతదేశం 3) మధ్య భారత్ 4) పంజాబ్.



## ఆంగ్లేయ కంపెనీలపై జరిగిన ప్రజా ఉద్యమాలు :-

| ఉద్యమం | ప్రాంతం | సంవత్సరం | నాయక్ |
|---|---|---|---|
| వీరపాండ్యకట్టబొమ్మన్ | తిరునెల్వేలి (కేరళ) | 1792-99 | వీరపాండ్యకట్టబొమ్మన్ |
| పాయిక్స్ ఉద్యమం | ఒరిస్సా | 1804-06 | జగబంధు |
| వేలు తంబి ఉద్యమం | తిరువనంతపూర్ (ట్రావెన్కూర్) | 1808-09 | వేలుతంబి |
| కిత్తూర్ ఉద్యమం | ధార్వాడా (కర్నాటక) | 1824-29 | రాణిచెన్నమ్మ |
| రామోసి ఉద్యమం | పూనా | 1922-29 | చిత్తూర్ సింగ్ & ఉమ్మాజి |
| ఫరాజీ ఉద్యమం | తూర్పు బెంగాల్ | 1804-60 | షరియతుల్లా |
| కూకా ఉద్యమం | పంజాబ్ | 1847-72 | భగత్, జవహర్ మల్ |

### *) గిరిజన ఉద్యమాలు :-

| | | | |
|---|---|---|---|
| ఖాసి ఉద్యమం | అస్సాం | 1829-32 | తిరూత్ సింగ్ |
| ఖోల్స్ ఉద్యమం | చోటానాగపూర్ | 1831-32 | బుద్దో భగత్ |
| గోండ్స్ ఉద్యమం | ఒరిస్సా | 1846-48 | చక్రబిసోయ్ |
| సంతాల్ ఉద్యమం. | బీహార్ రాజ్‌మహల్ కొండలు | 1855-56 | సిద్ధూ & కన్హూ |
| నాయక్ ఉద్యమం | గుజరాత్ | 1868-69 | రూప్‌సింగ్ & జోరియా భగత్ |
| థాడో కూకీ | మణిపూర్ | 1917-19 | జాడోనంగన్, రాణిగైడియాల్లు. |
| రంపా (or) కోయ | విశాఖపట్నం ఏజెన్సీ | 1922-24 | అల్లూరి సీతారామరాజు. |
| ముండా ఉద్యమం | బీహార్ చోటానాగపూర్ | 1899-1900 | బిర్సాముండా |
| చెంచూ ఉద్యమం | నల్లమల్ల ప్రాంతం. | 1922-23 | కన్నెగంటి హనుమంతు. |

### *) 1857 సిపాయిల తిరుగుబాటు (or) ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామం :-

→ 1857 కన్నా పూర్వం కొన్ని ప్రాంతాలలో సిపాయిలు ఆంగ్ల ప్రభుత్వంపై తిరుగుబాటు చేసారు. అవి

1) 1806 లో వేలూరు జరిగిన తిరుగుబాటు (నుదుటున బొట్టు పెట్టుకోరాదని ఆజ్ఞలు జారీ చేసినందున)

2) 1824 లో బారక్‌పూర్‌లో జరిగిన తిరుగుబాటు (లార్డ్ ఆమరేస్ట్ కాలంలో బర్మా యుద్ధంలో పాల్గొనడానికి వెళ్లమని సిపాయిలతో బలవంతంగా సముద్రయానం చేయిరాదు)

పై తిరుగుబాట్లను ఆంగ్లేయులు త్వరగా అణచి వేయగలిగారు.

③ 1857 లో జరిగిన తిరుగుబాటు మహోన్నతమైనది.

→ 1857 సిపాయిల తిరుగుబాటుకు కారణాలు :-

1) గ్రామీణ పరిశ్రమలు నాశనం అయి చేతివృత్తి కళాకారులు కఠిన పేదరికాన్ని అనుభవించారు.
2) ఆంగ్లేయుల రెవెన్యూ విధానాల వల్ల గ్రామీణ రైతుకుటుంబాలు విపరీత పేదరికాన్ని అనుభవించాయి.
3) క్రైస్తవ మత ప్రచార సంఘాల వల్ల సనాతన భావాలు కలిగిన హిందూ కుటుంబాలు విపరీత ఇబ్బందులను ఎదుర్కొన్నారు.
4) సాంఘిక సంస్కరణల వల్ల సనాతన భావాలు కలిగిన ప్రజలలో అసంతృప్తి ప్రారంభమైంది.
5) సిపాయిల పదోన్నతులు, జీతభత్యాలలో విపరీతమైన భేదాభిప్రాయాలు ఉండేవి.
6) సైన్యంలోని సిపాయిల పట్ల, వారి మతవిశ్వాసాల పట్ల ఆంగ్లేయులు చులకనగా ప్రవర్తించేవారు.
7) అవధ్ ప్రాంతాన్ని ఆక్రమించటం వల్ల సిపాయిలు తీవ్ర అసంతృప్తికి
8) సిపాయిలలో అధిక భాగం అవధ్ ప్రాంతానికి చెందిన వారు.
*9) డల్హౌసీ రాజ్య సంక్రమణ సిద్ధాంతం, బిరుదులు, పింఛనల రద్దు చెయ్యిన వాటి వల్ల స్వదేశీ పాలకులు తీవ్ర అసంతృప్తికి గురి అయ్యారు.
*10) తిరుగుబాటుకు తక్షణ కారణం క్రొవ్వు తూటాల వివాదం.
*11) తిరుగుబాటుకు కారకుడైన గవర్నర్ జనరల్ – లార్డ్ డల్హౌసీ.
12) తిరుగుబాటు సమయంలో ఆంగ్ల సైన్యంలో పని చేస్తున్న సిపాయి, సోల్జర్ల సంఖ్య — 232234 ; 45000 (వీరి నిష్పత్తి 6:1)

→ 1856 లో ఆంగ్ల సైన్యంలో ప్రవేశపెట్టిన నూతన బారుతుపాకులు — ఎన్‌ఫీల్డ్ రైఫిల్స్ (P-53)

→ ఎన్‌ఫీల్డ్ రైఫిల్స్‌ని భారత సైన్యంలో ప్రవేశపెట్టినప్పుడు గవర్నర్ జనరల్ — లార్డ్ కానింగ్.

→ క్రొవ్వు తూటాలను ఉపయోగించడానికి నిరాకరించి మంగళ్ పాండే అనే సిపాయి 1857 మార్చి 29 న తనపై అధికారి జనరల్ బాస్‌ను కాల్చి చంపాడు.

→ మంగళ్ పాండే బారక్‌పూర్‌లోని 34 వ పదాతి దళానికి చెందినవాడు.

→ మంగళ్ పాండేను 1857 April 08 న ఉరి తీసారు.

→ THE HERO OF 1857 REVOLT — మంగళ్ పాండే

→ ఏకకాలంలో తిరుగుబాటు చేయడానికి ముఖ్య నాయకులు నిర్ణయించిన తేదీ
— 1857 MAY 31

→ సిపాయిల తిరుగుబాటు ప్రారంభమైన తేదీ — 1857 MAY-10

→ తిరుగుబాటు ప్రారంభమైన ప్రదేశం — మీరట్

→ 1857 MAY 11 న సిపాయిలు మీరట్ నుండి ఢిల్లీకి వెళ్ళి మొగల్ పాలకుడు II-బహదూర్ షా జాఫర్‌ను తమ నాయకునిగా ఎన్నుకున్నారు.

→ మీరట్‌కు ఢిల్లీకి మధ్య గల దూరం — 34 మైళ్ళు.

→ 1857 సమయంలో ఢిల్లీ జనాభా — 152000

* ఢిల్లీ :- తిరుగుబాటుకు నాయకుడు — II వ బహదూర్

→ ఇతని సర్వ సైన్యాధిపతి — జనరల్ భక్త్ ఖన్

→ తిరుగుబాటు దారులు ఢిల్లీలోని ఆయుధగారాన్ని ముట్టడించడానికి ప్రయత్నించారు. ఈ ఆయుధగారాన్ని జనరల్ విల్లోబి పేల్చివేసాడు.

→ ఢిల్లీ తిరుగుబాటును అణచివేసిన సైనికాధికారి — జనరల్ హడ్సన్.

→ 1857 sep 20 న ఢిల్లీ ఆంగ్లేయుల వశం అయ్యింది.

→ హుమాయున్ సమాధి వద్ద తలదాచుకున్న II బహదూర్ షాను హడ్సన్ బంధించాడు.

→ హడ్సన్ కానింగ్ ఆదేశం మేరకు II బహదూర్ షా వంశాన్ని అంతం చేసాడు.

→ II బహదూర్ షా తిరుగుబాటుకు ముఖ్యకారకుడని నిర్ణయించి అతనికి ద్వీపాంతర శిక్ష విధించారు.

*) కాన్పూర్ :- తిరుగుబాటుకు నాయకుడు — నానాసాహెబ్

→ ఇతని అసలు పేరు దొండూపంత్ సాహెబ్

→ ఇతను పీష్వా II బాజీరావ్ దత్త కుమారుడు.

→ లార్డ్ డల్హౌసీ ఇతని భరణాన్ని, బిరుదును రద్దు చేసాడు.

→ తన అనుచరుడైన అజీముల్లా ఖాన్‌ను భరణం విషయమై చర్చించడానికి ఇంగ్లాండు పంపించాడు.

→ కాశ్మీర్ పాలకుడు గులాబ్ సింగ్ ద్వారా రష్యా సహకారాన్ని అర్థించాడు.
→ నానాసాహెబ్‌కు సహకరించిన ముఖ్య అనుచరుడు — తాంతియా తోపే
→ తాంతియా తోపే అసలు పేరు — రామచంద్ర పాండురంగ (రామచంద్ర పాండురంగ)
→ తాంతియా తోపే II బాజీరావ్ సైన్యంలో పని చేసాడు, గెరిల్లా యుద్ధ నిపుణుడు.
*→ నానాసాహెబ్‌ను ఓడించిన ఆంగ్ల సైనికాధికారి జనరల్ హ్యావ్‌లాక్.
→ తాంతియాతోపేను ఓడించిన సైనికాధికారి — జనరల్ క్యాంప్‌బెల్.
*→ నానాసాహెబ్ నేపాల్‌కు పారిపోయి అక్కడే మరణించాడు.
→ తాంతియా తోపే గెరిల్లా యుద్ధ పద్ధతుల ద్వారా తిరుగుబాటును కొనసాగించి
→ ఝాన్సీ లక్ష్మీబాయ్ కి మద్దతుగా నిలిచాడు.
*→ తిరుగుబాటును చివరివరకు కొనసాగించిన వాడు — తాంతియా తోపే.
→ మాన్ సింగ్ నమ్మక ద్రోహం వల్ల తాంతియా తోపే ఆంగ్లేయులకు పట్టుబడ్డాడు.
→ 1859 April 18 న తాంతియాతోపే ఉరి తీయబడ్డాడు.

*) అవధ్: తిరుగుబాటుకు నాయకురాలు — బేగం హజరత్ మహల్.
→ ఇమెకు సహకరించిన వాడు — అహ్మదుల్లా
→ అవధ్ తిరుగుబాటు ప్రజా ఉద్యమంగా పేరుగాంచింది.
→ అవధ్ తిరుగుబాటును అణిచి వేసిన వాడు జనరల్ క్యాంప్‌బెల్.
→ బేగం హజరత్ మహల్ నేపాల్‌కు పారిపోయి అక్కడే మరణించింది.

*) ఝాన్సీ :- తిరుగుబాటుకు నాయకురాలు — లక్ష్మీబాయి.
అసలు పేరు — మణికర్ణిక
→ 1835 లో ఖసి అను ప్రాంతంలో జన్మించింది. ఈమె ఝాన్సీ పరిపాలకున్ని
→ వివాహమాడింది. దామోదర్ రావ్ అను బాలున్ని దత్తత తీసుకుంది.
→ 1854 లో రాజ్య సంక్రమణ సిద్ధాంతం ప్రకారం డల్హౌసీ ఝాన్సీని ఆక్రమించాడు.
→ లక్ష్మీబాయి తిరుగుబాటు దారులతో చేరి ఉద్యమాన్ని కొనసాగించింది.
→ ఝాన్సీ తిరుగుబాటును అణిచి వేసిన వాడు — సర్ హ్యూరోస్.
→ "తిరుగుబాటు దారుల్లో కెల్లా ఏకైక పురుషుడు లక్ష్మీబాయ్, ఈమె ఇండియన్
John of Arch" అని కీర్తించిన వాడు. — సర్ హ్యూరోస్.

## *) జగదీష్ పూర్ (బీహార్) :-

→ ఈ ప్రాంతంలో తిరుగుబాటు నాయకుడు – కున్వార్ సింగ్

→ ఇతని బిరుదు బీహార్ కా షేర

→ ఇతను తిరుగుబాటు సమయానికి 70 సం॥లు పైబడిన వృద్ధుడు.

→ తిరుగుబాటులో పాల్గొన్న అత్యధిక వయస్సు కలిగిన వాడు.

→ ఈ తిరుగుబాటును అణిచివేసిన ఆంగ్ల అధికారులు – విలియం టేలర్, విలియం ఐర్.

## *) తిరుగుబాటు ప్రాంతము – నాయకుడు

| తిరుగుబాటు ప్రాంతము | నాయకుడు |
|---|---|
| మధుర | దేవీ సింగ్ |
| మీరట్ | కదమ్ సింగ్ |
| హర్యానా | రామ్ తులారాం |
| సంబాల్ పూర్ | సురేంద్ర సాయి. |
| రాయ్ బరేలి | ఖాన్ బహుదూర్ ఖాన |
| మాండసార్ | ఫిరోద్ షా |

→ తిరుగుబాటు సమయంలో భారత వైస్రాయ్ – లార్డ్ కానింగ్.

→ తిరుగుబాటు సమయంలో HYD నిజాం – నిజాం అఫ్జల్ ఉద్-దౌలా.

→ తిరుగుబాటు సమయంలో HYD ప్రధాని (లే) దివాన్ - మొదటి సాలార్ జంగ్.

→ సాలార్ జంగ్ అసలు పేరు – మీర్ తురాబ్ అలీఖాన్.

→ వీరు ఇరువురు ఆంగ్ల ప్రభుత్వానికి సహకరించారు.

→ 1858 NOV నాటికి తిరుగుబాటు దాదాపుగా పతనం అయ్యింది.

→ తిరుగుబాటు పతనానికి గల కారణాలు :-

1) తిరుగుబాటు కొన్ని ప్రాంతాలకు మాత్రమే పరిమితం కావడం.
2) తిరుగుబాటు దారులకు ఉమ్మడి లక్ష్యం లేకపోవడం.
3) తిరుగుబాటు దారులకు కేంద్ర నాయకత్వం లేకపోవటం.
4) జమిందారులు, మధ్యతరగతి వర్గం వారు, మేధావులు స్వదేశీ సంస్థానాధీసులు ఆంగ్లేయులకు సహకరించటం.
5) సిపాయిపులు పురాతన సాంప్రదాయ యుద్ధ విధానాన్ని కొనసాగించడం.

6) క్రమశిక్షణ కల్గిన యూరోపియన్ సైనికుల ముందర భారత సిపాయిపులు నిలువలేక పోవడం

7) రైల్వేలను ఉపయోగించుకొని ఆంగ్లేయులు తమసైన్యాన్ని ఒక ప్రాంతం నుండి మరొ ప్రాంతానికి వేగంగా బదిలీ చేసేవారు.

8) టెలిగ్రాఫ్ వ్యవస్థను ఉపయోగించుకొన్ని సమాచారాన్ని వేగంగా అన్ని ప్రాంతాల నుండి పొందేవారు.

9) 1850లో లార్డ్ డల్హౌసీ కాలంలో కలకత్తాలోని అలీపూర్ నుండి డైమండ్ హార్బర్ వరకు మొదట టెలిగ్రాఫ్ లైన్ వేయబడింది.

10) 2013 July 14 రాత్రి టెలిగ్రాఫ్ సర్వీసులను భారత ప్రభుత్వం ఉపసంహరించింది.

→ టెలిగ్రాఫ్ సర్వీసలను మూసివేసిన చివరి దేశం భారతదేశం.

→ సిపాయిపుల తిరుగుబాటు గుర్తు — చపాతీ గులాబి పుష్పం.

→ తిరుగుబాటును భారత ప్రథమ స్వాతంత్ర్యోద్యమ సంగ్రామం అని వ్యాఖ్యానించిన వాడు — V.D. సావార్కర్

→ తిరుగుబాటును నాగరికులకు, అనాగరికులకు మధ్య జరిగిన యుద్ధంగా అభివర్ణించిన వాడు — T.R. హోమ్స్

→ తిరుగుబాటును భారతదేశంలోని క్రైస్తవులపై జరిగిన యుద్ధంగా వ్యాఖ్యానించిన వాడు — L.E.R. రేస్

→ తిరుగుబాటును హిందువుల కష్టాలను ఆసరాగా తీసుకొని ముస్లింలు చేసిన కుట్రగా వ్యాఖ్యానించిన వాడు — విలియం టేలర్, ఔట్‌రామ్స్.

→ లండన్‌లోని ఇండియన్ హౌస్‌లో 1907 లో తిరుగుబాటు స్వర్ణోత్సవాలను నిర్వహించిన వాడు — V.D. సావార్కర్

→ తిరుగుబాటు 100 సం॥ల ఉత్సవాలను నిర్వహించిన వాడు — మౌలానా అబుల్ కలాం.

→ తిరుగుబాటు 150 వ సం॥ ఉత్సవాలకు అనుగుణంగా భారతీయ రైల్వేలు ప్రవేశ పెట్టిన ఎక్స్‌ప్రెస్ — ఆజాదీ ఎక్స్‌ప్రెస్.

*) తిరుగుబాటు ఫలితాలు :-

భారతను పాలిస్తున్న ఇంగ్లీష్ ఈస్ట్ ఇండియా కంపెనిని ఇంగ్లాండ్ పార్లమెంట్ రద్దు పరిచింది.

→ భారత పరిపాలనను ఇంగ్లాండు రాజమకుటం స్వీకరించింది.

→ 1858 NOV 01 న విక్టోరియా మహారాణి ప్రకటనను అలహాబాద్ సమావేశంలో లార్డ్ కానింగ్ ప్రజలకు చదివి వినిపించాడు.

→ ఈ ప్రకటన ప్రకారం భారతదేశంలో ఇక మీదట ఆక్రమణాలు జరగవని భారత ప్రజల విశ్వాసాలను గౌరవిస్తామని రాణి ప్రకటించింది.

→ ఈ ప్రకటన ప్రకారం రాజ్య సంక్రమణ సిద్ధాంతం, సైన్య సహకార పద్ధతి రద్దు

→ ఈ ప్రకటన ప్రకారం గవర్నర్ జనరల్ అను పదవిని రద్దు చేసి వైస్రాయ్ అను నూతన పదవి సృష్టించబడింది.

→ భారత పరిపాలన నిర్వాహణ కోసం భారత వ్యవహారాల కార్యదర్శి (or) Secretary of state అను పదవి సృష్టించబడింది.

→ భారత మొట్టమొదటి వైస్రాయ్ — లార్డ్ కానింగ్.

→ మొట్టమొదటి భారత వ్యవహారాల కార్యదర్శి — సర్ చార్లెస్ ఉడ్స్.

→ తిరుగుబాటు అనంతరం ఆంగ్ల ప్రభుత్వ సైన్యానికి సర్వసైన్యాధిపతిగా నియమించబడిన వాడు — జనరల్ క్యాంప్ బెల్.

→ తిరుగుబాటు అనంతరం సైన్యంలో సిపాయిల నిష్పత్తి తగ్గించబడింది.
ఉదా!- బెంగాల్‌లో 2:1 మిగిలిన భాగాలలో 3:1

→ భారతదేశంలో మన జ్యోతి అఖండంగా వెలగడానికి భారతదేశ స్వదేశీ సంస్థానాధీశులు కారణం అని వ్యాఖ్యానించింది. లార్డ్ కానింగ్.

→ "భారత దేశ ఖర్చులతో భారతీయులతో సిపాయిలుగా ఉన్న ఆంగ్ల సైన్యం భారతావనిని ఆంగ్లేయుల కబంధ హస్తాలలో ఉంచింది" అని చెప్పింది కారల్ మార్క్స్.

→ THE GREAT REVOLT అను గ్రంథాన్ని రాసింది. — అశోక్ మెహతా

→ THE REVOLT OF 1857 అను గ్రంథాన్ని రాసింది. — R.C. మజుందార్

*) సాంఘిక సంస్కరణోద్యమాలు (or) పునర్జీవనోద్యమాలు :-

→ మత సాంఘిక రంగాలలో జరిగిన సంస్కరణోద్యమానికి రినైజాన్స్ అను మరోపేరు కూడా కలదు.

→ రినైజాన్స్ అనగా తిరిగి జన్మించడం. (or) REBIRTH

→ భారతదేశంలో సాంఘిక ఉద్యమానికి, ఉద్యమ వ్యాప్తికి ప్రధాన కారణం. ఆంగ్ల విద్యావిధానం.

→ సాంఘిక సంస్కరణోద్యమానికి ఆద్యుడుగా నిలిచినవాడు — రాజా రామోహన్ రాయ్.

*) రాజా రామోహన్ రాయ్ — బ్రహ్మ సమాజం :-

→ ఇతను జన్మించిన సంవత్సరం — 1772 ; ప్రదేశం — బెంగాల్‌లోని రాధానగర్

*) ఇతని బిరుదులు — భారత సాంఘిక సంస్కరణోద్యమ పిత
(The Father of Indian Rinejohns.)

2) మొదట ఆధునిక మానవుడు

3) పయనీర ఆఫ న్యూఇండియా

*) ఇతను ప్రచురించిన కరపత్రాలు —

1) Sum princept of lord Jesus

2) తుఫహాత్ — ఉల్ — ముహావ్రద్దీన్

3) శాంతి — మానవత్వం

*) ఇతను రచించిన గ్రంథాలు

1) మిరాత్ — ఉల్ — అక్బర్

2) బంగదూత (బెంగాలీ బాషలో)

3) సంబాద కౌముది (బెంగాలీ బాషలో)

*→ 1815 లో ఇతను కలకత్తాలో స్థాపించిన సంస్థ — "ఆత్మీయ సభ"

→ ఆత్మీయ సభకు మరో పేరు "FRIENDS SOCIETY"

→ ఆత్మీయ సభ 1828 లో బ్రహ్మ సభగా మారింది.

→ బ్రహ్మ సభ 1830 లో బ్రహ్మ సమాజంగా మారింది.

→ విగ్రహారాధనకు, సతీసహగమనానికి, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా బ్రహ్మ సమాజం ఉద్యమించింది.

→ రాజా రామోహన్ రాయ్ కృషి ఫలితంగా లార్డ్ విలియం బెంటింగ్ 1829 లో సతీసహగమన నిషేధ చట్టాన్ని జారీ చేసాడు.

→ రాజా రామోహన్ రాయ్‌కి సహకరించిన యూరోపా వారు అలెగ్జాండర్ డఫ్, విలియం హేర్ (హాలెండ్ జాతీయుడు)

→ రాజా రామోహన్ రాయ్‌కి 'రాజ' అను బిరుదును ప్రధానం చేసినవాడు మొగల్ సుల్తాన్ – II – అక్బర్.

→ రెండవ అక్బర్ ప్రతినిధిగా ఇంగ్లాండ్ చక్రవర్తి 4 వ విలియంను కలుసుకోవడానికి రామోహన్ రాయ్ ఇంగ్లాండుకు వెళ్ళాడు.

→ ఇంగ్లాండును సందర్శించిన తొలి భారతీయుడు – రాజా రామోహన్ రాయ్.

→ 1833 sep – 27 న (బ్రిస్టల్ అను నగరంలో) రామోహన్ రాయ్ మరణించాడు.

→ ఇతని జీవిత-చరిత్రను లిఖించిన వారు – మేరి కార్పెంటర్.

→ రామోహన్ రాయ్ అనంతరం బ్రహ్మసమాజానికి అధినేత – దేవేంద్రనాథ ఠాగూర్.

→ దేవేంద్రనాథ ఠాగూర్ 1839 లో తత్వబోధిని సభను స్థాపించాడు.

→ దేవేంద్రనాథ ఠాగూర్‌కి కేశవ-చంద్రసేన్‌కు అభిప్రాయ బేదాలు తలెత్తి బ్రహ్మ సమాజం రెండుగా విడిపడింది.

→ కేశవ-చంద్ర సేన్ 1866 లో బ్రహ్మ సమాజం నుండి విడిపడి అఖిల భారత బ్రహ్మసమాజాన్ని (BHRAMA SAMAJ OF INDIA) ను స్థాపించాడు.

→ బ్రహ్మ సమాజంలో సభ్యుడైన ఆంధ్రుడు – కందుకూరి వీరేశలింగం పంతులు పిఠాపురం రాజా, రఘుపతి వెంకటరత్నం నాయుడు.

*→ రఘుపతి దేవదాసి వ్యవస్థ నిర్మూలనకు విశేష కృషి చేసాడు.

*) ఆర్య సమాజము – దయానంద సరస్వతి :-

→ స్థాపించిన సం॥ 1875, ప్రదేశం – బొంబాయి.

→ స్థాపించిన వ్యక్తి – దయానంద సరస్వతి.

→ ఇతని అసలు పేరు – మూలశంకర తివారి.

→ ఇతను 1824 Feb 12 న గుజరాత్ లోని టంకార వద్ద జన్మించాడు.

→ మధురలో స్వామి విరజానంద శిష్యుడిగా మారి అతని సలహా మేరకు దయానందగా పేరు మార్చుకున్నాడు.

→ ఇతని బోధనలు, రచనలు హిందీ & సంస్కృతంలో మాత్రమే జరిగెవి.

*) దయానంద రచించిన గ్రంథాలు

1) సత్యార్థ ప్రకాశిక (హిందీ)
2) వేద భాష్య (సంస్కృతం)
3) వేద భాష్య భూమిక (హిందీ + సంస్కృతం)

*) ఇతని నినాదం — GO BACK TO THE VEDAS

1) వేద యుగాలకు మరలి పోండి.
2) వేదాలలో లేనిది విశ్వంలో లేదు.

→ 1882 లో ఆర్యసమాజంలో భాగంగా రెండు కార్యక్రమాలను నిర్వహించాడు.

1) గో సంరక్షణ ఉద్యమం
2) శుద్ధి ఉద్యమం.

→ విద్యార్థి దశ నుండి వేదాలపై అవగాహన కల్పించడానికి ఆర్యసమాజం ఆధ్వర్యంలో స్థాపించిన విద్యాసంస్థలు — DAV (దయానంద్ ఆంగ్లో వేదిక్)

→ ఈ విద్యాసంస్థల కేంద్ర కార్యాలయం — లాహోర్.

→ దయానంద శిష్యుడైన లాలా హంసరాజ్ ఆధునిక DVA పాఠశాలను స్థాపించాడు.

→ స్వామి దయానంద సరస్వతి 1883 Oct 30 న అజ్మీర్‌లో మరణించాడు.

*) దివ్యజ్ఞాన సమాజము (or) థియోసాఫికల్ సొసైటీ :-

→ థియోస్ అనగా దైవం

→ సోఫియా అనగా జ్ఞానం అని అర్థం.

→ ఈ సంస్థ స్థాపించబడిన ప్రదేశం న్యూయార్క్

→ స్థాపించిన సంవత్సరం 1875

→ స్థాపించిన వ్యక్తులు

1) కల్నల్ ఓల్కాట్
2) మేడమ్ బ్లావాట్ స్కీ

→ వీరు ఇరువురు రష్యా దేశానికి చెందినవారు.

→ ఈ సంస్థ యొక్క ముఖ్య లక్ష్యాలు

1) విశ్వమానవ సౌభ్రాతృత్వం 2) ప్రాచీన మతాల అధ్యయనం.

→ న్యూయార్క్‌లో ఆర్థిక ఇబ్బందుల వల్ల ఓల్కాట్ ఈ సంస్థను తమిళనాడులోని అడయార్‌కు 1879 లో మార్చాడు

→ ఈ సంస్థ ప్రచార నిమిత్తం 1893 లో భారతదేశంలోకి ప్రవేశించిన మహిళ శ్రీమతి అనిబిసెంట్.

→ 1907 లో ఓల్కాట్ మరణానంతరం ఈ సంస్థకు అధ్యక్షురాలిగా అనిబిసెంట్ నియమించబడింది.

→ ఈమె దివ్యజ్ఞాన సమాజాన్ని ప్రచారం చేయు నిమిత్తం విద్యాసంస్థలను స్థాపించింది.

→ అడయార్, మదనపల్లి, వారణాసి, మొ॥న ప్రదేశాల వద్ద ఈ విద్యాసంస్థలు నెలకొల్పబడ్డాయి.

→ 1916 నాటికి వారణాసిలోని కేంద్ర హిందూ పాఠశాల బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం -గా అభివృద్ధి చెందింది.

*→ ఈ విద్యా సంస్థ విశ్వవిద్యాలయంగా మారడానికి కృషి చేసిన వాడు

— మదన మోహన మాలవ్య

→ అనిబిసెంట్ దత్త కుమారుడైన జిడ్డు కృష్ణమూర్తి గొప్ప తత్త్వవేత్తగా ప్రాచుర్యాన్ని పొందాడు.

→ జిడ్డు కృష్ణమూర్తి రచించిన గ్రంథం — AT THE FEET OF THE MASTER

*) రామకృష్ణ మఠం — రామకృష్ణ మిషన్ :-

→ ఈ సంస్థలను రామకృష్ణ పరమహంస పేరుపై అతని శిష్యుడు వివేకానందుడు స్థాపించాడు.

*) రామకృష్ణ పరమహంస (1836 – 86)

→ అసలు పేరు — గంగాధర ఛటోపాధ్యాయ.

→ ఇతని భార్య పేరు — శారదాంబ

→ ఇతను దక్షిణేశ్వర్‌లోని కాళీమాత ఆలయంలో అర్చకుడు.

→ ఆది శంకరాచార్య శిష్యుడైన తోతాపూరి వద్ద అద్వైతాన్ని నేర్చుకున్నాడు.

## *) స్వామి వివేకానంద :-

→ ఇతని అసలు పేరు - నరేంద్రనాథ్ దత్
→ జన్మించిన సంవత్సరం - 1863 జనవరి 12
→ ఇతని తల్లి దండ్రులు — భువనేశ్వరి, విశ్వనాథ దత్త
→ రామకృష్ణ పరమహంసను గురువుగా అంగీకరించి సన్యాసాన్ని స్వీకరించాడు.
→ ఖేత్రి మహారాజు కోరిక మేరకు వివేకానంద గా పేరు మార్చుకున్నాడు.
→ 1893 sep 11 న చికాగోలో జరిగిన ప్రపంచ మత పార్లమెంట్ సమావేశంలో ప్రసంగించాడు.
→ అమెరికాను కనుగొని 400 సం॥లు పూర్తి అయిన సంధర్భంగా ఈ సమావేశం నిర్వహించబడింది.
→ ఈ సమావేశ నిర్వాహకుడు — డా. బారోస్
→ J.H. రైట్ సిఫారసు వల్ల ఈ సమావేశంలో ప్రసంగించడానికి వివేకానందునికి అవకాశం
→ ఈ సమావేశంలో వివేకానందుడు హైందవ వేదాంత భేరిని మ్రోగించాడు
*→ వివేకానందుని ప్రసంగాన్ని గొప్పగా ప్రచురించిన అమెరికా పత్రిక — — న్యూయార్క్ హెరాల్డ్
→ రామకృష్ణ పరమహంస సిద్ధాంతాలను ప్రచారం చేయడానికి 1896 లో కలకత్తా లోని బేలూరు మఠంలో రామకృష్ణ మఠం ను స్థాపించాడు.
→ 1897 May 01 న బేలూరులో రామకృష్ణ మిషన్ ను స్థాపించాడు. మిషన్ సేవా కార్యక్రమాలకు ఉద్దేశించినది.
→ మఠం హిందూ ధార్మిక కార్యక్రమాలకు ఉద్దేశించినది.
→ వివేకానందుడు రచించిన గ్రంథాలు
1) ప్రబుద్ధ భారతి (ఇంగ్లీష్)
2) ఉద్బోధన (బెంగాలీ)
→ క్రీ.శ 1802 - July - 4 న బేలూరు మఠంలో వివేకానందుడు మహాసమాధి అయ్యాడు.
→ వివేకానందుని మరణానంతరం ఈ సంస్థలను నిర్వహించిన మహిళ - సిస్టర్ నివేదిత
→ సిస్టర్ నివేదిత అసలు పేరు - మార్గరేట్ నోబుల్

*) అలీఘర్ ఉద్యమం :-

→ ఈ ఉద్యమ నాయకుడు - సర్ సయ్యద్

→ ఈ ఉద్యమ లక్ష్యం - మహమ్మదీయుల సంస్కరణ

→ మహమ్మదీయులకు పాశ్చాత్య ఆంగ్ల విద్యా విధానాన్ని అందించాలని, మహమ్మదీయ

→ మహిళలను సంస్కరించాలని ఇతను అలీఘర్ ఉద్యమాన్ని నిర్వహించారు.

→ ఇతను అలీఘర్‌లో స్థాపించిన విద్యా సంస్థ ఆంగ్లో ఓరియంటల్ కాలేజ్ (1875)

→ ఈ సంస్థకు మొట్టమొదటి ప్రిన్సిపాల్ - థియోడర్ బెక్

→ ఈ కళాశాల 1920 నాటికి " అలీఘర్ ముస్లిం విశ్వవిద్యాలయంగా మారింది.

→ సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్ రచించిన గ్రంథం - తహజిత్ - ఉల్ - అఖ్లస్

→ ఇతని నినాదం - GO BACK TO THE QHURAN

*) వహాబీ ఉద్యమం :- ఈ ఉద్యమ స్థాపకుడు సయ్యద్ అహ్మద్ రాయబరేలి.

→ ఈ ఉద్యమాన్ని హైదరాబాద్ రాష్ట్రంలో నిర్వహించిన వాడు - ముబారిచ్-ఉద-దౌలా
(నిజాం నాసిరుద్ దౌలా సోదరుడు)

→ ఈ సంస్థ 1820 లో ముస్లింల అభివృద్ధి కొరకు పాటుపడింది.

*) దియోబంద్ ఉద్యమం :-

→ ఈ ఉద్యమం అలీఘర్ ఉద్యమానికి పూర్తిగా వ్యతిరేకమైనది.

→ ఆధునిక ఆంగ్ల విద్యా విధానానికి వ్యతిరేకంగా, ఆంగ్లేయులకు వ్యతిరేకంగా ఈ ఉద్యమం నిర్వహించబడింది.

→ ఈ ఉద్యమ నాయకులు

1) మహమ్మద్ ఖాసిం నౌతావి.
2) షావలుల్లా
3) రషీద్ అహ్మద్ గంగోహి

ఈ ఉద్యమం ఆధ్వర్యంలో నిర్వహించబడిన విద్యాసంస్థలు - దార్ - ఉల్ - ఊలుమ్

*) మహమ్మద్ ఇక్బాల్ :- మహమ్మదీయులలో విద్యా అభివృద్ధికి పాటుపడ్డాడు.

→ ఇతను రచించిన గీతాలు 1) సారే జహాసే అచ్ఛా (దీనికి స్వరకల్పన చేసింది. - విష్ణు దిగంబర పలూస్కర్)

2) తేరానా-ఇ-మిలి 3) ఇతెహాద్.

→ "ఇంక్విలాబ్ జిందాబాద్" అను పదాన్ని మొదటసారిగా ఉపయోగించాడు.
→ పాకిస్తాన్ అను ఊహకు ఆద్యుడు.

| ఉద్యమము | — | నాయకుడు |
|---|---|---|
| దేవ సమాజ్ | — | శివనారాయణ అగ్నిహోత్రి |
| సేవా సదన్ | — | బెహరాంజీ M మల్బారి |
| సోషియల్ సర్వీస్ లీగ్ | — | N.M. జోషి |
| రాధాస్వామి సత్సంగత్ | — | తులసీ రామ్. |
| ధర్మ సభ | — | రాధాకాంత్ దేవ్ (ఈ ఉద్యమం రాజారామమోహన్‌కు వ్యతిరేకంగా నిర్వహించబడింది) |
| భరత్ మాత మహామండలి | — | పండిత్ దీనదయాళ్ శర్మ |
| శారదా సదన్ | — | పండిత రమాబాయి |
| భారత ధర్మ మహామండలి | — | మదన మోహన మాలవ్య |
| (1867) ప్రార్థన సమాజం | — | ఆత్మారాం పాండురంగ |
| నిరంకారి | — | భాయి దయాళ్ |
| నామ్ ధారి | — | భాయి రామ్ సింగ్ |
| అకాలి | — | ఖరక్ సింగ్ *(పంజాబ్‌లోని మహంతాలకు వ్యతిరేకంగా ఈ ఉద్యమం ప్రారంభించబడింది) |

→ ఈ ఉద్యమం ఫలితంగా SGPC కమిటీ ఏర్పడింది.
→ SGPC – "శిరోమణి గురుద్వార ప్రబంధక్ కమిటీ"

*) కుల ఉద్యమాలు :-

*) సత్యశోధక సమాజ్ :- స్థాపకుడు మహాత్మా జ్యోతిబాపూలే.
(11 April 1827 నుండి 28 NOV 1890)
→ మహారాష్ట్ర ప్రాంతంలో ఉన్నత కులాల, బ్రాహ్మణ ఆధిపత్యానికి వ్యతిరేకంగా గొప్ప ఉద్యమాన్ని నిర్వహించాడు.
→ ఇతను స్థాపించిన సంస్థ – సత్యశోధక సమాజ్ (1873 sep 24)
→ ఈ సంస్థకు గల మరొక పేరు – Truth seekers society

→ ఈ సంస్థ లక్ష్యాలు

1) దిగువ వర్ణాలలో సాంఘీక సంస్కరణ

2) స్త్రీ విద్య

→ తన భార్య సావిత్రి బాయి పులేకు విద్య నేర్పించి ఆమె ద్వారా దిగువ వర్ణాలలోని స్త్రీలను విద్యావంతులుగా

→ ఇతను రచించిన గ్రంథాలు

1) గులాం గిరి

2) సార్వ జనిక్ సత్యధర్మ పుస్తక్

→ ఇతనికి మహాత్మా అను బిరుదును ప్రధానం చేసినది – విఠల్ రావ్ కృష్ణాజీ వండేకర్

→ శ్రీరామ ప్రతిమకు వ్యతిరేకంగా రాజా బాలి ప్రతిమను ఉపయోగించాడు.

*) ధర్మ పరిపాలన ఉద్యమం :- (1903)

→ ఈ ఉద్యమ నిర్వాహకుడు – స్వామి నారాయణ గురు

→ ఇతనికి గల మరో పేరు – నానూ ఆసన

→ కేరళలోని ఎజేవా అను దిగువ వర్ణాల తరుపున ఉద్యమాన్ని నిర్వహించాడు.

→ ఎజేవా కులస్థులను దేవాలయ ప్రవేశం చేయించాడు.

*) ఆత్మ గౌరవ ఉద్యమం :

నాయకుడు – E.V. రామస్వామి నాయకర

→ ఇతని బిరుదు – పెరియార్ అనగా పెద్దాయన

→ ఇతను నిర్వహించిన పత్రిక – కుడి అరసు (తమిళం)

*) భారత రత్న – డా. బి. ఆర్. అంబేద్కర్

→ 1891 April 14 న మావ్ అను గ్రామంలో జన్మించాడు.

→ 1924 లో ఇతను స్థాపించిన సంస్థ – బహిష్కృత హితకారిణి సభ

→ ఇతను స్థాపించిన పార్టీలు

1) సమతా సైనిక్ దళ్

2) ఇండిపెండెంట్ లేబర్ పార్టీ

3) షెడ్యూల్డ్ క్యాస్ట్స్ ఫెడరేషన్.

→ ఇతను నిర్వహించిన పత్రికలు :-

1) బహిష్కృత భారతి
2) మూక్ నాయక్
3) Equality జనత

→ 1956 జూన్ నెలలో 5 లక్షల మందితో కలిసి బౌద్ధమతాన్ని స్వీకరించాడు.

→ 1956 Dec 6 న ఢిల్లీలో మరణించాడు.

4) భారత జాతీయ కాంగ్రెస్ స్థాపన కన్నా ముందున్న సంస్థలు :-

| సంస్థ | సంవత్సరం | స్థాపకుడు | ప్రదేశం |
|---|---|---|---|
| Land owners association | 1838 | ద్వారకానాథ ఠాగూర్ | కలకత్తా |

→ (భారతదేశంలో స్థాపించబడిన మొట్టమొదటి సంస్థ)

| | | | |
|---|---|---|---|
| బ్రిటిష్ ఇండియన్ అసోసియేషన్ | 1839 | విలియం ఆడమ్స్ | కలకత్తా. |
| బెంగాలీ బ్రిటిష్ ఇండియన్ అసోసియేషన్ | 1843 | దేవేంద్రనాథ ఠాగూర్ | కలకత్తా. |
| మద్రాస్ నేటివ్ అసోసియేషన్ | 1852 | గాజుల లక్ష్మీనరసుశెట్టి | మద్రాస్. |
| బాంబే అసోసియేషన్ | 1852 | జగన్నాథ శంకర శేఠ్ | బాంబే. |
| ఇండియన్ అసోసియేషన్ | 1876 | సురేంద్రనాథ బెనర్జీ, ఆనంద మోహన బోస్ | కలకత్తా. |
| మద్రాస్ మహాజన సభ | 1884 | జి. సుబ్రమణ్యం అయ్యర్, వీర రాఘవాచారి, పి. ఆనందాచార్యు. | మద్రాస్ |
| బాంబే ప్రెసిడెన్సీ అసోసియేషన్ | 1885 | ఫిరోజ్‌షా మెహతా, K.T. తెలంగ్, భద్రుద్దీన్ త్యాబ్జీ | బాంబే |

విదేశాలలోని సంస్థలు :-

| సంస్థలు | YEAR | స్థాపకులు | ప్రదేశం |
|---|---|---|---|
| ఈస్ట్ ఇండియన్ అసోసియేషన్ | 1866 | దాదాబాయ్ నౌరోజీ | లండన్ |
| నేషనల్ ఇండియన్ అసోసియేషన్ | 1867 | మేరీ కార్పెంటర్ | లండన్ |
| ఇండియన్ అసోసియేషన్ | 1872 | ఆనందమోహనబోస్ | లండన్ |

## ✳ భారత జాతీయ కాంగ్రెస్ :-

→ స్థాపించబడిన సంవత్సరం — 1885 Dec 28

→ స్థాపకుడు లేదా పిత — A.O. హ్యూమ్

→ మొదటి సమావేశం జరిగిన ప్రదేశం — సర్ గోకులదాస్ తేజ్‌పాల్ సంస్కృత కళాశాల. (బొంబాయి)

→ ఈ సంస్థ మొదటి సమావేశాన్ని పూనాలో నిర్వహించాలనుకున్నారు. కానీ ప్లేగువ్యాధి కారణంగా బొంబాయికి మార్చారు.

→ మొదటి సమావేశానికి హాజరైన సభ్యుల సంఖ్య — 72

→ మొదటి సమావేశానికి అధ్యక్షుడు — ఉమేశ్ చంద్ర బెనర్జీ (కలకత్తాలో న్యాయవాది)

→ మొదటి సమావేశానికి హాజరైన ఆంధ్రుడు — పి. ఆనందాచార్యులు, గుత్తి కేశవ పిళ్ళై

→ ఈ సంస్థ స్థాపన సమయంలో భారత వైస్రాయ్ — లార్డ్ డఫ్రిన్

→ ఈ సంస్థ స్థాపన సమయంలో భారత వ్యవహారాల కార్యదర్శి — లార్డ్ క్రాస్.

→ ఈ సంస్థకు A.O హ్యూమ్ ప్రతిపాదించిన పేరు — ఇండియన్ నేషనల్ యూనియన్

→ ఈ సంస్థకు INC అను నామకరణం చేసిన వాడు — దాదాబాయ్ నౌరోజీ.

→ A.O. హ్యూమ్ జీవిత చరిత్రను రచించిన వాడు. — విలియం వెడన్ బర్న్.

→ ప్రథమ సమావేశానికి కార్యదర్శులుగా వ్యవహరించిన వారు — A.O. హ్యూమ్, K.T. తెలంగ్.

→ ఈ సంస్థ స్థాపనకు A.O. హ్యూమ్ ప్రతిపాదించిన సిద్ధాంతం — రక్షక కవాటక సిద్ధాంతం. (SAFETY VALVE THEORY)

→ INC ఆస్థాన చరిత్రకారుడు — డా. పట్టాభి సీతారామయ్య.

→ 1888 లో విలియం డిగ్బీ నాయకత్వంలో లండన్‌లో కాంగ్రెస్ శాఖ ఏర్పాటైంది. ఈ శాఖ ప్రచురించిన పత్రిక — INDIA

→ INC స్థాపనతోనే భారత జాతీయ ఉద్యమం ప్రారంభమైందని చరిత్రకారుల భావన. భారత జాతీయ ఉద్యమం 3 దశలలో నిర్వహించబడింది.

1) మిత వాద దశ (1885 – 1905)
2) అతి వాద దశ (1905 – 1920)
3) గాంధేయ దశ (1920 – 1947)

*) <u>మిత వాద దశ</u>:- (1885 – 1905)

ముఖ్య నాయకులు :- 1) దాదాభాయ్ నౌరోజీ.
2) ఫిరోజ్ షా మెహతా
3) ఆనంద మోహన బోస్
4) A.C మజుందార్
5) బద్రుద్దీన్
6) మహాదేవ గోవింద రనడే
7) సురేంద్రనాథ బెనర్జీ
8) గోపాల కృష్ణ గోఖలే.

<u>మిత వాదుల ముఖ్య డిమాండులు</u>:-
1) వ్యక్తిగత స్వేచ్ఛను కల్పించటం.
2) సైనిక వ్యయాన్ని తగ్గించడం
3) కార్య నిర్వహణా శాఖను, న్యాయ శాఖను వేరుపరచడం.
4) వైస్రాయ్ కౌన్సిల్‌లో భారతీయుల ప్రాధాన్యతను పెంచడం.
5) భూమి శిస్తును తగ్గించడం.
6) నీటి పారుదల సౌకర్యాలను పెంపొందించటం.
7) సివిల్ సర్వీస్ పరీక్షలను భారత్‌లో నిర్వహించడం.
8) సివిల్ సర్వీస్ అభ్యర్థుల గరిష్ఠ వయసును పెంచడం.

→ మిత వాదుల నిరసన పద్ధతులు

ప్రార్థన – అభ్యర్థన – నిరసన (PRAY, PETETION, PROTEXT)

→ మిత వాదులను లార్డ్ డఫ్రిన్ విమర్శించిన విధానం —

" మైక్రోస్కోపిక్ మైనారిటీ "

"రాజద్రోహులైన బ్రాహ్మణులు"
"అహింసాయుత విలసలు"

4) **గోపాల కృష్ణ గోఖలే :-**

→ జన్మించిన సంవత్సరం — 1866 మే — 09
→ జన్మించిన ప్రదేశం — మహారాష్ట్రలోని రత్నగిరి
→ ఇతని బిరుదులు — జాతీయ ఉద్యమ పితామహుడు, దేశభక్తులలో రారాజు.
→ ఇతని గురువు — మహాదేవ గోవింద రానడే.
→ ఇతను రచించిన గ్రంథం — ది ప్రిన్సిపుల్స్ ఆఫ్ ది పొలిటికల్ సైన్స్.
→ ఇతను స్థాపించిన సంస్థ — సర్వెంట్స్ ఆఫ్ ఇండియన్
→ గోఖలే గాంధీని ప్రేరేపించి అతనికి గురువు అయ్యాడు.
→ గోఖలే నిర్బంధ ప్రాథమిక విద్యను డిమాండు చేసాడు.
→ బరోడా సంస్థానం నిర్బంధ ప్రాథమిక విద్యను మొట్టమొదట సారిగా అమలుపర్చింది.
→ 1917 Feb — 19 న గోఖలే మరణించాడు.

4) **దాదాబాయి నౌరోజీ :-**

→ ఇతను పార్శీ మతానికి చెందినవాడు.
→ ఇతని బిరుదు — భారత రాజకీయ కురువృద్ధుడు
→ ఇతను రచించిన గ్రంథాలు

1) POVERTY UN BRITISH RULE IN INDIA — 1867
2) THE WANTS & MEANS OF INDIA } — 1871
3) ON THE COMMERCE OF INDIA } — 1871
4) ఇంగ్లాండు భారతదేశానికి ఋణపడి ఉంది — 1872

→ ఇతను స్థాపించిన సంస్థలు —

1) ఈస్ట్ ఇండియన్ అసోసియేషన్ (లండన్)
2) పార్శీ రిఫార్మ్స్ అసోసియేషన్ — బాంబే

→ ఇతను నిర్వహించిన పత్రికలు

1) The Voice of India ( లండన్ నుండి ప్రచురింపబడేది)
2) రస్త్ గఫ్తార్ (పార్శీ భాషలో ప్రచురించబడేది బాంబే)

→ ఫిన్స్‌బరీ నియోజక వర్గం నుండి లిబరల్ పార్టీ తరపున కన్జర్వేటివ్ సభకు సభ్యుడిగా ఎన్నుకైనాడు.

→ ఇంగ్లాండు పార్లమెంటులో సభ్యత్వాన్ని పొందిన తొలి భారతీయుడు —
 — దాదాబాయ్ నౌరోజీ (రెండవ వాడు – S.P. సిన్హా)

→ బైబిల్ పై ప్రమాణం చేయకుండా జెండా అవెస్తా పై ప్రమాణం చేసాడు.

→ డ్రైన్ సిద్ధాంతాన్ని రూపొందించాడు.

→ INC కి మూడు సార్లు అధ్యక్షత వహించిన తొలి వ్యక్తి.

ఇతని నినాదం — వీపు మీద కొట్టండి భరిస్తాం
కడుపు మీద కొట్టొందండి తిరగబడతాం.

*) సురేంద్రనాథ్ బెనర్జీ :-

→ నిందా పూర్వక ఆరోపణల చేత ICS ఉద్యోగం నుండి తొలగించబడ్డాడు.

→ ఇతను రచించిన గ్రంథం — A NATION IN THE MAKING.

→ ఇతని బిరుదు — దేశికోత్తమ.

→ మితవాదుల బలహీనతల వల్ల బెంగాల్ విభజన జరిగింది.

→ బెంగాల్ విభజనతో అతివాద ఉద్యమం ప్రారంభమైంది.

*) బెంగాల్ విభజన:-

→ బెంగాల్ విభజించే నాటికి తూర్పు బెంగాల్, అస్సాంలలో గల జనాభా 3 కోట్ల 10 లక్షలు. మిగిలిన బెంగాల్ ప్రాంతంలో జనాభా 5 కోట్ల 40 లక్షలు.

→ ఆనాడు బెంగాల్ సువిశాలమైన ప్రాంతం. భారత జాతీయ ఉద్యమానికి, రాజకీయ

→ చైతన్యానికి పుట్టినిల్లు లాంటది.

→ పరిపాలనకు అనుకూలంగా లేదని బెంగాల్‌ను విభజించాలని ప్రతిపాదన చేసిన వైస్రాయ్ — లార్డ్ కర్జన్.

→ 1905 oct 16 న బెంగాల్ విభజన అధికారికంగా అమలులోకి వచ్చింది.

→ బెంగాల్ గొప్పతనాన్ని గురించి వివరిస్తూ రవీంద్రనాథ్ ఠాగూర్ రచించిన గీతం.
అమర్ సోనార్ బాంగ్లా (I LOVE YOU MY BANGLA)

→ బెంగాల్ విభజన అనంతరం దేశంలో అసలైన చైతన్యం మొదలైందని బెంగాల్ విభజన దినం బ్రిటిష్ సామ్రాజ్య పతన దినం అని గాంధీ వ్యాఖ్యానించారు.

→ బెంగాల్ విభజనకు వ్యతిరేకంగా ప్రారంభమైన ఉద్యమం — వందేమాతర ఉద్యమం.

→ ఈ ఉద్యమాన్ని జాతీయ కాంగ్రెస్‌లోని అతివాదులు నిర్వహించారు.

*) <u>అతివాద యుగం</u> :-

→ లాల్ బాల్ పాల్ అను ముగ్గురిని అతివాద నాయకులు or అతివాద త్రయం అంటారు.
అతివాద ఉద్యమానికి ప్రవక్త, అతివాద ఉద్యమానికి నాలుగో స్తంభం లాంటివాడు.
— అరవిందఘోష్

*) <u>లాల లజపతి రాయ్</u> :- జన్మించిన సం॥ 1865 జనవరి 28

→ ఇతని బిరుదు — పంజాబ్ కేసరి.

→ ఇతను నిర్వహించిన పత్రిక — పంజాబీ

→ ఇతను రచించిన గ్రంథం — UN HAPPY INDIA

→ ఆర్య సమాజంలో ముఖ్య నేతగా ఎదిగాడు.

→ బెంగాల్ విభజనకు వ్యతిరేకంగా మహోన్నత ఉద్యమాన్ని నిర్వహించాడు.

→ 1914లో ఇండియన్ హోం రూల్ లీగ్ సొసైటీని అమెరికాలో ప్రారంభించాడు.

*→ 1920లో AITUC కి మొదటి అధ్యక్షుడిగా ఎన్నికైయ్యాడు.

→ AITUC — ALL INDIA TRADE

→ ఈ సంస్థను స్థాపించిన వాడు — N.M. జోషి

→ ఈ సంస్థకు మొట్టమొదటి సెక్రటరీ — శేత్ చమన్‌లాల్

→ 1928లో లాహోర్‌లో సైమన్ కమీషన్ బహిష్కరణ ఉద్యమానికి నాయకత్వం వహించాడు

→ ఈ సమయంలో స్కాట్, సాండర్స్ అను అధికారులు లాలపై లాఠీచార్జి చేసారు.

→ ఈ సమయంలో లాల ఇచ్చిన నినాదం —
నా శరీరంపై పడే ప్రతీ దెబ్బ బ్రిటిష్ శవాన్ని కప్పి ఉంచుతుంది.

→ లాల మరొక నినాదం — ఆర్య సమాజం నా తల్లి వైదిక ధర్మం నా తండ్రి.

→ లాలను ప్రమాదకరమైన కుట్రదారునిగా అభివర్ణించిన వాడు — II - హార్డింజ్.

→ 1928 NOV 17 న లాల మరణించాడు.

*) బాలగంగాధర తిలక్ :-

→ జన్మించిన సంవత్సరం – 1856 జూలై 23.

→ జన్మించిన ప్రదేశం – పూనె సమీపంలోని రత్నగిరి

→ ఇతను చిత్పవన్ బ్రాహ్మణ కులానికి చెందిన వాడు.

→ ఇతని గురువు వాసుదేవ బలవంత ఫాడ్కే

→ ఇతని బిరుదులు – లోకమాన్య (హోంరూల్ లీగ్ ఉద్యమ సమయంలో ఈ బిరుదు లభించింది)

– భారత అశాంతి పిత

– భారతదేశానికి కిరీటంలేని చక్రవర్తి

→ ఇతను నిర్వహించిన పత్రికలు – 1) కేసరి (మరాఠీ భాషలో ప్రచురించబడేది)

ఈ పత్రిక సంపాదకుడు – జి.జి. అగార్కర్.

2) మరాఠా – ఆంగ్లంలో ప్రచురించబడేది

→ ఇతను రచించిన గ్రంథాలు

1) ఆర్కిటిక్ హోం ఆఫ్ వేదాస్

2) గీతారహస్యం (కర్మయోగాన్ని గురించి వివరించాడు)

(మాండలే జైలులో బంధీగా వున్నప్పుడు

→ ఇతను స్థాపించిన సంస్థ – అఖారాస (లాఠీక్లబ్)

→ ఇతను నిర్వహించిన ఉత్సవాలు

1) గణేష్ ఉత్సవం (1893 పూనా)

2) శివాజీ ఉత్సవం (1895 పూనా)

→ 1908 లో కుడిరాంబోస్, ఉరి ప్రఫుల్లకుమార్ చాకి లను దేశభక్తులుగా పొగుడుతూ తన పత్రికలో వ్యాసాలు రచించాడు.

→ తీవ్రవాదులను పొగిడినందుకు ఆంగ్ల ప్రభుత్వం వారు తిలక్‌కు 6 సం॥లు జైలు శిక్ష విధించి మాండలే జైలుకు బంధీగా పంపించారు.

→ ఇతని నినాదాలు

"సంవత్సరానికి ఒకసారి కప్పలవలె సమావేశమై బెక బెక అని అంటే స్వాతంత్ర్యం సిద్ధించదు."

"స్వరాజ్యం నా జన్మహక్కు, దానిని సాధించి తీరుతాను." (హోంరూల్ ఉద్యమ సమయంలో)

"స్వాతంత్ర్యం సాధించని మన జీవితం వృథా
బిచ్చమెత్తడం కాదు. శివమెత్తండి."

"దేవుడు అంటరాని తనాన్ని సహిస్తే నేను ఆయనను దేవునిగా అంగీకరించను
పోరాడితేనే గాని రాజకీయ హక్కులు లభించవు."

→ చిరోల్ అను ఆంగ్ల రచయిత ఇండియన్ అన్‌రెస్ట్ అను గ్రంథంలో తిలక్‌ను భారత అశాంతి పితగా అభివర్ణిస్తూ గ్రంథాన్ని రచించాడు.

→ చిరోల్ పై పరువు నష్టం దావా వేయడానికి తిలక్ ఇంగ్లాండుకు వెళ్ళాడు.

→ 1920 లో భారతదేశానికి తిరిగి వచ్చాడు.

→ 1920 Aug 1 న బొంబాయిలో మరణించాడు.

✱) <u>బిపిన్ చంద్రపాల్</u>:-

→ కలకత్తా విశ్వవిద్యాలయ గ్రంథాలయ ఉద్యోగి. గొప్ప వక్త

→ ఇతను నిర్వహించిన పత్రికలు

1) న్యూ ఇండియా
2) ది బెంగాలీ
3) పబ్లిక్ ఒపీనియన్
4) పరిదర్శక్

→ తన ప్రసంగాల ద్వారా వందేమాతర ఉద్యమాన్ని ఆంధ్రదేశంలో వ్యాప్తి చేసాడు.
ఆంధ్రదేశంలో ఇతని పర్యటనను నిర్వహించిన వాడు – ముట్నూరి కృష్ణారావు
(కృష్ణ పత్రిక సంపాదకులు)

*→ కృష్ణ పత్రిక ప్రారంభకుడు – దేశభక్త కొండా వెంకటప్పయ్య.
పాల్ ప్రసంగాన్ని తెలుగులోకి అనువదించిన వాడు – చిలకమర్తి లక్ష్మీనరసింహం.

✱) <u>అరవింద ఘోష్</u>:- కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయ విద్యార్థి

→ 1892 లో ICS ఉద్యోగిగా చేరాడు.

→ 1893 లో రాజీనామా చేసాడు.

**→ ఇతను ప్రచురించిన కరపత్రం NEW LAMPS FOR THE OLD
ఈ కరపత్రం అతివాద ఉద్యమానికి బైబిల్‌గా ఉపయోగపడింది.

→ ఇతను నిర్వహించిన పత్రికలు –

1) వందేమాతరం
2) ఆర్య

→ అలీపూర్ కుట్ర కేసులో ప్రధాన నిందితుడుగా జైలుశిక్షను అనుభవించాడు.

→ ఇతని తరపున వాదించి జైలు నుండి బయటకు తీసుకువచ్చిన న్యాయవాది – చిత్తరంజన్ దాస్.

→ తీవ్రవాదిగా ఉన్నప్పుడు అరవిందఘోష్ INCని వృద్ధుల సంస్థ అని విమర్శించాడు. 1909 నుండి సన్యాసాన్ని స్వీకరించి పాండిచ్చేరిలో అరవిందయోగిగా జీవితాన్ని గడిపాడు.

→ అరవింద యోగి రచించిన గ్రంథాలు

1) సావిత్రి (ఆంగ్లంలో రచించబడిన అతిపెద్ద ఇతిహాసం)
2) లైఫ్ డివైన్

→ బెంగాల్ విభజనకు వ్యతిరేకంగా భారత జాతీయ కాంగ్రెస్ ఉద్యమాలు నిర్వహించాలని తీర్మానించింది

→ 1906 లో నౌరోజీ అధ్యక్షతన కలకత్తాలో సమావేశమైన జాతీయకాంగ్రెస్ స్వదేశీ ఉద్యమాన్ని జాతీయస్థాయిలో నిర్వహించాలని నిర్ణయించాడు.

→ 1907 లో సూరత్‌లో జరిగిన జాతీయ కాంగ్రెస్ సమావేశాలలో అతివాదులు కాంగ్రెస్ నుండి చీలిపోయారు. దీనినే సూరత్ చీలిక అని అంటారు.

→ 1907 లో సూరత్ సమావేశానికి అధ్యక్షుడు – రాష్ బిహారీ ఘోష్.

→ 1907 లో సమావేశం ముందుగా నిర్ణయించుకున్న ప్రకారం నాగపూర్‌లో జరగాలి. కానీ అతివాదులకు భయపడి మితవాద ప్రాబల్యం ఎక్కువగాగల సూరత్‌లో నిర్వహించారు.

→ బెంగాల్‌లో వందేమాతర ఉద్యమ నాయకులు

1) బిపిన్ చంద్రపాల్
2) రవీంద్రనాథ ఠాగూర్
3) సలాం రసూల్ ఖాన్
4) అరవింద ఘోష్
5) అశ్విని కుమార దత్త.

→ ఢిల్లీ, జమ్ములో ఉద్యమ నాయకుడు – సయ్యద్ హైదర్ రాజా.

→ మహారాష్ట్రలో ఉద్యమ నాయకుడు – తిలక్

→ పంజాబ్‌లో ఉద్యమ నాయకుడు – లాల లజపతి రాయ్.

→ స్వదేశీ వస్తువులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంలో బెంగాలీ స్వదేశీ కెమికల్ స్టోర్ ను స్థాపించిన వాడు. P. C. రే.

→ ఈ స్టోర్‌కి ఆర్థిక సహాయం చేసిన వాడు – రవీంద్రనాథ ఠాగూర్.

→ 1911లో బ్రిటిష్ చక్రవర్తి V వ జార్జ భారతదేశంలో పర్యటించాడు.

→ ఇతని పర్యటనను జాతీయకాంగ్రెస్ బహిష్కరించింది.

→ V జార్జ ఆదేశానుసారం వైస్రాయ్ II వ హార్డింజ్ బెంగాల్ విభజనను రద్దు చేసాడు.

→ 1911 లో భారతరాజధాని కలకత్తా నుండి ఢిల్లీకి మార్చాలని నిర్ణయించబడింది.

→ 1912 Dec 23 న అధికారికంగా II వ హార్డింజ్ ఢిల్లీలో ప్రవేశించాడు.

→ చాందినీ చౌక్ వద్ద సచీంద్ర సన్యాల్, రష్ బీహారి ఘోష్ II వ హార్డింజ్ పై బాంబ్ దాడులు చేసారు.

→ బెంగాల్ విభజన రద్దు జాతీయకాంగ్రెస్ సాధించిన తొలి విజయం.

*) వందేమాతరం ఉద్యమకాలంలో ఆంధ్రదేశంలో జరిగిన ముఖ్య సంఘటనలు :-

1) రాజమండ్రి కళాశాల సంఘటన :-

2) కాకినాడ కొట్లాటలు – (ఆంధ్ర రాజకీయాలలో నమోదైన తొలి క్రిమినల్ కేసు)

3) కోటప్ప కొండ సంఘటన

4) తెనాలి బాంబు కేసు – ప్రధాన నిందితుడు లకరాజు బసవయ్య.

*) హోంరూల్ ఉద్యమం – 1916

→ హోంరూల్ అనగా అర్థం – స్వపరిపాలన

→ ఈ ఉద్యమ సమయంలో వైస్రాయ్ లార్డ్ ఛేమ్స్‌ఫర్డ్

→ ఈ ఉద్యమ సిద్ధాంతాన్ని భారత్‌లో ప్రచారం చేసిన మహిళ – శ్రీమతి అనిబిసెంట్.

→ ఈ ఉద్యమాన్ని మొదట ప్రారంభించిన వారు – బాలగంగాధర తిలక్

→ 1916 April నెలలో పూనాలో హోంరూల్ ఉద్యమాన్ని తిలక్ ప్రారంభించాడు.

→ ఈ ఉద్యమంలో తిలక్‌కు సహకరించిన వారు – జోసెఫ్ బాప్టిస్టా, N.C. కేల్కర్

→ ఈ ఉద్యమ సమయంలో తిలక్ ఇచ్చిన నినాదం — స్వరాజ్యం నా జన్మ హక్కు

→ ఈ ఉద్యమాన్ని దక్షిణ భారత దేశంలో ప్రారంభించిన వారు — శ్రీమతి అనిబిసెంట్.

→ 1916 sep నెలలో అడయార్ వద్ద అనిబిసెంట్ ఈ ఉద్యమాన్ని ప్రారంభించింది.

→ అనిబిసెంట్‌కు సహకరించిన వారు — B.P. వాడియా (కోశాధికారి)

— రామస్వామి అయ్యర్. (కార్యదర్శి)

— అరుండేల్

→ అనిబిసెంట్ స్థాపించిన పత్రికలు

1) న్యూ ఇండియా (1914 July)

2) కామన్ వీల్ (1916 January)

→ మద్రాస్ స్టాండర్డ్ అను పత్రికను కొనుగోలు చేసి న్యూఇండియా అని పేరు మార్చింది.

→ అనిబిసెంట్ స్థాపించిన ఉద్యమానికి ఆంధ్రదేశంలో కార్యదర్శి గాడిచర్ల హరిసర్వోత్తమరావు

→ గాడిచర్ల వారు సరోజినీనాయుడు రచించిన AWAKE MOTHERE అను గీతాన్ని "నూతన హైందవ మాతృ గీతం" అను పేరుతో తెలుగులోకి అనువదించారు.

→ మొదటి ప్రపంచ యుద్ధానంతరం బాధ్యతాయుత పాలన అందించుతామని మాంటెగ్ ప్రకటించాడు.

→ మాంటెక్ ప్రకటనతో హోంరూల్ ఉద్యమం నిలిపివేయబడింది.

*) లక్నో కలయిక -(1916)

1916 లో జరిగిన లక్నో కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షుడు — A.C. మజుందార్.

ఈ సమావేశంలో అతివాదులు, మితవాదులు కలిసిపోయారు.

అతివాదులకు, మితవాదులకు మధ్య మధ్యవర్తిత్వం వహించిన వారు — అనిబిసెంట్.

*) లక్నో ఒడంబడిక (1916):-

→ ఈ సమావేశంలోనే జాతీయ కాంగ్రెస్ ముస్లింలీగ్‌ల మధ్య ఒక ఒడంబడిక జరిగింది.

→ కాంగ్రెస్ ముస్లింలీగ్‌ల మధ్య మధ్యవర్తిత్వం వహించిన వారు.

మహమ్మద్ అలీ జిన్నా

బాలగంగాధర తిలక్

→ 1909 సంస్కరణల ద్వారా ఏర్పడిన ప్రత్యేక ముస్లిం నియోజక వర్గాలను కాంగ్రెస్ అంగీకరించింది.

→ 1917 లో కలకత్తా సమావేశానికి అనిబిసెంట్ అధ్యక్షురాలిగా ఎన్నికయింది.
→ జాతీయ కాంగ్రెస్‌కు అధ్యక్షత వహించిన తొలి మహిళ – అనిబిసెంట్.

## *) 1919 మాంటెగ్ - చెమ్స్‌ఫర్డ్ సంస్కరణలు :-

→ అప్పటి భారత వ్యవహారాల కార్యదర్శి — మాంటెగ్
భారత వైస్రాయ్ — లార్డ్ చెమ్స్‌ఫర్డ్ ఈ చట్టాన్ని తయారు చేసాడు.
→ ఈ చట్టం ద్వారా రాష్ట్రాలలో ద్వంద్వ పాలనను ఏర్పాటు చేసారు.
అధికారాలను రిజర్వ్‌డ్, ట్రాన్స్‌ఫర్డ్‌లుగా విభజించారు.
→ ఈ చట్టం ద్వారా లండన్‌లో భారత హైకమీషనర్‌ను నియమించారు.
→ ఈ హైకమీషనర్ భారత ప్రభుత్వానికి బాధ్యుడుగా ఉంటూ భారత ఖజానా నుండి వేతనాన్ని పొందుతాడు.
→ ఈ చట్టం ద్వారా సాధారణ బడ్జెట్ నుండి రైల్వే బడ్జెట్‌ను వేరు చేసారు.

## *) రౌలత్ చట్టము :-

→ మొదటి ప్రపంచయుద్ధకాలంలో ఆంగ్ల ప్రభుత్వం దేశభద్రత చట్టము ను రూపొందించింది
→ ఈ చట్టం ప్రభుత్వానికి విస్తృత అధికారాలను కట్టబెట్టింది.
→ ఈ చట్టం మొదటి ప్రపంచయుద్ధం ముగిసిన 6 నెలల అనంతరం అమలులో వుంటుంది.
→ యుద్ధకాలంలో అనుభవిస్తూ వచ్చిన విస్తృత అధికారాలను యుద్ధానంతరం వదులుకునే ఆలోచన ప్రభుత్వానికి లేదు.
→ దేశ భద్రతా చట్టం స్థానంలో మరో చట్టాన్ని తయారు చేయడానికి సర్ సిడ్నీ రౌలత్ అధ్యక్షతన ఒక సంఘం ఏర్పాటు చేయబడింది.
→ సిడ్నీ రౌలత్ తయారు చేసిన చట్టాన్ని 1919 March నెలలో అమలుపరచటం ప్రారంభించారు.
→ రౌలత్ చట్టం ప్రకారం ఎలాంటి విచారణ లేకుండానే ఒక వ్యక్తిని నిర్బంధించే అధికారం ప్రభుత్వానికి లభిస్తుంది.
→ ఈ చట్టానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహించబడ్డాయి.
→ ఈ చట్టాన్ని గాంధీ నల్లచట్టము గా అభివర్ణించాడు.
→ 1919 April 06 న దేశవ్యాప్త ఉద్యమానికి గాంధీ పిలుపునిచ్చాడు.
→ ఢిల్లీలో జరిగిన ఉద్యమానికి స్వామి శ్రద్ధానంద నాయకత్వం వహించాడు.

## 4) జలియన్‌వాలాబాగ్ హత్యాకాండ - 1919 April 13

→ రౌలత్ చట్టానికి వ్యతిరేకంగా పంజాబ్ ప్రాంతంలో డా. సత్యపాల్, డా. సైఫుద్దీన్ కిచ్లూ ఉద్యమించారు.

→ ప్రభుత్వం వీరిని నిర్బంధించి ధర్మశాలకు తరలించింది.
వీరి అరెస్టుకు వ్యతిరేకంగా పంజాబ్ ప్రాంతంలో నిరసనలు చెలరేగాయి.

→ 1919 April 13 న అమృతసర్‌లోని జలియన్‌వాలాబాగ్ అను పూలతోటలో ఒక బహిరంగ సభను ఏర్పాటు చేసారు. ఈ రోజు బైసాకి పండుగ.

→ సుమారు 20 వేల మంది ప్రజలు బాగ్‌లో సమావేశమయ్యారు.

→ అప్పటి పంజాబ్ లెఫ్టినెంట్ గవర్నర్ మైకేల్ O. డయ్యర్ ఆదేశానుసారం జనరల్ డయ్యర్ ప్రజలపై కాల్పులు జరిపాడు.

→ కాల్పులు జరుపుతున్నప్పుడు ప్రసంగిస్తున్న వ్యక్తి – హన్సరాజ్.

→ కాల్పులలో సుమారు 1000 మందికి పైగా మరణించారు.

→ హత్యాకాండకు నిరసనగా రవీంద్రనాథ ఠాగూర్ తన నైట్‌హుడ్ బిరుదును త్యజించాడు.

→ హత్యాకాండకు నిరసనగా వైస్రాయ్ కౌన్సిల్‌లో సభ్యుడైన సర్. శంకరన్ నాయర్ తన పదవికి రాజీనామా చేసాడు.

→ హత్యాకాండపై ప్రజలలో తీవ్ర నిరసన వ్యక్తం అయ్యింది.

→ హత్యాకాండను విచారించడానికి ప్రభుత్వం నియమించిన న్యాయ విచారణ సంఘం — హంటర్ కమీషన్.

→ హంటర్ కమీషన్‌లో భారతీయ సభ్యులు

1) శేఠ్ చమన్‌లాల్
2) జగత్ నారాయణ్
3) సుల్తాన్ మహమ్మద్.

→ జాతీయ కాంగ్రెస్ హంటర్ కమీషన్‌ను బహిష్కరించి ఒక విచారణా సంఘాన్ని ఏర్పాటు చేసింది. దీనిలోని సభ్యులు.

1) గాంధీ
2) C.R. దాస్
3) అబ్బాస్ త్యాబ్జి
4) U.R. ఐయ్యర్
5) ఫజులత్ హక్.

→ హంటర్ కమీషన్ తన నివేదికను 1920 మే 28 న ఇంగ్లాండు పార్లమెంటుకు సమర్పించింది.

→ ఈ నివేదిక ప్రకారం డయ్యర్ ఏ తప్పు చేయలేదని, ప్రజలే తప్పు చేసారని పేర్కొంది.

→ ఈ నివేదిక ప్రజాగ్రహానికి గురి అయ్యింది.

→ ప్రజా ఆగ్రహం ప్రకారం ఆంగ్ల ప్రభుత్వం వారు డయ్యర్‌ను తొలగించారు.

→ భారత్‌లోని ఐరోపా వారు డయ్యర్‌ను బ్రిటిష్ సామ్రాజ్య రక్షకుడిగా స్తుతించారు.

→ లండన్ నుండి వెలువడే మార్నింగ్ పోస్ట్ అను పత్రిక డయ్యర్‌ను స్తుతిస్తూ వ్యాసాలను ప్రచురించింది.

→ లార్డ్స్ సభవారు డయ్యర్‌కు ఒక పెద్ద ఖడ్గం బహుకరించారు.

→ డయ్యర్‌ను హతమార్చిన వాడు. ఉద్ధమ్ సింగ్.

*) ఉద్ధమ్ సింగ్ :- అమృత్‌సర్ ప్రాంతానికి చెందినవారు.

→ గద్దర్ పార్టీలో సభ్యుడు.

→ 1940 మార్చి 13 న లండన్‌లోని కాక్స్‌టన్ హాల్‌లో మైకేల్ O. డయ్యర్‌ను హతమార్చారు.

→ 1940 జులై 31 న లండన్‌లోని "పెంటాన్ విల్ల" జైలులో ఉరితీయబడ్డాడు.

→ ఇతనికి గల మరో పేరు — రామ్ మహమ్మద్ సింగ్ ఆజాద్.

*) ఖిలాఫత్ ఉద్యమం :-

→ ఖలీఫా పదవిని తిరిగి పునరుద్ధరించే ఉద్యమం.

→ మొదటి ప్రపంచ యుద్ధానంతరం బ్రిటన్ టర్కీ సుల్తాన్ పదవిని రద్దు పరిచింది.

→ టర్కీ సుల్తాన్‌ను ప్రపంచంలోని ముస్లింలు తమ మతపెద్దగా (ఖలీఫాగా) గౌరవించేవారు.

→ ఖిలాఫత్ ఉద్యమానికి మూలస్తంభాలుగా నిలిచిన వారు — అలీ సోదరులు

1) మహమ్మద్ అలీ 2) షౌకత్ అలీ

→ 1919 Dec 24 న ఢిల్లీలో ఆల్ ఇండియా ఖిలాఫత్ కాన్ఫరెన్స్ అను కమిటి ఏర్పడింది.

→ ఈ కమిటీకి అధ్యక్షుడు — గాంధీ.

→ హిందూ ముస్లింల ఐకమత్యం కోసం గాంధీ ఈ ఉద్యమాన్ని చేపట్టారు.

→ ఈ ఉద్యమంలో గాంధీకి సహకరించిన వారు — మౌలానా అబుల్ కలాం ఆజాద్

— హజరత్ మోహానీ

→ ప్రతి సంవత్సరం Oct-17 న ఆల్ ఇండియా ఖిలాఫత్ డే ను నిర్వహించేవారు.

→ సహాయనిరాకరణ ఉద్యమంలో సమాంతరంగా ఈ ఉద్యమం నిర్వహించబడింది.

→ 1923 లో ముస్తఫా కెమల్ పాషా టర్కీని రిపబ్లిక్‌గా ప్రకటించి ఖలీఫా పదవిని రద్దు చేశాడు.

→ ముస్తాఫా కెమల్ పాషా టర్కీని అన్నిరంగాలలో అభివృద్ధి చేశాడు

→ టర్కీ ప్రజలు కెమల్ పాషాను అటాటర్క్ (ది ఫాదర్ ఆఫ్ ది టర్కీ) అని కీర్తిస్తారు.

## *) గాంధీ యుగం :-

→ గాంధీ జన్మించిన సంవత్సరం — 1869 oct 02

→ 2007 సం॥ నుండి ఐక్యరాజ్యసమితి oct 02 ను అంతర్జాతీయ అహింసదినోత్సవం —గా నిర్వహిస్తుంది.

→ గాంధీ జన్మించిన ప్రదేశం — గుజరాత్‌లోని పోరుబందర్

→ తల్లి దండ్రులు — కరమ్‌చంద్ గాంధీ, పుత్లీబాయి

→ భార్య — కస్తూరి.

→ గాంధీ కస్తూరిల వివాహం 1883 లో జరిగింది.

→ గాంధీని ప్రభావితం చేసిన గ్రంథాలు

1) What India Can teach us. — మాక్స్ ముల్లర్
2) Un to the Last — జాన్ రస్కిన్
3) The Mother — మాక్సిమ్ గోర్కీ.
(ఈ గ్రంథాన్ని కొడవటిగంటి అమ్మ అను పేరుతో తెలుగులోకి అనువదించాడు)
4) The War & Peace → } లియోటాల్‌స్టాయ్.
5) The Kingdom of God is with in you. → } లియోటాల్‌స్టాయ్.
6) భగవద్గీత

→ జైన మతస్థుడైన రాజ్‌చంద్రతో జరిగిన చర్చల వల్ల జైనమతంలోని అహింసను గురించి తెలుసుకున్నాడు.

→ ఎసోటెరిక్ క్రిస్టియన్ యూనియన్ అను సంస్థకు చెందిన మైట్‌ల్యాండ్ తో జరిపిన చర్చల క్రైస్తవమత గొప్పతనాన్ని, త్యాగాన్ని తెలుసుకున్నాడు.

→ 1888 లో ఇంగ్లాండుకు వెళ్ళి Bar-at-law అను విద్యను అభ్యసించాడు.
→ 1891 లో న్యాయశాస్త్ర పట్టభద్రుడిగా భారతదేశానికి వచ్చాడు.
→ 1893 లో దాదా అబ్దుల్లా అను గుజరాత్ వ్యాపారి న్యాయపరమైన వివాదాన్ని పరిష్కరించడానికి ఒక ఏడాది కాంట్రాక్టుపై దక్షిణాఫ్రికా వెళ్ళాడు.
→ దక్షిణాఫ్రికాకు వెళ్ళిన తొలి భారతీయ న్యాయవాది – విద్యాధికుడు – గాంధీ
→ దక్షిణాఫ్రికాలో డర్బన్ నుండి ప్రిటోరియాకు జరిపిన ప్రయాణంలో అనేక అవమానాలను ఎదుర్కొన్నాడు.
→ దక్షిణాఫ్రికాలో గాంధీ నిర్మించిన క్షేత్రాలు
1) ఫోనిక్స్ క్షేత్రం
2) టాల్‌స్టాయ్ క్షేత్రం.
*→ టాల్‌స్టాయ్ క్షేత్రాన్ని నిర్మించడానికి ఆర్థిక సహాయం చేసినవాడు – కల్లెన్ బాచ్(జర్మనీ)
→ ఈ క్షేత్రాలను నిర్వహించడానికి గాంధీకి విరాళాలు అందించిన భారతీయులు
1) రతన్ టాటా – 25000
2) హైదరాబాద్ నిజాం – 7500
→ 1894 లో దక్షిణాఫ్రికాలో గాంధీ ప్రారంభించిన పార్టీ – నేటాల్ ఇండియన్ కాంగ్రెస్.
→ దక్షిణాఫ్రికాలో గాంధీ ప్రారంభించిన పత్రిక – ఇండియన్ ఒపీనియన్.
→ గాంధీ సత్యాగ్రహాన్ని నిర్వహించి సౌత్ఆఫ్రికాలోని భారతీయులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాడు.
*→ గాంధీ సత్యాగ్రహాన్ని నిర్వహించిన మొదటి ప్రదేశం – దక్షిణాఫ్రికా.
→ దక్షిణాఫ్రికాలో జరిగిన బోయర్స్ తిరుగుబాటు సమయంలో ఆంగ్లేయులకు మద్దతుగా అంబులెన్స్ కోర్సును స్థాపించాడు.
→ 1906 లో నేటాల్‌లో జరిగిన జులూ తిరుగుబాటును అణిచివేయడానికి ఆంగ్ల సైన్యంలో చేరాడు.
→ మొదటి ప్రపంచ యుద్ధంలో ఆంగ్లేయుల విజయానికి సహకరించాడు.
*→ ప్రపంచ మోక్షశ్రేయస్సు కోసం ఆంగ్ల జాతి ఆవిర్భవించింది అని గాంధీ చెప్పారు.
*→ ఆంగ్ల ప్రభుత్వానికి సహకరించినందుకు వారు గాంధీకి బహుకరించిన బిరుదు – కైజర్ – ఏ – హింద్.

→ గాంధీ దక్షిణాఫ్రికాలో 22 సంవత్సరాలు ఉన్నాడు.

→ 1915 జనవరి 9 న భారతదేశానికి తిరిగి వచ్చాడు.

→ గాంధీ రాజకీయ గురువు – గోపాలకృష్ణ గోఖలే

→ గాంధీ భారత్‌లో స్థాపించిన క్షేత్రం – సబర్మతీ ఆశ్రమం

→ 1934 లో సబర్మతీ ఆశ్రమాన్ని హరిజనులకు అప్పగించాడు.

→ 1936 లో వార్ధా లో సేవాగ్రామ్ ను స్థాపించాడు.

→ సేవాగ్రాం కు భూమిని దానంగా ఇచ్చిన వారు – జమన్‌లాల్ బజాజ్

→ గాంధీ రచించిన గ్రంథాలు –

1) MY EXPERIMENTS WITH TRUTH –(సత్యంతో నా ప్రయోగాలు)

2) SATYAGRAHA IN SOUTH AFRICA

3) CONQUEST OF THE SELF

4) GUIDE TO HEALTH

→ (1942 లో ఆగాఖన్ భవన్‌లో బందీగా ఉన్న సమయంలో ఈ గ్రంథాన్ని రాసాడు)

→ గాంధీ నిర్వహించిన పత్రికలు

1) హరిజన్ – సంపాదకుడు – శాస్త్రి

2) యంగ్ ఇండియా –

→ 3) గాంధీ విద్యావిధానం – బేసిక్ విద్యావిధానం (మరోపేరు నయీతాలీమ్)

→ బేసిక్ విద్యావిధానం ముఖ్యాంశం – వృత్తి విద్య.

→ గాంధీని కొందరు వివిధ పేర్లతో సంబోధించారు.

1) మహాత్మా – రవీంద్రనాథ ఠాగూర్

2) జాతి పిత – నేతాజీ సుభాష్ చంద్రబోస్

3) బాపూ – జవహర్‌లాల్ నెహ్రూ

4) అర్ధనగ్న సన్యాసి – విన్‌స్టన్ చర్చిల్

→ గాంధీని "ఆచరణశీల అయిన ఆదర్శవాది" అని పిలుస్తారు.

*→ మధురైలో విద్యార్థుల సమావేశం అనంతరం గాంధీ అర్ధనగ్నసన్యాసిగా మారాడు.

→ గాంధీని హతమార్చిన రోజు — 1948 – Jan – 30.

→ హతమార్చిన ప్రదేశం — బిర్లా హౌస్ — ఢిల్లీ

→ హతమార్చిన వారు — నాథూరాం గాడ్సే, నారాయణ ఆప్టే

→ గాడ్సే, ఆప్టే లను 1949 NOV 15 న అంబాలా జైలులో ఉరితీసారు.

→ గాంధీ హత్య కేసులో 6 వ నిందితుడిగా (A-6) విచారణను ఎదుర్కొన్నవారు.
— V.D. సావార్కర్.

4) చంపారన్ సత్యాగ్రహం (1916 – 17)

*→ గాంధీ నిర్వహించిన తొలి భారతదేశ ఉద్యమం

→ చంపారన్ అనునది బీహార్‌లోని ఒక జిల్లా.

→ చంపారన్‌లోని నీలిమందు పండించే రైతులపై యూరోపియన్‌లు కుదుర్చుకున్న ఒప్పందం — తీన్ కథియా ఒప్పందం

→ తీన్ కథియా అనగా భారతీయ వ్యవసాయ దారులు తమ కమతాలలో 3/20 వ వంతున నీలిమందును పండిస్తామని యూరోపియన్లతో కుదుర్చుకున్న ఒప్పందం.

→ ఐరోపాలో కృత్రిమమైన రంగులు కనుగొనడం వల్ల నీలిమందుకు గిరాకీ తగ్గింది.

→ నీలిమందు తోటల, రైతుల ఆర్థిక పరిస్థితులను వివరించిన నవల — నీల్ దర్పణ్.

*→ నీల్ దర్పణ్ రచయిత — దీనబంధు మిత్ర

→ నీల్ దర్పణ్‌ను ఆంగ్లంలోకి తర్జుమా చేసిన వాడు — మైకేల్ మధుసూదన దత్త.

→ ఈ ఆంగ్ల గ్రంథాన్ని జెమ్స్ లయాన్గ్ అను సంస్థ ప్రచురించింది.

→ చంపారన్ రైతుల స్థితిగతులను వివరించి ఉద్యమానికి నాయకత్వం వహించమని గాంధీని కోరిన రైతు నాయకుడు — రాజ్‌కుమార్ శుక్లా.

*→ గాంధీ చంపారన్‌లో ప్రవేశించగానే వెంటనే జిల్లాను విడిచిపెట్టి వెళ్ళమని జిల్లా కమీషనర్ ఆదేశించాడు.

→ ఈ ఉద్యమంలో గాంధీజీ అనుచరులు

1) డా. బాబూ రాజేంద్ర ప్రసాద్ 5) బ్రిజ్ కిషోర్.
2) మహదేవ దేశాయ్
3) నరహరి పాటక్
4) జె.బి. కృపాలాని

→ ఈ ఉద్యమంలో గాంధీ సత్యాగ్రహం అనుపద్ధతిని అనుసరించాడు.

→ తీన్‌కథియా పద్ధతి రద్దుతో ఈ ఉద్యమం ముగిసింది.

## *) అహ్మదాబాద్ మిల్లు కార్మికుల సమ్మె (1918)

*→ గాంధీ నిర్వహించిన మొట్ట మొదటి కార్మిక ఉద్యమం

→ ప్లేగు వ్యాధి బోనస్ కోసం కార్మికులు ఉద్యమించారు.

→ గాంధీ కార్మికుల పక్షాన పోరాటం ప్రారంభించాడు.

→ ఈ ఉద్యమంలో గాంధీకి సహకరించిన వారు – అంబాలాల్, అనసూయ బెన్

(గాంధీ ఈమెను ప్రేమగా బెహన్ జీ అని పిలిచేవాడు.)

*→ భూరి విరాళంతో సబర్మతీ ఆశ్రమం అంతరించి పోకుండా కాపాడిన దానశీలి

– అంబాలాల్

*→ ఈ ఉద్యమ సమయంలో గాంధీ మొదటిసారిగా నిరాహారదీక్షను నిర్వహించాడు.

→ గాంధీ నిరాహార దీక్షతో కార్మికులకు 35% వేతనాన్ని యజమానులు పెంచారు.

## *) ఖేడా ఉద్యమం (1918-1919)

→ ఖేడా గుజరాత్‌లోని ప్రాంతం.

→ దుర్భిక్ష పరిస్థితులలో భూమిశిస్తును మినహాయించాలని గాంధీ నిర్వహించిన ఉద్యమం.

→ ఈ ఉద్యమంలో గాంధీకి సహకరించిన వారు

– వల్లభాయ్ పటేల్, ఇందూలాల్ యాజ్ఞిక్.

→ ప్రభుత్వం శిస్తు వసూలు నిలిపి వేయడంతో ఈ ఉద్యమం ముగిసింది.

→ గాంధీ నాయకత్వంలో జాతీయ కాంగ్రెస్ 3 మహోద్యమాలను నిర్వహించింది.

1) సహాయ నిరాకరణ ఉద్యమం – (1920-22)

2) శాసనోల్లంఘన ఉద్యమం – (1930-34)

3) క్విట్ ఇండియా ఉద్యమం – 1942

## *) సహాయ నిరాకరణ ఉద్యమము (1920 AUG – 1922 FEB)

→ గాంధీ నిర్వహించిన తొలి దేశవ్యాప్త ఉద్యమం.

→ ఈ ఉద్యమం గురించి గాంధీజీ ప్రతిపాదించిన తీర్మానాలను క్రింది కాంగ్రెస్ సమావేశాలు ఆమోదించాయి.

1) కలకత్తా ప్రత్యేక సమావేశం – (1920 Sep) దీనికి అధ్యక్షుడు – లాలాలజపతిరాయ్.

2) నాగపూర్ వార్షిక సమావేశం – (1920 Dec) అధ్యక్షుడు – వీరరాఘవాచారి.
(వీరరాఘవాచారిని దక్షిణ భారతదేశపు మహామేధావి అంటారు)

→ 1920 – AUG – 1 న బాలగంగాధర్ తిలక్ మరణించాడు.

→ తిలక్ సంస్మరణ సభతో సహాయనిరాకరణ ఉద్యమం ప్రారంభం అయ్యింది.

→ ఈ ఉద్యమంలో గాంధీ త్రివిధ బహిష్కారాలను ప్రతిపాదించాడు.

1) న్యాయస్థానాలను బహిష్కరించడం

2) బిరుదులను, శాసనసభలను బహిష్కరించటం.

3) ఆంగ్లేయ విద్యా సంస్థలను బహిష్కరించడం.

→ గాంధీ పిలుపు మేరకు న్యాయవాద వృత్తిని వదిలిన వారు.

1) చిత్తరంజన్ దాస్
2) మోతీలాల్ నెహ్రూ
3) టంగుటూరి ప్రకాశం
4) U.R. జయకర్
5) సర్దార్ వల్లభాయ్ పటేల్
6) చక్రవర్తుల రాజగోపాలాచారి
7) అసఫ్ అలీ
8) ఉన్నవ లక్ష్మీనారాయణ
9) స్వామి గొల్లపూడి సీతారామ్

→ ప్రభుత్వం నిర్వహించే విద్యా సంస్థలను విద్యార్థులు బహిష్కరించారు.

→ విద్యాలయాలను వదిలిన విద్యార్థుల కొరకు జాతీయ విద్యాలయాలు ప్రారంభమయ్యాయి.

→ ఈ విధంగా ప్రారంభమయిన మొట్టమొదటి విద్యాలయం – బెంగాల్ జాతీయ కళాశాల (1921 – Jan – 31)

→ ఈ కళాశాలకు ప్రిన్సిపాల్ – నేతాజీ సుభాష్ చంద్రబోస్.

→ ఈ ఉద్యమ సమయంలో గాంధీ తన కైజర్-ఏ-హింద్ బిరుదును త్యజించాడు.

→ ఈ ఉద్యమ సమయంలో ప్రభుత్వ బిరుదులను త్యజించిన వారి సంఖ్య – 24

→ 1921 మార్చి నెలలో AICC విజయవాడలో ప్రత్యేక సమావేశం నిర్వహించింది.

→ ఈ సమావేశంలో AICC తీసుకున్న నిర్ణయాలు

1) కోటి రూపాయల తిలక్ స్వరాజ్య నిధిని సేకరించడం

2) స్వదేశీ వస్తువులను ప్రోత్సహించడం.

→ కొద్ది కాలంలోనే తిలక్ స్వరాజ్య నిధికి 1 కోటి 37 లక్షలు జమ అయ్యాయి.

→ తిలక్ స్వరాజ్య నిధికి తన యావదాస్తిని బహుకరించిన విజయవాడ మహిళ

– యామిని పూర్ణ తిలకం (ఆంధ్ర ఆమ్రపాలి)

→ ఈ సమావేశంలోనే కృష్ణా జిల్లాకు చెందిన పింగళి వెంకయ్య తాను రూపొందించిన త్రివర్ణ పతాకాన్ని గాంధీకి అందించాడు.

→ త్రివర్ణ పతాకం మధ్యలో చరఖాను ఉంచాలని గాంధీ

→ ఈ సమావేశంలో గాంధీ ప్రసంగించుతూ ఒక సంవత్సరంలో స్వాతంత్ర్యం అందిస్తానని ప్రజలకు వాగ్దానం చేసాడు.

→ ఈ ఉద్యమ సమయంలో ఆంధ్రదేశంలో జరిగిన ముఖ్య ఉద్యమాలు –

*) చీరాల – పేరాల ఉద్యమం :–

ఉద్యమ నాయకుడు – దుగ్గిరాల గోపాలకృష్ణయ్య (బిరుదు – ఆంధ్రరత్న)

దుగ్గిరాల ఏర్పాటు చేసిన దళం – రామదండు

దుగ్గిరాల నిర్మించిన నూతన గ్రామం – శ్రీరామ నగర్

*) పెదనందిపాడు పన్నుల సత్యాగ్రహం :

ఉద్యమ నాయకుడు – పర్వతనేని వీరయ్య చౌదరి (బిరుదు – ఆంధ్ర శివాజీ)

ఇతను ఏర్పాటు చేసిన దళం – శాంతి సేన

*) పలనాడు పుల్లరి సత్యాగ్రహం :–

→ ఉద్యమ నాయకుడు – ఉన్నవ లక్ష్మీనారాయణ, వేదాంతం

ఈ ఉద్యమకాలంలో గరిమెళ్ళ సత్యనారాయణ రచించిన గీతాలు –

1) – మా కొద్దీ తెల్ల దొరతనం,

2) – దండాలు దండాలు భరతమాత, చిప్పచేతికిచ్చాడు భరతమాత.

→ ఈ ఉద్యమ సమయంలో కేరళలో జరిగిన ఉద్యమం – మోప్లా ఉద్యమం

*) <u>మోప్లా ఉద్యమము</u> :-

→ ఈ ఉద్యమం రైతు ఉద్యమంగా ప్రారంభమై మతతత్వ ఉద్యమంగా మారింది.

→ ఈ ఉద్యమ నాయకులు – 1) ఆలీ ముదలియార్ ② కలైగ్మాల్ ③ కున్ మహ్మద హాజీ

→ మోప్లాలు అనగా భూమిలేని పేద కేరళ ముస్లిం.

→ జెమ్మీలు అనగా కేరళలోని భూస్వాములైన హిందువులు.

→ మోప్లాలు జెమ్మీలపై మతపరమైన దాడులు చేసారు.

→ ఈ ఉద్యమం మతపరంగా మారడం వల్ల గాంధీ తన సహాయాన్ని నిరాకరించాడు.

*) <u>చౌరా-చౌరీ సంఘటన</u> – (1922 Feb 5)

→ చౌరా-చౌరి అను గ్రామం ఉత్తరప్రదేశ్‌లోని గోరఖపూర్ జిల్లాలోనిది.

→ ఈ ప్రాంతంలోని ఉద్యమకారులు 22 మంది పోలీసువారిని సజీవంగా దహనం చేసారు.

→ ఉద్యమం హింసాత్మకంగా మారడం వల్ల చౌరీ-చౌరా సంఘటనలో సహాయనిరాకరణ ఉద్యమం నిలిపివేయాలని నిర్ణయించారు.

→ 1922 Feb 12 న AICC బార్డోలీలో సమావేశమై సహాయ నిరాకరణ ఉద్యమాన్ని నిలిపి వేయాలని తీర్మానించింది.

→ 1922 March 18 న గాంధీపై రాజద్రోహ నేరం మోపి పూనాలోని ఎర్రవాడ జైలుకు బంధీగా పంపించారు.

→ 1922 లో సహాయ నిరాకరణ ఉద్యమం హఠాత్తుగా ఆగిపోవడం వల్ల దేశవ్యాప్తంగా ప్రజల్లో నిరుత్సాహం కలిగింది.

→ కాంగ్రెస్‌లో 2 పక్షాలు ఏర్పడ్డాయి.

1) Non-changes (మార్పును అంగీకరించని వారు)
వీరు శాసనసభల బహిష్కరణను కొనసాగించాలి అనే వారు.

2) Pro-changes (మార్పును అంగీకరించేవారు)
శాసన సభలలోకి ప్రవేశించి స్వరాజ్యం సాధించాలని భావించేవారు.

→ prochangers లో ముఖ్యమైన వారు

C.R. దాస్

మోతీలాల్ నెహ్రూ

విఠల్‌భాయ్ పటేల్

ఉన్నవ లక్ష్మీనారాయణ

U.V. రామదాసు పంతులు.

*) స్వరాజ్ పార్టీ (1923)

→ 1922 DEC లో గయలో చిత్తరంజన్ దాస్ అధ్యక్షతన కాంగ్రెస్ వార్షిక సమావేశం జరిగింది.

→ ఈ సమావేశంలో C.R. దాస్ ప్రవేశపెట్టిన శాసన సభల ప్రవేశ తీర్మానం వీగి పోయింది.

→ 1923 జనవరి 1 న prochangers లోని వ్యక్తులు కాంగ్రెస్ పార్టీలో అనుబంధం -గా ఒక నూతన పార్టీని స్థాపించారు.

→ ఈ పార్టీనే ఖిలాఫత్ కాంగ్రెస్ స్వరాజ్ పార్టీ

→ ఈ పార్టీ మొదట అధ్యక్షుడు — చిత్తరంజన్ దాస్

మొదట కార్యదర్శి — మోతీలాల్ నెహ్రూ.

→ 1923 లో జరిగిన ఎన్నికలలో స్వరాజ్ పార్టీ పోటీ చేసి బెంగాల్, సెంట్రల్ ప్రావిన్స్ లో ఆధిపత్యం సాధించింది.

*→ 101 స్థానాలకు గాను 42 స్థానాలలో స్వరాజ్ పార్టీ గెలుపొందింది.

*→ కేంద్ర శాసన సభలో స్వరాజ్ పార్టీ నాయకుడిగా మోతీలాల్ నెహ్రూ ఎన్నికైనాడు

→ విఠల్‌భాయ్ పటేల్ స్పీకర్‌గా ఎన్నికైనాడు.

→ ఆంధ్రప్రదేశ్ స్వరాజ్ పార్టీ అధ్యక్షుడు — U.V. రామదాసు పంతులు

కార్యదర్శి — ఉన్నవ లక్ష్మీనారాయణ

→ 1925 June లో C.R. దాస్ మరణించాడు.

→ C.R. దాస్ మరణంతో మోతీలాల్ నెహ్రూ స్వరాజ్ పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేశాడు.

## ★) సైమన్ కమీషన్ బహిష్కరణ ఉద్యమం – 1928

→ ఈ కమీషన్ అసలు పేరు – ఇండియన్ స్టాట్యుటరీ కమీషన్

→ ఈ కమీషన్‌ను నియమించిన ఇంగ్లాండు ప్రధాని – స్టాన్‌లీ బాల్డ్విన్

→ ఈ కమీషన్ నియమించేనాటికి భారత రాజ్యకార్యదర్శి – లార్డ్ బర్కెన్ హెడ్

→ ఈ కమీషన్ నియమించేనాటికి భారత వైస్రాయ్ – లార్డ్ ఇర్విన్

→ ఈ కమీషన్‌కు అధ్యక్షుడు – సర్ జాన్ సైమన్

→ ఈ కమీషన్‌లో సభ్యుల సంఖ్య – 6

→ ఈ కమీషన్ 1919 చట్టం అమలు తీరును పరిశీలించడానికి నియమించిన కమీషన్.

→ 1927 NOV లో ముడ్డిమన్ కమిటీని తొలగించి ఈ కమీషన్‌ను నియమించారు.

→ భారతదేశానికి బాధ్యతాయుత పాలనకు ఉద్దేశించబడిన సైమన్ కమీషన్‌లో ఒక్క భారతీయుడు సభ్యుడుగా లేడు.

→ 1927 Dec లో మద్రాస్‌లో M.A. అన్సారీ అధ్యక్షతన సమావేశమైన జాతీయ

→ కాంగ్రెస్ సైమన్ కమీషన్‌ను బహిష్కరించాలని తీర్మానించింది.

→ 1928 Feb 03 న సైమన్ కమీషన్ బొంబాయిలో అడుగు పెట్టింది. ఆ రోజున

→ "సైమన్ గో బ్యాక్" అను నినాదం దేశవ్యాప్తంగా మారుమోగింది.

→ లాహోర్‌లో బహిష్కరణ ఉద్యమానికి నాయకుడు – లాలా

→ లక్నోలో ఉద్యమ నాయకుడు – జవహర్ లాల్ నెహ్రూ

గోవింద వల్లభ పంత్ (1956 లో పెద్దమనుషుల ఒప్పందం జరుగుతున్నప్పుడు భారత హోం శాఖ మంత్రి)

→ మద్రాస్‌లో ఉద్యమ నాయకుడు – టంగుటూరి ప్రకాశం పంతులు.

→ ఈ ఉద్యమ సమయంలో టంగుటూరికి ఆంధ్రకేసరి అను బిరుదు లభించింది.

→ ఈ ఉద్యమ సమయంలో పోలీసు కాల్పులలో మరణించిన ఆంధ్రుడు – పార్థసారధి.

→ సైమన్ కమీషన్‌కు మద్దతు ప్రకటించిన పార్టీలు –

1) జస్టిస్ పార్టీ

2) ముస్లిం లీగ్

3) పంజాబ్ యూనియనిస్ట్ పార్టీ

4) ఇండియన్ లిబరల్ ఫెడరేషన్ (సురేంద్రనాథ్ బెనర్జీ స్థాపించాడు)

→ సైమన్ కమీషన్ 1929 చివరి నాటికి తన నివేదికను ఇంగ్లాండు పార్లమెంటుకు సమర్పించింది.

## *) సైమన్ కమీషన్ సూచనలు :-

1) ద్వంద్వ ప్రభుత్వ విధానాన్ని సంపూర్ణించాలి.
2) ముస్లింలకు మరిన్ని ప్రత్యేక నియోజక వర్గాలను మంజూరు చేయాలి.
3) దళితులకు, ఆంగ్లో ఇండియన్లకు ప్రత్యేక నియోజక వర్గాలు కల్పించాలి.

## *) నెహ్రూ రిపోర్ట్.

→ అందరికీ ఆమోద యోగ్యమైన రాజ్యాంగాన్ని తయారు చేయమని జాతీయకాంగ్రెస్‌కు సవాల్ చేసిన వాడు – లార్డ్ బర్కెన్ హెడ్.

→ ఈ సవాలును జాతీయ కాంగ్రెస్ స్వీకరించి మోతీలాల్ నెహ్రూ అధ్యక్షతన ఒక రిపోర్ట్‌ను తయారు చేయించింది.

→ ఈ రిపోర్ట్ తయారీ కోసం 8 మంది సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ రిపోర్ట్‌ను ముస్లిం లీగ్ అంగీకరించలేదు.

→ ఈ రిపోర్ట్‌కు పోటీగా జిన్నా 14 సూత్రాలను తయారు చేసాడు.

## *) లాహోర్ కాంగ్రెస్ సమావేశం (1929 Dec) (28-31)

→ ఈ సమావేశానికి అధ్యక్షుడు – జవహర్

→ ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు –

1) పూర్ణ స్వరాజ్ తీర్మానాన్ని ఆమోదించాలి.
2) రౌండ్ టేబుల్ సమావేశాలను బహిష్కరించాలని తీర్మానించాయి.
3) ప్రతి సంవత్సరం జనవరి 26 న స్వాతంత్ర్య దినోత్సవంను జరుపుకోవాలని తీర్మానించాయి.
4) జాతీయ స్థాయిలో ద్వితీయ ఉద్యమాన్ని నిర్వహించడానికి గాంధీకి సర్వాధికారాలు ఇవ్వాలని తీర్మానించాయి.

→ 1929 Dec 31 న రావి నది ఒడ్డున జవహర్‌లాల్ నెహ్రూ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసాడు.

★) శాసనోల్లంఘన ఉద్యమం / ఉప్పు సత్యాగ్రహం / దండి సత్యాగ్రహం - 1930

→ గాంధీ నాయకత్వంలో జరిగిన ద్వితీయ జాతీయ స్థాయి ఉద్యమం.

→ 1930 Jan 31 న గాంధీ 11 అంశాలతో కూడిన వినతి పత్రాన్ని వైస్రాయ్ లార్డ్ ఇర్విన్‌కు పంపాడు

→ ఉప్పు పన్నును రద్దు చేయమని, భూమి శిస్తును తగ్గించమని, సైనిక వ్యయాన్ని అదుపులో ఉంచమని వినతి పత్రంలో సూచించాడు.

→ ప్రభుత్వం నుండి సరైన సమాధానం రాకపోవడం వల్ల శాసనోల్లంఘనకు పూనుకున్నాడు

→ ఉప్పు చట్టాలను ఉల్లంఘించాలని నిర్ణయించాడు.

★) దండి యాత్ర: (1930 మార్చి 12)

→ ఉప్పు చట్టాలను ఉల్లంఘించడానికి గాంధీ దండి యాత్రను నిర్వహించాడు.

→ 1930 మార్చి 12 న తన సబర్మతీ ఆశ్రమం నుండి దండి అను తీర గ్రామం వరకు యాత్రను నిర్వహించాడు.

→ సబర్మతీ ఆశ్రమం నుండి దండికి గల దూరం - 241 మైళ్ళు

→ దండియాత్రలో పాల్గొన్న వారి సంఖ్య - 78

→* దండి యాత్రలో పాల్గొన్న ఏకైక ఆంధ్రుడు - ఎర్నేని సుబ్రమణ్యం.

→ దండి యాత్రను నెపోలియన్ చేసిన కారన్ యాత్రతో పోల్చిన వాడు - నేతాజీ

→ 1930 April 5 న గాంధీ దండికి చేరుకున్నాడు.

→ 1930 April 6 న గాంధీ ఉప్పు చట్టాలను ఉల్లంఘించి ఉద్యమాన్ని ప్రారంభించాడు.

→ ఈ ఉద్యమంలో గాంధీజీ చే ఆంధ్ర సర్వాధికారిగా నియమించబడిన వాడు - కొండా వెంకటప్పయ్య.

→ తమిళనాడులో ఉద్యమ నాయకుడు - రాజాజీ

→ రాజాజీ తిరుచురాపల్లి నుండి వేదారణ్యం వరకు యాత్రను

→ కేరళలో ఉద్యమ నాయకుడు - కేలప్పన్.

→ కేలప్పన్ పయనూర్ వద్ద ఉద్యమాన్ని నిర్వహించాడు.

→ మణిపూర్‌లో ఉద్యమ నాయకురాలు - రాణి గైడిలు

→ వాయువ్య ప్రాంతంలో ఉద్యమనాయకుడు - ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్

→ ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ బిరుదు – సరిహద్దు గాంధీ

→ ఇతను స్థాపించిన దళం – ఖుదా ఇతి – ఖిద్మత్ – ఘర్స్ (భగవంతుని సేవకురాలు)

→ ఈ దళానికి మరొక పేరు – ఎర్ర చొక్కాల దళం

→ ఇతను నిర్వహించిన పత్రిక – పఖ్తూన్

*→ భారతరత్నను పొందిన తొలి విదేశీయుడు – ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్

→ శాసనోల్లంఘన ఉద్యమం ప్రత్యేక లక్షణం – అధిక సంఖ్యలో స్త్రీలు పాల్గొనడం.

→ కంభంపాటి మాణిక్యాంబ ఆరునెలల పసిబిడ్డతో జైలుకు వెళ్ళింది.

→ ఈ ఉద్యమ సమయంలో దాదాపు 90 వేల మంది అరెస్టు చేయబడ్డారు.

→ ఈ ఉద్యమ సమయంలో ఆంధ్రదేశంలో రచించిన గీతాలు

"వీరగంధం తెచ్చినారము వీరుడెవ్వడో తెల్పుడీ"

→ దీనిని రాసిన వారు – త్రిపురనేని రామస్వామి చౌదరి.

→ 12 "పన్నెండు దేశాలు పండుచున్నా గాని పట్టెడన్నం లోపమండి, ఉప్పు ముట్టుకుంటే దోషమండి" – గరిమెళ్ళ సత్యనారాయణ.

→ "ఉప్పోయమ్మ ఉప్పు" – గరికపాటి మల్లావధాని.

→ "కల్లు తాగబోకు కడుపు మాడ్చుకోబోకు" – గరిమెళ్ళ సత్యనారాయణ.

4) రౌండ్ టేబుల్ సమావేశాలు / అఖిల పక్ష సమావేశాలు :-

→ సైమన్ కమీషన్ సమర్పించిన నివేదికను చర్చించడానికి ఈ సమావేశాలు ఏర్పాటు చేయబడ్డాయి.

→ సమావేశాలు నిర్వహించిన ప్రదేశం – జేమ్స్ ప్యాలెస్ – లండన్.

→ సమావేశాలను అధికారికంగా ప్రారంభించిన వారు – V వ జార్జ్

→ సమావేశాలకు అధ్యక్షత వహించిన వాడు – రామ్సే మెక్‌డొనాల్డ్ (ఇంగ్లాండు ప్రధాని) (లేబర్ పార్టీ)

→ రామ్సే మెక్‌డొనాల్డ్ జర్నలిస్టుగా జీవితాన్ని ప్రారంభించాడు.

*) మొదటి రౌండ్ టేబుల్ సమావేశం (12 NOV 1930 – 19 Jan 1931)

→ ఈ సమావేశానికి హాజరైన సభ్యుల సంఖ్య – 89

→ ముస్లింలీగ్ తరపున హాజరైన వారు 1) మౌలానా మహమ్మద్ అలీ
2) ఆగాఖాన్ (Founder of muslim leag)
3) మహమ్మద్ అలీ జిన్నా
4) A.K ఫజుల్ హక్

→ అణగారిన వర్గాల నుండి హాజరైన వారు 1) డా. బి.ఆర్. అంబేద్కర్
2) రావు బహదూర్

→ హిందూ మహాసభ నుండి హాజరైన వారు – M.R. జయకర్
– B.S మూంజే

→ లిబరల్ పార్టీ తరపున హాజరైన వారు – 1) తేజ్ బహదూర్ సప్రూ)
2) C.Y. చింతామణి
3) శ్రీనివాస శాస్త్రి

→ స్వదేశీ సంస్థానాల నుండి హాజరైన వారు – మహారాజా హరిసింగ్ (జమ్ము&కాశ్మీర్
– అక్బర్ హైదరీ (HYD దివాన్)

→ సిక్కు మహాసభ తరుపున హాజరైన వారు – సర్దార్ ఉజ్జల్ సింగ్.

⟹ మొదటి రౌండ్ టేబుల్ సమావేశాలను కాంగ్రెస్ బహిష్కరించింది.

→ కాంగ్రెస్ పాల్గొనక పోవడం వలన రాజ్యాంగ సంస్కరణాలపై ఎలాంటి పరిష్కారం లభించలేదు.

*) గాంధీ – ఇర్విన్ ఒడంబడిక / ఢిల్లీ ఒప్పందం (1931 – మార్చి – 5)

→ II వ రౌండ్ టేబుల్ సమావేశానికి కాంగ్రెస్ హాజరయ్యేట్టు చూడాలని రామ్సే మెక్డొనా–ల్డ్ వైస్రాయ్ ఇర్విన్‌ను ఆదేశించాడు.

→ ప్రభుత్వ సూచనల మేరకు ఇర్విన్ కాంగ్రెస్‌ను చర్చలకు ఆహ్వానించాడు.

→ కాంగ్రెస్ ప్రతినిధిగా గాంధీ చర్చలకు హాజరయ్యాడు.

*→ ఒక వైస్రాయ్ కాంగ్రెస్‌ను చర్చలకు ఆహ్వానించడం ఇదే మొదటిసారి.

→ 1931 Feb 17 న ప్రారంభమైన చర్చలు మార్చి 5 న గాంధీ ఇర్విన్ ఒడంబడికతో ముగిసాయి.

→ గాంధీ ఇర్విన్‌ల మధ్య సయోధ్య కుదర్చడానికి ప్రయత్నించిన వారు. –

— తేజ్ బహదూర్ సప్రూ, శ్రీనివాస శాస్త్రి, M.R. జయకర్.

→ ఈ ఒడంబడిక ప్రకారం —
ఉద్యమకాలంలో జప్తు చేసిన నాయకుల ఆస్తులను తిరిగి ఇవ్వడానికి, రాజకీయ ఖైదీలను విడుదల చేయడానికి ఇర్విన్ అంగీకరించారు.

→ శాసనోల్లంఘన ఉద్యమం తాత్కాలికంగా నిలిపివేసి II రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరు కావడానికి గాంధీ అంగీకరించాడు.

*→ 1931 లో పటేల్ అధ్యక్షతన జరిగిన AICC సమావేశం గాంధీ-ఇర్విన్ ఒడంబడికను ఆమోదించింది.

*) <u>రెండవ రౌండ్ టేబుల్ సమావేశం</u> (<u>17 sep 1931 — Dec 1931</u>)

→ కాంగ్రెస్ ఏకైక ప్రతినిధిగా గాంధీ హాజరైనాడు.

→ వ్యక్తిగత హోదాలో సరోజిని నాయుడు హాజరై గాంధీకి సహకరించింది.
ప్రత్యేక దళిత నియోజక వర్గాల విషయంలో ప్రభుత్వ వైఖరిని విమర్శించి గాంధీ సమావేశాలను బహిష్కరించాడు.

→ భారతదేశానికి తిరిగివచ్చిన గాంధీ 1932 జనవరి-4 న శాసనోల్లంఘన ఉద్యమాన్ని తిరిగి ప్రారంభించాడు.

→ నాటి వైస్రాయ్ లార్డ్ వెల్లింగ్టన్ ఉద్యమాన్ని కఠినంగా అణిచి వేసాడు.

→ ఉప్పు చట్టాలను ఉల్లంఘించినందుకు ప్రభుత్వం గాంధీని నిర్బంధించి పూనాలోని ఎర్రవాడ జైలుకు బంధీగా పంపించారు.

*) <u>కమ్యూనల్ అవార్డు</u> — (<u>1932 AUG</u>)

→ బ్రిటన్ ప్రధాన మంత్రి రామ్సే మెక్‌డొనాల్డ్ కమ్యూనల్ అవార్డును ప్రకటించాడు.

*→ ఈ అవార్డును అనుసరించి దిగువ కులాల వారికి లేదా దళితులకు 71 ప్రత్యేక నియోజక వర్గాలు మంజూరు చేయబడ్డాయి.

→ కమ్యూనల్ అవార్డుకు వ్యతిరేకంగా గాంధీ ఎర్రవాడ జైలులో sep 20 నుండి నిరాహార దీక్షను ప్రారంభించాడు.

*) <u>పూనా ఒప్పందం</u> (<u>1932 — sep</u>)

→ గాంధీ, అంబేద్కర్‌లకు మధ్య మధ్యవర్తిత్వం నడిపిన వారు.
— బాబూ రాజేంద్ర ప్రసాద్; మదన మోహన మాలవ్యా.
— రాజాజీ

→ పూనా ఒప్పందం ప్రకారం ప్రత్యేక దళిత నియోజక వర్గాలను 71 నుండి 148 కి పెంచబడ్డాయి.

*) మూడవ రౌండ్ టేబుల్ సమావేశం (1932 NOV 17th – Dec-19-1932)

→ ఈ సమావేశంలో పూనా ఒప్పందం ఆమోదించబడింది

→ ఈ సమావేశాన్ని జాతీయ కాంగ్రెస్ బహిష్కరించింది.

→ 3 రౌండ్ టేబుల్ సమావేశాలకు హాజరైన వారు

1) డా. బి. ఆర్

2) మహమ్మద్ అలీ జిన్నా.

→ 3 రౌండ్ టేబుల్ సమావేశాలకు హాజరైన ఏకైక భారతీయుడు – అంబేద్కర్.

*) సామ్యవాద భావజాలం (సోషలిజం)

→ సామ్యవాద భావాలకు లోనైనవారు

1) జయప్రకాశ్ నారాయణ
2) అచ్యుత్ పట్వారన్
3) అరుణా అసఫ్ అలీ
4) ఆసఫ్ అలీ
5) అశోక్ మెహతా
6) మీనూ మసాని

→ 1934 Oct 21-22 లలో బొంబాయిలో "అఖిలభారత సోషలిస్టు పార్టీ" మహాసభలు నిర్వహించబడ్డాయి.

→ ఈ సభలకు అధ్యక్షత వహించిన వాడు – స్వామి సంపూర్ణానంద.

*) భారత ప్రభుత్వ చట్టము – 1935

→ రౌండ్ టేబుల్ సమావేశాలలో తీసుకున్న నిర్ణయానుసారం ఈ చట్టం రూపొందించబడింది.

→ ఈ చట్టం 1937 April 01 న అమలులోకి వచ్చింది.

→ ఈ చట్టం అమలు పరచబడినప్పుడు వైస్రాయ్ – లార్డ్ లిన్‌లిత్ గో

→ ఈ చట్టం ద్వారా కేంద్రంలో అఖిలభారత సమాఖ్య వ్యవస్థ ఏర్పడింది.

→ రాష్ట్రాలలో ద్వంద్వ పాలన రద్దు అయి స్వయంపాలన ఇవ్వబడింది.

→ 6 రాష్ట్రాలలో ద్విసభా విధానం

5 రాష్ట్రాలలో ఏకసభా విధానం ఏర్పాటు చేయబడింది.

→ ఈ చట్టం ప్రకారం భారతదేశం నుండి బర్మాను వేరుపరిచారు.

*) <u>సమరశీల జాతీయోద్యమాలు</u> / <u>తీవ్రవాద ఉద్యమాలు</u> :-

→ భారతదేశంలో విప్లవోద్యమ కాలాన్ని 2 దశలుగా వర్గీకరించవచ్చు.

1) మొదటి దశ (1897 – 1919)

2) రెండవ దశ (1919 – 1931)

→ దేశంలోని నాయకత్వం ఏమీ సాధించలేక పోయిందని నిరాశ నిస్పృహ వల్ల దేశ యువత విప్లవ బాట పట్టింది.

→ ఐర్లాండ్‌లోని తీవ్రవాదులు రష్యాలోని శూన్యవాదులు వీరికి ఆదర్శం.

→ రగులుతున్న ఖగడా వీరికి ఆదర్శం.

ఈ ఉద్యమం ప్రముకంగా మహారాష్ట్ర, బెంగాల్, పంజాబ్‌లలో కేంద్రీకృతమై విదేశాలకు విస్తరించింది.

*) <u>బెంగాల్‌లో విప్లవ ఉద్యమాలు</u> :-

*) <u>అనుశీలన్ సమితి</u> (<u>కలకత్తా</u>) :-

→ ఈ సంస్థ స్థాపకులు – 1) జతీంద్రనాథ బెనర్జీ

2) ప్రమోద్ మిట్టర్

3) భరీంద్రకుమార ఘోష్ (అరవింద ఘోష్ సోదరుడు)

4) భూపేంద్రనాథ దత్త (వివేకానంద సోదరుడు)

→ ఈ సంస్థ నిర్వహించిన పత్రికలు :-

1) యుగాంతర్

2) సంధ్య

*) <u>ఆలీపూర్ కుట్ర కేసు</u> :- ఈ సంస్థ వారు కలకత్తాలోని ఆలీపూర్‌లో ఒక బాంబుల ఫ్యాక్టరీని నెలకొల్పారు. ప్రభుత్వం వారు <u>1908 గ్రాలో</u> ఈ బాంబుల ఫ్యాక్టరీ పై దాడిచేసి ఈ సంస్థ నాయకులపై 'ఆలీపూర్ కుట్రకేసును' నమోదు చేసారు.

→ మొత్తం 34 మందిని నిర్బంధంలోకి తీసుకున్నారు.

ప్రధాన నిందితులు :- అరవింద ఘోష్

భరీంద్ర కుమార ఘోష్

జతీంద్రనాథ్ బెనర్జీ

ఉల్హాస్ దత్త

హేమచంద్ర దాస్

→ అరవింద ఘోష్ తరపు న్యాయవాది. C.R. దాస్

→ 1908 లో ముజఫర్‌పూర్ జడ్జి కింగ్స్‌ఫోర్డ్‌పై బాంబుదాడులు చేసిన అనుశీలన సంస్థ సభ్యులు – 1) ఖుదీ రాంబోస్ 2) ప్రఫుల్లకుమార చాకి.

→ ఖుదీ రాంబోస్ 1909 లో ఉరి తీయబడ్డాడు. ( 19 సం॥ వయసులో)

→ ప్రఫుల్ల కుమార్ చాకి ఆత్మహత్యా చేసుకున్నాడు ( 21 సం॥ వయసులో)

→ తిలక్ జైలు పొందుతూ కేసరి, మరాఠా పత్రికలలో వ్యాసాలు రచించాడు.

అనుశీలన్ సమితి ఢాకా శాఖ :-

→ స్థాపకుడు – పులిన్ దాస్

మహారాష్ట్రలో తీవ్రవాద ఉద్యమాలు

*) హిందూధర్మ సంరక్షిణి :- స్థాపకులు – ఛాపేకర సోదరులు

1) దామోదర ఛాపేకర

2) బాలకృష్ణ ఛాపేకర్

→ 1897లో పూనా ప్లేగు నివారణ అధికారి – కల్నల్ రాండ్ – ను ఛాపేకర్ సోదరులు హతమార్చారు.

*) అభినవ భారత్ (1904)

→ ఈ సంస్థకు తొలి పేరు – మిత్రమేళా

→ ఈ సంస్థ స్థాపకులు – సావర్కర్ సోదరులు

1) గణేష్ సావర్కర్

2) వినాయక్ దామోదర్ సావర్కర్

→ ఈ సంస్థ నిర్వహించిన పత్రిక – కాల్

→ గణేష్ సావర్కర్ మాజిని ఆత్మకథను మరాఠీలోకి అనువదించాడు.

✱) నాసిక్ కుట్ర కేసు :-

→ బ్రిటిష్ ప్రభుత్వం పట్ల విద్వేష పూరిత రచనలు చేసినందుకు గణేష్ సావర్కర్
-కు నాసిక్ జడ్జి జాక్సన్ అండమాన్ శిక్ష విధించాడు.

→ దీనికి ప్రతీకారంగా అభినవ భారత్ సంస్థ సభ్యుడైన అనంతలక్ష్మణ కర్కారే
జాక్సన్ ను హతమార్చాడు.

→ జాక్సన్ హత్య కేసును ప్రభుత్వం నాసిక్ కుట్ర కేసుగా నమోదు చేసింది.

→ నాసిక్ కుట్ర కేసు ప్రధాన నిందితుడు — V.D. సావర్కర్

→ V.D. సావర్కర్ కు అండమాన్ శిక్ష విధించడానికి కారణమైన

→ కర్జన్ విల్లేను హతమార్చిన వాడు — మదన్‌లాల్ ఢింగ్రా.

→ 1909 లో మదన్‌లాల్ ఢింగ్రా లండన్‌లో ఉరితీయబడ్డాడు.

→ వైస్రాయ్ 2వ హార్డింజ్ పై ఢిల్లీలోని చాందినీ చౌక్‌లో బాంబుదాడులు చేసిన

→ ఈ సంస్థకు చెందిన వారు —

— సచీంద్ర సన్యాల్

— రాజ్ బిహారీ ఘోష్

→ సచీంద్ర సన్యాల్‌కు జీవిత శిక్ష విధించబడింది.

→ రాజ్‌బిహారీ ఘోష్ జపాన్‌కు పారిపోయి అక్కడే స్థిరపడ్డాడు.

→ సచీంద్ర సన్యాల్ రచించిన నవల — బంధీజీవన్

→ II-హార్డింజ్ పై దాడి చేసిన కేసును ప్రభుత్వం వారణాసి కుట్ర కేసుగా నమోదు చేసింది.

✱) కోమగత మారు సంఘటన :- (1914 SEP)

→ కోమగత మారు అనునది ఒక జపాన్ నౌక పేరు.

→ మొదటి ప్రపంచయుద్ధ కాలంలో ఈ సంఘటన జరిగింది.

→ హాంకాంగ్‌లోని సిక్కు మతస్థులు కోమగతమారు అను నౌకలో కెనడాలోని
వాంకువార్‌కు బయలుదేరారు.

→ కెనడా నౌకాధికారులు ఈ నౌకను ఆపి భారత్‌కు పంపారు.

→ ఈ నౌక కలకత్తాలోని బుడ్జే బుడ్జే అను నౌకాశ్రయానికి చేరుకుంది.

→ భారత్‌లోని ఆంగ్ల నౌకాధికారులు నౌకలో విప్లవకారులున్నారని అనుమానించి
కాల్పులు జరిపింది. ఈ కాల్పులలో 18 మంది సిక్కు మతస్థులు మరణించారు.

→ నౌకలోని వ్యక్తులు గురుదత్ సింగ్ నాయకత్వంలో తిరుగుబాటు చేయాలని నిర్ణయించుకున్నారు.

→ తిరుగుబాటు దారులను ప్రభుత్వం నిర్బంధించారు.

## విదేశాలలో విప్లవోద్యమాలు

*) ఇండియన్ హోంరూల్ లీగ్ సొసైటీ – ఇంగ్లాండు/లండన్

ఈ సంస్థ స్థాపకుడు – శ్యామ్ జీ కృష్ణవర్మ.

ఇతను నిర్వహించిన పత్రిక – ఇండియన్ సోషలిస్ట్.

కృష్ణ వర్మ అనుచరులలో ముఖ్య మహిళా – మేడమ్ కామా.

*) మేడం కామా :- ఈమె బిరుదు – భారత విప్లవ మాత

(MOTHER OF INDIAN REVOLUATION)

→ ఈమె నిర్వహించిన పత్రిక – బందే మాతరం

→ ఈమె స్థాపించిన సంస్థ – PRE INDIA SOCIETY (LONDON)

→ ఈమె నౌరోజీకి కార్యదర్శిగా పని చేసింది.

→ 1907లో జర్మనీలోని స్టాటెగటేలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసింది.

→ ఈ త్రివర్ణ పతాకంలోని రంగులు – పైన – కాషాయం

మధ్యలో – పసుపు

కింద – ఆకుపచ్చ.

ఈ పతాకం మధ్యలో వందేమాతరం అని దేవనాగరి లిపిలో రాసి వుంటుంది.

→ 1936 AUG 18 న మేడం కామా మరణించింది.

*) బెర్లిన్‌లో విప్లవ ఉద్యమాలు :-

→ విప్లవ నాయకుడు – వీరేంద్రనాద చటోపాధ్యాయ

→ ఇతను నిర్వహించిన పత్రిక – తల్వార్.

*) కెనడాలో విప్లవోద్యమం :- విప్లవ నాయకుడు – తారక్‌నాథ్ దాస్

ఇతను నిర్వహించిన పత్రిక – ఫ్రీ హిందూస్థాన్.

## అమెరికాలో విప్లవ ఉద్యమాలు

### *) గదర్ పార్టీ :- (1913 April)

→ 2013 ఈ పార్టీ 100 సం॥ల ఉత్సవాలను నిర్వహిస్తుంది.

→ గదర్ అంటే తిరుగుబాటు అని అర్థం.

→ ఈ పార్టీ అసలు పేరు – పసిఫిక్ తీర హిందీ మహాసంఘం.

→ ఈ సంస్థ స్థాపకులు – లాలా హరదయాళ్, సోహన్ సింగ్ బాక్నా, రామచంద్ర – బరకతుల్లా, పండిత్ కాన్షిరాం.

→ ఈ పార్టీకి తొలి అధ్యక్షుడు – సోహన్ సింగ్ బాక్నా

తొలి ప్రధాన కార్యదర్శి – లాలా హరదయాళ్

తొలి ప్రధాన కోశాధికారి – పండిత్ కాన్షిరాం.

→ ఈ పార్టీ నిర్వహించే పత్రిక – గదర్ (1913 NOV 01)

→ ఈ పత్రిక ప్రధాన కేంద్ర కార్యాలయం – శాన్‌ఫ్రాన్సిస్కో

→ ఈ పత్రిక ఇంగ్లీష్, ఉర్దూ, మరాఠీ, గురుముఖి లిపిలో వెలువడేది.

→ ఈ పార్టీలో చేరిన ఏకైక ఆంధ్రుడు – దర్శి చెంచయ్య.

*→ లాలా హరదయాళ్‌ను, V.D సావర్కర్‌ను భారత విప్లవోద్యమ దేవతలు అని కీర్తిస్తారు.

→ ఈ పార్టీ మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో పెద్ద తిరుగుబాటును లేవదీయడానికి ప్రయత్నించింది.

→ 1948 లో ఈ పార్టీ రద్దు పరచబడింది.

### *) హిందూస్థాన్ రిపబ్లికన్ అసోసియేషన్ (H.R.A)–(1924)

స్థాపకులు – సచీంద్ర సన్యాల్

– రామ్ ప్రసాద్ బిస్మిల్

– జోగేష్ ఛటర్జీ

– చంద్రశేఖర్ ఆజాద్

స్థాపించబడిన ప్రదేశం – కాన్పూర్ (భారత విప్లవ రాజధాని)

## *) కాకోరి కుట్ర కేసు –(1925 AUG 09)

→ ఈ సంస్థ సభ్యులు – లక్నో షహానార్ పూర్ మార్గంలో కాకోరి అను రైల్వేస్టేషన వద్ద రైలు నుండి డబ్బు పెట్టెలను కొల్లగొట్టారు.

→ ఆంగ్ల ప్రభుత్వం ఈ కేసును కాకోరి కుట్రకేసుగా నమోదు చేసింది.

→ ఆంగ్ల ప్రభుత్వం వారు HRA కు చెందిన 29 మందిని అరెస్ట్ చేసింది.

*→ ఈ కుట్రకేసులో మరణశిక్షకు గురి అయిన వారు

– రామ్ ప్రసాద్ బిస్మిల్

– రోషన్ సింగ్

– అల్ఫసుల్లా ఖాన్

– రాజేంద్ర లహరి

*→ జాతీయ ఉద్యమంలో ఉరి శిక్షకు గురైన తొలి ముస్లిం – అల్ఫనుల్లా ఖాన్
"నేను నాదేశ విముక్తికి ప్రయత్నించాను, నా మరణంతో ఈ ప్రయత్నం ఆగదు" అని నినాదం ఇస్తూ ఖురాన్ చేతబట్టి ఉరి కంబానికి వేలాడాడు.

→ "సర్ఫరోష్ కీ తమన్నా" అను గీత రచయిత – రామ్ ప్రసాద్ బిస్మిల్

→ ఈ కుట్ర కేసులో జీవితశిక్షకు గురి అయిన వాడు – సచీంద్ర సన్యాల్.

→ ఈ కుట్ర కేసులో పాల్గొని శిక్ష నుండి తప్పించుకున్న వాడు – చంద్రశేఖర ఆజాద్.

→ ఈ సంస్థ సభ్యుడు – బంకె దయాల్ రచించిన గీతం –"పగిడి సమాల్ ఓ జట్టా"

→ నాయకుల మరణం వల్ల, నిర్బంధం వల్ల ఈ సంస్థ మరుగున పడిపోయింది.

## *) హిందూస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ (HSRA)

స్థాపకుడు – భగత్ సింగ్
చంద్రశేఖర ఆజాద్

→ ఈ సంస్థ స్థాపించిన సంవత్సరం – 1928

→ స్థాపించిన ప్రదేశం – కోట్లా మైదానం (న్యూఢిల్లీ)

→ ఈ సంస్థ సభ్యులైన భగత్ సింగ్, శివరామ్ రాజ్ గురు, సుఖ్‌దేవ్ లు ఆంగ్లపోలీస్ అధికారి సాండర్స్‌ను హతమార్చారు.

→ సాండర్స్ హత్యకేసును లాహోర్ కుట్ర కేసుగా ప్రభుత్వం నమోదు చేసింది.

→ 1929 April 08 న భగత్‌సింగ్, బతుకేశ్వర దత్తలు ఢిల్లీలోని కేంద్రశాసనసభలో బాంబులు విసిరారు. ఈ రోజున సభలో రెండు బిల్లులపై చర్చ జరుగుతుండేది.

1) వాణిజ్య వివాదాల బిల్లు (State Dispute Bill)

2) ప్రజా రక్షణ బిల్లు (Public Safety Bill)

→ మూర్ఖులకు వినపడడానికి బాంబులు అవసరం అని వ్రాసివున్న విప్లవకారుల పత్రాలను సభలో వెదజల్లారు.

→ ఇంక్విలాబ్ జిందాబాద్, సామ్రాజ్యవాద్ ముర్దాబాద్ అను నినాదం ఇస్తూ భగత్ సింగ్ బటుకేశ్వరదత్తలు లొంగి పోయారు.

→ 1931 మార్చి 23 న లాహోర్ జైలులో భగత్ సింగ్, రాజ్‌గురూ, సుఖ్‌దేవ్‌లను ఉరి తీశారు.

→ భగత్ సింగ్ సమాధి హుస్సేనీవాలా (పంజాబ్) లో కలదు.

→ సుఖ్‌దేవ్ సమాధి లూధియానా లో కలదు. (పంజాబ్)

→ రాజ్‌గురూ సమాధి పూనా లో కలదు.

*) భగత్ సింగ్ (28-SEP-1907 - 23-Mar-1931)

→ ఇతను స్థాపించిన సంస్థలు -

1) నవజీవన్ భారత్ సభ

2) కీర్తి కిసాన్ పార్టీ

→ ఇతను రచించిన గ్రంథం - నేను నాస్తికుడను ఎట్లా అయ్యాను.
(WHY I AM AN ATHEAST)

→ విప్లవ కారుడైన భగత్‌సింగ్ పినతండ్రి - అజిత్ సింగ్.

→ అజిత్ సింగ్ నిర్వహించిన పత్రిక - పేష్వా

* విప్లవ కారులను రాజకీయ ఖైదీలుగా చూడాలని డిమాండ్ చేస్తూ లాహోర్ జైలులో 64 రోజులు నిరాహార దీక్ష చేసిన వాడు - జతిన్ దాస్.

* 1929 Sep 13 న 24 సం॥ల వయస్సులో జతిన్‌దాస్ మరణించాడు.

→ స్వాతంత్ర్యానికి ముందు అత్యధిక రోజులు నిరాహార దీక్ష చేసిన వాడు — జతినదాస్

→ స్వాతంత్ర్యానంతరం అత్యధిక రోజులు నిరాహార దీక్ష చేసిన వాడు - పొట్టి శ్రీరాములు
(58 days)

→ 1931- Feb 27 న చంద్రశేఖర్ ఆజాద్ ఉత్తరప్రదేశ్‌లోని ఆల్ఫ్రెడ్ పార్కులో ఎన్‌కౌంటర్ చేయబడ్డాడు.

## *) హిందూస్థాన్ రిపబ్లికన్ ఆర్మీ :-

→ స్థాపకుడు – సూర్యాసేన్

→ బెంగాల్ లోని చిట్టగాంగ్ ఆయుధ గారాన్ని సూర్యాసేన దోచుకున్నాడు.

→ 1934 Jan-12 న సూర్యాసేన్ ఉరి తీయబడ్డాడు.

## *) భారత మాత సొసైటి :-

→ స్థాపకులు – వచ్చీ అయ్యర్ , నీలకంఠ బ్రహ్మచారి.

→ దక్షిణ భారతదేశంలోని ఏకైక తీవ్రవాద సంస్థ

→ వచ్చీ అయ్యర్ తిరునల్వేలి న్యాయమూర్తి Ash ను కాల్చి చంపాడు.

→ 1939 Sep 3 న రెండవ ప్రపంచయుద్ధం ప్రారంభమైంది.

→ రెండవ ప్రపంచయుద్ధ సమయంలో ఇంగ్లాండు ప్రధాని చర్చిల్

→ అమెరికా అధ్యక్షుడు రూజ్‌వెల్ట్; రష్యా అధ్యక్షుడు – స్టాలిన్

→ జపాన్ ప్రధాని – తోజో ; జర్మనీ అధ్యక్షుడు – హిట్లర్ (నాజిజం) (మైన్‌క్యాంప్) (నా పోరాటం)

→ ఇటలీ నియంత – ముస్సోలిని (ఫాసిజం)

→ రెండవ ప్రపంచయుద్ధ సమయంలో భారత వైస్రాయ్ – లార్డ్ లిన్‌లిత్ గో

→ రెండవ ప్రపంచయుద్ధంలో భారత్‌లోని సైన్యం ఇంగ్లాండు పక్షాన పోరాడుతుందని వైస్రాయ్ ప్రకటించాడు.

→ తమను సంప్రదించకుండా ఈ ప్రకటన చేయడం వల్ల కాంగ్రెస్ తీవ్ర అభ్యంతరం తెలిపి తమ ప్రభుత్వాలకు రాజీనామా చేసింది.

→ కాంగ్రెస్ రాజీనామా చేయడం వల్ల రాష్ట్రాలకు విమోచన లభించిందని జిన్నా ప్రకటించాడు.

→ 1939 Dec 22 న ముస్లింలీగ్ విమోచన దినోత్సవాన్ని నిర్వహించింది.

## *) AUGUST OFFER (1940 AUG 08)

→ ఈ ఆఫర్‌ను ప్రకటించిన వాడు – వైస్రాయ్ లార్డ్ లిన్‌లిత్‌గో

→ యుద్ధానంతరం కార్యనిర్వాహక మండలిలో ఆర్థిక రక్షణ శాఖలు తప్ప మిగిలిన అన్ని శాఖలు భారతీయులకు బదలాయిస్తామని వైస్రాయ్ ప్రకటించాడు.

→ ఈ AUGUST ఆఫర్‌ను కాంగ్రెస్ త్రోసిపుచ్చింది.

## *) వ్యక్తిగత సత్యాగ్రహం (1940 oct)

→ యుద్ధకాలంలో ప్రభుత్వానికి ఇబ్బంది కలిగించకుండా ప్రభుత్వ దృష్టిని ఆకర్షించడం వ్యక్తిగత సత్యాగ్రహ విశిష్టత.

→ ఈ ఉద్యమానికి మరొక పేరు — ఛలో ఢిల్లీ ఉద్యమం.

→ ఎంపిక చేయబడిన వ్యక్తులు మాత్రమే ఉద్యమానికి పరిమితం కావాలి.

→ తాము ఎప్పుడు ఎక్కడ ఉద్యమం నిర్వహిస్తున్నామో ప్రభుత్వానికి ముందుగా సమాచారం ఇవ్వాలి.

→ గాంధీజీ చే ఎంపిక చేయబడిన మొట్టమొదటి వ్యక్తిగత సత్యాగ్రహి
— ఆచార్య వినోబాభావే

→ 1940 oct 15 న వార్ధా సమీపంలోని పవ్నార్ అను గ్రామంలో వినోబాభావే ఉద్యమాన్ని ప్రారంభించాడు.

→ రెండవ వ్యక్తిగత సత్యాగ్రహి — జవహర్ లాల్

→ మూడవ వ్యక్తిగత సత్యాగ్రహి — బ్రహ్మదత్త.

→ 1941 చివరి నాటికి 25 వేల మంది వ్యక్తిగత సత్యాగ్రహులు స్వచ్ఛందంగా జైలుకి వెళ్ళారు

→ ఆంధ్రదేశం నుండి 1423 మంది వ్యక్తిగత సత్యాగ్రహులు ఉద్యమంలో పాల్గొన్నారు.

→ 1942 మార్చిలో జపాన్ బర్మాను ఆక్రమించింది.

→ బర్మా నుండి ఆహార పదార్థాలు భారత్‌లోకి దిగుమతి కాకుండా జపాన్ అడ్డగించింది. దీని వల్ల బెంగాల్‌లో తీవ్ర కరువు ఏర్పడి 40 లక్షలకు పైగా ప్రజలు మరణించారు.

→ 1942 April లో జపాన్ విశాఖపట్నం కాకినాడలపై బాంబుదాడి చేసింది. ఆంగ్లేయులకు భారత సహకారం తప్పనిసరి అయ్యింది.

## *) క్రిప్స్ రాయబారం (1942 March - 11)

→ భారత దేశ సమస్యల పరిష్కారం కోసం బ్రిటన్ ప్రధాని చర్చిల్ క్రిప్స్ రాయబారాన్ని ప్రకటించాడు

4) క్రిప్స్ ప్రతిపాదనలు :- (1942 March 11)

→1) యుద్ధం ముగిసిన వెంటనే భారత దేశానికి అధినివేశ ప్రతిపత్తి ఇవ్వబడుతుంది.

→2) భారత రాజ్యాంగ పరిషత్ ఏర్పాటు చేయబడుతుంది.

→3) నూతన రాజ్యాంగాన్ని అంగీకరించని రాష్ట్రాలు డొమినియన్‌లో చేరకుండా ఉండవచ్చు.

→4) స్వదేశీ సంస్థానాలు ఇష్టమైతే డొమినియన్‌లో చేరవచ్చు లేదా స్వతంత్రంగా ఉండవచ్చు.

→ క్రిప్స్ ప్రతిపాదనను కాంగ్రెస్ తిరస్కరించింది.

→ పూర్ణ స్వాతంత్ర్యానికి తక్కువైన దేన్ని అంగీకరించమని ప్రకటించింది. దివాలా తీయబోయే బ్యాంకులో ముందు తేదీ వేసి ఇచ్చిన చెక్కు అని క్రిప్స్ రాయబారాన్ని గాంధీ విమర్శించాడు. (POST DATED CHEQUE)

→ భారతదేశానికి మీరు చేయగలిగింది ఇదే అయితే వెంటనే విమానంలో ఇంటి ముఖం పట్టండి. అని క్రిప్స్‌కి గాంధీ తెలియజేసాడు.

→ పాకిస్థాన్ ప్రతిపాదన లేకపోవడం వల్ల ముస్లింలీగ్ క్రిప్స్ రాయబారాన్ని తిరస్కరించింది.

→ క్రిప్స్ రాయబారం తిరస్కరించడం వల్ల భారత్‌లో ప్రారంభమయిన ఉద్యమం — క్విట్ ఇండియా ఉద్యమం.

## క్విట్ ఇండియా ఉద్యమం (or) ఆగస్ట్ ఉద్యమం (1942 AUG 8)

→ భారత స్వాతంత్ర్యోద్యమంలో జరిగిన చిట్టచివరి మహోజ్వల ఉద్యమం — క్విట్ ఇండియా ఉద్యమం.

→ ఈ ఉద్యమం ప్రారంభం కావడానికి తక్షణ కారణం క్రిప్స్ రాయబార విఫలం.

→ 1942 AUG 08 న బొంబాయిలో AICC సమావేశమై క్విట్ ఇండియా తీర్మానాన్ని ఆమోదించింది.

→ 1942 లో భారతదేశాన్ని విడిచి పెట్టి వెళ్ళాలని తీర్మానించింది. బ్రిటిష్ ప్రభుత్వాన్ని ఆదేశించింది ఈ సమావేశంలో.

→ 1942 AUG 8 న గాంధీ DO or DIE (or) కరో యా మరో అని నినాదం ఇచ్చారు.

→ తన జీవితంలో జరుగుతున్న చివరి ఉద్యమం అని గాంధీ ప్రకటించాడు.

→ AUG 09 న అగ్రనేత నాయకులందరినీ ప్రభుత్వం నిర్బంధించింది.

→ గాంధీ, కస్తూరి భా, సరోజినినాయుడు, మహాదేవ దేశాయ్ లను పూనాలోని ఆగాఖాన్ భవనలో నిర్బంధించారు.

→ మౌలానా అబుల్ కలాం ఆజాద్ అహ్మదనగర్ కోటలో నిర్బంధించబడ్డాడు.

→ మౌలానా రచించిన గ్రంథం — ఇండియా విన్స్ ఫ్రీడం.

→ సోషలిస్టు పార్టీలు, ఫార్వర్డ్ బ్లాకులు మొదలైన పార్టీలు ఉద్యమంలో పాల్గొన్నాయి.

→ నాయకులను నిర్బంధించడం వల్ల అజ్ఞాతంలో వుండి ఉద్యమాన్ని నిర్వహించిన వారు — జయప్రకాశ్ నారాయణ్
— అరుణా అసఫ్ ఆలీ
— రామ మనోహర్ లోహియా
— అచ్యుత పట్వారన

→ HEROIN OF THE QUIT INDIA MOMENT — ARUNA ASAF ALI.

→ విద్యార్థులు, కార్మికులు పెద్ద సంఖ్యలో ఉద్యమంలో పాల్గొన్నారు.

→ ఉద్యమకాలంలో బాంబే నుండి రహస్య రేడియో కార్యక్రమాలు ప్రసారం అయ్యాయి.

→ ఈ రేడియోను కాంగ్రెస్ రేడియో అని వ్యవహరించేవారు.

→ ఈ ఉద్యమకాలంలో తీవ్ర హింస జరిగింది.

→ తంతి తపాలా వ్యవస్థను, ప్రభుత్వ కార్యాలయాలను, రైల్వే ఆస్తులను ఉద్యమకారులు ధ్వంసం చేసారు.

→ ఆంధ్ర దేశంలో తెనాలి రైల్వే స్టేషన్ ధ్వంసం, దగ్ధం అయ్యింది.

→ ఉద్యమకాలంలో కరుణశ్రీ రాసిన పాట "తెచిపోయాయి పోలీసు టోపీలు" తనను తాను ప్రాయశ్చిత్తం చేసుకోవడానికి గాంధీ 21 రోజుల నిరాహార దీక్ష పూనుకున్నాడు.

→ గాంధీ దీక్ష 1943 Feb 11 న ప్రారంభం అయ్యింది.

→ అప్పటికి గాంధీ వయస్సు 74 సంవత్సరాలు.

→ గాంధీజీ వ్యక్తిగత వైద్యుడు — మంచార్ షా దారాబ్జి గిల్డర్ (CARDIOLOGIST)

→ ఆయన ఆరోగ్య దృష్ట్యా నిరాహార దీక్షను తట్టుకోలేడని ప్రభుత్వం భావించింది.

→ గాంధీ అంత్యక్రియలను ఆగాఖాన్ ప్యాలెస్‌లో నిర్వహించడానికి అవసరమైన గంధపు చెక్కలను తెప్పించింది.

→ గాంధీ విజయవంతంగా దీక్షను పూర్తి చేసాడు.

→ నిజాం రాజ్యంలో, హైదరాబాద్‌లో క్విట్ ఇండియా ఉద్యమాన్ని నిర్వహించిన వారు.
— స్వామి రామానంద తీర్థ, బూర్గుల రామకృష్ణారావు, కాళోజి నారాయణరావు, సరోజిని నాయుడు కూతురు పద్మజా నాయుడు.

④) భారత జాతీయ సైన్యం (ఆజాద్ హింద్ ఫౌజ్) :-

→ క్విట్ ఇండియా ఉద్యమం అణిచి వేయబడిన ఈ కాలంలో జాతీయ ఉద్యమానికి ఊతమిచ్చిన సంఘటన — ఆజాద్ హింద్ ఫౌజ్ పోరాటం.

→ 1941 లో తూర్పు తీర ప్రాంతాలలో యుద్ధం ప్రారంభం కాగానే అక్కడ నివసిస్తున్న భారతీయులలో ఉత్సాహం ఇనుమడించింది.

→ జపాన్, హాంకాంగ్, ఇండోనేషియా, ఇథియోపియా మొదలైన దేశాలలోని భారతీయులు భారత స్వాతంత్ర్య సిద్ధి కొరకు అనేక సంఘాలను ఏర్పాటు చేసారు.

→ ఈ సంఘాలకు నాయకత్వం వహించి తుది రూపు ఇచ్చిన వాడు రాస్ బిహారీ ఘోష్

→ 1942 Feb 15 తేదీన సింగపూర్‌ను జపాన్ సైన్యం ఆక్రమించిన తర్వాత 40 వేల మంది భారత యుద్ధ ఖైదీలు జపాన్ వశం అయ్యారు.

→ జపాన్ ప్రభుత్వ ప్రతినిధి మేజర్ ఫూజివారా ఈ యుద్ధ ఖైదీలను కెప్టెన్ మోహన్ సింగ్ కు అప్పగించాడు.

→ రాస్ బిహారీ ఘోష్, కెప్టెన్ మోహన్ సింగ్‌లు తమకు లభించిన సైన్యంతో ఇండియన్ నేషనల్ ఆర్మీ (or) ఆజాద్ హింద్ ఫౌజ్ ను స్థాపించారు.

→ రాస్ బిహారీ ఘోష్ బ్యాంకాంగ్ నుండి ప్రసంగిస్తూ ఆజాద్ హింద్ ఫౌజ్‌కు నాయకత్వం వహించాల్సిందిగా బోస్‌ను ఆహ్వానించాడు.

## ✱) నేతాజీ సుభాష్ చంద్రబోస్ :-

జననం :- 1897 జనవరి 23rd కటక్

గురువు — చిత్తరంజన్ దాస్

→ 1919 లో ICS ఉద్యోగిగా బాధ్యతలు చేపట్టాడు.

→ 1920-21 లో ఉద్యోగానికి రాజీనామా చేసి స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్నాడు.

→ 1928 నాటికి కాంగ్రెస్‌లోని యువతరానికి నాయకుడయ్యాడు.

→ 1938 హరిపుర కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు.

→ 1939 త్రిపుర కాంగ్రెస్ సమావేశంలో గాంధీ ప్రతిపాదించిన డా. పట్టాభి సీతా-
-రామయ్యను ఓడించి అధ్యక్షుడిగా తిరిగి ఎన్నికయ్యాడు.

→ పట్టాభి ఓటమి నా ఓటమి అని గాంధీజీ ప్రకటించాడు.

✱→ పట్టాభి నిర్వహించిన పత్రిక — జన్మభూమి - 1919

→ 1948 జైపూర్ కాంగ్రెస్ సమావేశంకు అధ్యక్షత వహించాడు.

→ 1952 లో మధ్యప్రదేశ్‌కు గవర్నర్‌గా వ్యవహరించాడు.

→ 1939 sep లో బోస్ అధ్యక్ష (కాంగ్రెస్) పదవికి రాజీనామా చేసాడు.

→ బోస్ రాజీనామాతో డా. బాబూ రాజేంద్ర ప్రసాద్ అధ్యక్ష బాధ్యతలు నిర్వహించాడు.

→ సుభాష్ చంద్రబోస్ ప్రారంభించిన పార్టీ — ఫార్వర్డ్ బ్లాక్.

→ ఈ పార్టీ మొదటి సమావేశం బొంబాయిలో జరిగింది.

లక్ష్యం — పాత ప్రభుత్వాన్ని విర్పాటు చేయడం.

→ ప్రమాదకర విప్లవవాదిగా భావించిన ప్రభుత్వం బోస్‌ను నిర్బంధించింది.

→ నిర్బంధానికి వ్యతిరేకంగా బోస్ నిరాహారదీక్ష ప్రారంభించాడు.

→ జాతి జీవించి ఉండాలంటే వ్యక్తి మరణించాల్సిందే అని బోస్ ప్రకటించాడు.

→ అనారోగ్యం దృష్ట్యా బోస్ విడుదల చేయబడ్డాడు.

→ 1941 Jan 16 న కలకత్తాలోని ఎల్జిన్ రోడ్ లో గల తన స్వగృహం నుండి
జియావుద్దీన్ అనే మారుపేరుతో ఒక పఠాన్ వేషంలో బోస్ తప్పించుకున్నాడు.

→ కలకత్తా నుండి వివిధ మార్గాల ద్వారా బెర్లిన్ చేరుకున్నాడు.

→ "బోస్ బెర్లిన్ చేరిన వైనం చాలా ఆశ్చర్యం కలిగిస్తుంది. ఔరంగజేబ్ కబంధ
హస్తాల నుండి శివాజీ తప్పించుకున్న వైనాన్ని గుర్తు చేస్తుంది" అని అన్నాడు.

— R.C మజుందార్

→ బెర్లిన్‌లో హిట్లర్ కుడిభుజంగా వ్యవహరిస్తున్న రాబెన్‌ట్రాప్‌ను కలుసుకున్నాడు.
హిట్లర్‌తో చర్చలు జరిపాడు. హిట్లర్ నుండి స్పష్టమైన హామీ లభించలేదు.
జర్మనీ జలాంతర్గాములైన 'U' బోటల సహాయంతో టోక్యో చేరాడు.

→ జపాన్ ప్రధాని తోజో తో సంప్రదింపులు జరిపాడు.

→ రాస్ బిహారీ ఘోష్ ఆహ్వానాన్ని అందుకొని 1943 July 4 న సింగపూర్‌లో ఆజాద్ హింద్ ఫౌజ్ సర్వసైన్యాధికారిగా బాధ్యతలు స్వీకరించాడు.

→ ఫౌజ్ అధినేతగా బోస్ నేతాజీ అని పిలువబడ్డాడు.

→ ఫౌజ్ గౌరవ వందనాన్ని స్వీకరించి ఢిల్లీ చలో అనే నినాదం ఇచ్చాడు.
(చలో ఢిల్లీ – గాంధీ)

→ బోస్ నినాదాలు — జై హింద్
మీరు నాకు రక్తాన్ని ఇవ్వండి – నేను మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను.

→ బోస్ వ్యక్తిగత కార్యదర్శి — మేజర్ అబిద్ హుస్సేన్.

→ బోస్ రచించిన గ్రంథం — ఇండియన్ స్ట్రగుల్.

→ ఆజాద్ హింద్ ఫౌజ్ గీతం — కదం కదం బడాయే జా

→ ఆజాద్ హింద్ ఫౌజ్ సూత్రాలు :- ఇతెహాత్ – ఐకమత్యం
ఇత్మెత్ – విశ్వాసం
కుర్బాని – త్యాగం

→ ఫౌజ్ చిహ్నం — దూకుతున్న చిరుత.

→ ఫౌజ్ కేంద్రస్థానాలు — రంగూన్, సింగపూర్.

→ ఫౌజ్‌లోని దళాలు — 1) గాంధీ దళం 2) నెహ్రూ దళం
3) నేతాజీ దళం – కెప్టెన్ షానవాజ్ ఖాన్
4) ఝాన్సీ దళం – లక్ష్మీసెహగల్ (మహిళలకు మాత్రమే)

→ 1943 Oct 21 న బోస్ సింగపూర్‌లో భారత తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసాడు.

→ ఈ ప్రభుత్వాన్ని 9 దేశాలు గుర్తించాయి.

→ జపాన్ వారు అండమాన్ నికోబార్ దీవులను బోస్‌కి అప్పగించింది.

→ అండమాన్ దీవులకు షహీద్ దీవులు (అమరవీరుల దీవులు) అని
నికోబార్ దీవులకు స్వరాజ్య దీవులు అని నామకరణం చేసాడు.

→ ఆజాద్ హింద్ ఫౌజ్ కోహిమా , వరాడక్ ఆక్రమించుకుంది.

→ జపాన్ దళాలతో కలిసి ఇంఫాల్ పై చేసిన దాడి విఫలం అయ్యింది.

→ 1945 May నాటికి ఆంగ్ల సైనికులు ఆజాద్ హింద్ ఫౌజ్‌ను ఓడించి
రంగూన్ ప్రాంతాన్ని పునరాక్రమించారు.

→ 1945 May లో ఫౌజ్‌లోని దళాలు ఆంగ్ల ప్రభుత్వానికి లొంగిపోయాయి.

→ 1945 AUG 6 న హిరోషిమా పై
AUG 9 న నాగసాకి పై
అమెరికా అణుబాంబులు వేసింది.

→ 1945 AUG 14 న జపాన్ అమెరికాకు లొంగి పోయింది.

→ 1945 AUG 18 న ఫార్మోజా నుండి (తైపి), టోక్యోకు వెళ్తూ విమాన ప్రమాదంలో
బోస్ అదృశ్యం అయ్యారు.

→ బోస్ అదృశ్యంపై విచారణ చేసిన కమీషన్లు —

1) షనవాజ్ కమీషన్
2) G.D. ఖోస్లా కమీషన్
3) ముఖర్జీ కమీషన్

→ బోస్ స్వాతంత్ర్యానంతరం గుమ్నామీ బాబా అను పేరుతో రహస్య జీవితాన్ని
గడిపాడని కొందరి నమ్మకం.

## ఎర్రకోట విచారణలు (1945-NOV-5)

→ యుద్ధం ముగిసిన అనంతరం ఫౌజ్‌లోని సైనికులపై ఆంగ్ల ప్రభుత్వం ఎర్రకోటలో విచారణ జరిపింది.

→ యుద్ధ ఖైదీలను విడుదల చేయాలని శ్రీనగర్ సభలో నెహ్రూ ఆంగ్ల ప్రభుత్వాన్ని డిమాండ్ చేసాడు.

→ 1945 NOV 5 నుండి విచారణ ప్రారంభం అయింది.

→ 1945 NOV 5 నుండి 11 వరకు భారత సైనికుల వారోత్సవాలుగా NOV 12 న భారత జాతీయ సైనిక దినోత్సవంగా దేశవ్యాప్త ఉద్యమాలు నిర్వహించబడ్డాయి.

→ మేజర్ షానవాజ్ ఖాన్, T.K. సెహగల్, గురు దయాళ్ సింగ్, ధిల్లాన్ మొదలైన వారిని ప్రభుత్వం విచారించింది.

→ వీరి తరపున వాదించిన వారు –

1) నెహ్రూ
2) బులాభాయ్ దేశాయ్
3) తేజ్ బహదూర్ సప్రూ
4) అసఫ్ అలీ
5) కట్జు.

→ 1945 Dec 31 న విచారణ పూర్తి చేయబడి పై ముగ్గురికి యావజ్జీవ శిక్షలు విధించబడ్డాయి.

→ బ్రిటిష్ ఇండియన్ ఆర్మీకి సర్వాధికారి అయిన మేజర్ జనరల్ అచన్ లెక్ శిక్షలు రద్దు పరిచాడు.

*) <u>రాజాజీ ఫార్ములా</u> :- 1943 లో చక్రవర్తుల రాజగోపాలాచారి ఒక పథకాన్ని తయారు చేసాడు. ఈ పథకంలోని ప్రధానాంశాలు

1) దేశం స్వాతంత్ర్యం పొందడానికి కాంగ్రెస్‌తో ముస్లింలీగ్ సహకరించాలి, స్వాతంత్ర్యం సిద్ధించాక పాకిస్తాన్ ఏర్పాటును గురించి చర్చించాలి.

2) వాయువ్య, తూర్పు ప్రాంతాలలో ప్రజాభిప్రాయ సేకరణ జరగాలి.

3) రక్షణ టెలికమ్యూనికేషన్లు వాణిజ్య విదేశీ వ్యవహారాలు మొదలైన ముఖ్య విషయాలపై ఇరుదేశాలు ఒక ఒడంబడికను కుదుర్చుకోవాలి.

→ ఈ పథకాన్ని జిన్నా అంగీకరించలేదు.

→ ఈ పథకం ఇవ్వజూపుతున్న పాకిస్తాన్ అంగవికలమైనది అని జిన్నా వ్యాఖ్యానించాడు.

*) <u>పాకిస్తాన్</u>:- పాకిస్థాన్ అను భావన 1933 లో అంకురార్పణ జరిగింది. రహమత్ అలీ అను కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ విద్యార్థి PAK-I-STAN అను పదాన్ని సృష్టించాడు. పర్షియన్ భాషలో, ఉర్దూ భాషలో PAK-I-STAN అనగా THE LAND OF PURE – పవిత్రభూమి

→ రహమత్ అలీ ప్రచురించిన కరపత్రం – NOW or NEVER

P – PANJAB

A – AFGANISTAN PRAVINS

K – KASHMIR

S – SINDU

TAN – BELOOCHISTAN

I – PURE (IN PARSIAN)

→ 1940 లో లాహోర్‌లో జరిగిన ముస్లింలీగ్ సమావేశం పాకిస్తాన్ తీర్మానాన్ని ఆమోదించింది. లీగ్ అంతిమ లక్ష్యం పాకిస్తాన్ అని ప్రకటించింది.

*) <u>వేవెల్ ఫార్ములా</u> – <u>సిమ్లా సమావేశం</u> :-

→ నాటి వైస్రాయ్ లార్డ్ వేవెల్ ఒక పథకాన్ని రూపొందించి ఇరుపార్టీల వారిని సంప్రదింపులకు ఆహ్వానించాడు. 1945 జూన్ 25 న సిమ్లాలో జరిగిన ఈ సమావేశానికి 21 మంది ఆహ్వానింపబడ్డారు. గాంధీ ఈ సమావేశాలకు హాజరు కాలేదు. కానీ సమావేశం చివరి వరకు సిమ్లాలోనే ఉన్నాడు.

→ వైస్రాయ్ కార్యనిర్వాహణ సమితిలో ముస్లిం సభ్యులను లీగ్ మాత్రమే నామినేట్ చేయాలని జిన్నా పట్టుబట్టారు. దీనికి కాంగ్రెస్ వ్యతిరేకించింది. ఫలితంగా సిమ్లా సమావేశం విఫలం అయ్యింది.

→ క్రిప్స్ ప్రతిపాదనను గాంధీ భగ్నం చేసాడు. వేవెల్ ప్రతిపాదనను జిన్నా భగ్నం చేసాడు అని డైలీ మెయిల్ అను పత్రిక వ్యాఖ్యానించింది.

→ రెండవ ప్రపంచయుద్ధానంతరం ఇంగ్లాండులో ఎన్నికలు జరిగి లేబర్ పార్టీ అధికారంలోకి వచ్చింది.

అట్లీ – ప్రధాన మంత్రిగా

పెథిక్ లారెన్స్ – భారత రాజ్యకార్యదర్శిగా

*) రాయల్ నావీ ఇండియన్ తిరుగుబాటు – (1946 Feb 18)

→ భారత స్వాతంత్ర్యోద్యమంలో జరిగిన చిట్టచివరి తిరుగుబాటు RIN తిరుగుబాటు.

→ Feb 18 న తల్వార్ యుద్ధ నౌకపైన B.C. దత్ అను నావికుడు క్విట్ ఇండియా అను నినాదాన్ని రాసాడు.

→ తల్వార్ అను నౌక బొంబాయిలోని కొలాబ అను నౌకాశ్రయంలో కలదు.

→ ఆంగ్ల ప్రభుత్వం B.C. దత్‌ను అరెస్ట్ చేసింది.

→ B.C దత్ అరెస్టుతో నౌకాదళ తిరుగుబాటు ప్రారంభమైంది.

→ 78 యుద్ధ నౌకలు, 20 తీర సైనిక స్థావరాలు, 20000 మంది నావికులు తిరుగుబాటు చేసారు.

→ ఈ తిరుగుబాటును అణచి వేయడానికి ప్రయత్నించిన అధికారి – అడ్మిరల్ గాడ్‌ఫ్రే

→ పటేల్ జిన్నాల జోక్యంతో నావికులు ప్రభుత్వానికి లొంగిపోయారు.

→ RIN తిరుగుబాటుతో భారతదేశాన్ని ఇంకెన్నో రోజులు మనం పరిపాలించలేమని ఆంగ్లేయులు గుర్తించారు.

→ 1946 Feb 19 న అట్లీ క్యాబినెట్ మిషన్‌ను ప్రకటించారు.

*) క్యాబినెట్ మిషన్:- సభ్యులు

1) పెథిక్ లారెన్స్ – భారత రాజ్య కార్యదర్శి

2) క్రిప్స్ – బోర్డ్ ఆఫ్ ట్రేడు అధ్యక్షుడు.

3) A.V అలెగ్జాండర్ – ఆంగ్ల ప్రధాన నౌకాదళాధికారి

→ 1946 మార్చి 24 న క్యాబినెట్ మిషన్ సభ్యులు కాంగ్రెస్ ఢిల్లీకి చేరుకుని కాంగ్రెస్ లీగ్ తో చర్చలు ప్రారంభించారు.

→ ఇరు పక్షాల మధ్య పొంతన కుదిరే అవకాశం లేదని క్యాబినెట్ మిషన్ గుర్తించింది. మే 16 వ తారీఖున మిషన్ ఒక పథకాన్ని ప్రకటించింది.

*) క్యాబినెట్ మిషన్ పథక ప్రధానాంశాలు:-

1) దేశంలో సమాఖ్య ప్రభుత్వం ఏర్పడుతుంది.
2) ఈ సమాఖ్య ప్రభుత్వంలో కేంద్ర ప్రభుత్వానికి రక్షణ, విదేశీ వ్యవహారాలు, రవాణా పై మాత్రమే అధికారం ఉంటుంది.
3) ఇతర అధికారాలన్నీ రాష్ట్రాలకు ఉంటాయి.
4) దేశంలో రాజ్యాంగ పరిషత్ ఏర్పడుతుంది.
5) రాజ్యాంగ రచనకు కొంత సమయం పడుతుంది. కావునా ఈలోపు తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడుతుంది.

*) తాత్కాలిక ప్రభుత్వం – ముస్లింలీగ్ ప్రత్యక్ష చర్యాదినం:-

→ 1946 Aug లో కాంగ్రెస్ తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి సుముఖత వ్యక్తం చేసింది.

→ జిన్నా తాత్కాలిక ప్రభుత్వాన్ని ఖండించాడు.

→ 1946 Aug 16 న ప్రత్యక్ష చర్యా దినోత్సవాన్ని నిర్వహించాలని పిలుపు నిచ్చాడు. ఈ రోజున కలకత్తాలో మారణ హోమాలు ఎక్కువగా జరిగాయి. దీనినే కలకత్తా మారణకాండ అని పిలుస్తారు. నాటి బెంగాల్ ముఖ్యమంత్రి – సుహ్రావర్ది.

→ 1946 Aug 24 న నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసాడు.

→ లార్డ్ వేవెల్ ప్రధానిగా, జవహర్‌లాల్ నెహ్రూ ఉప ప్రధానిగా తాత్కాలిక మంత్రివర్గం ఏర్పడింది. ఇందులో ముఖ్య మంత్రులు

→ సర్దార్ వల్లభాయ్ పటేల్ — హోం శాఖ
బాబూ రాజేంద్ర ప్రసాద్ — వ్యవసాయం & ఆహారం
ఆసఫ్ అలీ — రైల్వే
రాజాజీ — విద్య
జాన్ మథాయ్ — పరిశ్రమలు
H.C. బాబా — గనులు
సర్దార్ బల్‌దేవ్ సింగ్ — రక్షణ

→ తాత్కాలిక ప్రభుత్వంలోకి చేరడానికి జిన్నా అంగీకరించాడు.

→ 1946 Sep 02 న తాత్కాలిక ప్రభుత్వం ప్రమాణాస్వీకారం చేసింది.

→ తాత్కాలిక ప్రభుత్వంలో చేరిన ముస్లింలీగ్‌కు ఆర్థికశాఖ ఇవ్వబడింది.

→ నాటి ఆర్థికశాఖ మంత్రి – లియాఖత్ అలీ ఖాన్

4) అట్లీ ప్రకటన :- 1947 Feb 20

→ ఇంగ్లాండు ప్రకటనలో ప్రకటన చేస్తూ 1948 June 30 నాటికి బ్రిటన్ భారత్ దేశం నుండి వైదొలగుతుందని ప్రకటించాడు.

→ వేవెల్ స్థానంలో లార్డ్ మౌంట్ బాటెన్ వైస్రాయ్‌గా నియమించబడ్డాడు.

→ 1947 Mar 24 న మౌంట్ బాటెన్ బాధ్యతలు స్వీకరించాడు.

→ 1947 June 3 న ఒక పథకాన్ని ప్రకటించాడు.

→ ఇందులోని ముఖ్యాంశాలు 1) దేశం భారత్ పాకిస్థాన్‌లుగా విభజితం అవుతుంది.

2) స్వదేశీ సంస్థానాలు ఇండియాలో కానీ, పాకిస్థాన్‌లో కానీ చేరవచ్చు లేదా స్వతంత్రంగా ఉండవచ్చు.

3) పాకిస్థాన్‌కు ప్రత్యేక రాజ్యాంగ పరిషత్ ఏర్పడుతుంది.

4) దేశ విభజనకు సర్ రాడ్‌క్లిఫ్ అధ్యక్షతన సరిహద్దు కమీషన్ ఏర్పడుతుంది.

5) తూర్పు బెంగాల్, పశ్చిమ పంజాబ్, సింధూ, బెలూచిస్థాన్‌లను విభజిస్తూ పాకిస్థాన్ అను నూతన దేశం ఏర్పరచబడింది.

→ ఇండియన్ ఇండిపెండెంట్ బిల్ ను 1947 July 4 న కామన్స్ సభలో ప్రవేశపెట్టారు.

→ 1947 July 17 న బిల్ పార్లమెంట్ ఆమోదం పొందింది.

→ July 18 న చక్రవర్తి ఆమోదం పొందింది.

→ 1947 AUG 14 అర్ధరాత్రి ఇరుదేశాలకు స్వాతంత్ర్యం లభించింది.

→ భారత స్వాతంత్ర్యం సిద్ధించినప్పుడు గాంధీ కలకత్తాలో ఉన్నాడు.

నెహ్రూ తొలి మంత్రి వర్గం :-

1) జవహర్‌లాల్ నెహ్రూ — ప్రధాని, విదేశీ వ్యవహారాలు, కామన్‌వెల్త్, సాంకేతిక పరిశోధన

2) వల్లభాయ్ పటేల్ — ఉపప్రధాని, హోం, స్వదేశీ సంస్థానాల వ్యవహారాలు.

3) Dr. B.R అంబేద్కర్ — న్యాయశాఖ

4) Dr. బాబూ రాజేంద్ర ప్రసాద్ — ఆహారం, వ్యవసాయం.

5) షణ్ముగం శెట్టి — ఆర్థికశాఖ

సర్దార్ బల్‌దేవ్ సింగ్ — రక్షణ
జాన్ మతాయ్ — రైల్వే, ఉపరితల రవాణా.
మౌలానా అబుల్ కలాం ఆజాద్ — విద్య
శ్యాం ప్రసాద్ ముఖర్జీ — పరిశ్రమలు, రవాణా.
రాజకుమారి అమృత్ కౌర్ — ఆరోగ్యం (She is the only women)
N.V. గాడ్గిల్ — గనులు, విద్యుత్
బాబూ జగ్జీవన్ రావ్ — కార్మిక శాఖ
H.C. బాబా — వాణిజ్యం.
రఫీ కిద్వాయ్ — కమ్యూనికేషన్.

## స్వదేశీ సంస్థానాలు :-

→ బ్రిటిష్ ప్రభుత్వం తయారు చేసిన మెమోరాండమ్ ఆఫ్ ఇండియన్ స్టేట్స్ ప్రకారం స్వదేశీ సంస్థానాల సంఖ్య 601

→ సర్ వార్నర్ లీస్ రచించిన నేటివ్ స్టేట్స్ ఆఫ్ ఇండియా గ్రంథం ప్రకారం స్వదేశీ సంస్థానాల సంఖ్య 693.

→ బట్లర్ నివేదిక ప్రకారం స్వదేశీ సంస్థానాల సంఖ్య — 562

→ స్వదేశీ సంస్థానాలలో పెద్దది, అత్యంత ఐశ్వర్యవంతమైనది — హైదరాబాద్ నిజాం రాజ్యం.

→ కేవలం 100 మంది జనాభాతో స్వదేశీ సంస్థానాలలో చిన్నది — బిర వెర్రి.

→ ఆగస్టు 15 కు ముందు జునాఘడ్, HYD, కాశ్మీరులు తప్ప ఎక్కువ సంస్థానాలు ఇండియన్ యూనియన్ లో విలీనం అయ్యాయి.

*) జునాఘడ్ :- పరిపాలకుడు — ఖాన్ మహబూబ్ ఖాన్ రసూల్ ఖాన్
ఇతనికి కుక్కలు అంటే మహా పిచ్చి.

→ 100 ల సంఖ్యలో కుక్కలను పెంచి వాటికి పెళ్ళిళ్ళు చేసి ప్రజాధనాన్ని వృధా చేసాడు.
ఈ సంస్థానంలో ఎక్కువ శాతం ప్రజలు హిందువులు.

→ C.B. నగార్కర్ అను ICS ఉద్యోగి ద్వారా జునాఘడ్ లో ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది. 99% మంది ప్రజలు ఇండియన్ యూనియన్ లో ఉండడానికి అంగీకరించారు.

*) హైదరాబాద్ నిజాం రాజ్యం – పరిపాలకుడు – మీర్ ఉస్మాన్ అలీఖాన్
యథాపూర్వక ఒప్పందాన్ని ఉల్లంఘించడం వల్ల భారత ప్రభుత్వం నిజాంరాజ్యంపై
ఆపరేషన్ పోలో అను పోలీస్ చర్య నిర్వహించింది. (1948 sep 13 నుండి 17 వరకు)
sep 17 న నిజాం భారత సైన్యానికి లొంగి పోయారు.
1950 Jan 26 న గ్రూప్ B రాష్ట్రంగా HYD ఇండియన్ యూనియన్‌లో పూర్తిగా
విలీనం అయ్యింది.

*) కాశ్మీర్ :- పరిపాలకుడు – మహారాజా హరిసింగ్.
1947 oct 22 న పాకిస్థాన్ కాశ్మీర్‌పై దండయాత్ర చేసింది.
oct 26 న హరిసింగ్ ఒక ఒప్పందం ద్వారా కాశ్మీర్‌ను ఇండియన్ యూనియన్‌లో
విలీనం చేసాడు.

# వైశ్రాయ్స్

| | | |
|---|---|---|
| 1. | లార్డ్ కానింగ్ 1858-62. | * 1861 లో Indian council Act వచ్చింది.<br>* C.P.C – 1859.<br>I.P.C – 1860<br>Cr.P.C – 1861.<br>* 1859 లో శ్వేత తిరుగుబాటు జరిగింది. |
| 2. | లార్డ్ ఎల్గిన్-I 1862-63. | * వహాబీ ల చే బాధించబడ్డాడు.<br>* ధర్మశాల వద్ద మరణించాడు.<br>* Sir Napier & Sir Denison 1863-64 మధ్య పరిపాలన నిర్వహించారు |
| 3. | జాన్ లారెన్స్ 1864-69. | * కలకత్త, బొంబాయి, మద్రాస్ లలో హైకోర్టులను ఏర్పాటు చేసాడు.<br>* 1865 లో భూటాన్ తో యుద్ధం చేసాడు.<br>* క్షామ నివారణ సంఘం ను ఏర్పాటుచేసాడు.<br>* సాంటలర్షిప్ విధానం ను ప్రవేశపెట్టాడు. |
| 4. | లార్డ్ మేయో 1869-72. | * రెండు కళాశాలలను ప్రారంభించాడు<br>1. Raj Kot college – Kathiyawar<br>2. Meyo college – Ajmer.<br>* వ్యవసాయ, వాణిజ్య శాఖను ప్రారంభించాడు<br>* స్టాటిస్టికల్ సర్వే ఆఫ్ ఇండియా ను స్థాపించాడు<br>* సురేంద్రనాథ బెనర్జీని I.C.S. ఉద్యోగానికి అనర్హుడిగా ప్రకటించాడు<br>* 1872 లో అండమాన్ దీవుల్లో "షేర్ అలీ ఖైబర్" చే హత్య చేయబడ్డాడు<br>** పదవి లో ఉండగా హత్య చేయబడిన ఏకైక వైశ్రాయ్. |

| | | |
|---|---|---|
| 5. | లార్డ్ నార్త్ బ్రూక్ 1872-76 | * 1872 లో బాల్య వివాహ నిషేధ చట్టం ప్రవేశపెట్టాడు.<br>* ఆఫ్ఘన్ విషయంలో రాజీనామా చేశాడు. |
| 6 | లార్డ్ లిట్టన్ 1876-80 | * 1876 The Royal titles Act ను ప్రవేశపెట్టాడు.<br>* * 1877 - Jan-1 న ఢిల్లీ లో వైభవమైన దర్బార్ ను నిర్వహించి విక్టోరియాను "భారత దేశ మహారాణి" గా పట్టాభిషేకం చేశాడు.<br>* 1878 లో ప్రాంతీయ భాషా పత్రికల చట్టం, ఆయుధ చట్టం ను ప్రవేశపెట్టాడు.<br>* ఈ చట్టం వల్ల ప్రాంతీయ పత్రిక అయిన "అమృత బజార్" - English లో ప్రచురించడం ప్రారంభించింది.<br>* 1878-80 మధ్య రెండో ఆఫ్ఘన్ యుద్ధం చేశాడు.<br>* Sir రిచర్డ్ స్ట్రాచీ అధ్యక్షతన 'క్షామ నివారణ సంఘం ఏర్పాటు చేశాడు.<br>* I.C.S ఉద్యోగానికి గరిష్ట వయస్సు 21 సం॥ నుండి 19 సం॥ కు తగ్గించాడు |
| 7. | లార్డ్ రిప్పన్ 1880-84.<br>(స్థానిక స్వపరిపాలన పిత) | * 1881 లో I ఫ్యాక్టరీల చట్టం ను ప్రవేశపెట్టాడు - ఈ చట్టం బాలకార్మికులపై ప్రభావాన్ని చూపింది.<br>* 1881 లో శాస్త్రీయంగా జనాభా లెక్కలు సేకరించబడ్డాయి. నాటి జనాభా-254<br>* 1882 లో ప్రాంతీయ భాషా చట్టం ను రద్దు చేశారు.<br>* 1882 లో విద్య పై "హంటర్ కమిషన్" ను ఏర్పాటు చేశాడు.<br>* 1884 లో "ఇల్బర్ట్ బిల్లు" వివాదం ఏర్పడింది.<br>* మైసూర్ రాజ్యాన్ని తిరిగి ఒడయార్ వారికి అప్పగించాడు. |

| | | |
|---|---|---|
| 8. | లార్డ్ డఫ్రిన్ 1884-1888 | * 1885లో III Barma war జరిగింది.<br>* 1886 లో బర్మాను భారత దేశంలో భాగం అని ప్రకటించబడింది.<br>* 1887 లో విక్టోరియారాణి స్వర్ణోత్సవాలు నిర్వహించబడ్డాయి.<br>* సివిల్ సర్వీసులపై ఆచిసన్ కమిషన్ ఏర్పాటుచేయబడింది. |
| 9. | లార్డ్ లాన్స్ డౌన్ 1888-94 | * రెండో ఫ్యాక్టరీ చట్టం ను ప్రవేశపెట్టడు - 1891. ఈ చట్టం మహిళా కార్మికుల రక్షణ కల్పించింది.<br>* 1892 లో Indian council Act.<br>* 1893 లో డ్యూరాండ్ కమిషన్ ను నియమించాడు. ఇది British India, Afghanistan ల మధ్య సరిహద్దు ను నిర్ణయించింది.<br>* 1891 లో మణిపూర్ తిరుగుబాటు ను అణిచివేశాడు.<br>* బెహరాంజీ M. మలబారి ప్రోత్సాహంతో బాల్య వివాహ నిషేధ చట్టం - 1891 ను ప్రవేశపెట్టెను. Age of consent Act |
| 10 | లార్డ్ ఎల్జిన్-II 1894-99. | * ప్లేగు పై లయాల్ కమిషన్ వేయబడింది. |
| 11. | లార్డ్ కర్జన్ 1899-1905 "కమిషన్ల యుగం" అంటారు | * విశ్వవిద్యాలయాలపై 1902 లో థామస్ రాలే కమిషన్ ను వేసెను.<br>* 1904 లో విశ్వవిద్యాలయాల చట్టం ను చేసెను.<br>* 1904 లో A.S.I ని ఏర్పాటుచేసెను.<br>* రైల్వేలపై - రాబర్ట్ కమిషన్<br>పోలీస్ సంస్కరణలపై ఫ్రేజర్.<br>* పూసా వద్ద Agriculture college ని ఏర్పాటు చేసాడు. |

| | | |
|---|---|---|
| | | * Bengal ను విభజించాలని ప్రతిపాదించాడు<br>* కిచ్నెర్ వివాదం తో రాజీనామా చేశాడు<br>* గోఖలే ఇతన్ని ఔరంగజేబు తో పోల్చాడు.<br>* కర్జన్ రచించిన గ్రంథం- The problems of the East" |
| 12 | లార్డ్ మింటో-II<br>1905-1910.<br>Magician Viceroy. | * వందేమాతరం/స్వదేశీ ఉద్యమం జరిగింది.<br>* 1909. మింటో-మార్లే చట్టం. |
| 13 | లార్డ్ హార్డింజ్-II<br>1910-16 | * బెంగాల్ విభజన ను రద్దు చేశాడు.<br>* 5వ జార్జి & మేరిల పట్టాభిషేకం జరిగింది.<br>* భారత రాజధాని కలకత్తా నుండి ఢిల్లీకి మార్చబడింది.<br>* మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభం. |
| 14 | లార్డ్ చేమ్స్‌ఫర్డ్<br>1916-21. | * విద్యా సంస్కరణలపై ఇతను వేసిన కమీషన్- సాడ్లర్ కమీషన్<br>* సాడ్లర్ కమీషన్ 10+2+3 విధానాన్ని ప్రతిపాదించింది.<br>* హోం రూల్ ఉద్యమం ప్రారంభమైంది.<br>* లక్నో ఒడంబడిక జరిగి కాంగ్రెస్ ముస్లిం లీగ్ ఏకమైనారు.<br>* 1918 లో Surendranath Benarjee కాంగ్రెస్ కు రాజీనామా చేసి "Indian liberal freedom" పార్టీని స్థాపించాడు.<br>* 1919 మాంటేగ్- చెమ్స్‌ఫర్డ్ సంస్కరణలు.<br>* రౌలత్ చట్టం - 1919 సం\|\|. |

| | | |
|---|---|---|
| | | * జలియన్‌వాలాబాగ్ హత్యాకాండ – 1919 April 13.<br>* 1916 లో "Pune women's University స్థాపించబడింది.<br>స్థాపకుడు – ధోండో కేశవ్ కార్వే.<br>* S.P. సిన్హా ను Bihar కు గవర్నర్ గా నియమించాడు.<br>* S.P. సిన్హా లార్డ్స్ సభ కు సభ్యుడిగా నియమించబడ్డాడు.<br>* లార్డ్స్ సభ కు ఎన్నికైన తొలి భారతీయుడు – S.P. సిన్హా.<br>* సహాయ నిరాకరణ ఉద్యమం ప్రారంభం అయింది. |
| 15 | లార్డ్ రీడింగ్<br>1921–26<br>'యూదుల వైశ్రాయ్' అంటారు | * చౌరీ చౌరా సంఘటన జరిగింది ( 5. feb. 1922)<br>* స్వరాజ్ పార్టీ స్థాపన – 1923<br>* 1923 నుండి I.C.S పరీక్షలు England, India లలో ఏకకాలంలో నిర్వహించబడ్డాయి.<br>* 1925 లో నాగ్‌పూర్ లో K.B. హెడ్గేవార్ R.S.S ను స్థాపించాడు.<br>R.S.S సిద్ధాంతాలు 'WE' అను గ్రంథం – గోల్వాల్కర్ రచన<br>* రౌలత్ చట్టం రద్దు చేశాడు.<br>* 1925 Dec 26 న . C.P.I ని Manabendra Nath Rai (M.N. Rai) స్థాపించాడు. M.N. Rai మరో పేరు – Narendra Nath Bhattacharya<br>C.P.I. పార్టీ నిర్వహించిన పత్రికలు – న్యూ ఇండియా – English<br>ముక్తి సంఘర్ష్ – Hindi.<br>C.P.I కి మొదట కార్యదర్శి – మహమ్మద్ షౌకత్ ఉస్మాని. |

| | | |
|---|---|---|
| 16 | లార్డ్ ఇర్విన్<br>1926-31.<br>Christian Voiceroy. | * సైమన్ కమీషన్ భారత దేశాన్ని సందర్శించింది.<br>* విద్య పై ఇయన వేసిన కమీషన్- హార్టోగ్ కమీషన్.<br>* 1928 - All India youth congress ఏర్పడింది.<br>* దీపావళి డిక్లరేషన్ - 1929<br>* లాహోర్ కాంగ్రెస్ సమావేశం - 1929.<br>* 1930 శాసనోల్లంఘన ఉద్యమం ప్రారంభం.<br>* గాంధీ - ఇర్విన్ ఒడంబడిక 1931 - March - 5<br>* 1930 శారద చట్టం - హార్ బిలాస్ శారద. |
| 17. | వెల్లింగ్టన్<br>1931-36 | * II, III Round table సమావేశాలు జరిగాయి.<br>* 1934 లో శాసనోల్లంఘన ఉద్యమం సమాప్తం.<br>* 1934 లో "కాంగ్రెస్ సోషలిస్ట్ పార్టీ స్థాపన<br>స్థాపకులు: ఆచార్య నరేంద్ర దేవ్ & జై ప్రకాశ్ నారాయణ్.<br>* 1936 - All India Kisan Sabha స్థాపన. |
| 18 | లార్డ్ లిన్‌లిత్‌గో<br>1936-43. | * 1935 చట్టం ప్రకారం 1937 లో ఎన్నికలు.<br>* 1939 లో Bose Forward Block స్థాపన.<br>* 1940 వ్యక్తిగత సత్యాగ్రహం<br>* క్రిప్స్ రాయబారం.<br>* క్విట్ ఇండియా ఉద్యమం |

| | | |
|---|---|---|
| 19. | లార్డ్ వేవెల్<br>1943-1947 మార్చి. | * 1944 Rajaji plan విఫలం<br>* వేవెల్ పథకం - సిమ్లా సమావేశం<br>* 1946- R.I.N. తిరుగుబాటు<br>* రెండో ప్రపంచ యుద్ధం పరిసమాప్తం. అట్లీ ఇంగ్లాండ్ ప్రధాని.<br>* 1946 Aug-16 - ముస్లిం లీగ్ ప్రత్యక్ష చర్య దినం.<br>* తాత్కాలిక ప్రభుత్వం |
| 20 | లార్డ్ మౌంట్ బాటన్.<br>1947 మార్చి - 1948 Aug | * 1947 మార్చి 24 న వైస్రాయ్ గా ప్రమాణం చేశాడు. చివరి బ్రిటిష్ ఇండియా వైస్రాయ్.<br>* స్వతంత్ర భారత దేశానికి వైస్రాయ్ గా సేవలు అందించాడు. |
| 21. | రాజాజీ.<br>1948 Aug - 1950 Jan | - తొలి/ చివరి/ ఏకైక భారత వైస్రాయ్. |

All the Best
Nagaraju Suthrae
M.A.; B.ed, M.T.M.(Ph.d)
NET, AP SET
Faculty in History
Contact No: 9640706369

# జాతీయోద్యమానికి సంబంధించిన పట్టికలు

## పట్టిక 1 - అంగ్లేయుల పాలనకు వ్యతిరేకంగా సాగిన ప్రజా ఉద్యమాలు

| వరస సంఖ్య | ఉద్యమం | ప్రాంతం | సంవత్సరం | నాయకుడు | రిమార్కులు |
|---|---|---|---|---|---|
| 1. | కట్టబొమ్మన్ తిరుగుబాటు | తిరునల్వేలి | 1792-99 | వీరపాండ్య కట్టబొమ్మన్ | చివరికి బ్రిటిష్‌వారు ఇతనిని పట్టుకొని ఉరితీయడం |
| 2. | పాయిక్స్ తిరుగుబాటు | ఒరిస్సా | 1804-06 | జగబంధు | బలప్రయోగంతో అణిచివేయడం; ఉపశమన చర్యలు |
| 3. | వేలుథంబి విప్లవం | తిరువాన్కూరు | 1808-09 | దివాన్ | గాయాల కారణంగా ఇతని మరణం |
| 4. | రామోసీల విప్లవం | పూనా | 1922-29 | చిత్తూర్‌సింగ్ & ఉమాజీ | హిల్‌పోలీస్‌గా వీరి నియామకం. |
| 5. | కిత్తూర్ తిరుగుబాటు | కర్నాటకలోని దార్వార్ | 1824-29 | చన్నమ్మ | జైలులో ఈమె మరణం |
| 6. | గద్కారీ తిరుగుబాటు | కొల్హాపూర్ | 1844-45 | లభించలేదు | -- |
| 7. | ఫజారీల ఉద్యమం | తూర్పుబెంగాల్ | 1804-60 | షరియతుల్లా | జమీందారులకూ నీలిమందు తోటలయజమానులకూ వ్యతిరేకమైన ముస్లిమ్ రైతుల ఉద్యమం |
| 8. | వహాబీ ఉద్యమం | ఉత్తర భారతదేశం | 1820-70 | సయీద్ అహ్మద్ | విచారణల పరంపర తరవాత అణచివేత |
| 9. | పాగల్ పంథీస్ ఉద్యమం | తూర్పు బెంగాల్ | 1825- 33 | కరమ్‌షా & టిప్పు | జమీందారులకూ అంగ్లేయులకూ వ్యతిరేకమైన ఉద్యమం. |
| 10. | కుకా ఉద్యమం | పంజాబు | 1845- 72 | భగత్ జవహర్‌మల్ | సిక్కు సార్వభౌమాధికారపునరుద్ధరణ కోసం ఉద్యమం |

## పట్టిక 2- గిరిజన ఉద్యమాలు

| వరస సంఖ్య | గిరిజనతెగ పేరు | ప్రాంతం | సంవత్సరం | నాయకులు | రిమార్కులు |
|---|---|---|---|---|---|
| 1. | చుయర్‌లు | పశ్చిమ బెంగాల్ | 1768 | లభ్యం కాలేదు | -- |
| 2. | భిల్లులు | ఖాందేష్ | 1818-48 | లభ్యం కాలేదు | -- |
| 3. | ఖాసీలు | అస్సామ్ | 1829-32 | తిరుత్‌సింగ్ | -- |
| 4. | సింగ్ఫోలు | అస్సామ్ | 1830-1839 | లభ్యంకాలేదు | సింగ్ఫోల చేతిలో(అస్సామ్‌లోని బ్రిటిష్ రాజకీయ ప్రతినిధి అయిన) కల్నల్ వైట్ హత్య |
| 5. | కోల్‌లు | ఛోటా నాగపూర్ | 1831-32 | బుద్ధోభగత్ | -- |
| 6. | కోయలు | రంప(ఆం.ప్ర.) | 1922-24 | సీతారామరాజు | ఆంగ్లేయుల చేతిలో రాజుహత్య |
| 7. | ఖోండ్‌లు | ఒరిస్సా | 1846-48 | చక్రబిసయి | -- |
| 8. | సంతాల్‌లు | బీహార్ | 1855-56 | సిద్ధు కన్హు | సంతాల్ పరగణాలనే ప్రత్యేక జిల్లా ఏర్పాటు |
| 9. | నాయక్డ్‌లు | గుజరాత్ | 1868 | రూప్‌సింగ్ & జొరియాభగత్ | -- |
| 10. | ముండాలు | ఛోటా నాగపూర్ | 1899-1900 | బిర్సాముండా | చర్చిలమీద, పోలీసు స్టేషన్‌ల మీదదాడి; బిర్సా పట్టుబడి పోవడం |
| 11. | ఒరయాన్‌లు | ఛోటా నాగపూర్ | 1914-15 | జాత్రా భగత్ | ఇదొక ఏకదేవతా రాధన ఉద్యమం. ఇది విప్లవాత్మక మైన రాజకీయ ఉద్యమంగా రూపాంతరం చెందడం |
| 12. | ఖాడోకుకీలు | మణిపూర్ | 1917-19 | జాదోనంగ్ & రాణి గయిరిన్‌లిమూ | -- |
| 13. | చెంచులు | నల్లమలకొండలు (ఆం.ప్ర) | | హనుమంతు | ఆంగ్లేయులపై తిరుగుబాటు చేసి, అడవుల మీద అదుపు సాధించాడు. |

## పట్టిక 3 - హిందూ సామాజిక - మత పరమైన ఉద్యమాలు

| వరుస సంఖ్య | వ్యవస్థ | స్థలం | సంవత్సరం | స్థాపకుడు | రిమార్కులు |
|---|---|---|---|---|---|
| 1. | ఆత్మీయ సభ | కలకత్తా | 1815 | రామమోహన్‌రాయ్ | లక్ష్యం - ఏకదేవతారాధనను ప్రచారం చేయడం |
| 2. | బ్రహ్మ సమాజం | కలకత్తా | 1828 | రామమోహన్‌రాయ్ | లక్ష్యం —పైమాదిరిదే |
| 3. | ధర్మసభ | కలకత్తా | 1829 | రాధాకాంతదేవ్ | సనాతన హిందూ ధర్మపరిరక్షణ |
| 4. | తత్వబోధినిసభ | కలకత్తా | 1839 | దేవేంద్రనాథటాగూర్ | లక్ష్యం—రాయ్‌భావాలను ప్రచారం చేయడం. |
| 5. | భారతీయ బ్రహ్మ సమాజం | కలకత్తా | 1866 | కేశవచంద్రసేన్ | -- |
| 6. | ప్రార్థనా సమాజం | బొంబాయి | 1867 | ఆత్మారామ్ పాండురంగ | తరవాత, ఎమ్.జి రానడే, ఆర్.జి. భండార్కర్‌లు కూడా చేరారు. |
| 7. | ఆర్య సమాజం | బొంబాయి | 1875 | దయానందసరస్వతి | లక్ష్యాలు: హిందూమతాన్ని సంస్కరించడం; మతం మార్పిడులను నివారించడం. |
| 8. | దివ్యజ్ఞాన సమాజం | న్యూయార్క్ | 1875 | బ్లావట్స్కీ & ఒల్కాట్ | భారతదేశానికి వచ్చి మద్రాసు సమీపంలోని అడయార్‌లో ఈ సమాజాన్ని ఏర్పాటు చేశారు. |
| 9. | సాధారణ్ బ్రహ్మ సమాజం | కలకత్తా | 1878 | ఆనందమోహన్ బోస్ | -- |
| 10. | దక్కన్‌విద్యా సమాజం | పూనా | 1884 | జి.జి. అగార్కర్ | -- |
| 11. | భారత జాతీయ సామాజిక సదస్సు | బొంబాయి | 1887 | ఎమ్.జి.రానడే | -- |
| 12. | రామకృష్ణమిషన్ | బేలూరు | 1897 | వివేకానందుడు | -- |
| 13. | భారత సమాజంలోని ఉద్యోగులు (సర్వెంట్స్ ఆఫ్ ఇండియా) | బొంబాయి | 1905 | జి.కె. గోఖలే | -- |
| 14. | సేవా సదన్ | పూనా | 1909 | రమాభాయ్ రానడే | లక్ష్యం: మహిళా సంక్షేమాన్ని పెంపొందించడం. |
| 15. | సోషల్ సర్వీస్ లీగ్ | బొంబాయి | 1911 | ఎన్.ఎమ్. జోషి | -- |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 16. | సేవా సమితి | అలహాబాదు | 1914 | హెచ్.ఎన్. కుంజ్రూ | లక్ష్యం : ప్రకృతి వైపరీత్యాల సందర్భంలో సంఘ సేవచేయడం |
| 17. | సేవాసమితి బాల భటసంఘం | బొంబాయి | 1914 | శ్రీరామ్ బాజ్‌పాయ్ | లక్ష్యం : బాలభట ఉద్యమాన్ని భారతీయీకరించడం. |
| 18. | మహిళా భారతీయ సంఘం | మద్రాసు | 1923 | అలభ్యం | లక్ష్యం: మహిళా సంక్షేమాన్ని పెంపొందించడం |
| 19. | రహ్నుమాయ్ మజ్ ధ్యాస్నన్ సభ | బొంబాయి | 1851 | దాదాభాయ్ నౌరోజీ | లక్ష్యాలు : జొరాష్ట్రియన్ మతాన్ని సంస్కరించడం; పార్శీ మహిళలను ఆధునీకరించడం |

## పట్టిక 4 - ముస్లిమ్ సామాజిక - మతపరమైన ఉద్యమాలు

| వరస సంఖ్య | ఉద్యమం | సంవత్సరం | స్థలం | స్థాపకుడు | రిమార్కులు |
|---|---|---|---|---|---|
| 1. | దార్-ఉల్-ఉలుమ్ | 1866 | దియోబంద్ | హుస్సేన్ అహ్మద్ | దీని స్థాపకులు ఇస్లామ్‌కు సరళమైన వ్యాఖ్యానం చెప్పడం; అబుల్ కలామ్ అజాద్ ముఖ్యమైన పాత్ర నిర్వహించాడు. |
| 2. | నద్వా-ఉల్- ఉలామా | 1894 | లక్నో | షిబినుమాని | లక్ష్యాలు : ముస్లిమ్ విద్యావ్యవస్థను పునర్వ్య వస్థీకరించడం; సర్వేశ్వర వాదానికి సంబంధించిన వివాదాలకు స్వస్తి పలకడం |
| 3. | బరేల్విస్ | 19వ శతాబ్దంచివర | పంజాబు | అహ్మద్ రిజాఖాన్ | దియోబంద్ సంప్రదాయాన్ని వ్యతిరేకించడమైంది. |
| 4. | కదియాని లేదా అహ్మదియా | 19వ శతాబ్దంచివర | పంజాబు | గులామ్ అహ్మద్ | అతిసన్నిహితంగా అల్లుకు పోయిన, అత్యంత ఉత్తమ నిర్వహణగలముస్లిమ్ వర్గం. |
| 5. | మహమ్మడన్ విద్యా సదస్సు | 1886 | అలీగఢ్ | సయ్యద్ అహ్మద్ ఖాన్ | 'అలీగఢ్ ఉద్యమం'గా ప్రసిద్ధి కెక్కింది. |

## పట్టిక 5 - కాంగ్రెసుకు పూర్వం జాతీయవాద వ్యవస్థలు

| వరస సంఖ్య | వ్యవస్థ/సంస్థ | స్థాపకుడు | సంవత్సరం | స్థలం |
|---|---|---|---|---|
| 1. | భూస్వాముల సమాజం | ద్వారకానాధ్ టాగూర్ | 1830 | కలకత్తా |
| 2. | బ్రిటిష్ ఇండియా అసోసియేషన్ | దేవేంద్రనాథ్ టాగూర్ | 1851 | కలకత్తా |
| 3. | ఈస్టిండియా అసోసియేషన్ | దాదాభాయ్ నౌరోజీ | 1866 | లండన్ |
| 4. | నేషనల్ ఇండియన్ అసోసియేషన్ | మేరీ కార్పెంటర్ | 1867 | లండన్ |
| 5. | ఇండియన్ అసోసియేషన్ | ఆనందమోహన్ & ఎస్.ఎన్. బెనర్జీ | 1876 | కలకత్తా |

## పట్టిక 6 - భారతీయ పత్రికల వికాసం

| వరస సంఖ్య | పత్రిక/జర్నల్ | స్థాపకుడు | సంవత్సరం | స్థలం |
|---|---|---|---|---|
| 1. | బెంగాల్ గెజిట్ (భారతదేశం నుంచివచ్చిన మొదటి పత్రిక) | జేమ్స్ అగస్టస్‌హిక్కీ | 1780 | కలకత్తా |
| 2. | దిగ్దర్శనం (మొదటి బెంగాలీ మాస పత్రిక) | అలభ్యం | 1818 | కలకత్తా |
| 3. | బెంగాల్ గెజిటి (మొదటి బెంగాలీ వార్తాపత్రిక) | హరిచంద్రరే | 1818 | కలకత్తా |
| 4. | మిరత్-ఉల్-అఖ్‌బర్ (పర్షియన్‌లోమొదటి జర్నల్) | రామమోహన్‌రాయ్ | 1822 | కలకత్తా |
| 5. | జామ్ -ఇ- జహన్‌నుమా (ఉర్దూలో మొదటి పత్రిక) | ఒక ఆంగ్ల సంస్థ | 1822 | కలకత్తా |
| 6. | వంగదూత (నాలుగు భాషల్లో వెలువడిన వారపత్రిక) | రామమోహన్ రాయ్ & ద్వారకానాథ టాగూర్ | 1822 | కలకత్తా |
| 7. | బొంబాయి టైమ్స్ (ఇది 1861లో టైమ్స్ ఆఫ్ ఇండియాగా మారింది) | అలభ్యం | 1838 | బొంబాయి |

| | | | | |
|---|---|---|---|---|
| 8. | రాస్త్ గోఫ్తర్ ( గుజరాతీ పక్షపత్రిక) | దాదాభాయ్ నౌరోజీ | 1851 | బొంబాయి |
| 9. | బెంగాలీ | గిరీష్ చంద్ర ఘోష్ | 1862 | కలకత్తా |
| 10. | మద్రాసు మెయిల్ (భారత దేశంలో మొదటి సాయంకాలపు పత్రిక) | అలభ్యం | 1868 | మద్రాసు |
| 11. | అమృతబజార్ పత్రిక | శిశిరకుమార్ ఘోష్ | 1868 | కలకత్తా |
| 12. | వంగదర్శనం | బంకించంద్ర ఛటర్జీ | 1873 | కలకత్తా |
| 13. | స్టేట్స్‌మన్ | రాబర్ట్‌నైట్ | 1875 | కలకత్తా |
| 14. | హిందూ | జి.ఎస్. అయ్యర్ & వీరరాఘవాచారి | 1878 | మద్రాసు |
| 15. | కేసరి (మరాఠి దినపత్రిక) | తిలక్ | 1881 | బొంబాయి |
| 16. | మహారాట్ట (ఆంగ్లవారపత్రిక) | తిలక్ | 1881 | బొంబాయి |

## పట్టిక 7 - కాంగ్రెసు సమావేశాలు

| సంవత్సరం | స్థలం | అధ్యక్షుడు | రిమార్కులు |
|---|---|---|---|
| 1885 | బొంబాయి | డబ్ల్యు. సి. బెనర్జీ | 72 మంది ప్రతినిధులు హాజరయ్యారు. |
| 1886 | కలకత్తా | దాదాభాయ్ నౌరోజీ | -- |
| 1887 | మద్రాసు | బద్రుద్దీన్ త్యాబ్జీ | మొదటి ముస్లిమ్ అధ్యక్షుడు |
| 1888 | అలహాబాదు | జార్జియూలె | మొదటి ఆంగ్ల అధ్యక్షుడు |
| 1889 | బొంబాయి | వెలియమ్ వెడ్డెర్ బర్న్ | ప్రతినిధుల సంఖ్య 1889 కి పెరిగింది. |
| 1906 | కలకత్తా | దాదాభాయ్ నౌరోజీ | అధ్యక్షుడు మొట్టమొదటి సారి 'స్వరాజ్యం' అనే పదాన్ని ఉపయోగించాడు. |
| 1907 | సూరత్ | రాష్‌బిహారీ ఘోష్ | కాంగ్రెసులో చీలిక |
| 1908 | మద్రాసు | రాష్ బీహారీ ఘోష్ | కాంగ్రెసుకు ఒక రాజ్యాంగం |
| 1916 | లక్నో | ఎ.సి.మజుందార్ | కాంగ్రెసు విలీనం ; ముస్లిమ్‌లీగ్‌తో ఒక ఒడంబడిక |
| 1917 | కలకత్తా | శ్రీమతి అనీబిసెంట్ | ప్రథమమహిళా అధ్యక్షురాలు |
| 1918 | ఢిల్లీ | మదన్‌మోహన్ మాలవీయ | ఎస్.ఎన్. బెనర్జీలాంటి మితవాదుల రాజీనామా |
| 1919 | అమృత్‌సర్ | మోతీలాల్ నెహ్రూ | -- |
| 1920 | నాగపూర్ | సి.విజయరాఘవాచారి | కాంగ్రెసు రాజ్యాంగంలో మార్పు |

| | | | |
|---|---|---|---|
| 1922 | గయ | సి.ఆర్. దాస్ | స్వరాజ్య పార్టీ ఏర్పాటు |
| 1923 | ఢిల్లీ (ప్రత్యేక సమావేశం) | అబుల్‌కలామ్ అజాద్ | అతిపిన్నవయస్కుడైన అధ్యక్షుడు |
| 1924 | బెల్గావ్ | మహాత్మాగాంధీ | -- |
| 1925 | కాన్పూర్ | శ్రీమతి సరోజినీ నాయుడు | ప్రథమ భారతీయ మహిళా అధ్యక్షురాలు |
| 1927 | మద్రాసు | ఎమ్.ఎ అన్సారీ | జవహర్‌లాల్ నెహ్రూ పట్టు పట్టడంతో మొట్ట మొదటి సారి స్వాతంత్ర్య తీర్మానాన్ని ఆమోదించడం |
| 1928 | కలకత్తా | మోతీలాల్ నెహ్రూ | మొట్టమొదటి అఖిల భారత యువజన కాంగ్రెసు |
| 1929 | లాహోరు | జవహర్‌లాల్‌నెహ్రూ | పూర్ణ స్వరాజ్య తీర్మానం |
| 1931 | కరాచి | వల్లభభాయ్ పటేల్ | ప్రాథమిక హక్కులకూ జాతీయ ఆర్థిక విధానానికీ సంబంధించిన తీర్మానం |
| 1934 | బొంబాయి | రాజేంద్రప్రసాద్ | కాంగ్రెసు సామ్యవాదపార్టీ |
| 1937 | ఫైజ్ పూర్ | జవహర్‌లాల్ నెహ్రూ | ఒక గ్రామంలో నిర్వహించిన మొదటి సమావేశం |
| 1938 | హరిపురా | సుభాష్‌చంద్రబోసు | -- |
| 1939 | త్రిపురి | సుభాష్ చంద్రబోసు | బోసు రాజీనామా, ఫార్వర్డ్ బ్లాక్ ఏర్పాటు |